

7054
LAXMI LIBRARY
TILAK NAGAR

# గడ్డి తినే మనుషులు

నీరెండ ముఖంపై పడి, గిలిగింతలు పెట్టసాగింది.

ప్రియురాలి పోరులాడుందే అనుకుని. బద్ధకంగా కళ్ళు విప్పాడు [ర]వీంద్ర. పోలీసు ఉద్యోగమంత ప్రమాదమైంది మరొకటి లేదేమో! [రా]త్రి నేరస్తుడిని బంధించాలని యెంత ప్రయత్నం, ఏం కథ? కాస్తం[త]లో ప్రాణగండం తప్పింది. అమ్మ లేనందున ఇల్లు మరీ బావురుమం[టో]ంది. ఈ పాటికి కాఫీ ఫలహారాలతో వచ్చి, ప్రేమగా కబుర్లు చెబుతూ, [చ]ిన్నపిల్లవాడిని బుజ్జగించినట్టు బుజ్జగించేది అనుకున్నాడు. నైట్ డ్రస్సు [తో]నె, ఆవులిస్తూ మెట్లదగ్గరికి వచ్చాడు.

గౌరమ్మా నీ మొగుడెవరమ్మా.... ఎవరమ్మా!

యెవడమ్మా! వాడెవడమ్మా.... చెప్పమ్మా!

పనిమనిషి గౌరి ఇల్లు తుడుస్తోంది. పై పనులు చూసే కుర్రాడు పాట [పా]డుతూ ఆమెను రాసుకు తిరుగుతున్నాడు.

"యుహా! పో-అమ్మగారు ఊరికిపోయిన కాడినుండి నీకు బుర్ర [చె]డిపోయింది. చినబాబు లేడని —"

"గట్ట బెదిరిస్తవేంటి?" మొగాన జుట్టుపడేసుకుని, బిగుతులాగు [వే]సుకున్నానే, చిట్టిదేవుడు నా మొగుడని...." జవాబు చెప్పాలి...." చిట్టి [ప]డిఅభినయించి చూపుతున్నాడు.

"చిట్టీ!" రవీంద్ర పిలిచాడు. చిట్టి బుద్ధిమంతుడిలా పోజుమార్చాడు.

"గౌరమ్మా! నీకిదే చెప్తున్నాను. అమ్మగారు లేరని ఇష్టమొచ్చి[న]ట్టు వస్తే ఊరోక్కోను. ఆఁ!"

వస్తున్నాను అయ్యగారూ" గబగబా మేడమెట్ల దగ్గరకొచ్చాడు. [ర]వీంద్ర ఫక్కున నవ్వాడు.

"చాయ్ పెట్టి తీసుక్కురానా ?" ఆదుర్దాగా అడిగాడు.

"ఇంకా పెట్టలేదూ ?"

"పెట్టాలనే అనుకున్నాను. మీకేమో గరమ్ గరమ్ కావాలిగా....
రుగెత్తాడు. రవీంద్ర నవ్వుకుని క్రిందికి దిగాడు. గౌరి బ్రష్షు పేస్ట
చ్చి అందించింది. అయ్యగారి పనులంటే దానికెంతో ఇష్టంగా చెయ్యా
నిపిస్తుంది. అలాంటప్పుడు చిట్టికి విపరీతమైన కోపం వస్తుంది.

"బాబుగారి పనులు చూడటానికి నేను లేనూ ! అంట్ల పని అక్కడ
ట్టి టింగు రంగా అంట తిరుగుద్ది."

"నోరు మూసుకో. బాబుగారి పనికంటె పెద్దదా అంట్లపని?" వారి
దం వింటూ, ముఖం కడుక్కున్నాడు రవీంద్ర. ఆదరా బాదరాగా కాఫీ
చ్చిపెట్టాడు చిట్టి.

"ఏరా ! ఉదయమే టీ త్రాగుతానని తెలియదూ ?"

"అయ్యో ! నా మతి మండిపోనూ? ఉదయమే టీ.... పెద్దమ్మగారు
క...." నసిగాడు. రవీంద్రకు తెలుసు పెద్దమ్మగారు లేకకాదు, గౌరమ్మ
ది మోజుతో మరిచిపోతున్నాడు.

"ఏరా అబ్బాయి....అమ్మ రాలేదూ ?" రవీంద్ర తలెత్తి చూశాడు.
రునవ్వుతో అతని చిన్నాన్న, రంగనాథం నిల్చున్నాడు.

"రండి, నిలబడిపోయారేం ?" లేచి ఆహ్వానించాడు. అతనువచ్చి
వీంద్ర కూర్చున్న కుర్చీకి యెదురుగా ఉన్నకుర్చీలో కూర్చున్నాడు.

"చాలా తొందరగా బయలుదేరారు బాబాయ్ !"

"యెనిమిది గంటల వరకు నిద్రపోవటానికి మాది గవర్నమెంట్
ర్వీసు టా ? కొందరు పెద్దలు యెనిమిది దాటితే యింట్లో వుండరు.
లాంటి వారిని కలుసుకోవటానికైనా త్వరగా బయలుదేరాలి. నా కాఫీ
యింది. త్వరగా కానియ్యి చల్లారిపోతుంది." రంగనాథం మాట పూర్తి
కముందే చిన్ని మరో కప్పుతో వచ్చాడు.

"ఏరా ! అమ్మగారు ఊళ్ళోలేరు కదా ! అబ్బాయిగార్కి కావల్సి
వి కనుక్కుంటున్నావా ? లేక గౌరమ్మతో సరసాలేనా ?"

 LAXMI LIBR
TILAK NAGA

"అదేమిటయ్యగారూ ! అమ్మగారు లేకపోతేనేం ? నా పన్లు మా
పోతానా ?" గౌరమ్మ మాటొచ్చిందని, సిగ్గుపడుతూ పారిపోయాడు.

"పిన్ని, పిల్లలు బావున్నారా ?"

"అంతా బావున్నారు. రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇంటికి
రావటానికి బద్ధకమా ? పిన్ని ఒకటే గోల, అక్కయ్య ఊరికి వెళ్ళింది,
అబ్బాయి యెలా ఉన్నాడో అంటూ...."

"అదంతా పిన్నికి నాపై వుండే అభిమానం, దూరంగా వుంటేనే
నయం బాబాయ్ ! ఒకరోజు సెలవు పెట్టి రావచ్చు. దగ్గర కదా ! వద్దాం,
వద్దాం అనుకుంటూనే ఉంటాను. పడందే. రాత్రి భోజనం చేసి అలా
బయలుదేరాను....ఫలానా వీధిలో రాయుడుగారింటిపై దొంగలు దాడి
జరుపుతున్నారని ఓచిన్న కుర్రాడు కబురు తెచ్చాడు. సరాసరి నేనువెళ్తూ
స్టేషనుకు కబురు చేశాను. మరీ అన్యాయం కాకపోతే తొమ్మిది గంటలకే
దోపిడి. ఏమిటి ?" రంగనాథం మొహం పరీక్షగా చూస్తే అంత మాటన
గలిగేవాడే కాదు. తన దారిన చెప్పుకు పోతున్నాడు.

"కష్టపడ దొంగల్ని పట్టుకున్నారన్న మాట !"

"కష్టమా ? ప్రాణాలకు తెగించాల్సి వచ్చింది. వాళ్ళు. పోలీస్
స్టేషన్ దూరంగా వుంది. ఈ లోపల పని చేసుకు పోదామనుకున్నారు.
రాయుడిగారి కుర్రవాడు తెలివైన పని చేశాడు. వాడు నా దగ్గరకొచ్చాడు.
ఇలురు బీట్ కానిస్టేబుల్స్ దొరికారు. అప్పటికే ఇనప్పెట్టెపగులగొట్టారు.
పెట్టెలన్నీ నానా గల్లంతు చేశారు. ఎక్కడా కావల్సిన రొక్కం దొరక
దు. రాయుడు తెలివైన వాడు. ఎక్కడో దాచి వుంటాడు. అతన్ని
బ్బు చూపమని హింసించటం మొదలు పెట్టారు. సమయానికి వెళ్లాం.
రికిన వారిలో, కూరగాయల దుకాణం పెట్టుకునే కోదండాన్ని చూసి
మతిపోయింది బాబాయ్ !"

"అంత మతి పోగొట్టుకునే విషయ మేముందనిరా ! రాయుడు
వ్యాపారస్తుడు. ఎంతోమంది శత్రువు లుంటారు."

! న్యాయమైన రేటుకే యిస్తాడు" రవీంద్ర మాటలకు పక పక
రంగనాథం.

"ఒరేయ్, తండ్రీ! వడ్డీ వ్యాపారమే అన్యాయమైన వ్యాపారంరా.
లో న్యాయానికి తావెక్కడుంది? పంతులుగారి అమ్మాయి పెళ్ళికి
బ్బివ్వక యిల్లు అమ్మించడం అన్యాయం కాదా?"

"ఇవ్వడం ఇవ్వకపోవడం అతని స్వవిషయం."

"పోనిద్దూ! మధ్యాహ్నం భోజనానికి రా. మీ పిన్ని మరీ మరీ
ప్పింది." లేచాడు అతన్ని సాగనంపుతూ బయటి గదివరకు వెళ్ళాడు.

"ఈ మాట పిల్లలతో చెప్పి పంపవచ్చునుగా" పినతండ్రికి తనపై
వుండే ప్రేమకు మురిసిపోతూ అతను వెళ్ళిపోయాడు. రవీంద్ర షేవింగ్
సెట్ తెచ్చుకుని అద్దం ఎదురుగా కూర్చున్నాడు.

రవీంద్రకు తండ్రివైపు బంధువులు అట్టే లేరు. అతనికి మొదటి
నుండి చనువు గౌరవాభిమానా లున్నాయంటే మేనమామలపై, పింతల్లి
భర్త రంగనాథం పైనే. వారే అతన్ని చిన్నప్పటి నుండి కంటికి రెప్పలా
కాపాడుతున్నారు. రవీంద్ర తండ్రి వికారాబాద్‌లో ధనవంతులలో ఒకడు.
అతనికి మొదటి భార్య చనిపోయాక జీవితంపై విరక్తి కల్గి, దానధర్మాలు
చేస్తూ యాత్రలు సేవిస్తూ గడిపాడు. యాభై దాటినాక బంధువులు రాబం
దుల్లా తమ పిల్లల్ని పెంచుకోమని పోరాటం మొదలుపెట్టారు. శ్రేయోభి
లాషులు తిరిగి వివాహం చేసుకోమని సలహాయిచ్చారు. అప్పుడే రవీంద్ర
మేనమామల స్థితి దిగజారిపోయింది. రవీంద్ర తల్లి దుర్గాంబ, పినతల్లి
జగదాంబ పెళ్ళీడుకొచ్చి గుండెలపై కుంపట్లలా ఉన్నారు. కట్నం లేద
యాభై ఏళ్ళ వరునికి దుర్గాంబను యిచ్చిచేశారు. అదంతా ఖర్మ అని అత
సహచర్యంలో ఆనందంగా జీవితంగడపసాగింది. అప్పుడే రంగనాథం
జగదాంబ పెళ్ళి అయింది. ఆ పెళ్ళి ఖర్చులు, కట్నకానుకలన్నీ రవీం
తండ్రే భరించాడు. రవీంద్ర పుట్టాక వారింట రవే కోటి కిరణాలతో
శాడని భావించారు. అప్పుడే అతినిని మృత్యువు కౌగలించుకుంది. వేట
మోజుగల రవీంద్ర తండ్రి వేటాడబోయి, అక్కడే ప్రమాదవశ



తుపాకి గుండుకు బలి అయినాడు. దుర్గాంబ రవికోసం బ్రతుకుతూ కాలం గడిపింది. ఇద్దరన్నలూ, మరిది రంగనాథం అండగా నిలిచారు. వారికామే ఆర్థిక సాయంచేసింది. ఇద్దరూ బాగానే సంపాదించారు. ఇటు రంగనాథం వదినగారి సాయం పొందుతూ రవీంద్రను సొంత కొడుకులా చూసుకున్నాడు. చిన్నప్పటినుండి రవీంద్రకు పోలీస్ డిపార్టుమెంటులో పని చేయాలనిఅభిలాష కాబోయేమామగారు అల్లుడు కలెక్టరయితేచూడాలని ఉందని, అతనిచేత కలెక్టరీకి చదివించాలని తలచి ప్రయత్నించి విఫలుడయ్యాడు.

రవీంద్రలో తండ్రివ్యక్తిత్వం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. తనకు నచ్చింది అనుకూలమైంది అయితే యెవరు చెప్పినా అంగీకరిస్తాడు. తనకు నచ్చనివిషయం ఎవరుశాసించబోయినా అంగీకరించడు. చామనఛాయలో ఆరడుగులకు కాస్త తక్కువఉండేపొడవులో ఆరోగ్యంగా చూపరులనిటే ఆకర్షిస్తాడు. అతనిలో మరో విశేషం ఏమిటంటే చిరునవ్వు యెప్పుడూ పెదవుల నంటిపెటుకునే ఉంటుంది.

"చినబాబూ! ఈపూట ఎవరయినా మనింటికి భోజనానికి వస్తున్నారా? ఏం వంట చేయాలి?"

"మనమే. పెదబాబుగారింటికి భోజనానికి వెళ్తున్నాముగా. మనింటికి వచ్చి నీ వంట తినే ధైర్యం యెవరికుంటుందిట...."

"అదేమిటి బాబూ! మాంసము వండుతానంటే వద్దంటారు. రెడ్డిసాబ్ ఇంట్లో వంట చేస్తుంటే. ఏం చెప్పేది? అందరూ ఈ వంటయెవరు చేశారయ్యా అని ఒక్కటేరా ఒక్క కథనా? కట్‌లెట్.... అదేంటో టోస్టు మటన్...."

"టోస్టు కాదురా రోస్టు. యెవరైనా నా కోసమువస్తే, అదిగో అక్కడ చిన్న నోటుబుక్కూ పెన్సిలుంది. పేరు, వచ్చినపని రాయించుకో. లేకపోతే ఉస్మాన్అలీని హుస్సేనుసాగర్ అంటావు.

"అయిన పేర్లు నోరు తిరిగిచావవు" అనుకుంటూ వెళ్ళిపోయాడు.

* * *

"అమ్మా! రవి అన్నయ్య వచ్చాడే" రేడియో వింటున్న మాధవి లోపలికి పరుగెత్తింది.

"ఒరేయ్ అన్నయ్యా! నిన్న మా కాలేజీలో నా స్పీచ్ ఉందిరా నువ్వు రాలేదు." ప్రక్క గదిలో చదువుకుంటున్న నరేంద్ర వచ్చాడు.

"నాకేం కలగాని వచ్చిందట్రా! అసలు ఏం స్పీచ్, ఏం సంగతి కూర్చుంటూ అడిగాడు.

"యు. ఎన్. ఓ. దేను గూర్చిరా. యేం యేం ప్రిపేరయ్యాను, సభికులంతా దంగై పోయి నా వాక్ ప్రభావానికి ముగ్ధులై కరతాళధ్వనులు చేస్తుంటే మా ఇంగ్లీష్ లెక్చరర్" నిన్ను ఎప్పుడూ ఏదో అంటానోయ్ నీలో ....యింత ... యింత....శక్తి ఉందనుకోలేదని నా భుజం తడుతుంటే సీతాయి సింగులాంటి వారు అసూయతో నా వంక చూస్తుంటే, సుధా కుల కర్ణి కోమలి వంటివారు ఆరాధనా పూర్వకంగా చూస్తే...."

"ఆపరా నీ కాంపౌండు సెంటెన్స్‌ను తగలెయ్యా, ఒక్కమాటలో అందరూ ముగ్ధులయ్యారని చెప్పగాదూ?"

"పూర్తిగా వినవేం? పై చెప్పిన విధంగా జరగాలని ఎంతో ప్రయాసతో అక్కడికి వెళ్ళాను. ఒక్కరైనా ఉత్సాహపరుస్తారా? నవ్వుతూ చూస్తారు. స్టేజీఎక్కి సభికులను చూడగానే మతిపోయిందిరా, అక్టోబరు ఇరవై నాలు అనటానికిబదులు డిసెంబరు ముఫ్ఫై అన్నానురా. సీతాయి గాడు స్టేజీప్రక్కన ఉన్నాడు ప్రాంప్ట్ చేయకూడదూ? పైగా నవ్వుతాడు" రవీంద్ర ఫక్కున నవ్వాడు.

"ఇంతాచేస్తే మొదటి వాక్యమే మరచిపోయావా?"

"మొదటి వాక్యం ఏంకాదు. రెండోదో, మూడోదో సభికులకు వందనము చేసింది వాక్యం కాదా? అయినా నాదే పొరపాటు షేక్స్పియర్ డ్రామాలపైనో. లిటరేచర్‌పైనో అయితే, ఫుల్‌స్టాప్, కామాలేకుండా మాట్లాడేస్తాను."

"షేక్స్పియర్ స్త్రీయా, పురుషుడా అడగరా రవీ!" నవ్వుతూ



జగదాంబ వచ్చింది. ఆమెకు ముప్పైఅయిదు సంవత్సరాలుంటాయి, ఇంకా చిన్నదానిలా కనిపిస్తుంది. సన్నగా, పొట్టిగా ఉంటుంది.

"ఎప్పుడో సందేహం వచ్చింది తీర్చుకున్నాను."

"మంచి పనేలే, అక్కయ్య ఏకంగా యిన్ని రోజులుండి పోయిందేంరా?"

"నన్ను యేన్నోసార్లు రమ్మని పెద్దమామయ్య రాశాడు పిన్నీ. వెళ్ళలేదు. అమ్మను అక్కడే ఉంచేస్తే వెడతానని అనుకుని ఉంటారు, వచ్చేవారం తప్పక వెళ్ళాలని ఉంది."

"మీ బాబాయిఅంటారు, పెద్దమామయ్య వ్యాపారం దెబ్బతిన్నదని"

"అన్నారుట. అమ్మ అలాంటి విషయాలేం రాయలేదు."

"శంకరం మామయ్య ఉత్తరం రాశాడురా. వాళ్ళ సువర్ణ చదువుకోనంటుందిట, పెళ్ళికి ఆలస్యం దేనికని?"

"బావుంది పిన్నీ అతనికి తొందరయితే అందరికీ తొందరేనా?"

"నీవుమాత్రం జాప్యం చెయ్యాల్సిన అవసరమేముందిరా? అమ్మ రెండురోజులు యెటయినా వెళ్ళితే, దేవులాడుకుంటావు."

"అన్నయ్యకు పెళ్ళి ఇష్టమేగాని సువర్ణ యిష్టంలేదమ్మా!" మాధవి చెప్పింది. జగదాంబ చిరుకోపంతో కూతురివంక చూసింది.

"వాడికిష్టంలేదని కలగాని వచ్చిందేమిటే?"

"అది మంచి మనస్తత్వ శాస్త్రజ్ఞురాలవుతుందిలే. బాబాయి లేరా పిన్నీ?"

"ఆయనకు తలమునిగే వ్యవహారాలు. మీరు లేవండి" ముగ్గురు కూర్చోగా వడ్డించింది. అంత ధనవంతుని భార్య ఏ ఆడంబరాలు లేక, మామూలుగా ఏదో పోగొట్టుకున్నట్టు ఉండటము రవీంద్రను ఆశ్చర్యపరుస్తుంది, రంగనాథానికి పరాయి స్త్రీలతో పరిచయమున్నా పట్టించుకోదు. వారినింటికి పిలిచి ఆమె ముందే హాస్యాలు ఆడమంటే అసూయలాంటిది కనబర్చకపోగా, నిర్వికారంగా ఉంటుంది.

"అన్నం తినక అలా కెలుకుతావేంరా?" జగదాంబ హెచ్చరించే సరికి, త్వరగా తినటం మొదలు పెట్టాడు.

"వచ్చేశావా రవీ! నాకు కాస్త పనిఉంది బయటేఉండిపోయాను. మీ పిన్నిఉందిగా నాకు వడ్డించేయి" అన్నాడు. ఆమె వెళ్ళిపోయింది. భోజనము చేసివచ్చి, పిల్లలిద్దరిని పంపించాడు.

"అమ్మాయ్! మీ అమ్మ ఒకర్తే పనులు చేస్తుంది. వెళ్ళి సాయం చెయ్యి. నరేన్, నా పుస్తకాలబీరువా సర్దుపో—" వారు వెళ్ళిపోయారు. "అలా బయటికి వెళ్ళాను. అంతా చిత్రంగా మాట్లాడుకుంటున్నారురా?"

"దేనిగురించి బాబాయ్? రాత్రి జరిగిన దొంగతనంగూర్చా?"

"దొంగతనాలు, దోపిడీలు సహజమేకాని. నిర్దోషుల్ని పట్టుకోవటమే అసహజంగా ఉంది. దానిగురించే చెప్పుకుంటున్నారురా."

"మాకు అనుమానం, దొంగతనం చేశారనే ఆస్కారమున్నవారిని సాధించాము, దోషులో నిర్దోషులో న్యాయస్థానం నిర్ణయిస్తుంది."

"బావుంది మీ అనుమానం. కూరగాయలకొట్టు కోదండం, అతని స్నేహితులు పేకాట ఆడుతుంటే, ఏదో గోల వినిపించిందట. అందరూ ఆగిపోయినా విషయమేమిటో విచారించాలని, కోదండం గుంపులో జొరబడ్డాడట. పాపం అమాయకుడిని బంధించారు మీ పోలీసులు." రవీంద్ర తీవ్రంగా ఆలోచించసాగేడు. అతనికి రాత్రి దృశ్యం కళ్ళముందు తిరిగింది. నాయుడిగారింట్లో పోయిన నగదు, తాకట్టు నగానట్రా సంచి పట్టుకున పారిపోతుంటే తనే స్వయంగా చూచాడాయే.

"పిచ్చిసన్యాసిరా. పోలీసులు, గొడవలు ఏం తెలుసు? పోలీసులను చూడగానే. దొంగవెధవ సంచీ పారవేసి వెళ్ళాడట. అది రాయుడిగారింట్లో యిద్దామని నెమ్మదిగా అటు నడుస్తుంటే ఎవరో అతన్ని తరుముకొచ్చారట." నమ్మలేకపోయాడు రవీంద్ర.

"ఈ విషయాలన్నీ మీ కెలా తెలుసు?"

"పొద్దునలా వెడుతుంటే కోదండం భార్య వచ్చింది. అతని విషయాలు చెప్పి కాళ్ళపట్టుకుంది. అలాగే లాకప్‌లోఉన్న కోదండాన్ని కలిశాను."



"మీరు జమేనత్ యిస్తారా?"

"ఆఁ యెన్నో ఏళ్ళబట్టి అతను తెలుసు ఇవ్వకపోతే యెలా?" రవీంద్ర ఆలోచనలో పడ్డాడు. అరగంట గడిచినా యిద్దరిమధ్య మాటలు లేవు. రవీంద్ర వారివద్ద సెలవు తీసుకుని నాయుడిగారింటివైపు వెళ్ళాడు. రాయుడిగార్కి రాత్రి జరిగిన సంఘటన యింకా గుర్తుకువస్తున్నట్టుంది. భయంగా చూస్తున్నాడు.

"రండి....రండి ఇన్‌స్పెక్టరుగారూ...." లేవబోయాడు.

"పరవాలేదు కూర్చోండి." అతని మంచాని కెదురుగా కుర్చీ లాక్కొని కూర్చున్నాడు.

"ఏమైనా మాట్లాడాలా?"

"మీరు విశ్రాంతి తీసుకోండి. మీ మోహన్‌తో మాట్లాడాలి." రవీంద్ర చుట్టూ కలయచూచాడు. ఎదుటి గదిలోనుండి పదహారేళ్ళ, అబ్బాయి వచ్చాడు.

"నమస్కారమండి...." వినయంగా చేతులు జోడించాడు.

"నమస్కారం....రా మోహన్. రాత్రి జరిగిన సంఘటన మరొక సారి చెప్పు."

"తప్పకుండానండి. నేను నా గదిలో చదువుకుంటున్నాను. నాన్నగారు పడుకోవడానికి వెళ్ళిపోయారు. అమ్మ వంటిల్లు సర్దుతోంది. టైమ్ చూశాను పడుకుందామని, తొమ్మిదిపది అయింది. కనీసము పదిన్నరవరకు చదవాలనుకున్నాను. ఇంతలో యెవరో తలుపు తట్టారు. మా యిల్లు [illegible] యిళ్ళకు దూరంగా ఉండటం మూలాన తొమ్మిదిదాటితే యెవరూరారు. ఎవరబ్బా అని లేచాను. అమ్మ తలుపు తీయటానికి వెళ్ళింది. గది గుమ్మంలోకివచ్చి బయటి తలుపువంక కుతూహలంగా చూశాను. అమ్మ తలుపు తీయగానే, ఎవరో అపరిచిత వ్యక్తి 'రాయుడుగారున్నారా?' అంటూ లోపలికి అడుగు పెట్టాడు."

"ఎలా ఉంటాడో చెప్పరాదూ." తండ్రి అన్నాడు.

"ఎత్తుగా, లావుగా ఉన్నాడు. అకస్మాత్తుగా, అమ్మ నోరుమూసి కదలకుండా పట్టుకున్నాడు. నేను అరవబోయాను. అరవటానికికూడా భయం వేసింది. మరో సల్గురు వచ్చారు. నా భయం ఎక్కువైంది. వెంటనే నా గదిలోని లైటు ఆర్పాను. అమ్మనోటికి బట్టలు అడ్డంకట్టి కుర్చీకి కట్టేశారు. భయంతో గోడకు అంటుకుపోయాను...."

"గేటుకు తాళం వేశారుకదా ఎవరూ రాలేరు. బయటి తలుపులు చేరవేసి నిర్భయంగా పైకివెళ్దాం ఒకగొంతు కర్కశంగా పలికింది. ఒకడు హాల్లోని బీరువాలు వెతుకుతుంటే మిగిలినవారు పైకివెళ్ళారు.

"ఇప్పుడుచూస్తే అందరిని గుర్తించగలవా మోహన్?"

"చెప్పలేనండి. భయంలో పరీక్షగా చూడలేదు. వెంటనే నాగదిలో నుంచి హాల్లోకి వెళ్ళి తలుపులుతీసి మెల్లగా, గేటువరకు ప్రాకాను. గేటుకు తాళంవుంది. గోడదూకి, దార్లోకనిపించినవారిదగ్గరఅంతాచెబుతూ, మీ దగ్గరకు వచ్చాను. మీరు వచ్చాక జరిగింది మీకు తెలుసు."

"పారిపోయేవారు పోగా, పట్టుకున్న యిద్దరూ దొంగతనాలు చేసే వారు కారని అందరు అనుకుంటున్నారు. కోదండంతో మీరెప్పుడైనా పోట్లాడారా రాయుడుగారూ?"

"నా గుణం మీకు తెలుసుకదండీ. ఎందుకు పోట్లాడుతాను? ఏదో నాల్గు డబ్బులిస్తాను, తృప్తిగా తన పనులు జరిగిపోయాయి అనుకున్న వాడు వడ్డీ తెస్తాడు. లేనివాడు యివ్వలేనంటే, అసలు డబ్బు రాబట్టుకుని ఊరుకుంటాను. కోదండానికి కొట్టు తీయడానికి డబ్బిచ్చింది నేనే, ఆరు సంవత్సరాలకు తీర్చాడు."

రవీంద్ర బుర్రతిరగసాగింది. అటునుండి త్వరగా లేచి, వెళ్ళొస్తానని అయినా చెప్పకుండా తిన్నగా నేరస్తులనుంచిన చోటుకు వెళ్ళాడు. అక్కడ దావూద్ జాగ్రత్తగా కాపలా కాస్తున్నాడు. రిమాండులోవున్న కోదండం ముఖం పీక్కుపోయింది. రవీంద్రను చూస్తూనే బావురుమన్నాడు.

"ఇన్‌స్పెక్టరుగారూ! ఈ అవమానంకంటే యింత విషమిచ్చి చంపండి నేను రేపెలా ముఖమెత్తుకు తిరగాలండీ! ఖర్మకాకపోతే, అరాత్రి



మేము యెందుకు బయటికి రావాలి...." అటునుండి రెండో నేరస్తుడిని లాకప్పులో ఉంచిన చోటుకు వెళ్ళాడు. అతనిపేరు తెలియదు. అందరూ సన్యాసి అని పిలుస్తారు. ఎవరింత అన్నము పెడితే వారిదగ్గర పనిచేస్తూ బ్రతుకుతున్నాడు. ఎటూ తేల్చుకోలేకపోయాడు. యిల్లు చేరాడు. తల్లిలేక యింట్లో నిశ్శబ్దం రాజ్యంచేస్తోంది. చిట్టిమాటలుచేతలయినా, గౌరిఉన్నంత వరకే. గౌరి వెళ్ళిపోయాక నోరు మూసుకుంటాడు. మౌనంగా కాఫీ తెచ్చి పెట్టాడు. కాఫీ తీసుకుని విశ్రాంతిగా వెనుకకు వ్రాలాడు.

"వచ్చావా అబ్బాయ్!" రంగనాథం వచ్చాడు.

"రండి బాబాయ్. ఏదైనా పనివుంటే ఇంటిదగ్గరే చెప్పొద్దా? మళ్ళీ యింతదూరం వచ్చారు?"

"రాకుంటే ఎలా? నువ్వా చిన్నవాడవు, ఒకటి, రెండుకేసులలో జయం సాధించగానే నీపై నీకు నమ్మకం ఏర్పడింది. కొన్నిసార్లు తెలియక తప్పుదార్లు పట్టవచ్చు—"

"యింత ఉపోద్ఘాతం దేనికి బాబాయ్?"

"అదే కోదండం అరెస్టు విషయం, నగా, నట్ర తీసుకుపోవటానికి తీసుకుంటే, పోలీసులను చూడగానే పారెయ్యరట్రా; రిమాండులో మూడు రోజులయితే కేసు కోర్టుకి వెళ్తుంది. జామీను ఉండటానికి నేను సిద్ధం, కాని నీవు చిక్కుల్లో ఇరుక్కుంటావని, అంతకంటే మరేంలేదూ."

"ఆలోచించు" అభివృద్ధి చెందాల్సిన వాడవు. ఫలానా అనను— అని అందరూ అంటే ఏం బావుంటుంది?" అధికారుల నుండి ఎక్స్‌ప్లనేషన్ వస్తే ఏం బావుంటుంది?" రవీంద్ర తలెత్తి చూశాడు. రంగనాథం కన్నులలో ప్రేమ వాత్సల్యం తప్ప మరేం కన్పించలేదు.

"మీరు వెళ్ళి రండి బాబాయ్. నేను అతన్ని విడుదలచేసే ప్రయత్నం చేస్తాను. మీరు శ్రమపడి యింత దూరం మళ్ళీ వచ్చారు."

"నీ శ్రేయస్సు కోరటం శ్రమట్రా పిచ్చివాడా! ఒక నిర్దోషి, బయట పడాలనే తాపత్రయం. అంతకంటే మరేంలేదు" రంగనాథం లేచాడు అతన్ని సాగనంపి మేడపైకి వెళ్ళాడు. చిట్టి, గౌరితో సరసా

లాడుతూ, నీళ్ళు పోస్తున్నాడు చెట్లకు. నవ్వుకుని కుర్చీలో వాలి కళ్ళు మూసుకున్నాడు. గౌరి రాగానే వీడికి ప్రాణం వస్తుంది అనుకున్నాడు.

## 2

"ఊయ్యాలా.... జంపాలా .... ఉయ్యాలా...." పాటకంటే జోరుగా ఊగుతోంది ఉయ్యాల, దానిపై కూర్చున్న చిన్నదాని వల్లెవాటు గాలికి రెపరెపలాడుతుంది.

"అహో—వనలక్ష్మివ లేక శాపగ్రస్తవైన దేవాంగనవా—" ఈ సారి ఆ యువతి తలెత్తిచూచింది. ఎదురుగావున్న సరుగుడుచెట్లవద్ద నవయౌవనంలో మిసమిసలాడే ఓ యువకుడు నిలబడివున్నాడు. అతని మెడలో కెమేరా వేళ్ళాడుతుంది. అతడు నాటకపక్కీలో అదే ప్రశ్న రెట్టించాడు.

"అంగన సింగన యెవ్వరినికాను, రత్తయ్య కూతుర్ని....రాజ్యలక్ష్మిని-చాలా ?" విసురుగా కళ్ళు ఎగురవేసింది.

"పొగరులో వింత అందముంటుందని నేడు తెల్సిందికదా...."

"ఛ, ఏమిటా నాటకపు వేషం, పట్నంలో నాటకాలాడి బ్రతికావా?" "ఎంతమాట?" అతను ఆశ్చర్యం నటించాడు. "నేను ఎవరినో తెలిస్తే అలా అనవు...."

"తెలుస్తూనే ఉందిగా... ఏదో రోడ్డుపై తిరిగే బాపతవి. గొట్టం ప్యాంటు పొట్ట కనిపించే షర్టూ హరి... హరి కొన్నాళ్ళుపోతే ఆడవాళ్ళ రవికెలు తొడిగేటట్టున్నారు ఈ మొగవారు." ఫక్కున నవ్వింది.

"ఏమో అనుకున్నాను. భలే మాటలు వచ్చే, మాసువర్ణపట్నంలో చదివించన్న మాటేగాని, వ్చ్ ఏంలాభం ? పొగరుతప్ప యిలా మాట్లాడితే" ఈసారి రాజ్యలక్ష్మి అతనివంక పరీక్షగాచూసింది. ఆమె ప్రశ్నకు జవాబు దొరికింది. ఉయ్యాలపై నుండి దూకింది,

"అయితే మీరు శంకరంబాబుగారి అబ్బాయా?"



"గ్రహించావన్నమాట" నవ్వాడు. రాజ్యలక్ష్మి కలవరపడింది. ఊరంతటికి మోతుబరి అతని తండ్రి తనెవరో అనుకుని ఏమేమో అంది.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్?"

"ఏంలేదు. నేనేదో తమాషా కన్నాను. మీ నాన్నగారితో చెప్పకండేం" అన్నది. అతను అడ వెగిరిపోయేలా నవ్వాడు.

"ఇంత చిన్న విషయాలువినే తీరిక మా నాన్నగారికి యెక్కడిది? పోనివ్వు. ఈసారి యిద్దరం ఉయ్యాల వూగుదాం రా" అతను వచ్చి ఉయ్యాలబల్లపై కూర్చుని ఆమెకు చోటు చూపాడు.

"ఛీ. సిగ్గులేదూ!" అంటూ కాళ్ళ పాంజేబులు మ్రోగించుకుంటూ పరుగులు పెట్టింది. "ఒక్క ఫొటో తీస్తాను" వెనకాల అతని అరుపులు వినిపించాయి. ఆ యువతి ఆగితేగా? అలావెళ్ళి ప్రక్కనేవున్న పొలం దగ్గర ఆగి ఊపిరి పీల్చుకుంది.

"ఏమిటమ్మాయ్ ఆ పరుగులు! కాస్త నెమ్మదిగా నడవకూడదూ?" జీతగాళ్ళు పీటిమళ్ళకు సరిగ్గా నీళ్ళు పెట్టారోలేదోనని తిరిగి చూస్తున్న చంద్రం అడిగాడు.

"అదికాదు చంద్రం, శంకరంబాబు కొడుకులేడూ? అదేపట్నంలో చదువుతాడే పేరేమో ఉందబ్బా! నాగేంద్ర అతనువచ్చి ఫొటో తీస్తానన్నాడు, తనతో ఉయ్యాల ఊగమంటే యిలా పరుగెత్తుకువచ్చాను." ఒగరుస్తూ చెప్పింది. చంద్రం కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"మంచిపని చేశావు నేనువస్తాను. నువ్వింటికి వెళ్ళిపో" ఆమె బుద్ధిమంతురాలిలా తలూపి ముందుకు సాగిపోయింది. ఆమె ఆలోచనలు సాగుతున్నాయి. చంద్రం తల్లిదండ్రులెవరో తెలియదు. పూజారి హనుమంతయ్యగారికి యెక్కడో దొరికితే తెచ్చిపెంచాడుట, ఊళ్ళో వున్న మెట్రికుచదువు చదివించాడు ఆ తరువాత చిన్నచిన్న ఉద్యోగాలకు ప్రయత్నంచేసి, లాభంలేక రత్తయ్యపొలంలో కౌలుదారుగా చేరాడు. ఇద్దరి జీతగాళ్ళ సాయంతో వ్యవసాయం చేస్తున్నాడు. మనసు మంచిది, ఒకరికి మేలేగాని కీడుచేయటం చూడలేదు.

"పెడితే పరుగులు లేకపోతే పెళ్ళి నడకనా!" నవ్వుతూ తిరిగి చూసింది. చంద్రం వస్తున్నాడు.

"ఎప్పుడూ లేంది ఈ వేళప్పుడు ఊళ్ళోకి బయలుదేరావేం?"

"నాతో ఏదోపని ఉందట. శంకరంబాబుగారు రమ్మని కబురు చేశారు వెడుతున్నాను. అలా మా యింటిముందుగా వెడుతుంటే శాంతక్కకు నేను ఊళ్ళోకి వచ్చానని చెప్పు. పిచ్చిది కాఫీ తీసుకుని పొలం వైపు వెడుతుంది" అన్నాడు. తలూపింది. ఊళ్ళో అడుగుపెట్టగానే చెరో వైపు చీలిపోయారు. తనకు నీడలేదుగాని దారినపోయే శాంతమ్మకు నీడ ఇచ్చాడు అనుకుంది రాజ్యలక్ష్మి.

చంద్రం వడివడిగా నడిచి శంకరం భవంతి చేరుకున్నాడు. ఇంటి ముందు జీపువుంది. అతను ఉన్నాడన్నమాట. నెమ్మదిగా వరండాలో అడుగుపెట్టాడు. చిన్నకుర్రవాడు బయటికి వచ్చాడు.

"వాసూ; నేను వచ్చానని నాన్నగారితో చెప్పు" వాసు లోపలికి వెళ్ళాడు. వరండాలో వ్రేలాడదీసిన నాయకుల ఫొటోలకేసి చూస్తూ నిల్చున్నాడు.

"ఏమోయ్ చంద్రం బావున్నావా?" శంకరం కంఠం వినిపించింది.

"బావున్నానండీ" వినయంగా చేతులు జోడించాడు.

"కూర్చో" నీతో ముఖ్యవిషయం మాట్లాడుదామని పిలిపించాను.

అతను కూర్చున్నాక ఎదుటి కుర్చీలో కూర్చొని, చెప్పమన్నట్టు చూశాడు చంద్రం.

"ఏంలేదు, ఆ మధ్య ఉద్యోగం కావాలని వచ్చినట్టు, గుర్తు. బి.ఏ. ఎం.ఏ. లకే ఉద్యోగాలు దొరకని కాలం కదా. అందుకే ప్రయివేటుగా ఏదైనా ఉద్యోగం యిస్తాను."

"మీ సహాయానికి చాలా కృతజ్ఞుడిని. అప్పుడు నాన్నగారి ప్రోద్బలంతో చెయ్యాలనుకున్నానండీ. ఉద్యోగం దొరకలేదని రత్తయ్యగారి పొలం కౌలుకు తీసుకున్నాను. జీతగాళ్ళను పెట్టుకున్నాను కావల్సినంత పని."



"వ్యవసాయం సంగతి నాకు చెప్పాలా? ఎన్ని అవస్థలని. పంట మీద వచ్చేదాన్ని నమ్ముకుంటే లాభంలేదోయ్! ఏ సమయం ఏమవుతుందో. ఇద్దరి జీతగాళ్ళను పెట్టానంటున్నావు. వాళ్ళు చూసుకుంటారు. నా దగ్గర మాత్రం పెద్దపనులేం వున్నాయి గనుక? నేను ఊళ్లో లేనప్పుడు కాస్త పొలం పనులు చూస్తూ వడ్డీలకిచ్చిన డబ్బు లెక్కలు వ్రాయటం, అప్పుడప్పుడు బట్టలకొట్టు, రేషన్‌కొట్ల వైపు చూసుకోవాలి. మా నాగేంద్ర చదువు చాలించి వ్యాపారం చూస్తానంటున్నాడు."

"నాన్నగారిని అడిగి చూడాలండీ!"

"నాన్నగారు మాత్రం వద్దంటారా? వందరూపాయలు జీతం యిస్తాను" ఆశగా చూశాడు.

"వద్దనరు కాని ఆయన చెప్పిన ఒక్కమాటవేస్తే మంచిది కదండి. ధూళిలో కల్సిపోయే నన్ను పెంచి పెద్దచేశారు. కన్న తల్లిదండ్రులెవరో తలుచుకునే తరుణ మెప్పుడు రానియ్యలేదు."

"చేశారు. కాదని యెవరంటారు. ఈ కాలంలో అదంతా గుర్తుంచుకునే వారేరి? అదంతా నీ మంచితనంలే. నీ మాట కాదనటం దేనికి? అలాగె అడుగు" అన్నాడు.

"వస్తానండి! ఏ సంగతి రేపు చెబుతాను" లేచాడు చంద్రం.

"ఏ సంగతి అంటున్నావు. అదనకూడదోయ్! నాకు వేరే మనుష్యులు దొరకకకాదు ప్రాధేయపడుతోంది. నమ్మకమైనవారు దొరకరని."

"మంచిది" పోబోయాడు.

"ఏమోయ్! నల్గురూ నీ గురించి ఏమేమో అంటున్నారు?"

"నా గురించా? అయినా నాకెలా తెలుస్తుందండీ?"

ఎవరో బజారున పోయే స్త్రీని యింట తెచ్చిపెట్టుకున్నావట."

"ఓ శాంతక్క విషయమా మీరు అడిగేది? ఓనాడు నాన్నగారు వంటమనిషి అంటూ వెంటబెట్టుకు వచ్చారు అన్నం లేక ఆవిడ ఆలయ ప్రాంగణంలో సొమ్మసిల్లిపోయిందట. యెవరని అడిగితే ఏడ్చిందట.

తనకు చచ్చిపోవాలని ఉందని గోలపెడితే, నాన్నగారు బ్రతిమాలి పని యిప్పిస్తానని తెచ్చారు. ఆమె మంచితనం ఆప్యాయత చూసి, పని మనిషిలా చూడలేకపోయాం."

"ఊరు పేరు ఏం చెప్పలేదా?"

"లేదండీ! తరచి అడిగితే తన దారి తాను చూసుకుంటానన్నది."

"ఇలాంటి మనుష్యులు ప్రమాదకరమైనవారు. పంపించెయ్యి."

"నచ్చనినాడు నేను మాత్రం యెందుకు తెచ్చుకుంటానండి?" అని బయటకి వచ్చాడు. వాకిట్లో నాగేంద్ర ఎదురుపడ్డాడు. అతన్ని చూడగానే చంద్రాని కెందుకో విముఖత కల్గింది. ఒంటినతికి పెట్టుకున్న గొట్టాం ప్యాంట్. పూలచారలు గుర్తుకుతెచ్చే గుడ్డతో పొట్టపైకి షర్టూ, నుదుటి నిండా వెంట్రుకలు, గుప్పుమనే రోజ్‌సెంట్ వాసన, స్టయిలుగా చేత్తో పట్టుకున్న సిగరెట్టు, పలుకరించకనే రెండు అడుగులు వేశాడు.

"ఎవరు నాన్నా ఈ మేనర్‌లెస్ మనిషి? మనకి విష్ చేయకుండా పోతున్నాడు."

"చాల్లే ఊర్కో, వారితో ఇలా మాట్లాడితే బాగానే ముందుకు వస్తావు" కసురుకున్నాడు శంకరం.

"నాన్నా! లైబ్రరీకి వెళ్ళి బుక్స్ తెచ్చుకోనా?" సువర్ణ ఇంట్లో నుండి వచ్చింది. సువర్ణకు కస్తూరి అని పేరు పెడితే బాగా సరిపోయేది, ముందు జుట్టంతా కత్తిరించి నుదుట పడేలా దువ్వుకుంది. చేతులులేని పసుపురంగు ట్వింక్విల్ నైలాన్ జాకెట్టూ శరీరంపై మెరిసిపోతుంది. పెద్దరింగు. వాటిక్రింద చిన్న చిన్న జూకాలు వ్రేలాడుతున్నాయి. పసుపురంగు జాకెట్టుపై నీలం చీర గమ్మత్తుగా కనిపిస్తుంది. పెదవుల రంగు ఒత్తుగా పులుముకున్నట్టు కనిపించింది.

"ఈ అవతారంతో బయటి కెళతావా?"

"గంటనుండి కష్టపడి చేసుకున్న ముస్తాబును అవతారమంటావా నాన్నా?" బుంగమూతి పెట్టింది.

"ఛీ, తగలబడిన ముస్తాబు వెళ్ళు. ఆ రంగు తుడుచుకో"



"అమ్మా నాన్నగారు చూడు" రాగం తీసినంత పనిచేసింది పదిహేడులో అడుగు పెట్టిన సువర్ణ. లోపలినుండి పార్వతమ్మ వచ్చింది.

"ఏమిటి తల్లీ?"

"నాన్నగారు చూడమ్మా! నా మేకప్పట బావుండలేదట" ఫిర్యాదు చేసింది.

"సరి, ఆయనకు అలాంటి విషయాలేం తెలుసు. ఊళ్లోవారి మాటలు విని నన్ను సాధించలేదూ? చిన్నప్పటినుండి తీసిన పక్కపాపిట మాన్పించలేదూ...."

"నీ భారతం తరువాత వినిపిద్దువుగాని మొదట కాస్త కూతురుని చూడు. అందచందాలు భగవంతుడిచ్చినవి. ఉన్న ఆకర్షణకూడా పాడు చేసుకుంటారా?"

"సంబడం, మీరు ఎర్రగా, బుర్రగా వుంటే మీ కూతురు ఎర్రగా ఉండేది, పాడు దేవుడు. నా రంగు మొగపిల్లల కిచ్చాడు. ఆడపిల్ల కివ్వ కూడదూ?"

"రంగు లేదని యెవరన్నారు? ఆ పెదిమల రంగు చూడు. తల్లివి ఆ మాత్రం శ్రద్ధ వహించకపోతే ఎలా?

"నేను శ్రద్ధ వహించాను కాబట్టే నా కూతురు కాస్త నాగరికత అలవర్చుకుంది. దర్జీవాడి దగ్గరున్న ఏ పంజాబీ దుస్తులు తెప్పించు కున్నావా సువర్ణా?"

"లేదమ్మా! ఇప్పుడు లైబ్రరీనుండి అటే వెళతానమ్మా" వెళ్ళిపోయింది సువర్ణ.

నాగేంద్ర గదిలో దూరి పాటలు పెట్టుకున్నాడు.

"పార్వతీ! రవీంద్ర అభిరుచులెరిగే పిల్లనలా పెంచుతున్నావా? చదువంటే ఏడుపు. పాడు వేషాలకేం తక్కువలేదు. డబ్బుందని పిల్లలు ఆడించినట్టు ఆడటమేనా?" తీవ్రంగా ప్రశ్నించాడు శంకరం.

"మీ మేనల్లుడు చేసుకోకపోతే దానికి మొగుడే దొరకడా? నా పెంపకానికి మీరేం వంక పెట్టనక్కరలేదు లెండి" విసురుగా లోపలికి వెళ్ళిపోయిందామె. ఆయన అక్కడే కూర్చుండిపోయాడు.

"కాఫీకి యింటికి రానవి రాజ్యలక్ష్మితో చెప్పకూడదూ? అరగంట నుండి ఒకటే ఎదురు చూడటం" చంద్రానికి శాంతమ్మ యెదురు వచ్చింది. రెండునెలల అనుబంధమే అయినా, ఆ ఆత్మీయత చెప్పరానిది.

"కాస్త శంకరంగారు పిలిస్తే వెళ్ళానక్కయ్యా?" ఆమె ముఖం నల్ల బడటం గమనించాడు చంద్రం. "రాజ్యం చెప్పలేదూ?"

"చెప్పలేదు. ఆయనెందుకు పిలిపించాడు?"

"ఆయన దగ్గర గుమస్తాగిరి చేయాలట"

"ఎన్ని గుండెలా మనిషికి?"

"బాగుందక్కయ్యా! మనం చేయగలవారం, ఆయన చేయించుకో దగినవాడు కోపం దేనికి?

"కోపం కాదులే...." తన భావాలను అదిమిపెట్టింది. వంట యింట్లో పీటవాల్చి, కొబ్బరిలౌజు వేయించిన పెనగలు పెటింది.

"ఫలహారం కూడా ఉందే" నవ్వుతూ కూర్చున్నాడు. ఇంతలో హనుమంతయ్య వచ్చాడు. "ఈరోజు ఏదో విశేషం ఉంది శాంతమ్మా! ఈ వేళప్పుడు చంద్రం ఇంటిదగ్గర కనిపించటమా?" నవ్వాడు హనుమంతయ్య.

తను ఊళ్ళోకి వచ్చిన పని వివరంగా చెప్పాడు.

"ప్రభుత్వ ఉద్యోగమంటే ఫరవాలేదు. ఇంత బ్రతుకు బ్రతికి గుమస్తా ఉద్యోగం చేస్తావుట్రా? మనకొచ్చేది చాల్లే!"

"మొదట నేను అలాగే అనుకున్నాను నాన్నగారు. ఓ రెండు మాంచి గిత్తల్ని కొనాలని వుంది. మనకిచ్చినపొలం క్రింద బీడు పెట్టిన పొలం దున్నుకోమంటున్నాడు రత్తయ్యగారు. కూలీలకు డబ్బు అది కావద్దా" ఆ ప్రసంగం వినడం ఇష్టంలేనట్టు శాంత పెరట్లోకి వెళ్ళింది. ఈసారి హనుమంతయ్య ఊరుకున్నాడు.

"నాన్నగారూ! శాంతక్కని మనింట్లో ఉండనియ్యటం శంకరం గారి కిష్టంలేదు. యేవేవో చెప్పారు."



"ఒకరి యిష్టా ఇష్టాలతో మనకేమిటి? మన దగ్గరేం తరగని ధనరాసులున్నాయని ఆమెని పిలిచానా ఏమిటి? పాపం నిరాశ్రయురాలని ఆశ్రయం యిచ్చాము. అది మానవులమైన మన కనీసధర్మం" అన్నాడు అతనివంక గౌరవపూరితమైన చూపులు విసిరి. నాన్నగారి వలెనే తనూ చేతనైనది నల్గురికి సాయం చేయాలని అనుకున్నాడు.

రెండవరోజే వెళ్ళి పనిలో చేరాడు. నూట ఇరవై రూపాయలతో అతను యెన్నో ప్రణాళికలు వేస్తున్నాడు. చంద్రాన్ని యెలావాడుకోవాలో అటు శంకరం ఆలోచిస్తున్నాడు. సాయంత్రం ఇరువురూ పొలాలవైపు వెళ్ళారు.

"చూడు చంద్రం మా సువర్ణ చదువు ఆపుతానంటుంది. డిగ్రీలు తెచ్చుకుని ఉద్యోగం చెయ్యాల్సిన ఖర్మ మా అమ్మాయికిలేదు. అది చూస్తుందని ఈ ఖాళీస్థలంలో పౌల్ట్రీ పెట్టాలనుకుంటున్నాను. ఈ ద్రాక్ష మొక్కలు పెట్టించాను చూచే తీరిక ఏదీ? ఇప్పుడు నాగేంద్ర చూచుకుంటాడు. కాస్త అప్పుడప్పుడు సాయంచెయ్యి."

"అలాగేనండీ" అన్నాడు. నిజంగా ద్రాక్షమొక్కలు పోషణ లేక తలలు వేళ్ళాడదీశాయి. పొలాలన్నీ చూచాక అతను వెళ్ళిపోయాడు, చంద్రం తన పొలాలవైపు వెళ్లాడు. అతను రెల్లుదుబ్బుదగ్గరఆగిపోయాడు. ఆకుపచ్చని నేత వరికిణీ పై పసుపురంగు జాకెట్టు, నల్లని వాయిల్ వల్లెవాటు వేసుకుని, ముఖాన పెద్దకుంకుమ బొట్టుతో, పచ్చని శరీరఛాయతో మెరిసిపోతూంది రాజ్యలక్ష్మి. ఉయ్యాల బల్లపై కూర్చుని దగ్గరగానిల్చున్న నాగేంద్రతో కబుర్లు చెబుతూంది. ఇద్దరూ విరగబడి నవ్వారు చంద్రం నిట్టూర్చి తనపొలం దారిపట్టాడు. అక్కడ పనులు చూసుకుని ఊళ్ళోఉన్న గ్రంథాలయంవైపు నడిచాడు. అక్కడ కరణంగారి కొడుక్కి సువర్ణకి వాదం జరుగుతోంది.

"మరోసారి ఇలాంటి మాటలంటే సహించేదిలేదు. రోజు వచ్చేది. ఆపుస్తకం ఈపుస్తకం అంటూ నానా గొడవచేసేది. మీనాన్న గొప్పయితే నీకు, మాకేం భయం. మాకూడు మేం తింటున్నాం."

"షటప్! మా నాన్నతో చెప్పి ఏం చేయిస్తానో చూడు" విసవిసా హైహీల్స్ జోళ్ళ చప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయింది సువర్ణ.

"ఏమిటి శ్రీపతి ఈగోల?"

"ఏంచెప్పాలిచంద్రం! ఈవిడగారు లైబ్రరీ పుస్తకాలకేవస్తుందో, వేషం ఊరంతా ప్రదర్శించాలనే వస్తుందో. వస్తూనో అలమరలన్నీ తిరగేస్తుందంటే నమ్మ. నంబర్ల వారీగా పెట్టిన పుస్తకాలు ఒక్కటి ఒకచోట ఉండవు. అందరిముందు నానామాటలంటుంది. అన్నీ చెత్తపుస్తకాలేనట లైబ్రరీలో ఉన్నవి."

"మంచి పుస్తకాల లిస్టు రాసివ్వమనకపోయావు."

"సరి అంత తెలివికూడానా! ఈవిడ ఆగడానికి జడిసి ఇక్కడ కూర్చుని చదువుకునేవారు రావటం మానేశారు. నలుగు నాల్గు విషయాలు తెలుసుకుంటారు. కాలక్షేపానికి కథలుంటాయని వారపత్రికలు తెప్పిస్తాం. రాగానే పట్టుకుపోతుంది. తిరిగి ఇవ్వదు. అడిగితే యెప్పుడో పట్టుకువస్తుంది. దాంట్లో సినిమాబొమ్మలు, వనితావాణి అన్నీ మాయం అవుతాయి."

"చిన్నపిల్ల లే. వాళ్ళ నాన్నగారితో నేను చెప్తాను. మా అక్కయ్యకో మంచి పుస్తకం కావాలట." అతను చూసిన లిస్టులోనుండి టాల్‌స్టాయ్‌వి ట్రాన్స్‌లేషన్స్, అడవి బాపిరాజు జాజిమల్లి తీసుకొని ఇంటిదారి పట్టాడు. అతని మనసులో రకరకాల ఆలోచనలు రేగుతున్నాయి. హనుమంతయ్య సాహచర్యంలో అతనికి శాంతి సహనాలు బాగా అబ్బాయి.

## 3

కలకత్తానుండి వచ్చే పూరి ప్యాసింజరులో నిండా జనమున్నారు. అక్కడ తల్లికి చూపాల్సినవి చూపి తిరుగు ప్రయాణం పెట్టుకున్నాడు రవీంద్ర. రెండురోజుల రైలుప్రయాణం, విసుగుపస్తోంది. కానిదుర్గాంబ ఇష్టానికి వ్యతిరేకించే సాహసంలేదు. తల్లీకొడుకులు సెకండ్ క్లాసు



కంపార్టుమెంటులో కునికిపాట్లు పడుతున్నారు, బండి నెమ్మదిగాపోతోంది అకస్మాత్తుగా బండి ఆగటం జనం గోల వినిపించింది.

"నువ్విక్కడే కూర్చో అమ్మా. నేనిప్పుడే వస్తాను." రవీంద్ర బండి దూకివెళ్ళాడు. ఏమిటో యెవరికి అంతుపట్టలేదు, దుర్గాంబకు కేకలు వినిపిస్తున్నాయి. విషయం అర్థం కావటంలేదు. హిందీ, బెంగాలీ, ఒరియా ఇంగ్లీషు అన్నిరకాల భాషలు వినిపిస్తున్నాయి. ప్రయాణీకులు మత్తు వదుల్చుకుని లేచి కూర్చున్నారు. కిటికీలోనుండి తల బయటిక పెట్టింది. జనము ఉరుకులు పరుగులు పెడుతున్నారు, రెండునిముషాల్లో తుపాకి కాల్పులు వినిపించాయి. ఒక ప్రయాణీకుడు కంగారుగా, సెకండ్ క్లాసు కంపార్టుమెంట్‌లోకి యెక్కాడు.

"ఏమిటండి?" దుర్గాంబ అడిగింది.

"ఈ చుట్టుప్రక్కల్లో ఓ గజదొంగ వెలిశాడు అతన్ని పట్టుకుంటే పదివేల రూపాయల బహుమతి ఇస్తారట. ఈ కంపార్టుమెంటులో ఉన్నాడని వార్త అందినదట. ట్రైన్ ఆగగానే దూకాడంటున్నారు. పోలీసులు తరుముతున్నారు." ఒకతను చెప్పాడు.

"నారాయణ సింహనేనా బాబూ!" మరొకరు అడిగారు హిందీలో.

"ఆఁ అతనే." మొదటి అతను జవాబు చెప్పాడు. అతని మాట వింటూనే దుర్గాంబ యెదుట సీటుపై కూర్చున్న యువతిమూర్ఛపోయింది. కంపార్టుమెంటులో ఉన్న నల్గురు ఆడవారు ఆమెచుట్టూ చేరారు,

రవీంద్ర కంపార్టుమెంటులో గుమికూడిన మనుష్యుల్ని చూడగానే అతనికి భయంవేసింది. తల్లికేం ప్రమాదం జరుగలేదుకదా?

"ఏమైందండీ?" మనుష్యుల్ని తప్పించుకుంటూ అడిగాడు.

"ఏం లేదురా బాబూ! అమ్మాయి యెవరో దొంగాడిపేరువింటూనే పడిపోయింది." అదుర్దాగా అన్నదామె,

"కాస్త ఆ అమ్మాయికి గాలి రానివ్వండర్రా!" మరెవరో అరిచారు. ఈ లోపల గార్డు విజిల్ ఊదాడు. అందరూ తమ తమ స్థానాలలో కూర్చున్నారు. మూర్ఛపోయిన అమ్మాయి పార్వతమ్మ ఒడిలోనుండి లేచి కూర్చుంది.

"ఎందుకమ్మా. అంత భయపడినావు?" ప్రేమగా ఆ అమ్మాయి వీపు నిమిరింది.

"ఏం చెప్పనమ్మా!" దుర్గాంబ భుజం పై వ్రాలి భోరున ఏడ్చింది.

"ఫరవాలేదు, తరువాత నెమ్మదిగా చెబుదువుగాని ఊర్కో..... ఊర్కో" ఓదార్చి ఫ్లాస్కులోని కాఫీ తీసియిచ్చింది. ప్రక్కనే కూర్చున్న రవీంద్ర పరీక్షగా ఆ అమ్మాయిని చూశాడు. కోలమొహంతో, చామన చాయతో, అమాయకంగా కనిపిస్తుంది. నుదుట దోసగింజంత బొట్టు, సాదా వాయిల్ చీరా, నేతజాకెట్టు వేసుకుంది. చేతులకు లావాటి ప్లాస్టిక్ గాజులున్నాయి. పెద్ద పెద్ద కళ్ళు నీటితోనిండి మరీ పెద్దవిగా కనిపిస్తున్నాయి. అలా చూస్తునే నిద్రపోయాడు. బండిలో ఆ అమ్మాయికి దుర్గాంబకు పరిచయం ముదిరింది. భోజనం, ఫలహారం వారితోపాటు అమ్మాయికి తెప్పించింది. బండి కాజీపేటలో ఆగినప్పుడు అసలు సంగతి అడిగింది దుర్గాంబ.

"ఎక్కడికి ఒంటరిగా వెళ్తున్నావమ్మా?"

"ఏదైనా ఉద్యోగం చూసుకుందామని హైద్రాబాద్ వెళ్తున్నానమ్మా, మెట్రిక్యులేషన్‌వరకు విశాఖలో చదువుకున్నాను."

"అక్కడెవరయినా బంధువులున్నారా?"

"ఒకప్పుడు మా అమ్మ బ్రతికివున్న కాలంలో—ఇప్పుడెవరూలేరు"

"అమ్మ చనిపోయిందా?"

"అమ్మేకాదమ్మా. నాకీ ప్రపంచంలో చెప్పుకోదగ్గ బంధువులెవరూ లేరు. భగవంతుడొక్కడే. అతన్ని నమ్ముకునే బయలుదేరాను." ఈసారి ఆమె కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి,

"ఊర్కో, ఏం చేస్తాం?" దుర్గాంబ ఆలోచనలో పడింది.

"అమ్మగారూ! మీకెవరయినా తెల్సినవారుంటే ఉత్తరమిస్తారా! వారిద్వారా ప్రయత్నిస్తాను," దీనంగా చూచింది.

"ఒంటరి దానవు. అమాయకురాలవు. ఆ మహాపట్నంలో ఎలా ఉంటావమ్మా. ఉద్యోగం మా ఊర్లో దొరికితే చేస్తావా?"

"తప్పక. మీలాంటి చల్లని తల్లి నీడకంటే నేను కోరేది ఏం



లేదమ్మా." సంతోషంగా అంగీకరించింది. తల్లి మాటలకు రవీంద్రచికాకు పడ్డాడు. ఆ పిల్ల మోసకత్తో, బజారు మనిషో ఏం తెలియదు. అమ్మకు ఆలోచనేలేదు." అనుకున్నాడు.

మరు రోజు కొత్త అమ్మాయితో తల్లీ, కొడుకులు ఇల్లు చేరుకున్నారు. చిట్టి ఆదుర్దాగా ఎదురుగావచ్చాడు. దుర్గాంబకు నమస్కారం చేశాడు.

"ఏరా అలా డీలా పడిపోయావు." దుర్గాంబ నవ్వుతూ అడిగింది.

"జ్వరం వచ్చిందమ్మగారూ." సామాన్లు యింట్లోపెట్టి క్రొత్త యువతివంక కళ్ళప్పగించి చూశాడు.

"మన బంధువులమ్మాయిరా. మనవద్దే ఉంటుంది." రామ్మా దుర్గాంబ హాల్లోనుండి గదిలోకి వెళ్ళింది. వెనకాల అమ్మాయి వెళ్ళింది. తల పంకించి రవీంద్ర పైకి వెళ్ళిపోయాడు.

"నీ పేరేమిటమ్మా?"

"ఇందుమతి" మృదువుగా చెప్పింది.

"నీకేం భయం లేదమ్మా ఇందుమతి. చూస్తే పెద్దింటి బిడ్డలాగున్నావు ఈ యింట్లో నీకిష్టమొచ్చినంత కాలం ఉండు. చిట్టితో వరండాలోని గది ఖాళీ చేయిస్తాను. నాకు తోడుంటావు, మావాడు వాడి పనిలోనే మునిగిపోతాడు. మూడేళ్ళనుండి పోరితే మొన్న తీసుకెళ్ళాడు. అటు వైపు రేపు మా మరిదిగారువస్తే ఉద్యోగంగూర్చి ప్రయత్నిద్దాం."

"మీ దయకు ఎలా కృతజ్ఞత చెప్పాలో తెలియటంలేదు అమ్మగారూ,"

"ఆ గారూ, గీరూవద్దు "అమ్మా" అని పిలువు, చాలు."

"అంతకంటే నా కేం కావాలి" ఊరిన కంటినీరును బలవంతంగా అదిమిపట్టింది, ఇందుమతి,

"అమ్మా!" బయటినుండి రవీంద్ర పిలుపు వినిపించింది,

"అబ్బాయి పిలుస్తున్నాడమ్మా. ఈ ప్రక్కనే స్నానాలగది ఉంది,

స్నానం చేయి, నేను వెళ్ళి చిట్టితో కాఫీ పంపుతాను" పార్వతమ్మ వెళ్ళిపోయింది, మంచం ప్రక్కనున్న తుంగచాప పై కూర్చుని తన పొడుగాటి జుట్టు విప్పింది, చిట్టి కాఫీ తెచ్చి పెట్టాడు,

హాల్లో తల్లీ కొడుకులు ఆమె విషయమే చర్చిస్తున్నారు, రవీంద్ర తల్లివంక అసహనంగా చూశాడు,

"నీ మాటే నీదమ్మా, ఊరు, పేరుతెలియదు యెలాంటిగుణమో"

"అపరా నీ సందేహాలు, పేరు చెప్పింది, మనిషన్నాక ఎక్కడుంటే అదే ఊరు, గుణం నాల్గుగురోజులుపోతే తెలుస్తుంది."

"నేను చెప్పేది చెప్పాను కాస్తకనిపెట్టి మాత్రం ఉండు, మామయ్య ఉత్తరం వ్రాశారు. వాళ్ళ సువర్ణకేం తోచటంలేదుట, ఈ రోజు వస్తుందట,"

"పిచ్చిది చదువెందుకు మానిందో? సాయంత్రం కాస్త జ్ఞాపకంతో వెళ్ళి తీసుకురా రవీ,"

"అలాగే. యెందుకో డి.ఎస్.పి. రమ్మన్నారు, వెళ్ళివస్తానమ్మా" త్వరగా అతని ఇల్లు చేరుకున్నాడు. యెప్పుడూ నవ్వుతూ మాట్లాడుతూ "ఇక్కడకూడా ఫార్మాలిటీస్ ఏమిటోయ్" అనేవాడు. ఈ రోజు రవీంద్ర నమస్కారానికి తల పంకించి ఊరుకున్నాడు, అది అవమానంగా భావించాడు, వెనక్కు తిరగబోయే అంతలో విచక్షణ మేల్కొన్నది, తొందరపాటు కూడదు. అనుకున్నాడు,

"పిలిచారట సర్" సహనాన్ని తెచ్చి పెట్టుకుంటూ అడిగాడు,

"కూర్చో" రవీంద్ర కూర్చున్నాడు, ఒకరిని ఒకరు పరీక్షగా చూసుకున్నారు!

"కోదండాన్ని విడచి పెట్టి నందుకు యెన్ని వేల రూపాయలు తీసుకున్నావేం!" అది నిజమో, తమాషాయో తెలుసుకోలేకపోయాడు రవీంద్ర. అయోమయంగా చూశాడు. ఆ విషయము నిజమైతే కోపం వచ్చేది,

"మీరు ఏం మాట్లాడుతున్నారు సర్? నేను....నేను లంచం తీసుకోవటమా! యెవరన్నారు? మీరెలా నమ్మారు?"



"మరి నమ్మక ఏంచేయాలి? చేతికి చిక్కిన కోదండాన్ని వదిలి పెట్టావు!"

"అతడు నిర్దోషి అని నమ్మాను సర్."

"మిస్టర్ రవీంద్రా! ఇది పోలీసు డిపార్టుమెంటు ఇక్కడ నమ్మకాలు, బంధుత్వాలు మరిచిపోవాలి. నాకు తెలుసు. నీ పేరుమీదుగా ప్రముఖ వ్యాపారవేత్త అయిన రంగనాథంగారు లంచం పుచ్చుకుని కోదండాన్ని విడిపించారు."

"అబద్ధం సర్, ఇదంతా అబద్ధం." అరిచాడు రవీంద్ర.

"ఏమిటి అబద్ధం? కోదండం దొంగతనం చేయటమా? నువ్వు అరెస్టుచేయటమా? రంగనాథంగారు నిన్ను కలుసుకుని అతన్ని విడిపించడమా?"

"అవన్నీ నిజమే. అతను లంచం తీసుకోవటము అబద్ధం." అన్నాడు.

"నిన్ను నిరూపించమంటావా? నీ అంతట నీవే తెలుసుకుంటావా?"

"నేనే తెలుసుకుంటా సర్, రంగనాథంగారు నాకు పితృసమానులు ఆయన అవమాన పడటం నేను సహించలేను. వారం రోజులు గడువివ్వండి సర్. కోదండాన్నిపట్టి అప్పగిస్తాను, దోషి అయితే మాత్రమే."

"యస్. విష్ యు సక్సెస్" రవీంద్ర థాంక్స్ అయినా చెప్పక బయటికి వచ్చాడు. అతనికి బుర్ర మొద్దుబారి పోతోంది. నేరుగా రంగనాథం గారింటి కెళ్ళాడు. నౌకరెదురు వచ్చాడు,

"అమ్మాయిగారూ, అబ్బాయిగారు పట్నంవెళ్ళిపోయారు బాబూ, అమ్మగారు, అయ్యగారు. కోదండంగారింటికి భోజనానికి వెళ్ళారు." ఒక అరగంట వారికోసం ఎదురుచూశాడు, ఒకవేళ రంగనాథాన్ని కల్సుకుంటే నిజం చెబుతాడా! ఆలోచిస్తుండగా అతని దృష్టి రంగనాథం టేబిల్ పైనున్న ట్రయాంగులర్ స్టాండ్ దెరిలో అతని పర్సనల్ ప్రోగ్రామ్స్‌రాసి ఉన్నాయి. అతనేదో పనిమీద బెంగుళూరు వెళ్తున్నాడు,

వారం రోజులు అక్కడనే వుంటాడు. రవీంద్ర ఉత్సాహంగా లేచాడు. పనివాడితో చెప్పి బయటపడ్డాడు. కడుపులో మంట బయలు దేరింది. దగ్గరలో వున్న కాంటీన్‌లోదూరి టిఫిన్ చేసి, టీ త్రాగాడు. అప్పటికి సాయంత్రం ఆరు దాటింది. తన ఆఫీసుకు వెళ్ళి కాగితం కలం తీసుకుని చక్కగా అక్షరాలు కుదిర్చి, నాల్గు పంక్తులు రాసి కవరులో పెట్టి కోదండం అడ్రసు రాశాడు.

"అలీ!" ఒక జవాను వచ్చి నిల్చున్నాడు. నలభై ఏండ్లు దాటినా దృఢంగా, కండలు తిరిగిన శరీరంతో కుర్రాడిలా కనిపిస్తాడు.

"అలీ!" ఈ ఉత్తరం రేపు మధ్యాహ్నము కోదండం ఇంట్లో యిచ్చి, స్టేషనుకు వెళ్ళి ఆంజనేయుల్ని తీసుకుని వచ్చి, మా యింటి కాంపౌండులో యెక్కడయినా దాక్కోండి. విజిల్ వెయ్యడం మంచిది కాదు. రేడియో ఫుల్ వాల్యూమ్‌లో తిప్పుతాను. అప్పుడు మీరు రావాలి హాల్లోకి."

"ఓ. కె. సర్" సెల్యూట్ చేశాడు అలీ. మరో జవాను సుందరం రాయుడింట్లో దొంగతనము జరిగిననాడు అరెస్టయిన వారిలో ముత్తు అనే అతన్ని తన్ని నిజాన్ని కక్కించామని చెబుతుంటే శ్రద్ధగా విన్నాడు అప్పటికే యెనిమిద దాటింది గంట. వడివడిగా యింటి వైపు నడిచాడు. నెలరోజులక్రితం సంగారెడ్డికి వెళ్ళి వస్తుంటే అతని మోటారు సైకిలు జావాకి యాక్సిడెంట్ అయింది. గరాజ్‌కి యిచ్చి వచ్చాడు. పోయితెచ్చు కోవటమే పడలేదు. రెండు మూడు రోజులలో వెళ్ళి తెచ్చుకోవాలి అను కుంటూ ఇల్లు చేరినాడు. యింట్లోనుండి సువర్ణ గొంతు పెద్దగా విని పిస్తూంది.

"రాత్రిపూట ఒంటరిగా యెలా వస్తానను కున్నావత్తయ్యా?"

"నుళ్ళీ అదే మాట. నేను వాడితో చెప్పానంటే నమ్మవేం? వెళ్తానన్నాడు. నీకు ఆత్రం. నీవే ప్రక్కనుండి వచ్చావో. అతనే ప్రక్కనుండి వచ్చాడో, వాడు రానీ తెలుస్తుంది" దుర్గాంబ నచ్చ చెబుతూంది. రవీంద్ర గతుక్కుమన్నాడు. తన పనులు చేసుకుంటూ ఆ విషయమే మరిచాడు. నెమ్మదిగా యింట్లో అడుగు పెట్టాడు.



"ఏంరా అబ్బాయి స్టేషనుకు వెళ్ళలేదా?"

"వెళ్ళకుంటేనేం? మరదలుగారు క్షేమంగా యిల్లు చేరిందిగా, నాకీ రోజు చాలా పని ఉందమ్మా అందుకే మరిచిపోయాను."

"అవునులే, నేనంటే నిర్లక్ష్యం. మాదే తప్పు యిలా రావటం."

"మీదంటే యెంతమంది తప్పేమిటి? నిజం చెప్పాను నమ్మ. చిట్టితో వడ్డించమని చెప్పమ్మా."

"మధ్యాహ్నం భోజనాన్నే మరిచిపోయారు సువర్ణా మీ బావ, రా" మేనకోడలి చెయ్యిపట్టి లాక్కుపోయింది. రవీంద్ర భోజనాలబల్ల దగ్గరకొచ్చి, మరో కొత్త వ్యక్తిని చూచి. ఉదయపు సంగతి గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇందుమతి తలెత్తకనే నాల్గు ముద్దలు తిని కంచంలో చేయి కడిగి కూర్చుంది.

"అయ్యో అదేం తిండమ్మా. నువ్వు త్వరగా వస్తే అమ్మాయిని తీసుకుని బాబాయి దగ్గరకు వెళ్దామనుకున్నామురా"

"ఇప్పుడేం మునిగిపోయింది. రేపు వెళ్ళవుగాని.... మరిచేపోయాను. బాబాయి వారం రోజులు టూర్ వెళ్తున్నారు."

"వెళ్ళవచ్చావా! అమ్మాయి ఉద్యోగం మాట యెత్తావా?"

"బావుందమ్మా. నాకేం పనిలేదా? నా ఆఫీసు పనిమిద వెళ్ళాను. వారు మరోచోటికి వెళ్ళారు." తల్లీకొడుకుల మాటలు తెమిలేటట్టులేవు. సువర్ణ చెయ్యి కడిగి త్రస్సుమూర్చుకోవటానికి వెళ్ళింది. ఇందుమతి తన కోసం ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్ళింది.

"పిల్ల యెంత పనిమంతురాలని, హాలంతా చక్కగా సర్దింది. పెరట్లో ఎండిపోతున్న మొక్కలకు పాదులుచేసి నీళ్ళుపోసింది. ఆ అమ్మాయిని చూచి మన చిట్టి ఈరోజు ఉరికి ఉరికి నీళ్ళు పోశాడు."

"రోజూ పోద్దామనే అనుకుంటాను మరిచిపోతానమ్మా?"

"నీకు ఒకటి జ్ఞాపకముండీ ఏడుస్తుందిటరా! నిజం రవీ, ఇందుమతి మంచి అమ్మాయిరా!"

"ఒక్కరోజులో ఆమె మంచితనం ఏం తెల్సిందమ్మా! అదంతా నీ మంచితనం. మంచితనం కూడా కొన్నిసార్లు ప్రమాదం తెస్తుందమ్మా."

"మంచితనమే మనుష్యుల్ని కాపాడుతుందని నా భావన, ఊర్కో" అని లేచివెళ్ళింది.

"సువర్ణా నా గదిలో పడుకుందువు రావే"

"నాకు వేరుగానే బావుంటుంది అత్తయ్యా" అత్తగదిలో పడుకొంటే తను యెంతో గోలచేసి కుట్టించుకున్న నైట్ గౌను వేసుకోవటం కుదరదు.

"ఏం పిల్లవే ఇంటిదగ్గర కబుర్లుచెబుతా వనుకుంటే."

"ఏం కబుర్లున్నాయి పెద్దనాన్నగారింటికి వెళ్ళి పదిహేనురోజులున్నావు. మా యింటికి రాలేదని అమ్మా, నాన్న కోపంగా వున్నారు."

"ఇంటికి వచ్చి వద్దామనుకుంటే. దుర్గాపూర్‌లో బావస్నేహితుడున్నాడట రమ్మని రాశాడు. అలాగే వెళ్ళి కలకత్తా, పూరి అన్నీ తిరిగి ఈరోజునే వచ్చింది. సువర్ణ యెదుటగది తలుపులు బిగించుకుంది.

"నేను క్రింద పడుకోనా అమ్మా" ఇందుమతి వచ్చి అడిగింది. దుర్గాంబకు కొడుకు హెచ్చరిక గుర్తుకువచ్చింది. అయినా గేటుదగ్గర కుక్కలేదు అనుకుని పడుకోమని చెప్పింది. దుర్గాంబ తరచితరచి అడిగితే క్లుప్తంగా తన విషయాలు చెప్పింది.

చిన్నప్పుడే అమ్మ చనిపోయింది. నాన్నగారు నన్నూ అన్నయ్యను ప్రాణంగా పెంచారు. ఏమైందో ఒక అర్ధరాత్రి మేలుకునే సరికి నాన్న నన్ను భుజంపై వేసుకుని పరిగెత్తుతున్నాడు, అలా వెళ్ళి నాన్న రైలు బండి ఎక్కారు. మర్నాడు నన్ను విశాఖలో కాన్వెంటులో చేర్పించాడు. అన్నయ్యకొసం అడిగితే వెళ్ళి వెతుక్కుని వస్తానన్నాడు, ఎప్పుడు నాన్న ఒంటరిగా వచ్చేవారు, అన్నయ్య విషయం అడిగితే కంట తడిపెట్టుకునేవారు, బంధువులను, తెలిసిన వాళ్ళందరినీ మరిచిపోయాను నిర్లిప్తంగానా చదువు పూర్తిచేశాను, కాలేజీలో చేర్పించి, సన్నేమో చేస్తానన్న నాన్న ఎక్కడున్నారో ఏమైపోయారో ...." వెక్కి వెక్కి ఏడ్చింది, దుర్గాంబ మంచం దిగి ఇందుమతిని ఓదార్చింది,

"ఊర్కో ఎక్కడికి వెళ్తున్నది చెప్పలేదా?" లేదన్నట్లు తలూపింది.



"బ్రతికి ఉంటే ఎప్పుడైనా కలుస్తారు. ఊర్కో నేనున్నానుగా" ధైర్యం చెప్పింది. అలసి ఉన్నారేమో ఇద్దరూ బాగా నిద్రపోయారు.

మర్నాడు సువర్ణ సినిమా ప్రస్తావన తెచ్చింది.

దుర్గాంబగారు భక్తి రసపూరితమైన వాటికే వెడుతుంది. ఆ మాటే చెప్పింది.

"ఈపూట యింట్లోనే ఉన్నాడుగా బావను రమ్మను."

"సరి. ఇంట్లోఉన్నా డ్యూటీపై ఉన్నట్టేలెక్క, నిన్నెవరు యెత్తుకుపోరుగాని ఒంటరిగా వెళ్ళిరా" పరిహాసంచేశాడు.

"ఆ సంగతి నువ్వేం చెప్పనక్కరలేదులే." మూతి తిప్పుకుని వెళ్ళింది సువర్ణ. రవీంద్రకు గేటు తీసుకుని కోదండం రావటం కనిపించింది. త్వరగా హాల్లోకివచ్చి రేడియో తిప్పికూర్చున్నాడు.

"నమస్కారం బాబూ!"

"ఓ, యెవరూ! కోదండంగారా రండి నమస్కారం. ఇలా దయచేశారు. కూర్చోండి" లేవకనే కుర్చీ చూపాడు. అతను కూర్చున్నాడు.

"మీరు రాత్రి బాబుగారితో ఏదైనా మాట్లాడారా?"

"ఆఁ.... ఏం?" అన్నాడు సాధ్యమయినంత సహజంగా.

"ఏం లేదు. ఆయనేదో ఉత్తరంరాసి ఊరికి వెళ్ళారు." జేబులో నుండి కాగితం తీసి పట్టుకున్నాడు. రవీంద్ర పెదవులపై చిరునవ్వు వెల్సింది. ఓరగా దానివంక చూచాడు.

"ఏం రాశారు?"

"మీరేమో అడిగారట."

"ఊఁ...."

"అంత మొత్తం యెక్కడ తేనూ? రిమాండు నుండి విడుదల అయినరోజు వెయ్యిరూపాయలు పంపాను" ఉలిక్కిపడినాడు రవీంద్ర. బయటికి కనిపించనీయలేదు.

"అయితే మాత్రం ఒక్కరాత్రిలో వేలకువేలు వస్తాయి,"

"ఏం వస్తాయిబాబూ! చేతిక్రింది వారిని పైవారిని సంతోషపెట్టాలి. మీలాంటి పెద్దలు చిన్నచిన్న మొత్తాలు పుచ్చుకోరాయె."

"లాభం లేదండి! మీకోసం నేను డి. ఎస్. పి. గారితో చీవాట్లు తినాల్సి వచ్చింది.

"ఈ రెండువందలు ఉంచండి. తరువాత చూద్దాం. ఎలాగో ఆవెర్రి వెధవను పారిపొయ్యేలా చేస్తిరా మీరడిగినమొత్తం యిస్తాను" రవీంద్రకు అంతా అర్థం అయింది. ఇంకొంచెం నిదానం వహిస్తే బావుండేది. ఆవేశాన్ని అణుచుకోలేకపోయాడు.

"కోదండంగారూ మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాను...."

"యెందుకూ?" కోదండం చిత్రంగా చూచాడు.

"దొరలా చెలామణి అవుతున్న దొంగవు కాబట్టి. నాకే లంచమివ్వాలనా? యెంత ధైర్యం?"

"మీరే కదా రంగనాథం గారిని అడిగింది." రవీంద్ర ఫక్కున నవ్వుతూ రేడియోవైపు వెళ్ళాడు.

"మీ నిజస్వరూపాలు తెల్సుకుందామని చిన్న నాటకం ఆడాను. నీపైన అనేకమైన కంప్లయింట్సు ఉన్నాయి."

"నాటకమా?" కోదండం కళ్ళు ఎర్రబడ్డాయి. రవీంద్ర రేడియో ఫుల్‌వాల్యూమ్‌లో ట్యూన్ చేశాడు. వివిధభారతినుండి పాటలు వస్తున్నాయి.

"ఇన్‌స్పెక్టర్! నీకే తెలివి ఉందనుకోకు. నీవు రంగనాథంగారి బంధువని నమ్మాను" అతని లాల్చి జేబునుండి పిస్టల్ బయటికివచ్చింది, అనుకోని ఈ సంఘటనకు స్థాణువై పోయాడు రవీంద్ర. పిస్టల్ పేలింది. తన పని అయిందనుకున్నాడు. కోదండం పిస్టలు గురి తప్పింది. ప్రేలి కిందపడింది. తలుపులో కర్రతో ఇందుమతి నిల్చుంది. ఆమెను త్రోసుకుంటూ వచ్చిన పోలీసులు కోదండాన్ని బంధించారు.

"తీసుకెళ్ళండి" రవీంద్ర మాటలు వింటూనే అతన్ని లాక్కుపోయారు. వరండా దాటకమునుపే పోలీసు వ్యాను వచ్చింది.

"చాలా థాంక్స్! మీరు నా ప్రాణదాతలు." ఇందుమతివైపు కృతజ్ఞతా పూర్వకంగా చూసి, బయటికి వెళ్ళాడు.



"చిట్టి, గౌరీ, దుర్గాంబ పరిగెత్తుకువచ్చారు. వారికి పిస్టల్ చప్పుడు వినిపించింది. ఆమె ఇందుమతివంక అనుమానంగా చూసింది.

"నా గదిలో కూర్చుని బూజు దులుపుదామని అనుకున్నాను. మీ అబ్బాయిగారు ఎవరితోనో ఘర్షణ పడుతున్నారు. వరండాలోకి కర్ర తీసుకు వస్తుంటే ఆ వచ్చిన వ్యక్తి పిస్టల్ తీయడం కనిపించి. అరిస్తే లాభంలేదని కర్ర అతని చేతిపైకి విసిరాను, పిస్టల్ ప్రేలింది. గాని ప్రమాదం జరుగలేదు...."

"ఎవడమ్మా, నా తండ్రిపై పిస్టల్ పేల్చినాడా! మా యింటికి ప్రాణదాతగా వచ్చావా తల్లీ!" ఇందుమతిని కౌగిలించుకుని ఆనందబాష్పాలు రాల్చిందామె. రవీంద్ర అంటే ఆ యింటికి ప్రాణం. అతన్ని రక్షించిన ఇందుమతి అంటే నౌకర్లకు అందరికీ గౌరవం ఏర్పడింది. అరగంట తరువాత తిరిగివచ్చిన కుమారుడ్ని కౌగలించుకుని భోరుమంది,

"ఏం ప్రమాదం జరుగలేదుకదా. యెందుకమ్మా?"

"మొదటినుండి మొత్తుకుంటున్నాను ఈ ఉద్యోగం మనకొద్దురా అని."

"నువ్వే చెబుతావు కదమ్మా! మృత్యువు ఎక్కడున్నా వదలదని."

"ఊరొక్క అప్రాచ్యపు మాటలూనూ నువ్వు" అందరూ ఆ సంఘటన చెప్పుకుంటున్నా రవీంద్ర తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. లంచాలు తీసుకుంటూ, కోదండం నిజస్వరూపం తెలిసి, అతన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడా రంగనాథం, లేక ఇరువురూ తోడుదొంగలా? రంగనాథం గురించి చూచాయగా విన్నాడుగాని, గిట్టనివాళ్ళ ప్రచారం అనుకున్నాడు. రేపు కేసు కోర్టుకు వెళ్ళితే అన్నీ బయటపడతాయి. తన్ని అపార్థం చేసుకుంటే. అతను కోదండం పనులలో భాగస్థుడని తేలితే నరేంద్ర, మాధవి భవిష్యత్తు ఏమవుతుంది? తల పగిలిపోసాగింది. కాసేపు ఆ విషయాలు మరిచిపోవటానికి పేపరు తీశాడు. మొదటిపేజీలో చిరునవ్వులు చిందిస్తున్న రంగనాథం ఫోటో ఉంది. ఆత్రంగా క్రింద వివరాలు చదివాడు. ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ నిర్మాత శ్రీ రంగనాథంగారిని ప్రజలకు

పరిచయం చేయటం సాహసమే అవుతుంది, క్రిందటి... వారంనాడు ప
పల్లి సంధ్య శ్రీ సేవాసదనానికి ప్రారంభోత్సవంచేస్తూ తనచేతనై
సాయం శ్రీ అభ్యుదయానికి చేస్తానన్నారు. పూజ్యులు స్వర్గీయులై
శ్రీ బాపూజీ మరియు కందుకూరి వీరేశలింగంగారివంటి పెద్దల అడు
జాడలలో నడుస్తామన్నారు. వారి ప్రతి రక్తపుబొట్టు ప్రజాక్షేమాని
వినియోగిస్తామన్నారు. నిరాడంబరులు. నిగర్వి. అల్పాహారంవిందుజరు
తున్నప్పుడు ఎవరో అతన్ని ప్రశ్నించారు. "మీకింత పలుకుబడి ఉం
కదా! రాజకీయాలలో ఎందుకు ప్రవేశించరు? తేలికగా మీరు ఓట్లు గెల
కుంటారు," అన్నదానికాయన నవ్వుతూ. "ప్రజాసేవకంటె పద
వ్యామోహం పెరుగుతుంది. ఇలాగే ఏదో కాలక్షేపం కానివ్వండి" అన్నా
నిజంగా ఆయన అన్నమాట వేలలో ఎన్నతగినది. సేవాసదనానికి అప్ప
కప్పుడు అయిదువందల రూపాయల విరాళం యిచ్చారు...." యింకో సా
అయితే ఆ పేపరు పట్టుకుని తల్లిదగ్గరకుపోయి అంతా చదివి వినిపించేవా
కాని ఈరోజు అతని బుర్ర గిర్రున తిరుగుతోంది. "రిమాండునుండి వి
దల అయిననాడే వెయ్యిరూపాయలు యిచ్చాను." కోదండంమాట చెవు
గింగురుమనసాగింది. పేపరలా పట్టుకుని ఎంతసేపుకూర్చున్నాడో తెలియ

"బాబుగారూ! కాఫీ!" చిట్టివచ్చి ట్రే బల్లమీద పెట్టాడు.

"అమ్మ ఏంచేస్తున్నారురా?"

"బయటకి పోవటానికి తయారయ్యారు బాబూ!" త్వరగా కా
ముగించి బయటికి వచ్చాడు. దుర్గాంబగారు గౌరికి పనులు పురమా
స్తూంది.

"ఎక్కడికమ్మా?"

"నీవు చిన్నపిల్లాడివికావు, పెద్దమనిషివికావు. ఎన్నిసార్లు చెప్పా
అలా అడగవద్దని" చిరుకోపం ప్రదర్శించింది.

"నేను మరిచేపోయాను." నవ్వేశాడు.

"ఈరోజు ఎంత పెద్దగండం గడిచింది, అలా పూజారిగారిన
రేమో చూసి శనివారం అభిషేకానికి ఏర్పాటుచేసి వస్తా. ఇందుమతికేదై
పనిచూడమని పిన్నితో చెప్పివస్తా."



"పిన్ని సీలా ఇంట్లోనే ఉంటుంది. ఆమెకేం తెలుసమ్మా?"

"బాబాయి వచ్చాక చెబుతుంది."

"నువ్వు నాతో చెప్పొచ్చుగా. అప్పుడే నాపై అంతనమ్మకం ఎక్కడిది? ఏదో పుణ్యానికి ఉద్యోగం చేస్తున్నానాయె."

"బావుంది నిష్ఠూరం. అయితే ఎక్కడో వేయించు ఉద్యోగం." అన్నది

"రెండురోజులు ఆగిచూడు," అన్నాడు. త్వరగా దుస్తులు మార్చి. డి. ఎస్. పి. ఇంటివైపు నడిచాడు.

# 4

ఇందుమతికి ఆరోజు జీతం చేతికి అందినది. అది దుర్గాంబకు చూపి పాదాభివందనం చేసింది.

"ఏమిటమ్మా పిచ్చిగా, లే" అన్నది.

"మీరు ఆదుకోకపోతే నా జీవితం బజారునపడేదమ్మా. మీ మేలు ఎలా మరిచిపోతాను?" బాష్పరుద్ధకంఠంతో అంది.

"మనిషికి మనిషి ఆ మాత్రం సాయంచేసుకోకపోతే ఎలాగమ్మా? ఇందులో పెద్దమేలు ఏముంది? యోగ్యత అర్హత ఉన్నాయి" అన్నది.

"నాకంటె పెద్దచదువులు చదివినవారెంత మందిలేరండీ! మా హెడ్ మిస్ట్రెస్‌గారు చాలా మంచివారమ్మా?" "మంచివారి కంతా అలాగే కనిపిస్తుందిలే" దుర్గాంబ మధ్యలోనే ఆమెమాట త్రుంచివేశారు.

"సరే మీరు అన్యథా భావించకపోతే...." రెట్టించింది.

"స్టౌకాని నావంట నేను చేసుకుంటాను. ఎన్నాళ్ళు మీకు శ్రమ."

"చూశావా? ఈకాలం పిల్లలే అంత— ఒంటరిగా తినాలని...."

"నా ఉద్దేశం అది కాదమ్మా!"

"మరి నీకు మా యింట్లో వచ్చిన కష్టం ఏముంది? నీకు మేము ప్రత్యేకంగా చేసి పెడుతున్నామా? నాకు తోడుగా ఉన్నావు. వేరే వంట పెట్టుకుంటే దూరమైపోతావు. ఆ డబ్బుతో నాల్గు మంచిచీరలు కొనుక్కో-" మరేం మాట్లాడలేకపోయింది.

ఆ యింట్లో ఇందుమతికో ప్రత్యేకస్థానం లభించింది. దుర్గాంబ సెక్రటరీ అయిపోయింది. రవీంద్ర అలాగే వెక్కిరించేవాడు.

"అమ్మా? హాల్లో నా బ్యాగుఉంది చూశావా?"

"అక్కడే ఉండాలి. నీ బ్యాగుతో నాకేం పని"

"మీ సెక్రటరీ తీసిందేమో కనుక్కో-" అతని మాట పూర్తికాక పూర్వమే ఇందుమతి బ్యాగుతెచ్చి బల్లపై పెట్టింది.

"అమ్మా! గారికి పదిరూపాయలు అప్పుకావాలిట."

"ఇది డబ్బంతా అయ్యే త్రాగుడుకు తగలేస్తుంది. యిచ్చెయ్యి." ఆమె వెళ్ళిపోయింది.

"అత్తయ్యా! నేను మా ఊరు వెళ్ళిపోతాను," సువర్ణ వచ్చి తన నిర్ణయం చెప్పింది.

"ఎందుకమ్మా! మరో నెల ఉండి వెళ్ళవుగాని."

"ఎందుకమ్మా ఇంట్లో ఓ మూలపడి ఏడ్వడానికా? సినిమాలేదు, షికారులేదు."

"ఎంత అన్యాయం. వారం వారం వెళ్తునే ఉన్నావుగా?" రవీంద్ర ఉడికించాడు. సువర్ణ మూతి తిప్పింది.

"మహా వెడుతున్నానులెద్దూ! ఒంటరిగా, నీకు తీరికలేదు. అత్తయ్య బయటికిరాదు. ఇంట్లో చదువుదామంటే ఓ మంచిపుస్తకమా, పాడా! ఈపాటి కాలక్షేపం మా ఊళ్లోను ఉంది.

"అదా నీ కోపం. పోనీ ఈరోజు నువ్వూ ఇందుమతి వెళ్ళరండి. తను చీరలు కొనాలని అంది." దుర్గాంబ ప్రస్తావించింది.

"ఛీ, ఆ గతిలేనిదానితోనా?"

"సువర్ణా!" గట్టిగా అరిచింది దుర్గాంబ. "మంచి చెడు ఏం లేదా!"



బాగానే తయారుచేసింది మీ అమ్మ. ఎవరికి ఏంగతి లేకపోతే నువ్వు పెడుతున్నావే? గట్టిగా మందలించేసరికి సువర్ణ ఏక్వాశం మొదలుపెట్టింది, రవీంద్రకా పరిస్థితి కంటకంగా కనిపించింది. ఇంట్లోనుండి బయటకు వచ్చాడు. రంగనాథం మనసులో ఏముందోగాని రవీంద్రను ఏం అడగ లేదు. రవీంద్రే రెండుసార్లు వెడితే ఇంట్లోలేడు. చీకటిపడుతుండగా పోలీస్ స్టేషన్‌నుండి తన మోటారుబైకు పార్క్‌చేసిన దగ్గరకు వచ్చాడు. రంగ నాథంగారింటికి తరుచుగా వచ్చే ఓ ముసలి బంధువు టిఫిన్ క్యారియర్‌తో యెదురువచ్చాడు. రవీంద్రనుచూచి నమస్కరించాడు. రవీంద్ర నిల్చొని అతని యోగక్షేమాలు అడిగాడు.

"చీకటి పడింది. ఇంతకీ భోజనం ఎవరికి?"

"ఇంకెవరికి బాబూ! కోదండానికి రంగనాథంగారు యిచ్చి రమ్మన్నారు."

"అదేమో! నన్ను యిచ్చిరా మామయ్యా అన్నాడు. దూరమా, భారమా వచ్చాను. రేపు కోర్టులో మొదటి పేచి అటగా?"

"ఊ...." రవీంద్ర మనసు టిఫిన్ కేరియర్‌పైనే కేంద్రీకరింపబడింది. అతను తల పంకించాడు.

"రండి, తాతా కూర్చోండి. టిఫిన్ క్యారియర్ అలాపెట్టండి. నేరస్థులను చూడటానికి మరోగంట టైముంది. మీకు కాఫీ తెప్పిస్తాను."

"ఎందుకు బాబూ! శ్రమ?"

"శ్రమ ఏముంది? మీలాంటి పెద్దలు మా దగ్గరకు వస్తారా! ఈరోజు తెలుగు పేపరు చూడండి." పేపరిచ్చి బయటకు వచ్చాడు.

"ఆలీ! టిఫిన్ క్యారియర్‌లో ఉన్న ఆహారం జాగ్రత్తచేసి క్యారియర్ కడిగి దగ్గరగా వున్న హోటల్‌నుండి భోజనం నింపించుకురా. రెండుకప్పుల కాఫీ- నిమిషాలమీద. రెండో కంటివాడికి తెలియకుండా జరగాలి." జేబులోనుండి అయిదురూపాయలనోటు తీసి యిచ్చాడు. ఆలీ వెళ్ళిపోగానే వచ్చి ముసలాయనను మాటల్లోకి దింపాడు. అతనికో సిగరెట్టుయిచ్చి, తనొకటి తీసుకున్నాడు.

"ఇంకా ఆలస్యమా బాబూ?"

"ఆ, మీరు వెళ్ళండి. తరువాత జవాన్లు యిస్తారు."

"అమ్మా. ఎంతమాట, రంగనాథంగారు మరీ, మరీ చెప్పారు- స్వయంగా దగ్గరుండి పెట్టించమని, ధర్మప్రభువు ఎందరికో సాయం చేస్తారు మీ బాబాయి. వేరే మీకు చెప్పాల్సిందేంలేదు...." అలాగే బంధు వర్గంలోని ధర్మగుణాలన్నీ ఏకరువుపెట్టాడతను. ఒక్కొక్క విషయం కదిపి వదిలాడు. పదిహేను నిమిషాలకు అలీ కాఫీ తెచ్చాడు. యింకో జవానును పిలిచి ముసలతనికి తోడిచ్చి పంపాడు. అతను వెళ్ళాక. అలీ గుడ్డకప్పిన అన్నం ప్లేటు తెచ్చాడు. ఇన్‌స్పెక్టరుగారి అభిప్రాయము గ్రహించినట్టే బయటికి వెళ్ళి ఓ ఊరకుక్కని వెంబడి పెట్టుకువచ్చాడు. దానిముందు ఆహారముంచి. ఇరువురూ దూరంగా జరిగారు. ఆశగా తిన్నది. పది నిమిషాలలో గిలగిల తన్నుకుని పడి, మరో అయిదు నిమిషాలలో ప్రాణాలు వదిలింది.

"సాబ్!" అలీ కళ్ళు చింతనిప్పుల్లా అయ్యాయి. "ఆ ముసలివాడిని పట్టితేనా?" ముందుకురికాడు.

"అలీ! ఆగు. ముసలివాడు అమాయకుడు. వాడిని పట్టుకున్నట్టు తెలిస్తే రేవు కోర్టుకు వెళ్ళేలోగా మరేదైనా కోదండాన్ని చంపే ప్రయత్నం జరుగవచ్చు. దీనికి మూలకారకు లెవరో తెలుస్తుంది. నేనే స్వయంగా వెళ్ళి పరిష్కరిస్తాను. ఈ ఒక్కరాత్రికి చాలా జాగ్రత్తగా ఉండండి. ఆ విషయం మనిద్దరి మధ్యే ఉండనివ్వు." అని జవాబుకు యెదురు చూడకనే త్వరగా బయటికి వచ్చి మోటారుబైకు స్టార్టుచేశాడు.

రంగనాథం యింటిగేటు చిన్న భాగం తీసివుంది, మోటారు బైక్‌ను పార్క్‌చేసి చిన్నగేటు ద్వారా లోపలికి వెళ్ళాడు. ఇంటి ముందు పని కుర్రాడు కునికిపాట్లు పడుతున్నాడు. వాడిని చూడనట్టే లోపలికి వెళ్ళాడు. హాలంతా నిశ్శబ్దంగా వుంది. మేడపై దీపం కనిపించింది. త్వరగా మేడ యెక్కాడు. జగదాంబ గొంతు పూడుకుంది. అయినా ఆవేశంగా మాట్లాడుతోంది, తన పేరు వచ్చేసరికి ఆగిపోయాడు.



"....రవీంద్ర మీకేం అపకారం చేశాడు? వాడిని వదిలెయ్యండి."

"ఉహూ! వదిలివేయటమా? తండ్రికి పట్టిన గతి పట్టాలి. నా దారికడ్డు వచ్చే ప్రతివాడినీ తొలగించటానికి ఏమైనా చేస్తాను."

"ఛీ! మూర్ఖుడా! ఆ గొప్పలు నువ్వు చెప్పుకోవాలా? అటు సత్యనారాయణ కుటుంబాన్ని నాశనం చెయ్యటం కళ్ళారా చూశాను. ఇటు దేవుడులాంటి బావను ..." మాట్లాడలేకపోయింది, ఆమెకంఠం బొంగురుపోయింది.

"అవన్నీ చూసి కూడా యింకా నాకు నీతులు నేర్పటం దేనికి? కన్నబిడ్డల కంటె ప్రేమ ఒలక బోస్తావుగా వెళ్ళి వాడితో చెప్పరాదు."

"నీ మార్గం వదిలి పెట్టమన్న మాట."

"అది అడగటానికి నువ్వు ఎవరు? కళ్ళు మూసుకు పడిఉంటే వుండు. లేదనుకుంటే వెళ్ళిపో. ఈ యింట్లో వుండి నువ్వు నాకిస్తున్న సుఖం ఏమిటి? వండి పెట్టటం ఏ నౌకరన్నా చేస్తాడు."

"వెళ్ళిపోక నీ కాళ్ళా వేళ్ళాపడి ఉన్నది నాకు గతిలేక కాదు. నీ అసలు స్వరూపం తెలియకముందు నీ పురుషత్వానికి బలియై ఇద్దరు బిడ్డల్ని కన్నాను. ఆ బిడ్డల క్షేమం కోరి వున్నాను. ఇద్దరూ మగబిడ్డలయినా ఏనాడో వెళ్ళిపోయేదాన్ని. మాధవి ఆడపిల్ల. మంచో, చెడో, దొంగయినా సరే మన సంఘంలో తండ్రి కావాలి. చచ్చిపోతే అది వేరు సంగతి. ఆఖరుసారిగా చెబుతున్నాను. నీ ఇష్టమొచ్చిన ఆటలు ఆడు. నా రవీంద్రునికి యే హాని చేసినా, నేను నీ పాలిట మృత్యువును అవుతాను. ఆ సంగతి గుర్తుంచుకో.

"ఈ లోపల నిన్నే చంపేస్తే పీడా పోతుంది."

"రంగనాథ్! సత్యాన్ని, నిజాయితీనీ ఎదుర్కోవటం చాలా కష్టం నన్ను చంపుతావా? ఏదీ చంపు. ఎందుకలా చూస్తావు?"

"ఛీ! నువ్వు ఆడదానివి కాదు. రాక్షసివి...." రంగనాథం కదిలిన చప్పుడు అయింది. తన కోపాన్ని. ఆవేశాన్ని అదిమిపట్టి, మరోమాట లేక వచ్చి హాల్లో కూర్చున్నాడు. అతని బుర్ర తిరుగుతోంది. ఏం

చెయ్యాలి. తనేం తొందర పడినా, తన క్షేమము కోసము ఇంత ప్రా
లాడే చిన్నమ్మ జీవితం నాశనమవుతుంది

"ఒరేయ్ కన్నా!" మేడమీద నుండే రంగనాథం పిలిచారు
వాకిట్లో కునుకుతున్న కన్న త్వరగా లేచి వచ్చాడు.

"పిలిచారా బాబూ! రవీంద్ర బాబుగారు వచ్చారు."

"ఎప్పుడూ" అతని కంఠములో అదుర్దా నిండింది.

"ఇప్పుడే" చాలాసేపయిందంటే, తనకు త్వరగా యెందు
చెప్పలేదని తిడతారేమోనని కన్నయ్య భయం రంగనాధం త్వరగా ది
వచ్చాడు. అతని ముఖం స్వచ్ఛంగా ఉంది. ఎప్పటిలా లేచి నమస్కార
చేశాడు.

"కూర్చో. ముఖం అంతలా పీక్కుపోయిందేంరా. అడ్డమై
కేసులంటూ తిరుగుతావేం? కాస్త ఆరోగ్యం చూసుకోరాదూ? జగ
ఓ జగతీ! రవీంద్ర వచ్చాడు." అతని మాటలకు రవీంద్ర అంతరంగ
ఉడికిపోసాగింది. జగదాంబ వచ్చింది, ఆమె ముఖం మాత్రం ఉ
గమ్మత్తుగా వుంది. బలవంతంగా నవ్వింది.

"ఏరా? పిన్ని ఇన్నాళ్ళకు జ్ఞాపకం వచ్చిందా?"

"ప్రత్యేకంగా జ్ఞాపకం రావాలా పిన్నీ. నువ్వెప్పుడూ నా హృ
యంలో వుంటావు. ప్రేమంతా రంగరించి పోసి గోరుముద్దలు తినిపి
చావు. అది ఎలా మరిచిపోతాను" యింతవరకు పిన్ని అంత అదృష్టవం
రాలు లేదనుకున్న రవీంద్ర అభిప్రాయం మారిపోయింది. గుండెలవిం
బరువును మోస్తూ పైకి నవ్వుతున్న దురదృష్టవంతురాలు—

"అలా చూస్తావేంరా?"

"నీ ముఖం వాచి ఎర్రగా కనిపిస్తుంటే...." అన్నాడు. త
భావాలు బయటపడకుండా.

"మీ పిన్నికి భక్తి ఎక్కువయింది. చన్నీటి స్నానాలు. జలు
చేసిందిలే."

"భోజనం చేద్దాంలే"



"అమ్మ ఎదురు చూస్తుంటుంది, మీతో కాస్త మాట్లాడదామని, రేప కేసు స్టేషన్‌కు వస్తుంది. కోదండం మిమ్మల్ని కలుపుతాడేమో? నేను నమ్మలేదనుకోండి. మా డి. ఎస్. పి. వాళ్ళు కాస్త అనుమానిస్తున్నారు"

"అదేరా నాయనా తాటిక్రింద పాలు అంటారే ఆ శాస్త్రం, వీడు ఇంతటి వాడని తెలియక స్నేహం చేస్తే నాకే యెసరు పెట్టాడు, అది తెలిసే నీకు ముఖం చూపించలేకపోతున్నాను. వాడి పై నీకు అనుమానం యెలా కలిగింది? ఆధారం ఎలా దొరికింది?"

రవీంద్రకు నవ్వు వచ్చింది, ఆ విషయం కనుక్కోవాలని యెన్ని సార్లు కోదండాన్ని కల్సినా పోలీసులు వెంటనే వున్నారు.

"వాడితో చిన్న నాటకం ఆడాను. అన్నింటికి మీ పత్తాసుండం టాడు.

"దొంగ వెధవ, షూట్ చెయ్యలేక పోయావు."

"వాడెలా షూట్ చేస్తాడు? రవీ! అమ్మను, సువర్ణను యిక్కడికే భోజనానికి రమ్మను, సువర్ణ బట్టలకొట్టు దగ్గర కల్సింది. మీ యింట్లో ఎవరో పంతులమ్మ వుంటుందట కదా?"

"ఆ! అమ్మ వుంచింది, ఎవరో దిక్కులేని పిల్ల, వస్తాను, పిన్నీ ఉత్తరం రాస్తే నరేస్ మాదవివి అడిగినట్లు రాయి" త్వరగా లేచి బయటకు వచ్చాడు. మోటార్ బైక్‌పై యిల్లు చేరి, త్వరగా తల్లి గదిలోకి పోబోయాడు. అప్పటికే గంట పది కావస్తుంది,

"ఉష్" మాట్లాడ వద్దన్నట్లు సైగ చేస్తూ వచ్చింది ఇందుమతి, ఆమె వెనుకాల హాల్లోకి నడిచాడు.

"అమ్మకేమయింది?" ఆదుర్దాగా ప్రశ్నించాడు.

"విపరీతమైన కడుపునొప్పి, బ్లీడింగు అవుతూంది. బ్రతుకుతుం దనుకోలేదు, అంతలా గిలగిలలాడి పోయింది. డాక్టరు వచ్చి ఇంజెక్షన్ నిద్రమాత్రలు యిచ్చాడు. ఇప్పుడే మాత్రవేసి పాలు యిచ్చాను"

"మా ఆఫీసుకు కబురు చేయలేదేం?"

"చిట్టి డాక్టరును తెచ్చి, తరువాత మీ ఆఫీసుకు వస్తే అప్పుడే

వెళ్ళినట్లు చెప్పారట. సువర్ణ మొదటి ఆటకు సినిమాకు వెళ్ళి యిం
రాలేదు."

"మధ్య ఇదో గొడవా!" విసుక్కుని నెమ్మదిగా వెళ్ళి
చూచి అటునుండి సినిమాహాలు పేరు కనుక్కుని అటు సువర్ణను తెచ్చా

"మధ్యలో కరెంటు పోయింది బావా" సంజాయిషీ చెప్పుకుం

"అలాంటి ప్రమాదాలు జరిగే అవకాశా లున్నాయి. ఫ్యాక్ట
వెళ్ళక రాత్రిపూట యెందుకు వెళ్ళాలి?"

"మీ యింటికి వచ్చాననే కదా యిన్ని మాటలంటున్నారు. అన్
ఏడ్పు మొదలు పెట్టింది సువర్ణ.

"మాటకి ముందు వెధవ ఏడ్పూ నువ్వూనూ" కసురుకున్నా
అలకసాగించి అన్నం తినక పడుకుంది. ఇందుమతి పిలుస్తే తలు
తీయలేదు. రవీంద్ర మనసేం బావుండలేదు. తల్లితో మాట్లాడి ఎన్
విషయాలు తెల్సుకుందామని వచ్చాడు. కాని వీలుపడలేదు, దుస్తు
మార్చి అలాగే మంచం పై వాలిపోయాడు. చిట్టి అన్నం ఒడ్డించిన
తీసుకు వచ్చాడు.

"ఇక్కడి కెందుకు తెచ్చావురా?"

"మీరు అలసిపోయారని ఇందిరమ్మగారు తీసుకెళ్ళమన్నారు."

"ఆకలి లేదు. తీసుకుపో" అతని గొంతులోని తీక్షత గ్రహిం
చేతో వెనుతిరిగాడు చిట్టి మరో అయిదు నిమిషాల్లో అడుగుల చప్పు
వినిపించింది.

"ఎన్నిలా కాసేపు ఒంటరిగా ఉండనియ్యరా?" విసుక్కున్నా
అయితే ఈసారి వచ్చింది చిట్టి కాదు. ఇందుమతి స్వయంగా ఆహా
తెచ్చింది,

"అరే, మీ రెందుకు తెచ్చారు?" కంగారుగా లేచాడు.

"అమ్మ అనారోగ్యంగా వున్నప్పుడు. మీరలా అభోజనంగా ప
కోవటం మంచిది కాదు" ప్లేటు బల్లమీదుంచింది. ఏమనగలడు? వెంట
లేచి భోజనానికి కూర్చున్నాడు. అతను భోజనం చెయ్యగానే అది తీసు
వెళ్ళిపోయింది.



తన తండ్రి వేటలో ప్రమాద వశాత్తు, మరణించా డంటారే, చంపింది రంగనాథం గారా? ఆ సత్యనారాయణ ఎవరు? అతని కుటుంబాన్ని ఎందుకు నాశనం చెయ్యవల్సివచ్చింది? ఒక్క ప్రశ్నకూ జవాబు దొరకదు. అతన్ని అంత అసహ్యించుకొనే పిన్ని లోకంకోసం అతనితో కాపురంచేస్తుందన్నమాట. ఆలోచనాభారంతో ఎప్పటికో నిద్రపోయాడు.

అటు రంగనాథానికి నిద్ర దూరమయింది బాధలతో. సంతోష సమయంలో భాగం పంచుకునే ఆప్తులు కావాలంటారు. అతనికి ప్రపంచమంతా శత్రువులవలెనే కనిపించారు. మేడదిగి వచ్చాడు. హాల్లో క్యాంప్ కాట్ పై నిదురపోతున్న వృద్ధుడు కనిపించాడు. పీడి పనే హాయి. చీకు చింతా బాదరబందీ లేదు. స్వయంగా సంపాదించిందిలేదు. సంవత్సరం పొడుపునా ఊళ్ళమ్మట తిరిగి పొట్ట పోషించుకుంటాడు.

"మామయ్యా!" తట్టి వృద్ధుడిని లేపాడు.

"రంగం బాబూ! తెల్లారిందా? ఆ ఆ...." ఆవులిస్తూ కూర్చున్నాడు.

"ఇంకా పన్నెండు గంటలు కాలేదులే. నేను చెప్పినట్లు అతనికి భోజనం పెట్టావా?"

"పెట్టాను! కడుపు నిండా తిన్నాడు."

"నీ యెదురుగానే పెట్టావా?"

"స్వయంగా నా చేతులతోనే. అరటికాయ కూరంతా తినేశాడు."

"అరటికాయకూరా? నేను పంపింది వంకాయ కదూ? కోదండాని కిష్టమని."

"ఏదో ఓ కాయ, తిన్నాడు. నిద్రొస్తూంది. నిన్నరాత్రంతా ప్రయాణమా?" అటు తిరిగి నిద్రపోయాడు. రంగనాథం మేడెక్కి తన గది లోకివెళ్తూ, జగదాంబ గదిలోకి తొంగిచూశాడు. వడిలోఏదో పుస్తకముంది. చూపులు వేరెటో ఉన్నాయి. కళ్ళమ్మట నీరు కారుతూంది. నిశ్చలంగా కూర్చుంది.

"బావగార్ని తలచుకుంటే కాబోలు పాతక" పళ్ళు పట పట కొరు

కుతూ మేడదిగాడు. చిన్నయ్యనులేపి తలుపు వేసుకోమనిబజార్లోపడ్డాడు. "ఛీ! కారు కొనాలంటూనే ఆలస్యం చేశాను. ఈవారం తప్పక కొనాలి అనుకున్నాడు. మైలుదూరం నడిచి, ఒక యింటితలుపు తట్టాడు. ముప్పై ఏళ్ళ స్త్రీవచ్చి తలుపు తీసింది. నైట్‌గౌనులో బాబ్డ్‌హేర్‌తో అందంగా కనిపిస్తూంది.

"నువ్వా నాథ్! ఇంతరాత్రి వచ్చావేం?"

"మరి, సహజ సౌందర్యం లభించేదెలా భానూ...." అమె తలుపులు వేసివచ్చి అతని వడిలో వాలింది.

"మనసు బావుండలేదు...." ఆమె అధరాలందుకుంటూ చెప్పాడు. ఆమె లేడిపిల్లలాదూకి, అలమర తీసింది. అతను ఉత్సాహంగా చూశాడు. ఆ ఏడ్పుముఖం జగదాంబకంటె హసన్‌భాను తన ఇల్లాలయితే! స్వర్గం ఇంట వెలిసేది కదా అనుకొన్నాడు. ఆమె అందించిన గ్లాసుతోపాటు ఆమెను తీసుకున్నాడు దగ్గరకు.

## 5

"నిజంగా మీ అభిరుచి, శ్రమ మెచ్చుకోదగినదండి" మంత్రి గారు పౌల్ట్రీఫార్మ్, పచ్చగా నవనవలాడుతున్న ద్రాక్ష తోటలను చూస్తూ శంకరంగారిని అభినందించాడు.

"శ్రమ ఏముందండి? ఇద్దరు పిల్లలు, పనికిరాని చదువులెందుకు? ప్రపంచజ్ఞానముంటే చాలని చదువులాపి ఈపని చేస్తామన్నారు. సరేచేయమన్నాను. వారికి కాలక్షేపం, నాకు నల్గురికేదో చేశానన్న తృప్తివుంటాయి."

"అందరుభూస్వాములు అలా అనుకుంటే బావుండును. ఈ ప్రక్క కూర తోటలు పెట్టినట్టున్నారే."

"అవునండి రోజుకు రోజు ఖర్చులు పెరుగుతున్నాయా? ఏదో నాలుగు రాళ్ళు కంటచూద్దామని." నవ్వాను.

"ఇంటా బయటా మీకు తీరిక అవసరం లేదా? అతను నవ్వారు. మధ్యాహ్నతను ద్రాక్షతోట సబ్‌సిడియరీ గురించి మాట్లాడాలని వచ్చారు.



అతను శంకరం గారిని పొగిడివేయడమే.

"ఇవేనా అండీ! నల్గురికీ ఉపయోగకరంగా ఉంటుందని రేషన్ కొట్టు పెట్టాడు. బట్టల కొట్టు, పిండిమర, వడ్లాడించేమర, పౌల్ట్రీవుండే వుంది. గేదెలను కొని డైరీపెట్టాలని చూస్తున్నారు".

"నిజం! మీలాంటివారు దేశసంపద అంటే అతిశయోక్తికాదేమో లెండి. మరి బడి ఆవరణలోకి వెళ్దామా అందరూ ఎదురుచూస్తుంటారు."

"చిత్తం. చిత్తం!" అతనివెనకాల అందరూ నడిచారు. భుజంపై కండువాసర్దుకుని, చంద్రంమాత్రం మిగిలిపోయాడు. అతనికి చాల నవ్వొచ్చింది. ఏదో సినిమాలో పాటగుర్తుకువచ్చింది. "కారులో షికారు పోయే." ద్రాక్ష తోటలకు యింతవరకు నాగేంద్రం వచ్చింది రెండు తడవలో, మూడో. ఇక సువర్ణ పౌల్ట్రీ ముఖమే చూడలేదు. మనిషింత స్వార్థపరుడుగా ఎందుకు మారిపోతున్నాడో! "ఈ పొలాల గొడవలో పడి, నా వ్యవసాయాన్ని పూర్తిగా విస్మరించాను. ఒకసారి చూసుకొస్తాను అనుకొని తనపొలంవైపు బయలుదేరాడు. జీతగాళ్ళకు చెప్పాల్సినవి చెప్పి వెనుతిరుగుతుంటే రత్తయ్య చేనులో ఆవులు కనుపించాయి. వాటిని అదలించి వస్తుంటే అతనికళ్ళలో రాజ్యలక్ష్మి,నాగేంద్ర పడ్డారు. అతని కౌగిలిలో అమె పడుకొని అతనుచెప్పే కబుర్లు పరవశంగా వింటోంది. వెళ్ళి ఇద్దరినీ చెడామడా వాయించాలనిపించింది. ఇంతలో విచక్షణమేల్కొంది. ఇద్దరి తండ్రులూ తనకు యజమానులే. తనేం అనలేదు. వెనుతిరిగి తన పొలంలో చింతక్రింద కూర్చున్నాడు.

"అబ్బాయిగారూ? ఈ క్రింది పొలం అరటితోట వెడతామంటిరి. మరిచిపోయారా?" జీతగాడు అడిగాడు.

"మరిచిపోలేదురా, సమయం ఏది? పొద్దుటలేస్తూనే పనిలోకి వెళ్ళి కాసేపు లెక్కలుచూసి ద్రాక్షతోట, పౌల్ట్రీ పర్యవేక్షణలో కాలమే తెలియదు. భోజనం చేసి అరగంట విశ్రమించి పొలాల వైపు వెళ్ళాలి. సాయంత్రం డబ్బుతెచ్చేవారు తెస్తుంటారు, ఒక్కోసారి కోటవైపు వెడితే

అక్కడే రాత్రవుతుంది. "నిజంగా పనిలో చేరకమునుపు అరచేత స్వర్గం చూపించిన శంకరం యిప్పుడు ఒక్క నిమిషం వదలడు" లేచాడు.

"వస్తానురా, వచ్చే యేడాది వేద్దాం మన తోట." ఊరివేపు నడుస్తుంటే వెనకాలే రాజ్యలక్ష్మి వస్తూ కనిపించింది.

"ఇంతవరకు యెక్కడున్నావు రాజ్యలక్ష్మీ?"

"మా పొలందగ్గర" తుర్రుమంది. చంద్రం నిట్టూర్చి ఇల్లుచేరాడు. శాంతం అందించిన కాఫీత్రాగి శంకరం ఇల్లుచేరాడు.

"అబ్బాయి చంద్రం యెక్కడికి వెళ్ళావు? ఈరోజు సంతని తెలి యదా? కాస్త నాలుగువస్తువులు యింట్లోకి తేవాలని తెలియదా?" పార్వ తమ్మ అడిగింది.

"నాల్గు గంటలకు శంకరంగారు మంత్రిగారితో, తదితర పెద్దలతో వస్తారని ద్రాక్షతోటల దగ్గరే ఉన్నాను. వారు వెళ్ళిపోయాక, పొలాలు తిరిగి వస్తున్నాను."

"తోటదగ్గర మా నాగు లేడూ?"

"లేడండి."

"ఎక్కడున్నాడో?" ఆమె ప్రశ్నలకు చిరాకెత్తుకు వచ్చింది. రాజ్యలక్ష్మి సన్నిధితో స్వర్గానికి నిచెన వేస్తున్నాడని చెప్పాలనుకున్నాడు

"వారం వారం గుర్తించుకుని నాల్గు వస్తువులు తెచ్చిపెట్టు అన్నట్టు మరచిపోయాను. అమ్మాయి వస్తుందట, రేపు కాస్త స్టేషన్ కెళ్ళాలి" అనె మాటలు వింటూ, పెద్ద దస్తరం కట్టలోనుండి ఆ వారం వడ్డీతోపాటు కిస్తులు చెల్లించేది చిన్న నోటుబుక్కులోకి యెక్కించాడు బట్టలకొట్టులోఉండే అబ్బాయి చిన్న సంచితెచ్చి నిన్నారు గంటలనుండి ఈరోజు ఆరు గంటలవరకు అయిన అమ్మకం వివరాలుతెచ్చి డబ్బుఇచ్చి పోయాడు. అవి రాసుకుంటుండగానే శంకరం వచ్చాడు. చంద్రం బల్ల ప్రక్కనే అతనానుకొని కూర్చుని భార్యను కేకవేసి మంత్రిగారు చేసి కామెంట్ చెప్పాడు. ఇంతలో ఓహరిజన వ్యక్తి వచ్చి చంద్రానికి డబ్బు చెల్లించాడు.



"బాబూ, ఇది ఆఖరు నెల. అంతా తీరిపోయింది" అన్నాడు.

"తీరిపోతే మంచిదేగా. కాస్త లెక్కలు చూడనియ్యి" యిదివరకు యెప్పుడు, యెంత యిచ్చిందీ లెక్కలు చూసుకొని వడ్డీ కట్టారు. అంతా ముట్టింది. దస్త్రం మూశాడు.

"అంతా ముట్టిందికదా బాబూ."

"ఆఁ ముట్టిందిలేవయ్యా!" చంద్రం రశీదు రాస్తుండగానే అతను వెళ్ళిపోయాడు. చంద్రం రశీదు చేతపట్టుకుని లేచాడు.

"ఎక్కడికి చంద్రం?"

"ఆ మాలబ్బాయి కంత తొందరేమిటండీ? రశీదు రాస్తుండగానే వెళ్ళిపోయాడు. యిచ్చివస్తాను."

"నీ పని పాడుగావటం దేనికీ? నేను రేపిస్తానులే. అదిటివ్వు" కాగితం అందుకుని జేబులో పెట్టుకొన్నాడు. చంద్రం మారుమాట్లాడక తన పనిలో లీనమయ్యాడు.

"చూడు, మంత్రిగారు ఈరోజు ఎంత మెచ్చుకున్నారని కట్టక్రింద పొలం పోగుచేస్తే బావి త్రవ్వకానికి, అరటి, ద్రాక్ష తోట ఏది పెట్టినా ప్రభుత్వం ఋణము యిస్తోందట.

"మంచిదేనండి" ముక్తసరిగా అన్నాడు.

"రేపు మనుష్యుల్ని తీసుకుని వెళ్లు. ఆ చెత్త అంతా మొదట శుభ్రం చెయ్యాలి. తర్వాత సంగతి చూద్దాం. అలాగే వడ్లమర ఆడించే దగ్గర ఓ అరగంట ఉండు."

"నాకు సమయం ఎక్కడుంటుందండీ.... అదికాక మరదగ్గరికి వెళ్తే మరికీయ్యకు నాకు తగవు అవుతుంది. ఏదో కొన్ని బియ్యం మరలో మిగిలాయంటే వేరు సంగతి. సగం సంచి మిగిలిస్తున్నాడు. జనం గోలపెడుతున్నారు."

"మరి వారిచ్చే కూలి బస్తాకు రూపాయిలో ఎన్నిపనులు అవుతాయట. మొన్న మర పాడైతే అరవై రూపాయలు దండుగ పెట్టాను. ఈ జనానికి నీతివుందా? దంచుకోవిస్తే పోయేది. ఏదో ఉపకారం చెయ్య

బోతే...." చంద్రం ఆలోచనలో పడ్డాడు. మరిడియ్య అవకతవక పనికి శంకరంగారు బలపరచటం దేనికట? దానికి జవాబుగా, సంచినిండుగా నూకలు, రెండు సంచులు బియ్యం యెత్తించుకుని వచ్చాడు మరిడియ్య. పెరటిగుమ్మంగుండా వడ్లు నిండుగా పట్టుకునిపోయే స్త్రీలు అతని స్తుతి పథంలో మెదిలారు. నిట్టూర్చాడు. అదీ ఒకరకమైన ఉపకారమే. భర్త రేషన్‌షాపులో బియ్యం అందకుండా చేయటం. భార్య యింటి దగ్గర రూపాయికి కిలో నూకలు అమ్మటం.

మరోరోజు, రేడియోస్టేషన్‌నుంకి ప్రతినిధులు వచ్చారు. సువర్ణను నాగును ప్రశ్నలడిగి వారి కృషి యెలా సాగిందో, టేప్‌చేయాలని. వారిని సాదరంగా ఆహ్వానించి తగు మర్యాదలు చేశాడు. చేతులు నలుపుకొంటూ చెప్పాడు.

"మా అమ్మాయి కుట్టు క్లాసులు అటెండ్ అవుతూ పట్నంలో ఉంది. మీరు వస్తారని తెలియదుగా, రేపు నేను స్వయంగా తీసుకొస్తాను! మీరు వెళ్ళిరండి" వారిని సాగనంపాడు.

"కాసేపు వుండమనలేకపోయారా అమ్మాయి వస్తుందిగా?"

"రాగానే మనమ్మాయి వారడిగే ప్రశ్నలకు జవాబిస్తుందటే...." చంద్రం కాస్త ఆ ఫార్మ్ వివరాలు ఓ కాగితం పైనా, ద్రాక్షతోట వివరాలు మరో కాగితం పైనా వ్రాయి. నేను స్టేషన్‌కెళ్ళి అమ్మాయిని తీసుకువస్తాను." శంకరం వెళ్ళిపోయాడు. అతని కోర్కె ప్రకారం అంతా రాసి సిద్ధంగా ఉంచాడు. కొడుకుని, కూతుర్నితీసుకుని మరురోజు పట్నం వెళ్ళిపోయాడు అతను.

కొన్ని పనులు తెముల్చుకొని కొత్తగా కొన్న గిత్తలకు పాకవేద్దామని పొలంవైపు వెళ్లాడు. మామూలుగా ప్రేయసీ ప్రియులు కంటబడ్డారు. ఇది రత్తయ్య కంటబడటంలేదా? తనువారి విషయంలో జోక్యం కల్గించుకోవటం యెంతవరకు సమంజసం?

"పనివుంటే యిల్లూ వాకిలి పట్టదా చంద్రం! నాన్నగారు అర్చన చేశారు! ఏవో పిండివంటలు చేయుచున్నారు? పాపం నువ్వు వస్తావని చూచి చూచి వెళ్ళిపోయారు! ఉస్సురంటూ క్యారియర్ క్రింద పెట్టుకు కూర్చుంది శాంత.

"ఆఁ.... ఏం అన్నావక్కయ్యా?" శాంతవైపు తిరిగి అడిగాడు.

"అంత పరధ్యానగా వున్నావేమయ్యా! నాన్నగారు నీ కోసం చూసి చూసి వెళ్ళిపోయారంటున్నాను."

"ఇంటికి వస్తే ఈ పని కుదరదు, తీరికేది?" చేతులు కడుక్కొవచ్చి కూర్చున్నాడు.

ఆమె క్యారియర్ విప్పి- ఫలహారాలు పెట్టింది.

"ఇవన్నీ నాకేనా?" ఆశ్చర్యంగా చూశాడు.

"ఎన్ని? అన్నం సరిగ్గా తినిరాలేదు!"

"అక్కయ్యా, ఓమాట అడుగుతాను, జవాబు చెబుతావా?"

"తెలిస్తే చెబుతాను."

"స్త్రీకి తన మంచి చెడు ఏ వయసులో తెలుస్తుందంటావు?"

"తెలివికి వయసులేదు చంద్రం.... అదృష్టవంతులు ఆలోచించి పనులు చేయటం పుట్టుకతోనే నేర్చుకుంటారు! దురదృష్టవంతులు చావబోయే ముందు తప్పటడుగు వేస్తారు" నిట్టూర్చింది. శాంత వెళ్ళిపోయాక చాలాసేపు అలాగే ఆలోచిస్తూ కూర్చుండిపోయాడు చంద్రం.

సాయంత్రం తమ పొలం పోతుంటే నాగు, రాజలక్ష్మి కంటబడుతూనే ఉన్నారు. ఆ రోజు వారిని చూడగానే మధ్యాహ్నం జరిగిన సంగతి గుర్తుకువచ్చింది.

"ఏమండీ! అబ్బాయి చదువు చాలించాడు గదా, వాళ్ళ ఊరిలో మంచి సంబంధం ఉందంటూ మా మేనమామ రాశాడు." పార్వతమ్మ నాగేంద్రం వివాహప్రసక్తి తెచ్చింది.

"మొగపిల్లవాడు, తొందరేం? మొదట సువర్ణ సంగతి ఆలోచించాలి"

"దాని విషయం పెద్దగా ఆలోచించటానికేం వుంది? మీ అక్కయ్య దగ్గరకు రేపోమాపో వెళ్ళి ముహూర్తం పెట్టించుకురండి"

"నా యిష్టం అక్కయ్య యిష్టమేనా? అబ్బాయి కిష్టమో కా
అవసరంలేదా? రెండు నెలలు అది అక్కడుండి వచ్చింది. దాని మాట
వింటుంటే అతని కిష్టమున్నట్లు కనిపించటం లేదు."

"అత నిష్టపడకపోతే అతనే దరిద్రుడు. దానికేం మొగు
దొరకడా? నా తల్లి పుట్టినవేళావిశేషం మంచిది. "మనం కట్నం లాంఛ
లేకుండా వరుడురావాలని కోరుకోవటంలేదుగా. మా మామయ్య అబ్బాయి
చూసిన సంబంధం లక్షణమైంది. ఇద్దరికీ కుదిరిస్తే ఒకేసారి చేసే
చిన్న పిల్లలుంటారు చూసుకుంటాం." పార్వతమ్మ మాట పూర్తి
ముందే, నాగేంద్ర అటు వచ్చాడు. చదువు వివరాలు చెప్పి మరో
మురిసిపోయిందామె.

"చెప్పరా నాగూ, నీ కీ సంబంధం ఇష్టమేనా?"

"ఏ సంబంధమైనా గాని ఫస్టుక్లాసు స్కూటరు మాత్ర
నాకివ్వాలమ్మా?"

"స్కూటరేం ఖర్మ. కారే యిస్తారు" అన్నదావిడ. అత
రాజ్యలక్ష్మిని పెళ్ళిచేసుకునే సూచనలేం కనిపించలేదు. మరీ ప్రేమవ
హారాలేమిటి? దారిలో వరం సరిచేస్తూ కూర్చున్నాడు. రాజ్యలక్ష్మిచెంగ
గంతులేస్తూ ఊరిదిక్కు పోబోయింది.

"లక్ష్మి...." చంద్రం కేకేశాడు. వచ్చి దగ్గరగా ఆగింది.

"నీతోపాటు యెవరో ఉన్నారు?"

"ఎవరూ లేరే." పోబోయింది.

"నాకింకా చత్వారం రాలేదు లక్ష్మి. నువ్వు మరోపురుషుడితో
అతనివంక కోపంగా చూసింది. ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి.

"మమ్మల్ని దొంగచూపులు చూడటంలో ఏ ఉద్దేశం?"

"చూడమ్మా. నిన్ను దొంగతనంగా కాపలా కాసి, అల్లరిపెట్టా
కాదు. పెళ్ళికాని పిల్లవు, అతనితో ఒంటరిగా తిరిగితే రేపు మం
చెడు...."

"నా మంచి, చెడు నాకు తెల్సులే. మేం పెళ్ళిచేసుకోబోతున్నాం



అనేసి వెళ్ళిపోయింది. ఆశ్చర్యంగా చూస్తూ వుండిపోయాడు. మరి కాసే
పటికి అదే దారిన రత్తయ్య వచ్చాడు.

"ఏంరా చంద్రం ఈరోజు పనిలేదా ఊర్లో!"

"ఎందుకు లేదు బాబాయి. ఏం చాలా హడావుడిగా వున్నావు?
లక్ష్మికి సంబంధం కుదిర్చావేమిటి కథ" మెల్లగా లక్ష్మి, నాగేంద్ర వృత్తాం
తం చెప్పాలి.

"మనము కుదిర్చే కాలం పోయిందిరా అబ్బాయి. అదే చూచు
కుంటుంది," ఆయన గలగలమని నవ్వాడు. అతనికి తెలిసే ఉపేక్షిస్తున్నా
డని తెలిసిపోయింది. అతనితో పొలం విషయాలు మాట్లాడుతూ ఊర్లోకి
వచ్చాడు. శంకరంగారింట్లో వారంతా హాల్లో చేరారు. ఏదో విశేషం
వుందనుకొన్నాడు.

"....ఊళ్ళో శంకరంగారు అభ్యుదయ భావాల, ఉన్నత ఆశ
యాలు గలవారు. డిగ్రీలు తెచ్చుకొని గొప్పలు చెప్పుకోవాలనే ఈ కాల
ములో తన కూతురిని-కుమారుడిని, పరిశ్రమలలో, వ్యవసాయంలోకి
దించారు. పదిహేడేళ్ళు పూర్తిగానిండని సువర్ణకుమారితో-"ఆమె పౌల్ట్రీ
గూర్చిన సమాచారం వినండి." రేడియోలో, వార్తావాహిని కార్యక్రమం
ప్రసారం అవుతూంది. చంద్రం కుతూహలంగా చెవులు నిక్కబొడిచాడు.

"మీ పేరు."

"సువర్ణ కుమారండీ."

"సువర్ణకుమారిగారూ! మీరు చదువు వదలి, ఈ పరిశ్రమ ఎందుకు
స్థాపించారు?"

"నాకు మొదటినుండి మన విద్యావిధానం ప్రయోజనాత్మకమయి
నది కాదనిపించింది. డిగ్రీలు తెచ్చుకోవడం పురుషులకు అడ్డుగా
వుద్యోగాలు చేస్తామని బయలుదేరడం నా కంత మంచిగా తోచలేదు.
చిన్నమొత్తం పెట్టుబడిగాపెట్టి, లాభాలు వచ్చేవిధానం ఆలోచించాను."

"చాలా మంచి ఆలోచనండి, ఎన్ని కోళ్ళతో ప్రారంభించారు.
ఈపని తేలికయిందేనా? మీ అభిప్రాయం చెప్పండి."

"చాలా శ్రమతో కూడినపనండి." పార్వతమ్మ మురిసిపోతూ కూతుర్ని దగ్గరకు లాక్కుంది. చంద్రానికి వుండబుద్ధికాలేదు. ఇప్పటి వరకు వాసు ప్రయివేటు మాష్టారి పాఠం అప్పగించింది. ఇక తాను రాసిచ్చిన వివరాలు చదువుతుంది కాబోలు! అప్పైన నాగేంద్రం చెబుతాడు త్వరగా యింటిదారి పట్టేడు.

మర్నాడు ఒకపార్టీ డబ్బుతెచ్చి తమ తాకట్టు నగ యిమ్మన్నాడు.

"చంద్రం, తాకట్టు వాకట్టయి యెన్నిరోజులయింది." చంద్రం వస్త్రం విప్పాడు.

"పదమూడు రోజులయిందండి" శంకరంవైపు తిరిగి చెప్పాడు.

"విన్నారా? మూడురోజులంటే ఊరుకుంటాం, అయిదోరోజు ఆ వస్తువు వేలం వేస్తాం. మీ డబ్బు తీసుకవెళ్ళండి."

"శంకరంగారూ!" వచ్చినాయన తెల్లబోతూ చూచాడు, "నేను అన్నప్రకారమే తెచ్చానండీ మీరులేరు. కావాలంటే చంద్రాన్ని అడగండి."

"ఎవరినీ అడగాల్సిన పనిలేదు. మనము రాసుకున్న వాయిదా ప్రకారం నడుద్దాం, చంద్రం! కాస్త రాముల్ని జీపు కడగమను, నేను బయటికి వెళ్ళాలి" లేచాడు.

"ఇది అన్యాయమండీ, అయిదువందల రూపాయలకు పది కాసుల చంద్రహారమా! అది మా ఆవిడ పుట్టింటివారిది. కావాలంటే మరో నెల వడ్డీ వేసుకోండి" ప్రాధేయపడ్డాడు.

"నీ వడ్డీ నీ దగ్గరే ఉంచుకో. మాటంటే మాటే" శంకరం వెళ్ళిపోయాడు.

చంద్రం అతనివంక జాలిగా చూశాడు.

అత నా ఊళ్ళో క్రొత్తగా పెట్టిన ఎరువుల సప్లయి కంపెనీలో పని చేస్తున్నాడు. బ్రతికిచెడినవాడిలా వున్నాడు. చెల్లెలిపెండ్లి నీ వాటా పంపమని తండ్రి ఉత్తరం వ్రాస్తే, చేతిలోడబ్బులేక భార్య చంద్రహారం తాకట్టు పెట్టి డబ్బు పంపాడు. అతను వెళ్ళి నలుగురు పెద్దలను పోగు చేసు



కొచ్చాడు. అందరూ శంకరంగారిమాటే సబబుగా వుందన్నారు. చంద్రానికి తెలుసు. తనాక్షణంలో ఏం మాట్లాడినా లాభంలేదని, నవనాడులు క్రుంగిపోయి, ఒకే గంటలో యెంతో వయసు పెరిగినట్టు, ముడతల ముఖంతో వెళ్ళిపోతూంటే, కళ్ళల్లో నీరూరింది. తలవంచుకుని కూర్చున్నాడు. వుద్యోగం వదలి వెళ్ళిపోదామనుకున్నాడు. శంకరంగారు మంచి తెలివిగలవారు. అలాంటి ప్రమాదమును శంకించి గిత్తలకు డబ్బిచ్చి రెండు సంవత్సరాలు పనిచేయాలని రాయించుకున్నాడు. డబ్బు తిరిగి యిచ్చేస్తానన్నా ఓ సాకు వెతుకుతాడు. లేచి యెదుటి దస్తరాలన్నిటిని అలమరలో పెట్టేడు.

"ఈ రోజు ఇంటిదగ్గర పనివుందా, తొందరగా వెళుతున్నావు?"

"లేదండి, తల నొప్పిగా వుంది" అన్నాడు. ఇంటికి వెళ్ళలేదు. ఆలయంవైపు వెళ్ళాడు. "నిధి చాలా సుఖమా?—రాముని సన్నిధి సేవ సుఖమా?" అని హనుమంతయ్య సన్నగా పాడుకుంటున్నాడు. నాన్నకి కూడా త్యాగరాజు కీర్తనలంటే పిచ్చి. నిధిసుఖమని దానికోసము ఎన్ని అఘాయిత్యాలు చేస్తున్నారు మనుష్యులు.

"ఏంరా! ఈ వేళప్పుడిలా వచ్చావు?"

"ఏం లేదు నాన్నా నీ దేవుడినో ప్రశ్న అడగాలని వచ్చాను."

"అంత గట్టి ప్రశ్నా?" తెల్లని గడ్డం ఊగిస్తూ నవ్వారాయన.

"అవున్నాన్నా! ప్రపంచంలో ఇన్ని అన్యాయాలు జరుగుతుంటే ఆయన ఏం చేస్తున్నాడని" ఈసారి హనుమంతయ్య ముఖం గంభీరంగా మారిపోయింది.

"చంద్రా! దేవుడు ప్రత్యక్షమై దుష్టుల్ని శిక్షించి, శిష్టుల్ని రక్షించటానికిది పురాణయుగం కాదు. దుష్టత్వాన్ని యెదుర్కొని కనీసము తన మనసు తృప్తిగా వుంచటంకోసం తోటిమానవులకు చేతనయిన సాయం చేసిన వాడిని దేవుని ప్రతినిధిగానే భావించవచ్చు. దుష్టత్వం దూరం చేయటానికి మీలాంటియువకులు కంకణం కట్టుకోవాలి." అన్నాడు. ఆలయంలో అరగంట కూర్చుంటే మనసుకు ఎక్కడలేని ప్రశాంతత లభించింది. తండ్రి యిచ్చిన ప్రసాదం తీసుకొని ఊళ్ళోకి వచ్చాడు.

ప్రక్కవూరిలో హరికథా కాలక్షేపం అవుతోంది. సాయంత్రం హనుమంతయ్య వెళ్ళిపోయాడు. ఆ సంగతి గుర్తురాగానే గ్రంథాలయంలో కాసేపు కూర్చుందామనుకున్నవాడు శాంత ఒంటరిగా ఉంటుందని యిల్లు చేరాడు. అతను తడికెల గేటు త్రోసి. బావిదిక్కు కాళ్ళుచేతులు కడుక్కుంటుండగా. ఇంట్లోనుండి త్వరగా శంకరం పోవటంకనిపించింది. తనకోసం రాలేదుకదా! అతనిలో యెన్నో అనుమానాలు మొలకెత్తాయి. ఇంట్లోకి వెళ్ళేసరికి ఎర్రబారిన ముఖంతో శాంత కనిపించింది. అలా పరుల ఇంట్లో వుండరాదని శంకరం అవమానించాడనే భావించాడు. తరచి అడిగితే ఆమె బాధపడుతుందని వూరుకున్నాడు.

# 6

మున్సిఫ్ కోర్టులో కోదండానికి శిక్షపడింది. చిత్రమేమిటంటే, కోదండం మౌనంగా 'నాకేం తెలియదు' అనటం తప్పితే ఒక్కరిపేరు బయటపెట్టలేదు. అతని అనుచరుడు అంతే. తను దొంగతనం చేశానని ఒప్పుకుంటాడేగాని తన గ్రూపులో యెవరున్నదీ చెప్పడు. ఎన్నో విధాల ప్రయత్నించిన ప్లీడరు విసిగిపోయాడు. రవీంద్ర ఒకందుకు తేలికగా నిట్టూర్చాడు-తనమూలంగా రంగనాథం అల్లరిపాలు కాలేదని, అతడు నేరస్థుడే అయినా అతని బండారం బయటపడితే అమాయకులయిన ఇద్దరు పిల్లల జీవితాలు నాశనం అవుతాయి, తను నేరస్థులను శిక్షించాల్సిందిపోయి, బంధుత్వం చాటున నేరాలను దాస్తున్నాడు. భగవాన్! ఈ మానసిక సంఘర్షణ భరించలేడు. ఈ ఉద్యోగానికి రాజీనామా యిస్తేగాని శాంతి లేదు. పదేపదే అనుకున్నాడు. నిరుత్సాహంగా లేచాడు. మిగిలిన బృందమంతా నేరస్థునికి శిక్షపడిందని ఉత్సాహంగా ఉన్నారు. రంగనాథం విజయగర్వంతో మీసముమెలివేశాడు. రవీంద్రవంక ఓరగాచూస్తూవెళ్ళిపోయాడు నెమ్మదిగా తన మోటార్ బైక్ స్టార్టుచేశాడు. పదిగజాలు పోగానే చినుకులు ప్రారంభమయ్యాయి. ఒకహోటల్ ముందు తనవాహనంఆపిలోపలికి పోబో



యాడు, చీరచెంగు భుజాలనిండుగా కప్పుకుని ఒదిగినిల్చుంది ఇందుమతి. "నువ్వు ఇక్కడున్నావా!.... సారీ, మీరు రండి లోపలికి." ఇందుమతి చుట్టూవున్న పురుషుల చూపులనుండి తప్పించుకోవాలని అతని వెనకాల వెళ్ళింది, ఇరువురూ ఫామిలీరూమ్ వైపు దారితీశారు.

కాఫీకి ఆర్డరుచేసి వచ్చాడు రవీంద్ర.

"చాలా విచారంగా కనిపిస్తున్నారు. నేరస్థులు విడుదలయ్యారా?"

"లేదు అసలు నేరస్థుడు పట్టుబడందే."

"అదేం! కోదండం కాదా?" ఆశ్చర్యంగా అడిగింది ఇందుమతి.

"ఊహుఁ! నేరస్థుడని తేల్చినా పట్టుకోలేని బలహీనత నన్నావహించింది, కొన్ని విషయాలు అమ్మనడిగి తేల్చుకుందామంటే ఆమె ఆరోగ్యం బాగుండలేదు." "నెమ్మదిగా తేల్చుకుందురుగాని, మీరు చాలా మథనపడుతున్నారని మీ ముఖమే చెబుతూంది. నేరస్థుడు యెప్పుడూ తప్పించుకోలేడు." ఆమె మాటలు మౌనంగా విన్నాడు. కాఫీరాగానే అందుకుని త్రాగాడు. కాస్త తేలికగా ఫీలయ్యాడు.

"చినుకులు తగ్గినట్లున్నాయి, వెళ్దామా?" అతను లేచాడు. ఆమె బయటకి వచ్చింది. నేలంతా లొజుముద్దలా కనిపిస్తోంది.

"రండి, వెనకాల కూర్చుంటే తీసుకువెడతాను."

"మరేం ఫరవాలేదు రిక్షాలో వస్తాను."

"రిక్షాలు యిప్పుడప్పుడేరావు. వానచినుకులకు భయపడి ఏ టీ కొట్టులోనో దూరివుంటారు." నిజమే, అతను వెళ్ళిపోయాక మరోగంటవరకు ఆగితే అక్కడ చేరిన మొగవారి విసుర్లు, హాస్యాలు వినాల్సి వుంటుంది. అతని వెనకాలకూర్చుంది. మోటారు సైకిలుతోపాటు ఇరువురి మదిలో తీయని ఊహలు సాగేయి, మోటారు బైకు ఆపి యింట్లోకి నడిచారు. గౌరి సంబరంగా నవ్వుతూ నిల్చుంది. చిట్టి ఆమెచుట్టూచేరి చప్పట్లు కొడుతూ పాట పాడుతున్నాడు.

"నీవు కులుకుతు గులుకుతు నడుస్తూవుంటే నిలువదే నా మనసు. ఓ లలనా .... ఓ" ఇందుమతి చప్పట్లుకొట్టేసరికి, ఇరువురూ తమ స్వప్నాలు వదిలి ఈ లోకంలోకి వచ్చారు.

"వానలోనే వచ్చేశారా?" ఇందుమతి వైపు తిరిగి గుమ్మంలో రవీంద్రను చూచి కంగారుపడ్డారు.

"ఈ గౌరేమో...." ఏదో చెప్పబోయాడు.

"నీ సంగతి తెలుసులేరా, వేషాలన్నీ వేస్తావు. గౌరిమీదికి నేర తోస్తావు. ఇంతకీ అమ్మ యెక్కడికి వెళ్ళింది?"

"మీరు, రంగనాథం బాబుగారు వారింటికే వెళ్ళారని అమ్మగా వెళ్ళింది." చిట్టిచెప్పాడు. రవీంద్ర నిట్టూర్చాడు. ఈ చేదులాంటి ని తల్లిచెవిని వేయాలా, వద్దా? అతను మౌనంవహించేసరికి చిట్టి, గౌ జారుకున్నారు. ఇందుమతి తన గదిలోకివెళ్ళి కాస్త తడిసినచీర మా కుని వచ్చింది. రవీంద్ర అక్కడే నిల్చున్నాడు.

"మీరు అలా గుమ్మంలోనే నిలబడిపోయారేం?"

"అ....వెళ్తాను" త్వరగా పైకివెళ్ళాడు, ఆఖరిమెట్టుపై అ ఇందుమతివంక చూశాడు.

"మీరు కాస్తవెళ్ళి అమ్మను పిల్చుకువస్తారా?"

అలాగే, నన్ను మీరు అని పిలవాలా? మీకంటె చిన్నదాన నీవుఅంటే సంతోషిస్తాను." ఆమె చిరునవ్వు అతన్ని కలవరపరిచి అంతకంటె అందమైనవారిని చూశాడు. అయితే ఈ అమ్మాయి అతని బాగా ఆకర్షించింది. ఎందుకో అతనికే తెలియదు. ఆలోచనవదిలి చూ సరికి ఇందుమతి అక్కడలేదు.

ట్రయల్ అండ్ ఎర్రర్‌తీసి చదువుతూ కూర్చున్నాడు. క్రిం హాల్లో దుర్గాంబగారి గొంతు వినిపించింది.

"చిట్టి! అయ్యగార్ని పిలువు నేను పైకిపోలేను" పుస్తకం మూ క్రిందికి వచ్చాడు.

"ఆరోగ్యం బాగాలేనప్పుడు అక్కడికి పోవటం దేనికమ్మా?"

"మీరిద్దరూ వేరుగా వస్తారని నాకేం తెలుసు. కలిసే వస్తార కున్నాను. ఏమన్నా తగవు పడ్డారా ఏం? అతను ఏవీ బయటపెట్టలే నువ్వేనా చెప్పు."

"చెప్పడానికేముంది?"



"ఎందుకులేదు. చిన్నపని చేసినా నాతో సంప్రదించేవాడే, కాదుకొని వారం రోజులయిందట. మాట మాత్రంగానైనా అనలేదు."

"అతనికి చెప్పాలనిపించలేదేమో?" ముక్తసరిగా కొట్టివేశాడు. డాక్టర్ చెప్పిన విషయాలు గుర్తుకువచ్చాయి. షాకింగ్ న్యూస్ చెప్ప రాదని ఆమె మనసును బాధపెట్టరాదని, ఎన్నో ప్రశ్నలకు తల్లిదగ్గరనుంచి జవాబు కావాలి. అడగడానికి అనువైన సమయంకాదు.

"అంత ఆత్రంగా రమ్మని యెందుకు ఆ అమ్మాయిని పంపావు మోటార్ బైకులోనువ్వే రాకూడదూ?"

"నా మనసు బావుండలేదమ్మా, నీ దగ్గర కూర్చోవాలనిపించింది."

"బావుందిరా, పసిపిల్లవాడివా?" హృదయ పూర్వకంగా నవ్వింది. ఆమె కళ్ళల్లో కాంతినిండుకుంది.

"అమ్మాయ్ ఇందుమతీ? మధ్యాహ్నం గౌరిచేత పాలకాయలు చేయించాను. ఇటు పట్రా తల్లీ!" ఆమె మాటలు విన్నదే తడవుగా ఇందుమతి ఫలహారం తెచ్చిపెట్టింది.

"మామయ్య ఉత్తరం రాశాడు." ఇందుమతిచేత తెప్పించింది. చదువబోయింది.

"ఏమిటో చెప్పమ్మా!"

"ఏముంది, ఆడపిల్లలుగల తండ్రులురాసే విషయమే, వాళ్ళ నాగేంద్రకు యెందరో పిల్లనిస్తామని వస్తున్నారట, నువ్వుసరే అంటే ఇద్దరిపెళ్ళి ఒకేసారి చేద్దామంటున్నాడు." రవీంద్ర మాట్లాడలేదు.

మాట్లాడవేంరా? స్వయంగావచ్చి మాట్లాడమని వ్రాయనా? నీకయినా అభ్యంతరం ఏముంటుంది. అమ్మాయి నలుపంటావా. దేవుడు పెట్టినరంగు, మేనరికం, నువ్వు ఒంటివాడవు. బలగమంతా తోడుంటారు. మామయ్య కట్నంకూడా బాగానే యిస్తానన్నాడు."

"జీవితానికి కట్నాలు కానుకలే ముఖ్యం కాదమ్మా! నాకు తెలియకుండా మీరనుకున్న దానికి నేను బాధ్యుడినికాను."

"కట్నాలు బంధుత్వముకాక మరేంకావాలి? అమ్మాయి అందం.."

"అందం భగవంతుడిచ్చే వరం. అది అందరికీ వుండాలన్న నియ మంలేదు. అంద చందాలను విమర్శించే వారిని అసహ్యించుకునే వారిలో నే నొకదిని. కావల్సింది ఇల్లాలు లక్షణాలమ్మా!"

"అనుమానం కూడా" పక్కన నవ్వేసింది దుర్గాంబ "ఇలా అయ్యాక ఆ లక్షణాలు అవే అబ్బుతాయిరా! తల్లి చాటుబిడ్డని...."

"ఏం సమర్థిస్తావమ్మా .... దానికి సంసారంచేసే లక్షణాలు ఉన్నాయా? ఆవేషం. ఆ తిరుగుడేమిటి? మాటా, మన్ననా? చదువ అంటే దాన్ని చూచి పారిపోయిందిగాని."

"తెలిసిన పిల్లగాబట్టి యిన్ని చూశావు. తెలియని పిల్ల అయితే,"

"అప్పుడాలోచిస్తాను, కేసు విషయం బాబాయి ఏం చెప్పాడు?"

"ఏం చెబుతాడు. వదినా నీ కొడుకులు పెద్దవాళ్ళయ్యారు. నీకేం తక్కువ అన్నాడు. సహజంగా అన్నట్టుగా లేదు. జగతి దో వై్రిధోరణి" సంభాషణ మరో వైపు వెళ్ళింది.

ఇందుమతికి నిద్ర దూరమయింది. మాటి మాటికి అతని చూపు గుర్తుకు వస్తున్నాయి. అతనిస్పర్శ తీయగా గిలిగింతలు పెడుతుంది. అర్ధరాత్రి వరకు దొర్లింది. తనెవరు? తన జీవితమేమిటి? తనలాంటి నిరాశ్రయం కోర్కెలు తీరుతాయా? అంతంత కోర్కెలు పెంచుకోవటమే తప్పు. గతం గుర్తుకువచ్చింది. రెండు కన్నీటిబొట్లు రాల్చింది.

మర్నాడుదయము లేస్తూనే మామూలుగా పెరట్లోకి వెళ్ళింది. రవీంద్ర అటునుండి వస్తున్నాడు. ఇంత తొందరగా అతనెందుకు లేచాడో అర్థంకాలేదు. ఆమె ప్రశ్న గ్రహించినట్టే చెప్పాడు.

"రాత్రి అమ్మకు నొప్పి యెక్కువయింది. ఇప్పుడే నిద్రపోయింది. ఒక్కగాఉంటే ఇలా వచ్చాను" అన్నాడు,

అయ్యో నాకు తెలియదు. ఉదయమే పనికి వెళ్ళాల్సిన దానవు నా మూలుడు ఏం వింటావు. నీ గదిలో పడుకోమని కసిరినారు. లేకపోతే ఒంటరిగా వదిలేదాన్నా? రాత్రి అర్ధరాత్రి వరకు నిద్రపోలేదు. నాకు మీరు లేచిన అలికిడే వినిపించలేదు." నొచ్చుకుంది.



"ఇప్పుడేమయింది. నేను లేచానుకదా? అర్ధరాత్రి వరకు నిద్రరాని కారణం ఏమిటో తెలుసుకోవచ్చా?" అతని ప్రశ్నకు వులికిపడి తలెత్తింది. అతని కళ్ళల్లో కొంటెతనం కనిపించింది. చిన్నగా నవ్వాడు. త్వరగా అటునుండి వెళ్ళిపోయింది. ఆ దినమంతా అతనికి కనిపించలేదు. అతను తల్లి గదిలోకి రాగానే తప్పించుకుని వేరేచోటుకు వెళ్ళింది. ఆరోజు స్కూలుకు సెలవుచీటీ పంపినా చేతినిండా పనేవుంది. చిట్టి బంధువులను చూడటానికి వెళ్ళాడు. ఆ ఇంట్లో ఆమెకు అన్ని స్వాతంత్ర్యాలుఉన్నాయి. దానికి దుర్గాంబ సహృదయత, ఇందుమతిలోని సుగుణాలు కారణం. రాత్రి వంట ముగించింది. గౌరి పనులుచూసి వెళ్ళిపోయింది. రవీంద్రను భోజ నానికి పిలవాలి, ఎవరు పిలుస్తారు! దుర్గాంబ నిద్రపోయింది. ఆమె లేవ లేదు. అన్నీ బల్లపై అమర్చింది. నెమ్మదిగా హాల్లోకి వెళ్ళింది. రేడియో వింటూ, చేతులు సోఫాలో వెనక్కువాల్చి కూర్చున్నాడు రవీంద్ర. పైజామా, లాల్చీలో మరింత అందంగా, పురుషత్వం నింపుకున్నట్టు కని పించాడు కాస్త దూరంలోనే ఆగిపోయింది.

"భోజనానికి లేవండి" నెమ్మదిగా పిలిచింది. అతను తలెత్తాడు. ఆమె తల రవి కళిముఖమయింది.

"ఉదయం నేను చొరవచేశాను కదూ?"

"ఎవరన్నారు?" ప్రశాంతంగా ఉంది.

"మరి ఉదయంనుండీ దూరంగా తప్పుకు తిరుగుతున్నావ్ దేనికి? బాగా కోపం వచ్చింది కదూ?"

"కోపమని యెందుకనుకుంటారు. నన్ను నేను నిగ్రహపరుచు కోటానికి—రండి పదార్థాలు చల్లారిపోతాయి" వెనుతిరిగింది. అతను తొందరగా ఆమె చెయ్యి అందుకున్నాడు.

"ఏమన్నావ్?" ఆమె వెనుతిరిగి కోపంగా చూడబోయింది. అతని కళ్ళల్లో ఆరాధన చూచి తల వంచేసింది. త్వరగా చెయ్యివదుల్చుకుని వెళ్ళిపోయింది. నవ్వుతూ వెనకాలే వెళ్ళాడు.

రెండురోజుల తరువాత కోదండం తరఫున కోర్టులో అతనిభార్య

అప్పీలు చేసినట్లు తెల్సింది. దానికి కారణం ఎవరోకూడా తెలుసు రవీంద్రకు. అతను పళ్ళు కొరుకుతూ యిల్లుచేరాడు. శంకరం, పార్వతమ్మ, సువర్ణ, వాసు తదితరులంతా దిగారు. దుర్గాంబ అనారోగ్యం సంగతివిని వచ్చారట. రవీంద్రకు తెలుసు వారొచ్చింది మరో ఉద్దేశంతోనని, తనేం గట్టిగా మాట్లాడినా తల్లి బాధపడుతుందని ఊరుకున్నాడు.

"వారంరోజులు సెలవుపెట్టి అమ్మనుతీసుకుని మా ఊరికి రారాదు అబ్బాయి. గాలిమార్పువల్ల నయంకావచ్చు" అంటూ పార్వతమ్మ ప్రస్తావించింది.

"మాఊరి గాలికంటె మంచిగాలి యెక్కడుందత్తయ్యా! క్రితంసారి మీ అమ్మాయి, ఓ ఛాయతేలిరాలేదూ?" సువర్ణమూతి ముడుచుకున్నా అందరూ నవ్వేశారు.

"ఏం మామయ్యా! ఊర్లో ప్రతి వ్యాపారం, వ్యవసాయం అంతా నీదే. బాగా జరుగుతుందటగా?"

"ఏదోరా! ఊర్కే కూర్చోలేక" నవ్వేశారు శంకరంగారు.

"ఆ రాళ్ళు కొట్టించేపని పిచే తీసుకోకపోతే నల్గురి బీదవారిని బ్రతుకనివ్వరాదూ?"

"బావుందిరా వాళ్ళు తీసుకుంటుంటే వద్దన్నానా? సంపాదన పురుషుల లక్షణం అన్నారు. నీలాగ ఒకేపనిలో తృప్తిచెందటం నాకు రాదురా."

"కాలం మారిపోయింది మామయ్యా. ప్రతివాడికి ఆలోచించేశక్తి వచ్చింది. మీ మేలుకోరి చెబుతున్నాను. అందరిని సమానంగా కష్టసుఖాలు పంచుకోనివ్వాలి. ఊళ్ళోకల్లా కాస్త విద్యావంతుడవు. ఆదర్శప్రాయంగా ఉండాలి. అందరికీ అన్నిదార్లూ మూసివేస్తే యిల్లుకదలడానికి వీలులేక, విప్లవం లేవదీస్తారు. అలాంటప్పుడు వారి పగకు బలిఅయ్యేది మీరే. ప్రతిరోజూ మేము ఇలాంటి విషయాలు వింటుంటాం."

"నువ్వు పూర్తిగా మారిపోయావని రంగనాథంరాస్తే ఏమో అనుకున్నాను. ప్రత్యక్షంగా కనిపిస్తూంది." తలాడించారు. ఇందుమతి వారిని [illegible] తనలాంటి అబలను చూస్తే అందరూ అస



హ్యించుకుంటారని తెలుసు. వంటింట్లోనుండి. భోజనంచేసి అటుంచటే వెళ్ళిపోసాగింది. ఆరోజు మరురోజు గడిచింది.

"ఒరేయ్ చిట్టీ! ఇందువతి ఎక్కడరా? కంటికే కనిపించదు." దుర్గాంబ అడిగింది.

"బడినుంచీ యిప్పుడే వచ్చారమ్మా పిలుస్తాను" చిట్టివచ్చి పిలిచాడు. భుజాల నిండుగా కొంగు కప్పుకుని వెళ్ళింది ఇందుమతి.

"ఏమ్మా? పూర్తిగా మరిచిపోయావా?" నవ్వుతూ అడిగింది.

"గౌరితో మీ పక్కమీద దుప్పటి మార్చమన్నాను, మార్చనే లేదా!" దుర్గాంబను లేపి ప్రక్కదులిపి దుప్పటి, దిండుగలేబు మార్చింది.

"ఈపిల్లనేనా ఎక్కడోకలిస్తే తీసుకువచ్చి ఉద్యోగం ఇప్పించింది"

"అవునే!" పార్వతమ్మకు జవాబు చెప్పింది యజమానురాలు. పార్వతమ్మ నఖశిఖ పర్యంతమూ పరీక్ష చేయసాగింది. సువర్ణ, ఇందుమతి పొడుగాటి జడ కేసిచూస్తూ తన పొట్టిజడలు తడుముకుంది.

"ఏం పిల్లా, ఈ మల్లెలు మాలకట్టిస్తావూ?" పార్వతమ్మ అడిగింది.

"కడతానండి" ఆమె యిచ్చిన పూలుపళ్ళెం, దారం, సూది అందుకుని, క్రింద చాపపై కూర్చుంది.

"వదినా? ఈసారి నువ్వు తేల్చివేస్తేగానీ ఊరుకోనుసుమా! మా సువర్ణకేం తక్కువ అచ్చు జగదాంబలానే ఉంది. కాకపోతే ఒక్క రంగు తక్కువ" అన్నది. ఇందుమతి ఉలిక్కిపడింది. జగదాంబ సువర్ణకు పోలికా? ఆమెను తను చూచింది. మూడే మూడు నిమిషాలు. కాని యెన్నటికీ మరచిపోలేదు. సర్వసాధారణంగా ఉన్నా, ముఖంలో మహారాణుల ఠీవి గాంభీర్యం మళ్ళీ తనపనిలో లీనమయింది.

"అందరూ మేనత్తపోలికే అంటారు" పార్వతమ్మ కూతురి గుణగణాలు, తను ఆమెకోసం చేయించిన నగలు, కొన్న వస్తువుల జాబితా చెబుతూ కూచుంది.

రాత్రి అందరూ భోజనాలుచేసి నిద్రపోయినా, రవీంద్ర యిల్లుచేరలేదు. ఇందుమతి గదిలోలైటు ఆర్పినా, ఆమెకళ్ళు బయటికి చూస్తు

న్నాయి. ఆమె చెవులు చిరపరిచితమైన శబ్దంకోసము కాచుకున్నాయి. పది కొండు, రవీంద్ర వచ్చాడు. త్వరగావెళ్ళి తలుపుతీసింది.

"చిట్టి ఏమయ్యాడు? నువ్వెందుకు మేల్కొన్నావ్?"

"అందరికి వంటా అది చూసి అలసిపోయాడు. నేను మేల్కొంటే మీకు నచ్చలేదా?" ఓరగా చూస్తూ అడిగింది.

"ఊఁ! అదృష్టం శాశ్వతమైతే బాగుండునని నేను కోరుకుంటాను" అతనివంక చురుకుగా చూసి లోపలికెళ్ళింది.

"స్నానం చేయాలి" అన్నాడు.

"వేడినీళ్ళున్నాయి" తోడిపెట్టింది. అతడు స్నానంచేసి వచ్చాక వడ్డిస్తూ నెమ్మదిగా అడిగింది.

"ఈ రోజు కేసు సెషన్‌కు వెళ్ళిందేమో ఏమయింది?"

"వాయిదా వేశారు."

"మరింత ఆలస్యం అయిందేం?"

"దారిలో మరొక ఎంక్వయిరీ జరిపాం. కొన్నాళ్ళక్రితం ఇక్కడో స్త్రీ సేవాసదనం వెల్సింది. నిన్నరాత్రి ఓ అమ్మాయి దగ్గరగా వున్న బావిలోపడి ఆత్మహత్య చేసుకుంది. పోస్టుమార్టమ్ రిపోర్టులో ఆమెమూడు నెలల గర్భవతి అని తేలింది. ఆమె సేవాసదనంలోచేరి ఆరునెలలు అయిందట. యెవరితోనో అక్రమ సంబంధం అంటుంది సెక్రటరీ" అన్నాడు.

"ఏం ఉద్యోగమో బాబూ! రోజూ చావులు, దొంగలు" అన్నది. అతను లేచాడు.

"కాస్త పైకివచ్చి ఆ అడివిని దులుపుతావా?"

"ఇప్పుడా?"

"ఏం నిన్ను మ్రింగేస్తానా?" అన్నాడు. ఆమె త్వరగా వెళ్ళి బట్టలు అవి దులపసాగింది. ఆమెగుండె వేగంగా కొట్టుకోసాగింది. ఆమె అనుకున్నట్టు అతనేం ప్రవర్తించలేదు. మంచములో వాలిపోయాడు.

"ప్లీజ్! లైటు ఆర్పండి."

"అదేం. మళ్ళీ అండి బండి. అని మొదలెట్టారు" నవ్వుతూ లైటు ఆర్పింది, అతని విగ్రహానికి మనసులోనే జోహారులు అర్పించింది.



మరురోజు స్కూలునుండి వచ్చి రవీంద్ర బీరువాలోనుండి, ఓ ఇంగ్లీషునవల తీసుకునివెళ్ళి పెరట్లో మల్లెపందిరిక్రింద కూర్చుంది. పేజీలు తిరగేస్తుంటే కాలం తెలియలేదు.

"అమ్మాయీ, ఇంట్లో తిండి తిన్నంతపని చెయ్యాలమ్మా! కాస్త సువర్ణ చీరలున్నాయి ఇస్త్రీపెట్టరాదూ?" పార్వతమ్మ విసురుగా అడిగింది. దగ్గరే ఏదో పనిచేస్తున్న చిట్టి అదిరిపడ్డాడు.

"అదేమిటమ్మగారూ? నేనున్నాను. గౌరి ఉంది."

"మీకేమొచ్చు మడ్డిముఖాలు" ఉరిమి చూసింది. ఇందుమతి మరేం అనలేదు. లేచివెళ్ళి బట్టలు ఇస్త్రీ చేయటం మొదలుపెట్టింది.

"ఇందుమతీ....!" దుర్గాంబ నిర్ఘాంతపోయింది. "అదేమిటమ్మా! ఇద్దరు నౌకర్లుండగా నువ్వెందుకు ఆ పని చేస్తున్నావ్?"

"ఫరవాలేదు. వారిపని వారికి ఉంది."

"మొదట ఆ పని ఆపెయ్యి. నాకు కాస్తమందు యిద్దువురా."

"నీవు మరీను వదినా, పనిచేసుకోవటంరాదు. ఇంట్లో తిండి తిన్నప్పుడు ఆమాత్రం పనిచేస్తే తప్పా?"

"పార్వతీ: ఏం మాటలు మాట్లాడుతావు? యెవర్ని ఏ మాట నాలో తెలియదు" విసుక్కుంది.

"ఊరుకో అమ్మా! మనకంటె పరాయివాళ్ళే ఎక్కువ అత్తయ్యకు" సువర్ణ అడ్డువచ్చింది.

"మరేం ఫరవాలేదమ్మా! పనిచేస్తే తప్పేంలేదు. నా తల్లి, తోబుట్టువులకు చేయనా. మందు యిచ్చివస్తాను" అని ప్రక్కకుపెట్టి, పెట్టె తీసుకుంది ఇందుమతి వాటిపైనున్న ఇన్‌స్ట్రక్షన్ చదివి మందు యిచ్చింది.

"నీదెంత శాంతస్వభావం ఇందూ. అదే నిన్ను కాపాడుతుందమ్మా," అన్నది తలపై చేయివేస్తూ, ఇందుమతి చిన్నగా నవ్వింది.

# 7

ఈస్టుపాకిస్తాన్, యింకా కలకత్తాకుదగ్గరగాఉన్న సుందర వనాల
చూడముచ్చటగా ఉన్నాయి. చుట్టూ అరటితోటలు, పచ్చనికోటలు
యెటుచూచినా పచ్చగా చూడచక్కగా ఉన్నాయి. రెండు వెపులనుండి
బ్రహ్మపుత్రానది, గంగానది పారుతూ కలిసి బే ఆఫ్ బెంగాల్‌లో కల
స్తాయి. బ్రహ్మపుత్రానది ఒడ్డున అనేకమైన తోటలువున్నాయి. దట్టమైన
చెట్లమధ్యన పేసన పాకవంటి యింట్లో అన్ని సదుపాయాలు ఉన్నాయి
ఆ పాకలో ఆజానుబాహుడైన నడివయస్కుడు దీర్ఘాలోచనలో మునిగి
వున్నాడు.

"సర్దార్! ఈ రోజుకూడారారా?" ఒక యువకుడు వచ్చి ప్రశ్నిం
చాడు.

"రాలేను రామ్‌దీన్, మీరు వెళ్ళరండి."

"నాలుగుదాడులలో ఒకటిమాత్రం జయంగా సాగింది. మిగిలినవన్నీ
వృధాయే. రండి సర్దార్" వినయంగా ప్రాధేయపడినాడు రామ్‌దీన్.

"నా జీవితంలో ఏం మిగిలిందని? ఎవరికోసం?" అతనిచూపు
అతిదీనంగా ఉన్నాయి,

"మేమంతా మీ బిడ్డలంకామా సర్దార్?"

"వద్దు రామ్‌దీన్, నన్ను ప్రలోభపెట్టకు" అంత గంభీరంగా క
పించే అతను పసివాడిలా కన్నీరుకార్చాడు.

"ఇంచుమించు సంవత్సరంనుండి యిలాగే గడుపుతున్నారు
వెళ్ళినవారు శుభవార్త మోసుకునిరావచ్చు."

"నాకా ఆశలేదు. బొంబే, మద్రాసు, కలకత్తా ఆంధ్ర, మైసూ
మహారాష్ట్ర యిన్ని దిక్కులకు వెళ్ళి వచ్చారు. ఒకచోటనైనా కని
చదా?" తలపట్టుకు కూర్చున్నాడు. లావాలా ఉడుకుతున్న ఆ సంత
వియోగపు హృదయాన్ని ఓదార్చటం తనతరం కాదనుకున్నాడు రామ్‌దీన్



నెమ్మదిగా బయటికి వెళ్ళిపోయాడు. సర్దార్‌లేచి నెమ్మదిగా ఓ కర్రపెట్టె
తీశాడు. అందులోనుండి అందమైన స్త్రీ ఫోటోతీసి హృదయానికి హత్తు
కున్నాడు.

"కల్యాణీ! నువ్వుపోతూ నా కప్పగించిన ధనాన్ని క్షేమంగాఉంచ
లేకపోయాను. నన్ను క్షమించు." కన్నీరు కార్చాడు. అతని కోసం టీ
తెచ్చిన వంటవాడు అతడ్నిచూస్తూ, అలాగే నిల్చున్నాడు. సంవత్సరం
నుండి అతను పడేబాధను గమనిస్తున్నాడు. బలిష్టంగాఉండే సర్దార్ శరీరం
దిగజారిపోయింది. మొక్కవోని అతని ధైర్యసాహసాలు తగ్గిపోయాయి.

"సర్దార్!" జాలిగా పిలిచాడు. సర్దార్‌లేచి ఫోటో ప్రక్కనపెట్టి
వంటవాడి దగ్గరగావచ్చి కళ్ళల్లో కళ్ళుపెట్టి చూశాడు. "చెప్పు నాజిద్!
నేను పాపంచేశానా? నేను పాపంచేశానా? నా పాపానికి నా బిడ్డలు బలి
అయ్యారా! చెప్పు, నువ్వు పెద్దవాడివి. నిజంచెప్పు, చెబితే ప్రాయశ్చిత్తం
చేసుకుంటాను. చెప్పు." ఆవేశంగా అరిచాడు సర్దార్.

"లేదు దొరా. మనుష్యుల పచ్చిరక్తం త్రాగిత్రేన్చే పీచులకు బుద్ధి
చెప్పటం పాపంచేయటమా? దొరల ముసుగులోదూరి దొంగలు వచ్చి
దోపిడిదారులుగా బీదవారి ప్రాణాలు, మానాలు హరించేవారిని అణచడం
పాపంచేయుటమా? లేదు సర్దార్! ప్రభుత్వం ఏర్పరచిన హద్దుల్నిదాటు
తున్నాం. అంతే. ప్రభుత్వం, చట్టాలు, న్యాయం నిద్రబోతున్నాయి.
లంచగొండిదారుల రాజ్యం అయిపోయింది. డబ్బుతో చట్టాలు మారి
పోతున్నాయి. అలాంటప్పుడు బీదలను రక్షించడానికి మిలాంటివారు
[illegible] కట్టుకోవటం పాపమా! లేదు సర్దార్! మీరు [illegible]
నన్ను పెద్దవాడిగా గౌరవమిచ్చావు. నేను అల్లాను ప్రార్థిస్తాను. నిన్ను
ఆశీర్వదిస్తాను. నీ బిడ్డలు క్షేమంగా ఉంటారు...." నాజిద్ కళ్ళు మూసు
కుని నిశ్చలంగా చెప్పాడు. ఇంతలో అలసిపోయినా, సంతోషంగా
వచ్చాడో యువకుడు.

"సర్దార్ మీకోసమో సంతోషవార్త తెచ్చాను. ఏం యిస్తారు?"

"ఏమిటావార్త త్వరగాచెప్పు. గంగులూ .... నేను ఆలస్యం
భరించలేను."

"అమ్మాయి క్షేమంగా ఉద్యోగంచేస్తూ, ఒక చల్లనితల్లి అ
యంలో ఉంది ..." ఇరువురూ గంగులు తెచ్చిన వివరాలు మాట్లాడు
చాలా సేపు గడిపారు.

"వాజిద్ ఈ రోజు విందుభోజనం తయారుచేయి అందరికీ."

"సర్దార్! ఈ బెంగాలీవారికి ఇంకా కొన్ని పిచ్చిలుపదలే
రేపు ఒక అరవై సంవత్సరాల ధనవంతునికి, పదిహారేళ్ళ అమ్మా
దుర్గాపూర్‌లో వివాహమంట."

"అయితే మనం మనదండుతో వెళ్ళాల్సిందే." ఉత్సాహంగా లే
సర్దార్. గంగులులేచి విజిల్ వేశాడు. పదినిముషాలలో పాకము
ఓపాతికమంది గుమిగూడారు. వారందరికీ ఆదేశాలుయిచ్చి పంపి, కొం
వెంటరాగా, భోజనంకాగానే, దుర్గాపూర్‌కు స్వయంగా ప్రయా
అయ్యాడు. వాజిద్ యెదురువచ్చాడు. సర్దార్ అతని రెండుభుజాలు
కుదిపాడు. "నీవాక్కు అమోఘం, నీ చల్లని అశీర్వాదంవల్ల నా
సంగతి తెల్సింది, ఏం తీసుకురావాలి?"

"మీరిచ్చేది చాలు సర్దార్. ధూళిలో కల్సిపోతున్న నన్ను
రారు. ఇంతకంటె యెక్కువ ఏంకావాలి?" వాజిద్ చిరునవ్వుతో
బిచ్చాడు.

## 8

"సోదర సోదరీ మణులారా? ఈనాడు మన ఊరిలో బాలిక
ప్రత్యేకంగా పాఠశాల వెల్సిందంటే దానికి ఎంత కృషి చేయ
వచ్చిందో మీరే ఆలోచించండి. ఇది ఈ రోజువుండి రేపు పోయేది
తరతరాలుగా ఉంటుంది. దీనికి మంత్రిగారిచేతనే ప్రారంభం చేయ
లనుకున్నాను. మన ఊరిపెద్దలు కొందరు మీరే ప్రారంభంచేయ
అన్నారు. ఈనాలుగుగదులతో స్థాపింపబడిన మన బడి పదింతలు పె
లనుకుంటున్నాను. యెవరయినా పెద్దలు మాటాడదలిస్తే మాటాడవచ్చు



శంకరం ఉపన్యాసం ఆపి కూర్చున్నాడు. సభలో కలకలం బయలుదేరింది.
ఒక యువకుడు లేచాడు.

"క్షమించాలండి. మాకు కొన్నిసందేహాలున్నాయి. తీర్చుకోమా?"
అతని ప్రశ్నకు శంకరం నవ్వాడు,

"చూడు బాబూ, ప్రజాసేవ వంటి దరిద్రమైన పని మరోటిలేదు.
దాని దుంపతెగ ఈ ప్రజాస్వామ్యం ఒకటి. అడగండి." అన్నాడు.

"ఇంచుమించు మూడు సంవత్సరాలనుండి వసూలుచేసిన చందాలు
ఇరవై వేలు అయినాయని మా అంచనా. అదంతా బడికట్టడానికే అయిందా?
మళ్ళీ ఫర్నిచరుకు వేరే ఈ సంవత్సరం వసూలుచేస్తారని వింటున్నాను."

"మరి తప్పుతుందా? అమ్మాయిలు క్రింద కూర్చోలేరుగా?
ఈ కాలంలో ఏది చవకగా వుందయ్యా? ద్రాక్షతోటలో *కాపలావాడికి
గుడిసెవేస్తే వందరూపాయలు అయిందంటే నమ్ము. గదివేస్తే మూడు
నాలుగువేలు అవుతున్నాయి. ఇంచుమించు పదహారువేలు బిల్డింగ్ కట్టడా
నికి అయ్యాయి."

"పదహారువేలా? సిమెంటు రేకులేకదండీ?" మరొకరు అడిగారు.

"సిమెంటురేకులే, ఊర్కెనే వస్తాయా?" తీక్షంగా అడిగాడు
శంకరం.

"పనిచేసేటప్పుడు యెవరులేకపోయినా, డబ్బు లెక్కలు అడగ
టానికి అందరుంటారని తెలుసు. లెక్కలు చూపిస్తాను. యేదో స్త్రీవిద్యను
ప్రోత్సహించాలని గాని నాకేం కూటికిలేక గుడ్డకులేక ఈ పనులు చేస్తు
న్నానా? చంద్రం! వివరంగా రాసిన లెక్కలు యిటుతేవయ్యా!"

"ఫరవాలేదండి. యేదో కుర్రకారు తెలియక అన్నారు" ఒక నడి
వయస్కుడు అని, తనవారివైపు తిరిగి మందలించాడు.

"అయిందేదో అయింది. వందలు ఇవ్వలేదుగా, ఇంటికయిదు
రూపాయలు చందా. చిన్నదానికి పెద్దదానికి వద్దికిచ్చినా, అతనేగా మనకు
దిక్కు. అతనితో గొడవదేనికి.

9)

"మీరు వద్దన్నా చూపడం నా విధి. యెవరైనా నోటుచేసుకునే వారుంటే చేసుకోవచ్చు. చంద్రం చేతిలోని కాగితం అందుకున్నాడు. చందాలకని ప్రతిసారి స్కూలుకు వెళ్ళినప్పుడు జీపు పెట్రోలు ఖర్చు యాభై రూపాయలు. జీపు నాదయినా పెట్రోలు పుణ్యానికి రాదుగా. మున్సిపల్ శాంక్షన్ కోసం తిరిగినవి రెండువందల రూపాయలు. పని త్వరగా జరుపుటకు అందరికీ ఇచ్చిన చందాలు మూడువందలు—"

"మీరెందుకు శ్రమపడతారు, ఆ కాగితం యిట్లా ఇవ్వండి," ఒక యువకుడు అందుకున్నాడు.

జీపు పెట్రోలుఖర్చు యాభై రూపాయలు.
మున్సిపల్ శాంక్షన్ ఖర్చు రెండువందల రూపాయలు.
పని జరుగుటకు పెట్టినవి మూడువందలు.
ఇటుక, సున్నం మొదలగు సామాను పదివేలు.
కట్టడానికి అయినకూలి మూడువేలు.

సిమెంటు రేకులు, బండలు....మూడువేలు. ప్లానుగీసి, ఎస్టిమేషన్‌కు ఐదువందలు.

కట్టడాన్ని పర్యవేక్షించిన సూపర్‌వైజరుకు యిచ్చినది అయిదువందలు.

తలుపు, కిటికీలు పదిహేనువందలు.
నీళ్ళబండివాడికిచ్చినవి మూడువందలు.
కావల్సిన సామాన్లకు తిరుగుటకైన ఖర్చు వంద.

చిల్లర ఖర్చులు యాభై అంతా చదివి అతనిముఖం యెర్రబడింది. మరో నల్గురుచేరి అవన్నీ చదివారు. అందరికీ ఆ లెక్క నమ్మకంగాలేదు.

"సూపర్‌వైజరు ఒడిపని కాబట్టి ఊర్కేనే వస్తున్నానని అన్నారు కదండీ?" ఒకతను అడిగాడు.

"అవునయ్యా. ఊర్కేవచ్చాడు కాబట్టి అతని ఖర్చులకు అయిదువందలు యిచ్చాను. డబ్బే తీసుకుంటే యెంత అయ్యేదని. అతనికి దినానికి యాభై యిస్తారు. ఇందులో మీకేం అనుమానమున్నా గవర్నమెంట్ సూపరువైజర్ని అడగండి. ఫర్నిచర్ని కొనడానికి కావల్సిన డబ్బు కూర్చుకోవటం మీ వంతు. "నాకు వేరేపనులు చాలా ఉన్నాయి." అని త్వరగా లేచిపోయాడు. "గవర్నమెంట్ సూపర్‌వైజర్ని అడగాలట. వాడికి వందో రెండువందలో యిచ్చి వుంటాడు, ఏమయ్యా చంద్రం! ఈ ఖర్చులంతా నిజమయిందేనాంట" ఒక యువకుడు అడిగాడు.



"నిజమో అబద్ధమో వారినే అడగండి. కూలికి లెక్కవ్రాసినవాడిని నేను-పదిని వేయి చేయమన్నా. వేయిని పదిచేయమన్నా" అన్నాడు. నెమ్మదిగా జవాబు యిచ్చి అతను లేచాడు. అక్కడవుంటే యింకా యెన్నో ప్రశ్నలు యెదురవుతాయని తెలుసు. యువకులంతా లెక్క తప్పంటున్నారు. పెద్దవారు మందలిస్తున్నారు.

చంద్రం ఇంట్లో అడుగు పెట్టగానే హౌసింగ్ సొసయిటీ ఇళ్ళు తయారయ్యాయట. అవికావాలంటూ అప్లికేషన్ వ్రాయమన్నారు శంకరం.

"ఆ యిల్లు లేనివారికే యిస్తారటండి." చంద్రం అన్నాడు.

"నా కిల్లుందని యెవరు రాస్తారోయ్! అది మా ఆవిడది. రాయి ఒకటి, సంజీవరెడ్డి నగర్ కాలనీలో నాకుకావాలి. సయిదాబాద్ కాలనీలో మా నాగుకు కావాలి" అతను చెప్పినట్లు రాసిచ్చాడు.

"నా జతకు మెట్రిక్ చదివినతను ఇప్పుడేదో పనిచేస్తున్నాజండి. వాడు, వాడి అన్న యెన్నోసార్లు ప్రయత్నం చేశారు దొరకలేదు.

"దరఖాస్తు పడేస్తే చాలునటయ్యా! దానికి బోలెడుతతంగంకావాలి" కొంత డబ్బు ఖర్చుపెట్టాలి. తెలివి కావాలయ్యా తెలివి. మలక్‌పేటదగ్గర ప్లాటకోసం తన్నుకు చస్తుంటే తగవుతీర్చి, ప్లాటు కొలిపించినందుకే అయిదువందల గజాలప్లాటు యిచ్చారు. అది అమ్మాయికిస్తాననుకో. చెప్పు, నీకో యిల్లు చూడనా?"

"నా కెందుకండి? యిక్కడున్న యిల్లును నేను అమ్మాలనుకుంటున్నాను. అంతపెద్ద యింటిని బాగుచేయించటం నాతరం అవుతుందా? ఆ ప్రక్కనున్న ఖాళీస్థలంలో రెండు గదులు వేసుకోవాలని."

"మంచిపనే, అమ్మేముందు నా చెవిని ఓ మాటవెయ్యి."

"అలాగే. మాలదాసుడు డబ్బంతా తీర్చేశాడు కదండి, రశీదు మీరు తీసుకున్నారుకాదాను. ఈరోజుమీరు వాడిని లెక్క చేసుకో మన్నా రట, పొలం దగ్గర కనిపించి, గోలపెట్టాడు."

"ఆఁ!" శంకరంగారి బొమ్మలు ముడివడ్డాయి. "అదికాదోయ్ ఊరవతల చెలకలో మిరపతోట వెయ్యాలనివుంది. దాసుగాడికి మిరప తోటలలో మంచి ప్రావీణ్యంవుంది. పనిచెయ్యరా అంటే పల్లెమీద యెవడో పాతికరూపాయలు యిస్తానన్నాడట. అక్కడికిపోతానంటున్నా దొంగవెధవ, ఆ రశీదు దాచి వాడి జుట్టు నా చేతిలో పెట్టుకున్నాను, నువ్వు నోరు జారకు," చంద్రం దిమ్మెరపోయాడు. తనజీవితం కోస్తున్నట్టు నిదర్శనం ఏం లేదు. తను అప్పుతీసుకున్నట్టుంది. రేపు తను వెళ్ళిపోతా నంటే. ఇదే అస్త్రం తనమీద ప్రయోగిస్తే! ఎలాగైనా అతనివద్ద రసీదు తీసుకోవాలి.

మర్నాడు మాలదాసుగాడు పనిలో చేరాడు. చంద్రం నిట్టూర్పు శంకరంగారి తెలివికి ఆశ్చర్యపోయాడు.

మర్నాడు ఎలాగో తంటాలుపడి ఎన్నో సాకులుచెప్పి తనిచ్చి డబ్బుకు రసీదులు తీసుకున్నాడు. మరుసటి నెలనుంచి వెంటనే చెల్లు అం నంతకు కాగితము రాయించుకున్నాడు.

అనుకోకుండా ఆడపిల్ల సువర్ణ పట్నుంచి, నాగేంద్ర పెళ్ళి కు ర్చారు. పార్వతమ్మ ఎవరో బంధువులవద్ద వాపోవగా విన్నాడు.

"ఏం చేయాలి. వీడి తిరుగుడులుచూస్తే ఏం పీకలమీది తెస్తాడోనని భయంగావుంది. తండ్రికే కనిపించాడట ప్రక్కఊరి గ్రా సేవికతో. వారంతా మా డబ్బుచూచి వలలు వేస్తారమ్మా, బంగారంలాం పిల్లాడిని పాడుచేశారు. ఏదో పెళ్ళి అయిందనిపిస్తే గోలవుండదు. అయితేనాగు తిరిగేది రాజ్యలక్ష్మితో కానేకాదన్నమాట! ఇంకా చా మంది ఉన్నారు. నాగేంద్ర వివాహం సంగతి రాజ్యలక్ష్మికి తెలుసా తను చెప్పటం ఎంతవరకు ఉచితం? ఆలోచిస్తూ ఉండిపోయాడు

చంద్రం! లే, ఊళ్ళోకి ఎరువులసంచులు వచ్చాయి. కాస్త ఆగితే జన



ఈగల్లా మూగుతారు. అతనికో పాతికరూపాయలు పడేశాను సగం మన కిస్తాడు" హడావిడిగా శంకరంగారు వచ్చారు.

"సగమా? అంత మనకెందుకండి! పదిసంచులయితే చాలు".

"నువ్వెక్కడి అమాయకుడవయ్యా? ఆ సాతాని అయ్యగారుకదూ పెంచింది. కోమటి కోడినేంచేసుకుంటావన్నాడట నీలాంటి అమాయకుడు. అమ్మితే డబ్బురాదుటయ్యా?" చంద్రం నోరు వెళ్ళబెట్టాడు. ఆశకు అంతులేదా? రేషన్‌కొట్లోకి వచ్చేబియ్యం పంచదార నిలువ ఉన్నాయి. అటు మర ఆడించగా వచ్చిన పిండీ, బియ్యం, నూకలు ఒకవైపునుండి అమ్ముతూ ఉన్నారు. ఊళ్లోవున్న చిన్న, పెద్ద అన్ని వ్యాపారాలు సాగుతున్నాయి. పురుషలక్షణం కాబోలు, అనుకున్నాడు. అప్పుడే శంకరంగారి గుమ్మడి కాయంత బొజ్జవంక చూచాడు. రోజుకు రోజు అది ఎందుకు పెద్దదవుతోందో తెలిసివచ్చింది. నెమ్మదిగాలేచి అతడ్ని అనుసరించాడు.

సాయంత్రం వరిమడులలో నీళ్ళు చూచుకుని తిరిగి వచ్చేటప్పుడు ఎవరో పిలిచినట్లు అయింది. వెనుకకు తిరిగి చూశాడు. ముఖం ప్రేలాడేసుకుని రాజ్యలక్ష్మి వస్తూంది.

"పిలిచావా లక్ష్మీ!" ఆగి శాంతంగా అడిగాడు.

"అవును. చంద్రం, కూర్చో కాస్త మాట్లాడాలి" అన్నది. వరండాపై కూచున్నాడు. అతనిప్రక్కనే కాస్త దూరంలో రాజ్యలక్ష్మి కూర్చుంది.

"ఏమిటో చెప్పాలన్నావు?"

"ఎలా చెప్పాలి? మొదట ఈ విషయం చెప్పు. నాగేంద్ర పెళ్ళట నిజమేనా? అందరూ అనుకుంటున్నారు."

"అబద్ధం అనుకోటానికి అందరి కేంపట్టింది? పాతికవేల కట్నంతో వస్తుంది వధువు...." ఆమె ముఖం వెల వెల బోవటం గమనించాడు.

"అదికాదు, చంద్రం! నన్ను పెళ్ళిచేసుకుంటానన్నాడు నాగేంద్ర."

"నాగేంద్ర నిన్నొక్కదాన్నే ఏం ఖర్మ, యింకెందరిని పెళ్ళి

చేసుకుంటానన్నాడో? అతను ఉన్నవాడు. యెన్ని ఆటలయినా ఆడుతాడు
అతన్ని మీరెలా నమ్మారు? మరి పెళ్ళి సంగతి అడుగలేకపోయావా
"అడగటానికి అతను కనిపిస్తేకదా, వారంరోజులయిందతన్ని
చూసి."

"అతనితో నీ పెళ్ళి అయ్యేపని కాదు. లక్ష్మి! వాళ్ళ నాన్నకు
యెంత డబ్బువచ్చినా చాలదు. పాతికవేలు వదిలి నిన్ను తనకోడలిగా
స్వీకరించడం కల్లమాట. మీ నాన్న మహాయిస్తే మూడు నాలుగు వేలు
యిస్తాడేమో? నేను యిచ్చే సలహా యేమిటంటే అతన్ని మరిచిపోయి
హాయిగా ఉండు" అతని మాటలు వింటూ తలవంచుకుంది. అమె కన్నీ
మ్మట నీళ్ళు జలజలా రాలాయి.

"అలా సరిపెట్టుకునే స్థితిలో లేను. చంద్రం" గొంతు బొంగురు
పోయింది.

"ఛ! ఊర్కో—" ఆమె కళ్ళు తుడిచాడు. ఆమెను చూస్తుంటే
బాల్యంలోని సంగతులు నీడలా కళ్ళల్లో మెదులుతాయి. పాపం వారిద్దరూ
వారి ధోరణిలోనే ఉన్నారు. చుట్టుప్రక్కల ఏం జరిగిందీ గమనించలేదు.

"ఊర్కుంటే అల్లరిపాలు అవ్వాలి. వివాహమో, ఆత్మహత్యో
రెండే మిగిలాయి చంద్రం!" వెక్కుతూ అంది.

"ఏం అతనితో—" ఆ పైన ఎలా అడగాలో తెలియలేదు.

"అవును. అతనితో కళ్ళు మూసుకుని ప్రవర్తించాను. నా సర్వ
స్వం అర్పించాను. దానిఫలితం—" చెప్పలేక పోయింది.

"ఈ విషయం అతనితో చెప్పావా?"

"చెప్పిన తరువాత ముఖం చూపడంలేదు. ఎన్నాళ్ళు దాగుతుంది
ఆ నాడే నువ్వు హితవు చెప్పబోతే వినిపించుకోకుండా వెళ్ళాను."

"ఇప్పుడు విచారించి లాభంలేదు. నాన్నగారు వెళ్ళి మాట్లాడితే
లాభం ఉంటుందేమో? అదే మంచిది, అతను నీ తండ్రి. అవసరమైతే
మరో పదివేలు యిస్తానని ఒప్పిస్తాడు."

"నాన్నతో యెలా చెప్పను?" దీనంగా చూచింది.

"రాత్రికి నేనో సారివచ్చి కలుస్తాను. నువ్వీలోగా ఏ అఘాయిత్యం



చేయకువెళ్ళు." ఆమెను పంపించాడు. చాలాసేపు అక్కడే కూర్చున్నాడు
అతని మనసు పరిపరివిధాల ఆలోచిస్తూంది. లేచి నెమ్మదిగా శంకరం
గారిల్లు చేరాడు. హాల్లో ధుమధుమలాడుతూ కనిపించారాయన.

"ఈ సాయంత్రం అంబాడీ గూడెం వెళ్లామన్నాను. యెటో
పోయావ్?"

"కాస్తపని ఉంటే."

"స్వంత పనులు చేసుకునేవాడికి జీతం తీసుకోవటం దేనికి? మా
డబ్బు అంతా అడ్డమైనవాళ్ళ పరం అవుతుంది." పార్వతమ్మ తీవ్రంగా
అరిచింది.

"నేను తేరగా తినటం లేదండి. మీరు మూడువందలు యిచ్చినా,
యిన్ని పనులు యెవరూ చేయరు. రేపు మరో గుమాస్తాని చూసుకోండి"
అసలే వికలంగా ఉన్నదతని మనసు. అమేచేసిన అవమానాన్ని భరించ
లేకపోయాడు, లేచాడు.

"బాగుందయ్యా వ్యవహారం! యిలా అయితే యెలా బాగుపడతావు.
అమేదో అంది. పెద్దది, నీ తల్లి అంటే యిలాగే యిల్లు విడిచిపోతావా?"
శంకరం లేచివచ్చి భుజంపట్టాడు.

"అది కాదండి."

"మరేం చెప్పకు, నాకు వేరేగుమాస్తా దొరకదని కాదు. ఏదో
మంచివాడవు. నువ్వు బాగుపడుతూ నాకు సాయంచేస్తావని. నాకు నల్గురూ
బాగుపడితే సంతోషం." అందులో నేతిబీరకాయలో నెయ్యి ఉన్నంత
సత్యం ఉందని చంద్రానికి తెలుసు. నేరక ఈ కొరివితో తలగోక్కు
న్నాడు. రేపు అప్పుకోసం ఏమయినా చెయ్యొచ్చు. కాసేపు తన పనులు
చూచుకుని బయలుదేరాడు. పార్వతమ్మ గొణుగుడు వినిపిస్తూనే ఉంది.

"అంత మనకు గడవనిస్థితా? అంత పొగరుబోతు మనిషిని బ్రతి
మాలడందేనికో, తప్పయిందమ్మా అంటాడా?"

"అన్నింటికీ తొందరయితే యెలా? అతనుకాక మరొకడుంటె

మన కుమారుడు చేయు విర్వాకాన్ని తమ పెద్దలు వింపుకుందురు. వి
యుతీపరుడు. కష్టపడేవాడు. అన్నాడు శంకరం." వేదాంతిలా నవ్వు
ఇంటికివెళ్ళి భోజనం అయిందనిపించి రత్తయ్య యింటి వైపు బయ
దేరాడు.

"రాత్రి కాపేపు యింటిదగ్గరుండక యెటురా?" హనుమంతు
కేకవేశాడు." ఇప్పుడే వస్తానంటూ సాగాడు.

చంద్రం చెప్పిందంతా విని నెత్తినోరు బాదుకున్నాడు. య
దో సిగా తిరుగుతుందను కున్నాడుగాని నా కొంపముంచుతుందను కో
దాన్ని చీల్చి నా యింటి మచ్చమాపుకుంటాను." ఆవేశంగా లేచాడు.

"ఆవేశంకూడదు. లక్ష్మి వెళ్తుందని తెలిసే ఉపేక్షించారు.
మొదటే కట్టుదిట్టంచేస్తే బావుండేది." రత్తయ్య చెయ్యి పట్టుకున్నా

"అవును. ఆశకుపోయి అఘాతంలోపడ్డాను, ప్రేమో .... పా
తరువాత కట్నంలేకుండా పెళ్ళివుద్దనుకున్నాను. పీకలమీదికి వచ్చింది
నిస్సహాయంగా కూలబడినాడు రత్తయ్య.

"మీరు తొందరపడకూడదు. అసలే ఆత్మహత్య అంటుంది ల
నెమ్మదిగావెళ్ళి శంకరంగారిని సంప్రతించండి."

"లాభం లేదు. పాతికవేలు వదులుకోడు." దిగులుగా చూ
చంద్రం మరికొంత సేపుండి యింటికి వచ్చేశాడు.

మరురోజు బయటిహాల్లో పనిచూస్తుండగా రత్తయ్య వచ్చా
దిగాలుపడిన ముఖంతో లోపలికివెళ్ళాడు. చంద్రం చెవుప్పురిక్కబొడిచా
అది లక్ష్మి జీవితసమస్య. మొదట సాఫీగామాట్లాడిన మాటలు వినిపి
లేదు. తరువాత శంకరం గొంతు తీవ్రంగా వినిపించింది. అ
కొడుకును పిలిచాడు.

"ఏరా? రత్తయ్య ఏమో అంటాడు. వారి అమ్మాయిని పె
డుతా నన్నావా?"

"నేనా?" అమాయకంగా ఉంది నాగేంద్రగొంతు.



"మరి నేనటోయి. నాన్నక తొందరగా తేల్చు. ఆ పిల్లకు కడుపు
వచ్చిందట."

"నా కేం తెలియదు నాన్నా! నేను పొలాలవైపువెళ్తుంటే చొర
వగా మాట్లాడించేది, అప్పుడప్పుడు మాట్లాడేవాడిని."

"వింటున్నావా రత్తయ్యా! అమాయకుడయిన పిల్లవాడినిపట్టు కొని
ఇంత అపకీర్తి అంటగడతారా? బావుందయ్యా న్యాయం," పార్వతమ్మ
గయ్యిమని లేచింది.

"అది కాదమ్మా. నిజమే చెబుతున్నాను. అబ్బాయిగారుయెందుకో
నిజం చెప్పడానికి సంకోచిస్తున్నారు. మీకూ ఆడపిల్లలున్నారు." దీనంగా
ఉంది రత్తయ్య గొంతు.

"నీ బిడ్డలు నా బిడ్డకు సాటియా? మర్యాదగా మాట్లాడు. మద
మెక్కి ఊరిమీద తిరుగుతుంది. మంచివాడివే. పెద్దకుండకే యెసరు
పెట్టావు." పార్వతమ్మ గొంతు ఖంగుమంది.

"అవునయ్యా? మావాడే మీ అమ్మాయికి పుట్టబోయే బిడ్డతండ్రి
అని ఏం నమ్మకం? రత్తయ్యా నేను కచ్చితమైన మనిషిని. నాదగ్గర
మీ యెత్తులేం పారవు. వచ్చినట్లు వెళ్ళు." ఖచ్చితంగా చెప్పేశాడు
శంకరం.

"దయవుంచండి. ఈ విషయం తెలిస్తే అమ్మాయి ఉరేసు
కుంటుంది. పోనీ, మీ పొలానికికలిసివున్న పొలమంతా కట్నంకింద పుచ్చు
కోండి."

"నీ ముష్టి పొలం యెవడికి కావాలి? ఏమందలో కట్టినా రాజా
వారి మందలో ఈనాలి మా అవు అన్నాడట వెనుక యెవడో. మీ కట్నం
కోసం గజ్జెల గుర్రంలా ఊరిమీద తిరిగే నీ బిడ్డను మాయింట్లో అడుగు
పెట్టనిస్తామా?"

"పార్వతమ్మగారూ! అంత అన్యాయంగా మాట్లాడకండి. కయ్యం
కోరివస్తే నేను ఎన్నిఅయినా అనేవాడ్ని. వియ్యంకోరి వచ్చాను, నాగు
బాబూ! ఇవి చేతులు కావనుకో, నా బ్రతుకులు బజారుపాలు చెయ్యకు.
నీ కేం కావాలో చెప్పు. నిజం చెప్పుబాబూ."

"చెప్పడానికేముందండి. పొలందగ్గర పరిచయం నన్ను పెళ్ళి చేసుకోవాలని మీ అమ్మాయి అనుకుంటే దానికి నేనుబాధ్యుడినా? ఇవాళ్ రేపటి అమ్మాయిలతో ఇదే చిక్కు. కాస్త డాబుగా కనిపించిన మొగాడిని పలకరించటం. అతను ఆదరంగా మాట్లాడితే ప్రేమించాడని అనుకోవటం."

"మరి అంత అన్యాయంగా అపనింద అంటకట్టకు బాబూ అమ్మాయి కల్లికి జ్వరంవచ్చి రెండురోజులింట్లో ఉంటే ఉత్తరాలు రావ లేదా? నేను స్వయంగా చూశాను."

"మరి, ఆనాడే మాకెందుకు చెప్పలేదు?" తీవ్రంగా ఉంది శంకరం గొంతు. అతనికి గాలినపోయే కంపనెత్తిన పడగలదని ఒకటే భయం పట్టుకుంది.

"శని నెత్తిన ఉండి చెప్పలేదండి. ఆ ఉత్తరాలు తెమ్మంటారా!" లేచాడు.

"మీరు ఉత్తరాలేం తెస్తారు? మీ అమ్మాయి ప్రియునితో కలిసి తున్న ఫోటో కావాలంటే నేను చూపగలను." వ్యంగ్యంగా అన్నాడు నా

"చూపగలిగేటట్టుంటే యింత వీడుపుడేనికి? అది అయి ముఖానకొట్టు. చూచి అతడెవడో వాడిని పట్టుకుంటాడు – పార్వతమ్మ కొడుకుతో అంది. నాగు లోపలికి వెళ్ళి ఫోటో తెచ్చి రత్తయ్య చేతి పెటాడు. అరచేతిమేర ఉన్న ఆ ఫోటోలో అతను మనుష్యుల్ని గుర్తిం టానికి ప్రయత్నం చేశాడు.

"ఎవరూ .... కూర్చున్నది? రాజ్యం .... చంద్రం కదూ చంద్రంతో తిరిగిందా?" ఆశ్చర్యంగా నోరు వెళ్ళబెట్టాడు. ఇంత చెవులు రిక్కబొడుచుకుని వింటున్న చంద్రం తనపై పిడుగు పడి ట్లయింది.

"మరేమిటనుకున్నారు? నా నెత్తిన అపవాదు రుద్దుదామ నుకున్నారా?" నాగు మాట పూర్తి కాకముందే, కాలరుద్రుడిలా చంద్ర వచ్చాడు నాగు చొక్కా కాలరు పుచ్చుకున్నాడు,

"ఏమిట్రా కూశావు? రాజ్యానికి నాకు సంబంధం అంటగ



తావుట్రా? ఆమె నాకు చెల్లెలు వంటిదిరా. నీవు శంకరంగారి కొడుకువై బ్రతికిపోయావు. మరెవరా మాటన్నా వారి రక్తం కళ్ళ చూసేవాడిని."

"అయ్యో వీడిపొగరుకాలా? నా పిల్లడిని చంపేస్తున్నాడు" తల్లి గోల.

"ఏయ్ చంద్రం వదులు. నువ్వెంత నీ బ్రతుకెంత?" శంకరంలేచి అతన్ని వదలించాడు. "ప్రత్యక్షంగా నిదర్శనం కనిపిస్తుంటే కాదని బుకాయిస్తే లాభంలేదు. అయ్యో రత్తయ్యా! నీ కూతురు వీడు కలసి నా యింటికి ఎసరు పెట్టాలని చూశారు."

"శంకరంగారూ! పెద్దవారు మాటలు మీరకండి. లక్ష్మి మీకొడుకు చేసిన ఘనకార్యం చెప్పుకుని ఏడిస్తే ఊరడించాను. చవకబారు సాహిత్యం చదివి ఇలాంటి ట్రిక్కులు నేర్చుకున్న మీ పుత్రుడు దూరాన ఉండి ఫోటో తీశాడులావుంది" ఆవేశంగా అరిచాడు చంద్రం.

మా పిల్లవాడిని విమర్శించే అధికారం నీకెవడిచ్చాడోయ్ తక్షణం వెళ్ళు నా యింట్లోనుండి. పాముకు పాలుపోసి పెంచాను. రత్తయ్యా నీ కూతురు విషయంలో మాకెట్టి జోక్యంలేదు. ప్రత్యక్షంగా కనిపించే సాక్ష్యాన్ని కాదనలేవు. మీరు మీరు ఏట్లోపడండి."

"ఇంకా నిలబడ్డావేమయ్యా? నాల్గుడబ్బులున్న వాడినిచూస్తే అందరికీ కన్నుకుట్టే. పైకి దొరల్లావుంటారు. అన్నీ దొంగబుద్ధులే"

"పార్వతమ్మగారూ! ఆ దొంగబుద్ధులే ఉంటే మీ భోషాణం ఎప్పుడో ఖాళీచేసి నా యిల్లు నింపుకునేవాడిని. సెలవు" విస విస వెళ్ళి పోయాడు. రత్తయ్య ఇంటికివస్తూ ఆలోచించాడు. చంద్రం అంత నీచుడు కాడు. తను ఎలాగు శంకరాన్ని లొంగదియ్యలేడు. అపవాదు మాపు కోవాలంటే చంద్రానికి కూతుర్నంటగట్టాలి. అయినా ఒక్క మొక్క లేని వాడికి అంతకంటె మంచి సంబంధం ఎలావస్తుంది? ఇల్లుచేరి యెవరితో మాట్లాడక పడుకున్నాడు.

ఉదయమే లేచి నీళ్ళతోడి మొక్కలకు పోస్తున్నాడు చంద్రం, కాంత వచ్చింది, నవ్వుతూ చంద్రాన్ని హేళనచేసింది.

"ఏం? మీ దొరగారి కొలువులేదా? ....రాత్రినుండి ముఖం మాడ్చుకున్నావు. చీవాట్లు పడ్డాయా మాట్లాడవు?"

"ఏం లేదక్కా, మరిచేపోయాను ప్రక్క ఊళ్లో లంబాడీల తిరునాళ్ళు అవుతూంది. చూస్తావేమిటి? "మాటమార్చాడు.

"అలాగే, అలా పొలంవెళ్తా రాజ్యలక్ష్మికి చెప్పు. ఒంటరిగా ఏం తోస్తుంది? నిన్ను దారినిండా సలహాలు అడిగేవారుండనే ఉంటారు. ద్రాక్షతోటలు, పార్కులు అంటూ" అతను మరచిపోవాలనుకున్న విషయం మళ్ళీ పైకివచ్చింది. అతనిముఖం నల్లబడింది. తోబుట్టువులా చూచుకునే అమ్మాయితో తనకు అక్రమసంబంధం అంటకట్టడమా? ఎంత దారుణం! అందుకే అన్నారు కాబోలు, డబ్బుంటే యెన్ని అక్రమాలు చేసినా కప్పుకోవచ్చు.

"అదేమిటి చంద్రం అలా అయిపోయావు? నీబాధ ఏమిటో చెప్పకూడదా? అయినా నేను యేదో పొట్టకూటికోసం పడిఉన్నదాన్నేగా."

"ఛ అదేం మాటక్కా, ఎక్కడ పుట్టానో, ఎక్కడ పెరిగానో నాన్నగారు మాత్రం మనసు నొప్పించేమాట అనలేదు. ఈ రోజు....ఇలా వచ్చికూర్చో" బావిగట్టున నారింజచెట్టు నీడలో కూర్చున్నారు. రాత్రి జరిగిన విషయాలన్నీ చెప్పాడు నెమ్మదిగా.

"ఎంత నీచుడు? అంతపనిచేసాడా? వాడిపాపం పండలేదా? యెన్ని నిండుసంసారాలు పాడుచేస్తాడు. వాడి తలపగలా?" ఆవేశంగా అరిచింది శాంత. "అతను తెలుసా?....అక్కా, శంకరంగారు మొదటే తెలుసా! ఏదో దాస్తున్నావు. నాతో అన్నీ చెప్పించావు."

"తెలుసు చంద్రం. అతని ధనకాంక్ష నాకు తెల్సినంతగా యెవరికీ తెలియదు. నీపై యింత నిందవేశాడా? ఆ కొడుకు తండ్రికి తగ్గవాడే నన్నమాట రత్తయ్య నిమ్మారా?"

"అదేం నాకు తెలియదు. కోపంగాతిరిగి వచ్చాను." నిట్టూర్చాడు.

"శంకరం వ్యాపారరీత్యా అయిదు సంవత్సరాలకు పూర్వంగా మా అత్తవారి ఊరువచ్చాడు. మాయింట్లో క్రింది భాగంలో అద్దెకుండే



వాడు. మేము వైశ్యులం, డబ్బుచూచి నా పన్నెండవఏటనే ఒక ముసలి అతనికిచ్చి వివాహంచేశారు. నా జీవితంలో ఇతరులతో పోల్చుకున్నప్పుడు అసంతృప్తిగా నిట్టూర్చకపోలేదు, ఎలాంటికొరత మాత్రంలేదు. ఒక దుష్ట గడియన ఈ శంకరంతో మాట్లాడటం జరిగింది, నాజీవితం నాశనమయింది. ముసలికన్నీరు కార్చాడు. సంఘశ్రేయస్సే తన జీవితపరమావధి అని చెప్పాడు. నన్ను మోసపుచ్చాడు. ఎవరో స్నేహితుడిని చూపి అతను బీదవాడట, నన్ను వివాహముచేసుకుని ఉద్ధరించాలని ఉన్నదట నేను డబ్బు, బంగారంతెస్తే వ్యాపారం చేసుకొని హాయిగా ఉండవచ్చునట వారాక్షణంలో అరిచేతిలో స్వర్గం చూపారు. భర్తను, సంసారాన్ని, గౌరవం, మర్యాద అన్నివదలి అందినంత డబ్బు, బంగారంతో వీరిద్దరి వెంట ప్రయాణం అయ్యాను. బెజవాడలో నన్ను తిరుపతివెళ్ళే బస్సు యెక్కించి దిగి స్టేషన్లో ఉండమన్నారు. తాము రెండవ బస్సులోవచ్చి శ్రీనివాసుని సన్నిధిలో పెళ్ళి అయిందనిపించి, ఊరికి తీసుకెళ్తామన్నారు, నమ్మాను. బంగారు కలలతో తిరుపతి చేరాను, తరువాత బస్సులో కాదు మరెప్పుడూ అటురాలేదు. నానా తిప్పలుపడి, మానప్రాణాలు రక్షించుకుంటూ, సంవత్సరం తరువాత సికింద్రాబాద్ చేరాను. అక్కడ పాచిపనిచేస్తూ శంకరంగారిని వెతుకుతుంటే స్టేషన్లో అతని స్నేహితుడు కనిపించాడు. అతన్ని అడిగితే, నాకేం తెలియదని, తనకు డబ్బు అవసరమైతే శంకరంగారిచ్చారని, అందుకు బదులుగా అతను అతను చెప్పినట్టు విన్నానని చెప్పాడు. అతను నా స్థితికి జాలిపడి శంకరంఅడ్రసు చెప్పాడు కొండంతఆశతో ఈఊరు వచ్చాను అతన్నికలుసుకొని, నాడబ్బు నాకిస్తే యెలాగో బ్రతుకుతానన్నాను. నేనుతనకుతెలియనే తెలియదన్నాడు. ఏడ్చాను,తిట్టాను,కదలలేదు. చచ్చిపోదామనుకున్నాను. నాన్నగారు వేదాంతంబోధించిరక్షించితెచ్చారు. తరువాతఒకరోజువచ్చి, తనచెల్లెలుమూర్ఖురాలటస్త్రీ చల్లని స్పర్శకోసం చెల్లెలిభర్త తపించిపోతున్నాడట. అతనికి ఉంపుడుకత్తెగా వెళ్ళమని అడిగాడు." శాంతకు తెలియకుండా కన్నీరు కారింది

"ఊరుకో అక్కా, నాకు ఆప్తవారు కన్నీరు కారుస్తుంటే విష

రీత్రమైన జాలివేస్తుంది. ఆరోజు అలాగే జరిగింది. లక్ష్మి కన్నీరు పె
తుంటే ఆ మూర్ఖుడు ఫోటో...."

"చంద్రం?" ఉలిక్కిపడి యిద్దరూ లేచారు.

"దరిద్రుడా? నీకిదేం బుద్ధిరా, నా పెంపకమైనా నీకు మం
అలవాట్లు నేర్పలేదా? యింతనీచానికి ఎందుకుదిగావురా?" హనుమంతయ్య
పరశురామ అవతారం దాల్చాడు.

"నాన్నా? నేను ఏం చేశాను ...." చంద్రానికి జవాబు తండ్రి
చెప్పకనే, లభించింది. వెనుకాల రత్తయ్య వచ్చాడు.

"నీకింట్లో ఏం అడ్డుంచానురా? నువ్వు చేస్తానన్నపని ఏం కా
న్నాను? అలాగే నాన్నా, నేని అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానంటే వద్దే
వాడినా? నా బ్రతుకిలా అల్లరిపాలు చేస్తావా?" ఆవేదనగా అంటూనే
కూలబడిపోయాడు. చంద్రం రత్తయ్యవంక తిరిగాడు.

"రత్తయ్యగారూ? మీరు....మీరు నమ్ముతున్నారా?"

"నమ్మక ఏం చేస్తాను. ఇదిగో ఫోటో...."

"ఆ ఫోటో గంగలో వెయ్యండి—లక్ష్మిని అడగండి."

"ఈ కాలం పిల్లలతో ఎన్నిచిక్కులు. ప్రేమించేటప్పుడు పే
రికం అడ్డురాదు పెళ్ళాడమంటే వస్తుంది. అదినిజం చెబుతుందా హ
మంతయ్యగారూ! మాఅమ్మాయిప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి. సాయ
త్రం మీ జవాబువిని దానికింత విషం యిస్తాను."

రత్తయ్యా అలాంటి మాటలు వద్దు. సాయంత్రం అమ్మాయి
తీసుకొని ఆలయానికిరా ఇప్పుడు వెళ్ళిపో" రత్తయ్య నెమ్మదిగా
కున్నాడు. చంద్రం ఏదిచెప్పబోయినా హనుమంతయ్య వినిపించుకోలే
శాపనార్థాలు పెడుతూనే ఉన్నాడు. ఊరుకోమన్నట్టు సైగజేసింది. ఊ
న్నాడు. అతను బయటకు వెళ్ళాడు.

"నాన్నగారుకూడా ఈ విషయం నమ్ముతున్నారు అక్కా!"

"కాలం కల్సిరానప్పుడు కట్టే పాముఅయి కరుస్తుంది. ఆయ
కాస్త శాంతపడినాక నచ్చచెబుదాం" శాంతనచ్చచెప్పింది, ఆరో



ఆ ఇంట్లో యెవరికీ భోజనాలులేవు. తెల్లవారాక వాడిపోయిన ముఖంతో
వచ్చారు హనుమంతయ్య.

"శాంతమ్మా! ఆ అప్రాచ్యుడేడి? "

"ఉన్నాడు బాబాయి. మీరు పరులమాటలే వింటారా?...."

"నాకేం చెప్పొద్దు, వాడినిలా పిలువు" చంద్రం తనే గదిలోనుండి
బయటకు వచ్చాడు. ఏమిటన్నట్లు చూశాడు.

"చెప్పరా! భగవంతుడి సాక్షిగా పెంచిన తండ్రిననే గౌరవ
ముందా?"

"దానికి కొలబద్దలేదు నాన్నగారు. ఉంటే చూపేవాడిని."

"ఎందుకులేదూ? నాపై ఏమాత్రం గౌరవమున్నా నా వెంటవచ్చి
ఆ అమ్మాయి మెడలో మూడు ముళ్ళువేసి ఆమె గౌరవం కాపాడు."

"నాన్నా!" బాధగా అరిచాడు చంద్రం.

"వివాహం జరిగితేనే అలా పిలిచే హక్కుంటుంది. లేకపోతే
రేపు ఆలయంలో హనుమంతయ్య శవమే చూస్తావు."

"బాబాయ్! తొందర పడుతున్నారు. కాస్త అమ్మాయిని పిలిచి....

"శాంతమ్మా! వీడి కల్లబొల్లిమాటలు నమ్మకమ్మా . నేను చేసిన
నిర్ణయానికి తిరుగులేదు. ఏదోఒకటి నిర్ణయించుకోమను. ఇష్టముంటే
ఇదిగో సూత్రం. పెట్టెలో చీరఉండాలి. తీసి, పసుపు, కుంకుమతో
ఆలయానికిరండి, లేదూ, నేను నా దారి చూసుకుంటాను" అతను వెళ్ళి
పోయాడు. చంద్రానికి ప్రకృతి భలేచిత్రంగా కనిపించింది. డబ్బుముందు
దేనిని లెక్కచెయ్యని తండ్రి ఒకరయితే, పరువుముందు ప్రాణం తృణ
ప్రాయంగాచూచే తండ్రి మరొకరు. ఇంట్లో మౌనం రాజ్యంచేసింది.

"చంద్రం! రాజ్యలక్ష్మిని కలుసుకోవాలి. అప్పుడే ఈ చిక్కువిడి
పోతుంది" శాంతమ్మ అన్నది కడకు.

"లేదక్కా! నాన్నగారు తెచ్చినవి, చీరా తీసుకో. ఆయన నిర్ణ
యానికి తిరుగుండదు. నేను పారిపోయి ఈ ప్రమాదం తప్పించుకోగ
లను. ఆయన బ్రతకరు."

"చంద్రం?"

"నిజం శాంతక్కా! నాన్నగారి ఋణం తీర్చుకోవాలి. నేన
తీర్చుకుందా మనుకున్నానుగాని, నా జీవితం పణంగా పెట్టాల్సివస్తుంద
అనుకోలేదు." కళ్ళమట కారిన కన్నీటిని వత్తుకున్నాడు.

ఆలయప్రాంగణంలో, రాజ్యలక్ష్మి రోదన బాజాభజంత్రీల
చంద్రం గంభీరత హోమగుండంకాగా, ఆ యింటి ఈ యింటి పెద్ద
సమక్షంలో చంద్రం, రాజ్యలక్ష్మి వివాహం జరిగింది. అది అన్యా
మని తెలిసినా, కన్నీరుకారుస్తూ ఉండిపోయాడు రత్తయ్య. అన్నిం
అతీతుడుగా కదలక మెదలక, తన లీలలకు తనే ఆశ్చర్యపోతూ ఉం
పోయాడురాతిదేవుడు ఆలయంలో. పెద్దలకు నమస్కరించమని లేప
ఆలయంలో స్మృతి కోల్పోయింది వధువు.

## 9

"దుస్తులు తీసి పెట్టగానే సరికాదు. అదేచేత్తోకాస్త తలదువ్వ
కొంటెగా చూచాడు రవీంద్ర. వెనక్కు తిరిగి కొరకొర చూచింది ఇం
మతి. "ఇదేం పురాణయుగంకాదు. పతివ్రత చూడగానే నేను ప
పోవటానికి'' వెక్కిరించాడు.

"మరోసారి పైకివస్తే అడగండి." కోపంగా మెట్లుదిగిపోయిం
అతనికి తెలుసు చిట్టి, గౌరి సినిమాకు వెళ్ళారు. ఇందుమతిని శేలి
రప్పించవచ్చునని.

"అమ్మా! ఓ కప్పు టీ." పైనుండి కేకేశాడు.

"ఇందూ ఫ్లాస్కులో టీ ఉంది. యిలా యిస్తావా, రవికి టీ
లిట" దుర్గాంబ అడిగింది.

"మీరు పైకి వెళ్తారా?" ఇందుమతి ఫ్లాస్కు తెచ్చింది.

"మరెలా, వాడెన్నడూ అడగడు. క్రిందికి రమ్మంటే రా
దడు"



"ఇలా యివ్వండి!" తీసుకుంది ఇందుమతి.

"నీకు బడినుండి వచ్చాక ఇంటెకుపని తప్పటంలేదు. తులసికోట దగ్గర దీపం వెలిగిస్తాను." ఫ్లాస్కు ఇచ్చేసి వెళ్ళిపోయింది. ఇందుమతి పైకి వెళ్ళేసరికి రవీంద్ర టైబిగించుకుంటున్నాడు. ఇటు తిరిగి పెదిమలు బిగించి నవ్వాడు.

"ఏం నవ్వక్కరలేదు. అన్నీ దొంగయెత్తులు."

"నా ఉద్యోగమే అదికదా! ఇందూ! యెందుకు నన్నింత విసరి కొడతావు. దగ్గరగావచ్చి భుజాలు పట్టుకున్నాడు.

"యెందుకంటె ఏం చెప్పను? మీకు తెలుసు" కళ్ళు వాల్చింది. "ఆశలున్నా నావంటి దురదృష్టవంతురాలుకి అవకాశమెక్కడిది? మీహోదా నాకెక్కడిది? సర్వబంధుజనంతో తులతూగే మీరెక్కడ? ఆశ్రయంకోరి మీ పంచనచేరిన నేనెక్కడ?" అతినెమ్మదిగా అతనిచేయి త్రోసింది.

"ఇందూ! ఇటు చూడు. నా ప్రవర్తనలో నిన్ను కించపరచాలన్న విషయం యెప్పుడైనా గమనించావా?" ఆమె ముఖం చేతిలోకి తీసుకున్నాడు.

"మీరొక్కరు అనగానేసరా, సంఘం ఒప్పుకోవద్దూ?"

"సంఘాన్ని సెట్లో కలవనియ్య. నీవు కావాలి ఇందూ, నిజం" ఆమెను దగ్గరగా తీసుకున్నాడు. తన్మయత్వం ప్రక్కకునెట్టి వాస్తవంలోకి వచ్చింది.

"శాశ్వతంగా మీదాన్ని అయ్యేవరకు — పెద్దల అనుమతి లభించే వరకు పిచ్చివేషాలు ఏం వెయ్యొద్దు" మృదువుగా మందలించింది. అతని చేతులు విడిపించుకోబోయింది. మరింత బిగుసుకున్నాయి. త్వరగా ఆమె పెదాలు చుంబించి వదలివేశాడు.

"దొరగారి ప్రయాణం ఎంతవరకో తెలుసుకోవచ్చునా?"

"మరిచేపోయాను ఇందూ! రాయుడిగారింట్లో దొంగతనం కేసు, ప్రక్కపల్లెలో స్త్రీహత్య కేసు అన్నీ పరిష్కరించారు. కోదండానికి ఆయిదేళ్ళ శిక్షపడింది. అసలు మనుష్యులెవరూ బయటికిరాలేదు.

ఈ కేసులో పనిచేసిన బృందానికి అల్పాహార విందు. అందరికీ డి.ఎస్.పి గారు ఏవో సందేశాలు యిస్తారుట!"

"అయ్యగారి విజయానికి సన్మానమన్నమాట" నవ్వింది.

"అసలైన దొంగలను, హంతకులను పట్టించినప్పుడు నావిజయం ఒప్పుకుంటాను" పళ్ళు కొరుకుతూ వెళ్ళిపోయాడు. ఇందుమతి కేం అర్థం కాలేదు. మేడదిగి, పూజ ముగిసేవరకు దుర్గాంబ దగ్గరుండి వంటపని మొదలు పెట్టింది.

"మరీపూట కాస్త అన్నం తింటారా?"

"వద్దే. రాత్రంతా అయాసపడాలి. నా వయసువాళ్ళు రాళ్ళలా ఉన్నారు. నా ఖర్మ. పాలుంచేయిప్పు." పాలుత్రాగి పరాయి అమ్మాయిపై యిల్లువదిలి నిశ్చింతగా నిద్రపోయింది. ఇంటిపనులు ముగించేసరికి తొమ్మిదిదాటింది. పుస్తకం పట్టుకుని హాల్లోకూర్చుంది. సినిమానుండిగౌరిని యింటిదగ్గరదింపి వచ్చాడు చిట్టి.

"ఎందుకమ్మా, పనులన్నీ చేశావు?" నొచ్చుకున్నాడు.

"ఫరవాలేదురా." వాడు సన్నగా సినిమాపాట గొణుక్కుంటూ పక్కదులపటానికి పైకి వెళ్ళాడు.

"ఇంకా పడుకోలేదా?" రవీంద్ర వచ్చాడు.

"భోజనం చేయండి" లేచింది.

"నా కయితే ఆకలిలేదు. ఓ....నువ్వు చెయ్యలేదు కదూ!" పై కోటు కుర్చీపై పడవేసి వచ్చాడు. చిట్టివచ్చి యిద్దరికీ వడ్డించాడు.

"ఏమిటి విశేషాలు?"

"ఏముంటాయి? కొత్తసమస్య. పాతది మాసిపోతే కొత్తదివస్తుంది. స్త్రీ సేవాశ్రమం గురించి ఎన్నో కంప్లెయింట్స్ వచ్చాయిట. కొన్ని ఓ కన్నేసి వుంచమన్నారు. అక్కడ ఆత్మహత్య చేసుకున్న స్త్రీకేసు దర్యాప్తు జరుగుతుంది" అతను తినటం ఆపి ఆలోచనలో పడ్డాడు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?"



"సేవా సదనం పూర్తివివరాలు కావాలంటే నీ సహకారం కావాలి ఇందూ!" అన్నాడు ఉత్సాహంగా.

"తప్పక నా చేతనయినంత సాయం చేస్తాను" అన్నది.

"అయితే భోజనంచేసి పైకిరా చెబుతాను" చెయ్యి కడిగాడు.

"అదేం కుదరదు. ఇక్కడే చెప్పాలి" అన్నది ఈజీచైర్లో జారగిలబడి. చాలాసేపు తన ప్రణాళికలు చెప్పాడు.

మరురోజు హైస్కూలు ముందునుండి వెళ్తుంటే, బడి అంతా అలంకరిస్తున్నారు. ఏమిటో అర్థంకాలేదు రవీంద్రకు. ఒక విద్యార్థిని అడిగాడు.

"మీకు తెలియదా? సర్! రంగనాథంగారు తిరుపతిలో పదిమంది బీదబ్రాహ్మణ యువకుల వడుగులు. పాతికమందికి బీదవారికి పెళ్ళిళ్ళు చేయిస్తారట. వారిసహృదయాన్ని శ్లాఘిస్తూ పూలువేస్తారు, సన్మానిస్తారు." నవ్వుకుని ముందుకు సాగేడు. తనపనులు ముగించివచ్చి కాస్సేపు బడి కాంపౌండు బయట నిల్చున్నాడు.

"—ప్రజల క్షేమంకంటె నా జీవితంలో నేను కోరుకునేది ఏదీ లేదు. నా సంపాదనలో ప్రతిపైసా బీదలకే ఉపయోగిస్తాను. స్త్రీ సేవాశ్రమము స్థాపించి సంవత్సరమే అయినా, అక్కడికి యాభైమంది అనాథలు చేరినారు. దానికి కారణము హసన్‌భాను యొక్క చాతుర్యము అంటే అతిశయోక్తి కాదేమో! ఆమె నిరాడంబరమూ సేవానిరతీ కొనియాడ తగినవి. చిన్నవయసులోనే సంసార సుఖాలను త్యాగముచేసి, యోగినిలా అసహాయులైన స్త్రీలకు రక్షణ ఏర్పాటుచేసింది—" రంగనాథంగారి ఉపన్యాసం సాగుతోంది. పరీక్షగా వేదికపైకి చూశాడు. సన్నగా పచ్చగావున్న స్త్రీ ఎర్రంచు ఖద్దరుచీరకట్టి తలపైగా ముసుగువేసుకుని కూర్చుంది. యెప్పుడో—యెక్కడో చూచినట్టు అనిపించింది. వెంటనే ఆతనికి గుర్తుకువచ్చింది. సంవత్సరం క్రితం, హైద్రాబాద్‌లో ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో రంగనాథంతో తిరుగుతోంది. అయితే రూపం యిదికాదు. అచ్చు దేవతా వస్త్రాలు ధరించి, పెదవులకురంగు, బుగ్గలకు రంగు, కనుబొమ్మలు పెన్సిల్‌తో దిద్దుకుంది. బిగించి తిప్పితిప్పి కట్టిన

చీరలోనుండి ఒంటి ఒంపులన్నీ కనిపించసాగేయి. అవతారము మార్చటం దేనికో—" అతని ఆలోచనలు తెగిపోయాయి. కలెక్టరుగారు మాట్లాడారు.

"—శ్రీరంగనాథం తలపెట్టిన ఈ కార్యం విజయవంతం కావాలని కోరుకుంటున్నాను. స్వంతపిల్లల పెళ్ళిళ్లు చేయటం బాధ్యతగా భావించే ఈ రోజులలో యెవరిదో పెళ్ళి—వడుగు అంటూ తాపత్రయపడటం మామూలు విషయంకాదు. వారు స్థాపించిన ఆశ్రమానికి వీలయినంత ప్రభుత్వసాయం లభిస్తుందని హామీయిస్తున్నాను—" అక్కడుండ బుద్ధి కాలేదు. మోటారుకార్ స్టార్టు అయి రంగనాథం యింటిముందు ఆగింది. సెలవులకువచ్చిన మాధవి పరుగున వచ్చింది.

"ఇన్నాళ్ళకు జ్ఞాపకం వచ్చామా, అన్నయ్యా!" అంది.

"వచ్చి వారంరోజులు అయింది. నువ్వెన్నిసార్లు వచ్చావేం?"

"నాకు క్రొత్తగా ఈడు వచ్చిందట. బయటికి వెళ్లొద్దని కట్టివేశాడు నాన్న. హాయిగా హాస్టల్లో వుండక యెందుకు వచ్చానా అనిపిస్తుంది. అన్నయ్య మొగాడుగా. ఎటయినా తిరగవచ్చు" అన్నది. "పెద్దవాడు ఆ మాత్రం అనరా, అంత నిరాశ అయితే ఎలా? నరేన్ ఏడి?"

"వస్తున్నా అన్నయ్యా! నీవాహనంరొద విని డ్రస్సు వేసుకుంటున్నాను."

షర్టుగుండీలు పెట్టుకుంటూ నరేంద్ర బయటకు వచ్చాడు.

"ఏరా! ఊరంతా బలాదూరు తిరగవచ్చుగాని మా యింటికి రాకూడదా?" భుజంపై చరిచాడు.

"ఈసారి వాతావరణం బాపుండలేదన్నయ్యా! పోలీసువారి జోలికి పోవద్దు" అని వార్నింగ్ యిచ్చాడు నాన్న. ఎందుకో అని అమ్మనడిగితే కారణం చెప్పదు. అందుకే ఉన్న సినిమాలన్నీ చూస్తున్నాను. నిన్న స్టంట్‌పిక్చరు చూశాను. రామారావు యాక్టింగ్ వండర్‌ఫుల్."

"రామారావు కాదు, కాంతారావు."

"పిచ్చిగా వాగకు, చూచినవాడిని నేను."

"కావాలంటే పత్రికలలో చూపిస్తాను."



"అచ్చు పొరపాటు అయివుంటుంది. నీతో ఎన్నిసార్లు చెప్పాను. మాధవీ! నా మాట కద్దురావద్దని. నీకున్న ప్రపంచజ్ఞానంతో పైకా లేకుండా ప్రపంచము తిరిగిరా! నా మాట కద్దురావద్దు. ఆఁ."

"ఏమిట్రా! యెవరో ఒకరు" రవీంద్ర కూర్చున్నాడు.

"తెలిసినవిషయాలు అంగీకరిస్తే ఏమిటన్నయ్యా! పెరల్స్ బక్ మొగవాడట. నైయాగరా వాటర్ ఫాల్స్ లండన్‌లో ఉన్నాయట. గ్రేట్ ఎక్స్‌పెక్టేషన్స్ రాసింది మార్క్‌ట్వెన్ అట! చెబితే వినడు" మాధవి కంప్లెయింట్స్.

"నీవే పుస్తకాలు చదువుతావని గర్వం. ఎన్నో పుస్తకాలు పరల్ బుక్స్‌ని చూశాను. చదివాను. అతని ఫోటో చూశాను. "గుడ్ ఎర్...ఊఁ....ఇంకేం ఉన్నాయి? ఆఁ .... "మదర్ రెబెకా" "టేల్ ఆఫ్ టు సిటీస్....స్" ...."

"ఒరేయ్ నరేంద్రా! నీ పాండిత్యం ఇంగ్లీషు తెలియనివారి ముందు వెలగబెట్టరా. అయా రచయితలంతా బ్రతికి ఉంటే నీపై కేసు పెట్టేవారు". నవ్వాడు రవీంద్ర.

"అది కాదన్నయ్యా! నన్ను విమర్శించందే దీనికి నిద్రపట్టదు. అవకోర్సు?" అంటూ రేడియో తిప్పాడు.

చక్కని సితార్ వాయిద్యం వస్తూంది. రవిశంకర్‌దని తెలుసు.

"సితార్ వాయిద్యంలో సైగల్‌కు సైగలేసాటి...." మాధవి, రవి ఫక్కున నవ్వారు. నరేంద్ర బుర్రగోక్కున్నాడు.

"అమ్మలేదా?"

"తలనొప్పిగా ఉందని పైన పడుకుంది. తనను లేపొద్దన్నది.

"నేను చూస్తాను పద" లేచాడు రవి.

"ఏమిటో అన్నయ్యా! జీవితం అంటే విసుగుపుడుతుంది. యెవరింట్లో చూచినా తల్లి తండ్రి పిల్లలు హాయిగా తిరుగుతుంటారు. మేమేం పాపంచేశామో? నాన్నకు మమ్మల్ని పలుకరించే తీరికే ఉండదు. పనులంటాడు. అమ్మ మనసులో ఏముంటుందో యెవరికీ తెలియదు. నిరాశగా నిర్లిప్తంగా ఉంటుంది." నిరాశగా నిట్టూర్చింది.

"నువ్వేదో భ్రమపడుతున్నావు మాధవీ, నాన్నగారికి పను చాలా వుంటాయి. పిచ్చిగా ఆలోచించకు. సాయంత్రం సినిమాకు వెళ్దాం అన్నాడు. ఇద్దరూ మేడయెక్కారు. జగదాంబ వడిలో యేదో పుస్త పెట్టుకుని ఆలోచిస్తోంది. ఆమె చూపులు యెక్కడో వున్నాయి.

"పిన్నీ!"

"ఎవరూ? రవీ...." పుస్తకందాచి సరిగ్గా కూర్చుంది. ఇద్ద వెళ్ళారు. యెదుటి మంచంపై రవి కూర్చున్నాడు. తల్లిదగ్గరగా మా కూర్చుంది.

"అక్క ఆరోగ్యం యెలాఉంది?"

"బాగుంది. పూర్తిగా రావటమే మానేశావేం పిన్నీ!"

"ఆరోగ్యానికి డాక్టర్లున్నారు మందులున్నాయి. యెవరో మాత్రం ఏం చేయాలిరా? మాధవీ! అన్నయ్యకు కాఫీతెచ్చి పెట్టమ్మా మాధవిలేచి వెళ్ళిపోయింది.

"రవీ! నువ్వీ చిన్న ఉద్యోగము చెయ్యటం ఏం బావుండలేదు డబ్బుంది, హాయిగా విదేశాలు చూసిరా" అన్నది.

"నాకంత యిష్టంగాలేదు పిన్నీ!"

"ఈ పట్టణంకాక మరెక్కడికయినా ట్రాన్స్ఫర్ చేయించు రాదూ?"

"యెందుకు పిన్నీ! ఇల్లు, భూములు, అన్నీ వదిలి, అది వా లేదు."

"నీకెలా చెప్పాలో నాకర్థం కావటంలేదు" నిట్టూర్చింది. ఇద్ద మధ్య నిశ్శబ్దం రాజ్యం చేసింది కాసేపు.

"పిన్నీ! ఓమాట అడుగుతాను. నిజం చెప్పవా? అమ్మను అ ఆమె మనసు నొప్పించే స్థితిలోలేను."

"అడుగు. తెలిస్తే చెబుతాను" అన్నదే కాని ఆమె ముఖ రంగులు మారిపోయాయి.

"సత్యనారాయణ యెవరు? మా నాన్నగారు ప్రమాదవశాత్తు ణించలేదు. నిజం చెప్పు. నీకు తెలుసు...."



"రవీ! పో. యిక్కడనుండి పో. పొమ్మంటే. నాకేం తెలియదు" అరిచింది. రవీంద్ర నిశ్చలంగా ఆమెవంక చూచి వెనుతిరిగాడు.

"పిన్నీ! మనసులోదాచేకన్న యిలాంటి విషయాలు బయట పెట్టుకోవటం మంచిది. నీ గుండెలు బరువుగా ఉంచుకుంటానంటే నాదేంలేదు. నేను ఏమయితే నీకేం? నీవారంతా సుఖంగా ఉండేచాలు. నీ భర్తకు అడ్డనే నన్ను ట్రాన్స్ఫర్ చేయించుకోమంటున్నావ్ కదూ? సరే." త్వరగా మెట్లుదిగి వెళ్ళిపోయాడు. కాఫీకప్పుతో హాల్లో అలాగే నిలబడిపోయింది మాధవి.

## 10

ఉదయం లేస్తూనే వంతుల వారీగా తలోక పనీ చేస్తారు. ఆశ్రమంలోని స్త్రీలంతా, రెండెకరాల స్థలంలో రేకులతో వేసిన షెడ్లు, ఒక ప్రక్క ఫలాలు, మరొకప్రక్క కూరగాయల మడులు వున్నాయి. కొందరు [illegible] ఊడుస్తారు. మరికొందరు నీళ్ళు తోడతారు. కొందరు పాలుపితికి గేదెల సంరక్షణ చేస్తారు. కొందరు మడులకు నీళ్ళు పెడతారు. ఒకరో, ఇద్దరో ఆ రోజుకు కావలసిన ఫలహారం సిద్ధంచేస్తారు, ఎనిమిది గంటలకల్లా ఈ పనులన్నీ ముగించి, మధ్యగా ఉన్న పెద్ద షెడ్డులో అందరూ సమావేశం అయి ప్రార్థన చేస్తారు. తరువాత యెవరి పనులువారు చేసుకుంటారు. వృత్తి, విద్యలు నేర్పుతారు. కుట్టుమిషన్లున్నాయి. కాగితం [illegible]చేయటం పుస్తకాలు బైండుచేయటం, కాగితం పాకెట్లు చేయటం, [illegible]బుట్టలు, బీడీలు పాక్ చేయడం, వడకటం మొదలగునవి. వాటిలో ఉత్సాహం లేనివారికి ప్రయివేటు మాస్టారు వస్తారు. మెట్రిక్యులేషన్కు తయారీ చేయిస్తారు.

హసన్బాను ఓ క్రొత్తయువతిని వెంటబెట్టుకుని మహిళలున్న చోటికి వచ్చింది. అందరూ లేచి వినయంగా ఆమెకు నమస్కరించారు.

"కూర్చోండి. మన ఆశ్రమంలో ఈరోజు మరో క్రొత్త సభ్యు

రాలు చేరింది. ఇంతచిన్న వయసులోనే విపరీతమైన కష్టాలు అను చింది. పేరు చంద్రమతిట, మనవారు పెళ్ళిళ్ళుచేసి చాలా పొరపాటు చే న్నారు. ఈమె తల్లి దండ్రులు ఆమెకు నచ్చని వరునికిచ్చి పెళ్ళిచేస్తే, ప్రేమించిన వరునితో మాట్లాడితే తప్పా? అదో అవమానంగా భావి తల్లి దండ్రులు చచ్చిపోయారట. వాడేమో వెళ్ళగొట్టాడట. యెంత ఘం చూడండి? మనమంతా ఏకమై మనహక్కులు కాపాడుకోవాలి హసన్‌భాను ఉపన్యాసం సాగుతూనేఉంది.

"ఈ అమ్మాయి చెప్పినమాట వినదు" ఒక స్త్రీ మరొక పదే డేళ్ళ అమ్మాయివంక చూపింది.

"అయితే నా నివాసానికి పంపు. చూడు, చంద్రమతీ! నీకే ఇష్టమో చెప్పాలి. ఆ పనిలో చేరుస్తాను".

"నేను చదువు కుంటానండి" అన్నది భయంగా చూస్తూ.

"భయంలేదు. చదువు కుందువుగాని. రంగమ్మా! ఈ అమ్మా మాష్టారు దగ్గరకు పిలుచుకుపో. వెళ్ళమ్మా యే పనిలో శక్తి సథ్యలుంటే అక్కడచేర్పు" హసన్‌భాను వెళ్ళిపోయింది. అడు మన్నదిలేనేలేదు. అందరూ ముతక నేత చీరలూ, తెల్లరవికలు కున్నారు. అందరికీ చేతులకు రెండెసిమట్టిగాజులున్నాయి. జుట్టు ముడి కున్నారు. అందరినీ పరిశీలనగా చూస్తూ పాఠాలుచెప్పే గదిలోకి వెళ్ళి పదిమంది స్త్రీలుకూర్చుని ఒక నడివయస్సు మాష్టరుచెప్పే పాఠం శ్ర వింటున్నారు. రంగమ్మ చంద్రమతిని పంతులుగారితో, తోటి స్త్రీ పరిచయంచేసి వెళ్ళిపోయింది.

విద్యార్థులందరిలోకి చంద్రమతి చురుకయిందని మాస్టారు చె వారు. నిరాడంబరమైన భోజనము. శ్రమ. యెవరితో యెక్కు మాటలులేవు. హసన్‌భానుకూడా వీళ్ళతోనే భోజనానికి కూర్చుని కొ ముద్దలు తినిలేచి పోయింది. తెల్లచీర తలపై ముసుగుతో చూ నమస్కరించాలనిపిస్తుంది. అక్కడి వాతావరణం చాలా నచ్చింది.

"అన్నివిషయాలలో తెలివిగా ప్రవర్తిస్తే బ్రతికిపోతావు" నవ్వు భుజం తట్టింది. ఆమె భావమేమో అర్థంకాలేదు. అక్కడ యెవరి



గాని యెలాంటి మాటలు వినిపించవు. ప్రతివారూ తమపనులు బాధ్యతగా చేసుకుపోతారు.

ఆ రోజు రాత్రి చంద్రమతి కెందుకో నిదురరాలేదు. నెమ్మదిగా లేచి బయటకు వచ్చింది. అలా తిరుగుతుంటే దూరాన అడుగులచప్పుడు వినిపించింది. భయంగానేలేచి, ప్రక్కనేవున్న డిసెంబరుమొక్క పొదల లోకి దూరింది. ఒక పురుషుడు, ఆ తరువాత ఒక స్త్రీ త్వరగా గేటువైపు వెళ్ళారు. పురుషుడు వెళ్ళాక. స్త్రీ తిరిగి వస్తుండగా చూచింది. ఆమె మరెవరోకాదు హసన్‌భాను. అవతారమే మారిపోతుంది. వెనక్కుదువ్వి పిన్నులుపెట్టిన గిరజాలజుట్టూ. రంగుతో నున్నగావున్న బుగ్గలూ, ట్రెంకల్‌నైలాన్ ఘరారా, నల్లచుక్కలున్న జాకెట్టు, సన్నని ఓణీ — తనకళ్ళను నమ్మలేకపోయింది. ఆమె వెళ్ళిపోయి తలుపులు వేసుకోగానే లేచివచ్చి తన పడకపై వాలింది.

హసన్‌భాను నేలపైనే పడుకుంటుంది. ఆమెను కలుసుకునేందుకు వచ్చేవారి కోసం తుంగచాపలు పరిచి ఉంచింది. మేడమీద ఆఫీసుఫైళ్ళు ఉంటాయి. ఒకే ఒకగది ఉంది. ఆరోజు హసన్‌బేగం బయటికి వెళ్ళింది. ఆమె గదిలో గ్రామరు పుస్తకం తెమ్మని పంపారు మాష్టారు. చంద్రమతి గది అంతా వెతికింది. కనిపించలేదు. నెమ్మదిగా మేడగదిలోకి వెళ్ళింది. తలుపుతోసి ఆశ్చర్యపోయింది. అది మామూలు గదికాదు. దేవేంద్ర భవనం. గదిమధ్య చక్కని స్ప్రింగ్‌కాట్. ఖరీదయిన దుప్పట్లు. తలవైపు గల చిన్న షెల్ఫ్‌పై టేబుల్‌ల్యాంప్, దాని ప్రక్కనే అందాలుచిందే పాలరాతి స్త్రీ బొమ్మ. స్త్రీ బొమ్మపై తలపై తట్టలా చేయబడినదాంట్లో వక్కపొడి. మరో ప్రక్కన అగరబత్తులస్టాండు ఉన్నాయి. మంచానికి రెండోవైపు పెదబల్ల. బల్లపై పుస్తకాలు, అందంగా ఫ్రేములో అమర్చిన ఆమె ఫోటో ఉన్నాయి. బల్లకు దగ్గరగా బీరువాఉంది. మెత్తని తివాసీ, దానిమట్టూ అందమైన సోఫాసెట్టూ ఉన్నాయి. మూలకున్న గాజుతలుపుల బీరువాలో రకరకాలపండ్లు, మిఠాయిలు, పానీయాలు ఉన్నాయి. అంత అందమైనగది ఉండగా ఆమె క్రింద యెందుకు పడుకుంటుందో అర్థం

కాలేదు. తనువచ్చి చాలాసేపయిందని త్వరగా బయలుదేరి క్రిందికిదిగి వచ్చింది. అక్కడ ఒక ముసలిది నిల్చుంది. చంద్రమతివంక తీక్ష్ణంగా చూసింది.

"పైకి యెందుకు వెళ్ళావు?"

"పుస్తకాల కోసమని...." భయపడుతూ నసిగింది.

"ఈ విషయం అమ్మగారికి తెలిస్తే చంపేస్తుంది. ఏం చూశావు?"

"ఎవరూలేంచే? తలుపులు మూసివుంటే వచ్చేశాను."

"మరోసారి వెళ్ళకు." దయతలచి వదిలిపెట్టింది. బ్రతుకుజీవుడా అని బయటకు వచ్చింది. అదేరోజు సాయంత్రం మరో విచిత్రం జరిగింది. బాలామణి అనేయువతి ఉల్లిపొరలాంటి దుస్తులు ధరించి యెవరితోనో కారులో వెళ్ళిపోయింది. రాత్రి పదిదాటాక వచ్చింది. పూల మొక్కల్లో కూర్చున్న చంద్రమతికి హసన్‌ఖాను గొంతు గట్టిగా వినిపించింది.

"ఏం — అడగడానికేం రోగంవచ్చింది?"

"అడిగానండి. మొత్తం యిచ్చేవరకు కదలనివ్వనన్నాను. అయితే మన రహస్యాలన్నీ బయటపెడతానన్నాడు. నేనేంచేయను?" దీనంగా వుంది బాలామణిగొంతు.

"నన్నే బ్లాక్‌మెయిల్ చేస్తాడారోగ్. మరోసారి కనిపించనీ— మక్కలు విరగతన్నిస్తాను. నీకిచ్చిందెంత?"

"ఈ నకిలీ ముత్యాలహారం" చాలకోపంగా దాన్నితీసి విసిరింది.

"సరేలే! అంత తెలివి ఏడిస్తేకదా?" చంద్రమతి అయోమయంగా తనపడక చేరింది. ఒకరోజు యెవరో పెద్దమనుషులు వచ్చారనిపిలిపించితే వెళ్ళింది.

"రామ్మా!" ఆప్యాయంగా పిలిచి ప్రక్కనే కూర్చోపెట్టుకుంది. "చూచారా వీరాస్వామిగారు నేను చెబితే అతిశయోక్తి అన్నారు."

"చూస్తున్నాం, మీరు చెప్పింది పెద్దమొత్తం సుమండి."

"మీ యిష్టం" చంద్రమతికీమతిపోయింది. తొందరగాఅక్కడినుండి తన కుటీరంలోకి వచ్చినా, మనసు కుదుటపడలేదు. అదో పెద్ద



సాలెగూడులా కనిపించింది. దాంట్లోనుండి బయటపడాలి. అదే ఆమె ఆశయం. ఆరాత్రి నెమ్మదిగాలేచి బయలుదేరబోయింది. గేటు దగ్గరున్న యమధర్మరాజువంటి కాపలావాడిని చూడగానే ప్రాణాలు పైనే పోయాయి. గోడదూకి పోవచ్చునేమోనని చుట్టూచూసింది. చాలా యెత్తుంది ప్రహరీగోడ. ఒకపూటే ఆశ్రమవాసులు తిండి కడుపునిండా. రెండవపూట అర్ధాకలే. మరీ ప్రహరీగోడ. కాపలావాడిని యెలా నియమించారో!

ముఖానికి పట్టిన చెమట తుడుచుకుని, నిస్పృహగా వెనక్కి తిరిగి వచ్చి, పడకపై వ్రాలింది. ఆమెకెన్నో సందేహాలు, భయాలు మనసును పీకుతున్నాయి.

## 11

"ఊరికి చివరనున్న పూరిండ్లలో ఒక ఇంటిలో నిశ్చలంగా కూర్చున్న రాజ్యలక్ష్మి చెవులకు, బాజాభజంత్రీల మోత వినిపించింది బ్యాండుమేళంపై "పందిట్లో పెళ్ళవుతున్నాదీ" వాయిస్తున్నారు. లేచి గుమ్మంలోకి వచ్చింది. అది పెళ్ళివారి ఊరేగింపు. మరెవరిదోకాదు, నాగేంద్రపెళ్ళి. ఆమె కాళ్ళక్రింద భూమి తిరిగినట్లయింది. గుండెపై సమ్మెటపోట్లు తగిలాయి. పిచ్చిగా అరవాలనిపించింది, "పారిపో, వీడు దగాకోరు. నా పరిస్థితికి వీడే కారణమని యెలుగెత్తి చెప్పాలనుకుంది. ఏం చేయలేకపోయింది. ఆమెపై కసి అమాయకుడు సహృదయుడైనచంద్రంపై తీర్చుకుంటారు. తగకంటె అందగత్తెనా, తేరిపెళ్ళికూతురువంక చూడ బోయింది. అక్కడికి రాగానే కారుకదిలిపోయింది. కళ్ళమ్మటరాలిన అశ్రువులు భూదేవిని కలుసుకున్నాయి. అలా ఎంతసేపుందో తెలియదు. చల్లని హస్తం భుజంపై పడగానే ఈ లోకంలోకి వచ్చింది. యెదురుగా చంద్రం నిల్చున్నాడు.

"ఛ. ఛ! నీకెలా చెప్పాలో అర్థం కావటంలేదు. లక్ష్మి! ఏదన్న వద్దని చెప్పలా?"

"చెప్పావు. కాని, ఈ రోజు—ఈ రోజు వాటినీ, పెళ్ళాన్నీ ఊరే
స్తున్నారు?"

"అవును. నువ్వేడిస్తే చక్కబడే కార్యాలేమున్నాయి?"

"అది నిజమే. నా జీవితమే కాక, నీ జీవితం మంట కలిపాను...."

"పదే, పదే ఆ మాటనకు. భగవత్ నిర్ణయం అలా ఉందేమో?"
ఇద్దరూ ఇంట్లోకి వెళ్ళారు.

"దైవం! దేవుడున్నాడా? ఉంటే ఈ అన్యాయాలు చూస్తూ ఎలా ఊరుకున్నాడు? నిర్దోషివయిన నీకు నింద అంటగట్టాను. నా కోసం ఇల్లూ, వాకిలి పెంచిన తండ్రిని వదులుకుని వచ్చావు. ఎంత అన్యాయం."

"నీ కోసం కాదు లక్ష్మి-ఎన్నిసార్లు చెప్పాలి? ఆయన క్షేమం కోరి నాపై పగపట్టిన నాగుపాము శంకరం. నేను ఆ యింట్లో వుంటే నాన్నగారి ఇల్లూవాకిలి ఏదో విధంగా వేలం వేస్తాడు. దాన్నుండి ఆయనను కాపాడాలనే ఇలా వచ్చేశాను."

"మూడు వందలకు నెల గడువుపెట్టాడట. మరెలా తెస్తావు?"

"అదే ఆలోచిస్తున్నాను. నేను యెవరితో పోట్లాడలేదు కదా! ఎవరయినా అప్పు ఇస్తారనుకున్నాను. అందరూ తొంటిచెయ్యే చూపిస్తున్నారు ఇన్నాళ్ళకు మరో కఠిన సత్యం తెలుసుకున్నాను. డబ్బు యినప పెట్టెలో ఉంటే, పెద్ద పెద్ద పనులు చేస్తుందని, అతను వేలం వెయ్యక ముందే ఒకకోడెను అమ్మివేస్తాను." అన్నాడు దిగులుగా కుక్కిమంచంలో కూలబడి తూ. అతనికి కాస్త దూరంలో నేలపై బరువుగా చతికిలబడింది. నిండు నెలలు. ఇవాళో, రేపో అన్నట్టు ఉంది.

"అది అమ్మితే పని చెడిపోదూ?"

"మరేం చెయ్యను? తిరగరాని చోట్లన్నీ తిరిగాను. అడగరాని విష యాలు అడిగాను. అంతా ఒకేమాట. అప్పు అతనిది కాబట్టి ఇవ్వను. అయితే యింత నిర్మొహమాటంగా చెప్పేరనుకో" అన్నాడు.

"నేనో మాట చెబుతాను వింటావా?"



"చెప్పు" అన్నాడు.

"నా నానుతాడు తీసుకెళ్ళి అమ్ము. ఎంతలేదన్నా నాలుగు అయిదు వందలు వస్తాయి" సలహా యిచ్చింది.

"నీ వస్తువులు అమ్మాలా?"

"అవునులే నీవు ధర్మదాతవు. నీ సానుభూతి దయాభిక్ష అందరం స్వీకరించాలి. కాని ఇంకొకరి సాయం నీకు అవసరంలేదు." విసురుగా లేవబోయి నడుము పట్టుకుని అక్కడే కూర్చుండిపోయింది. అతను త్వరగాలేచి ఆమెకు చేయి ఆసరా ఇచ్చే లేపాడు అతను. భూమ్మీదకి ఒరిగి బావురుమని ఏడ్చింది.

"నేను చచ్చిపోతాను చంద్రం. ప్రాణం పోతూకూడా నీకు అన్యాయం జరిగిందని ఏడుస్తూ చావనియ్యకు" అన్నది. వెక్కిళ్ళు పెడుతూ.

"పిచ్చి దానిలా మాట్లాడకు! లక్ష్మి సరే, నీ నానుతాడు అమ్ముతాను. ఆస్పత్రికి వెళ్దామా? నీవు చాలా నీరసంగా కనిపిస్తున్నావు."

"ఇప్పుడక్కరలేదు. లేపు ప్రొద్దుటే వెళ్ళొచ్చులే" వెళ్ళి అతనికి వడ్డించింది. లక్ష్మివంక చూచి ఓ నిట్టూర్పు వదిలాడు.

లోకం దృష్టిలో భార్యాభర్తలు. లక్ష్మిదృష్టిలో చంద్రం పవిత్రమైన ఉన్నతభావాలు కలవ్యక్తి. తన నీడవల్ల అతని జీవితం చిగురించదని ఎల్లవేళలా చింతిస్తుంది. చంద్రం దృష్టిలో లక్ష్మి ఒక పాప. కొన్ని సంవత్సరాల క్రితం విధి వారినుండి తనను వేరుచేసింది—నానిలోని పాప! దయా, సానుభూతి ఉన్నాయి. ఆమెను రెండుమైళ్ళ దూరంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చి. అదే ఊళ్ళో ముత్యాలశెట్టికి బంగారం అమ్మాడు. ఆ డబ్బు తీసుకుని, శంకరంగారి వద్దకు వెళ్ళాలంటే కాళ్ళాడటం లేదు. అయినా తప్పదు. ఇంటిముందరే ఆగిపోయాడు. పెళ్ళిపందిరి ఇంకా తీయలేదు. బంధువులుకూడా ఉన్నట్టున్నారు. నెమ్మదిగా వెళ్ళాడు. వాసు కనిపించాడు.

"మీ నాన్నగారిని పిలువు బాబూ," వాసు వెళ్ళిపోయాడు. మరో అయిదు నిముషాలకు శంకరం బయటకు వచ్చాడు.

"ఏమిటోయ్ యిలా వచ్చావు?"

"ఏంలేదండి! మీ డబ్బు యిచ్చేసి రసీదు తీసుకుందామని."

"డబ్బు యిచ్చేసి వెళ్ళు. రేపువచ్చి రసీదు తీసుకో. ఈ వేళ బంధువు లున్నారు యింటినిండా." అతనిముఖం అదోమాదిరిగా అయింది. ఇతనికి డబ్బెలా వచ్చిందో, రత్తయ్యే యిచ్చి వుంటాడు అనుకున్నాడు.

"అయితే, తరువాతే దర్శనం చేసుకుంటాలెండి" అని వెనక్కు తిరిగాడు. ఇంతింత పెద్ద అబద్ధాలు ఆడే మనిషిని తను డబ్బు యిచ్చినా లేదనటమో లెక్కా! జాగ్రత్తగా ఉండాలి. నలుగురి పెద్దలముందు డబ్బివ్వాలని నిశ్చయించుకున్నాడు. అటునుండి యింటికి వెళ్ళాడు. తండ్రి ఉంటే ముఖం యెలా చూపించటమో అర్థం కాలేదు. అదృష్టవశాత్తూ అతను లేడు. శాంతమ్మే పని చేసుకుంటూంది.

"అక్కా! లక్ష్మిని ఆస్పత్రిలో చేర్చాం."

"వాళ్ళమ్మెందా దగ్గర?"

"లేదు. ఉదయం వెళ్తుంటే వద్దన్నది. ఎవరొచ్చి మాత్రం ఏం చేస్తారు?" అని.

"ఆ పిల్ల అంటే నువ్వు ఊరుకున్నావా? ఎంతయినా తల్లి. రేపు మంచి చెడు ఏమయినా నిన్ను అంటారు."

"అయితే వెళ్ళి చెప్తాను" లేచాడు. భోజనంచేసి వెళ్ళమని శాంతమ్మ బలవంతంచేసి భోజనం పెట్టింది. అతను లక్ష్మి తల్లిని తీసుకుని ఆస్పత్రికి వెళ్ళేసరికి, రాజ్యలక్ష్మి ప్రసవించి చక్కని మొగబిడ్డను కన్నది. తల్లిని ఆమె దగ్గర వదలి వెనుతిరిగాడు. సంతోషంగా లేదు. రాజ్యలక్ష్మి అటుతిరిగి పడుకుంది. అదే ఆ బిడ్డను కన్న తల్లిదండ్రులు ఒకేచోట వుంటే ఆ సంతోషమే వేరు. నిట్టూర్చి యింటికి వచ్చాడు.

ఆయేడు 'యాసంగి పంటలన్నీ' వడగళ్ళు పొట్టనపెట్టుకున్నాయి. ప్రతి యింట్లో తిండికి కట కటలాడి పోతున్నారు. అందరూ కలిసి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకుని రేషన్ కార్డులు తెచ్చుకున్నారు. రేషన్ కార్డులో రాసినన్ని గింజలు ప్రతి కుటుంబానికి యిస్తే యెంతో మంచిది. కొట్టు



శంకరంగారి చేతిలో జొన్నలో, మొక్కజొన్నలో, పీలగా పొట్టుతో ఉన్న గోదుమలు తప్ప ప్రజ లింతవరకు బియ్యం ముఖం చూసి యెరగరు.

"బియ్యం రావటంలేదా?" ఎవరయినా ప్రశ్నిస్తే, కొత్త గుమస్తా ఆకాశం ఎత్తున ఎగిరిపడతాడు —

"వస్తే నేను బకాసురుడినా తినటానికి! ఒక సంచో అరసంచో వస్తాయి. ప్రొద్దుటే వచ్చినవారి కిచ్చివేస్తున్నాము. అయినా మనదేశం బాగుపడేది ఎప్పుడంటా? కూరగాయలు తినండి, దుంపలు తినండి, అంతా ఆహారమే అని రేడియోలు మొత్తుకుంటాయి. మనము గుటుక్కు గుటుక్కుమని అన్నమే మింగుదామనుకుంటాం. అమెరికాలో ఒక కాడి గ్రుడ్డుతిని ఒకపూట గడుపుతారట, ఒక పండుంటే మరొకపూట."

"అమెరికా ఎప్పుడు వెళ్ళివచ్చారండీ?" ఓ గడుసు కుర్రాడు అడిగాడు.

"అయ్యో, ఈ మాత్రం భాగ్యానికి వెళ్ళిరావాలిటండీ? మా అల్లుడి బావమరిది తమ్ముని షడ్డకుడు చెబితే విన్నాను." అంటూ అడ్డదిడ్డుగా కొలిచి పోస్తున్నాడు. అదే సమయానికి శంకరం పెరటి గుమ్మంలో మహిళలంతా నిల్చుని అద్దనూకలు, బియ్యమూ, వన్నపరము, ఏది కానీ శక్తి ఉన్నవారు అది కొంటున్నారు.

ఊర్లో కరువు మండిపోతుందని నాకేం ఆడించిన బియ్యం కట్టణం పంపి అమ్మితే రెట్టింపు దర వస్తుందని మా ఆయన అన్నారు. ఊరివారికంటె యెక్కువా అని ఊళ్ళోనే అమ్ముతున్నాను."

"ఇంకా యెంత ధరకావాలి. రూపాయి యాభై పైసలకు అద్దమైన బియ్యం యిస్తున్నావు." అని మనసులోనే అనుకొంది ఓ మహిళ.

"ఈ బియ్యం మనప్రక్క పండినవి కానట్టున్నాయి. పార్వతమ్మా!" బ్రతికిచెడిన ఓ బ్రాహ్మణ స్త్రీ అడిగింది.

"మన ప్రక్కని కాకపోతే, యెక్కడివి? రేషన్ కొట్లోనుండి యెత్తుకొచ్చి అమ్ముతున్నానా? మాడి చస్తున్నారు, ఉపకారం చేద్దామంటే అపకారమే జరుగుతుంది. అన్యాయం పాడుగాను." పంచీ మూటకట్టింది.

"ఏదో బియ్యం కాస్తఛాయ తక్కువగావుంటే అన్నాను. ఇలా పొయ్యమ్మా." బ్రతిమాలిందా స్త్రీ.

"యిప్పుడు నాకింట్లో బోలెడు పనివుంది." దభీమని తలుపులు వేసింది. అచేతనంగా మూసిన తలుపువంక చూచింది.

"నా నోరుపడ. యెందుకంటినో అలాంటిమాట. పిల్లాడు పత్యం తిండి తింటున్నాడు. ఏం పెట్టాలి" దిగులుగా చూచింది.

"ఫరవాలేదు. పంతులమ్మా! ఈ బియ్యం తీసుకోండి. నేను రేత్రిపూట మరోసారివచ్చి తీసికెళ్తాను" తన ఒడిలోని బియ్యం మరో మహిళ ఒడిలోనివి తీసిచ్చిందో పేదరాలు. వారికి డబ్బిచ్చి, కృతజ్ఞతాపూర్వకంగా చూసి వెళ్ళిందా స్త్రీ.

పార్వతమ్మ ధుమధుమ లాడుతూనే పనులు చేసుకుంటూంది. డబ్బుచేసుకోవటం రాని దరిద్రులంతా విమర్శిస్తారు అనుకుంది. శంకరం గారు వచ్చారు.

"పార్వతీ? మార్వాడివాడి లారీ రాత్రికి వస్తుందట. పని పూర్తి అయిందా?"

"ఇంకా యెక్కడా? యింతవరకు అమ్మలక్కలు తగలబడ్డారు."

"ఓ వారం పదిరోజులు ఈ అమ్మలక్కలని యెండబెట్టు. మన ఘనత ఏమిటో తెలిసివస్తుంది" అన్నాడు. ఆయన చెప్పిన పని ఏమిటో పార్వతమ్మకు తెలుసు! అట్లకాడ బొజలి పుచ్చుకుని గోదాములావున్న గదిలోకి వెళ్ళింది. ఒక్కొక్క పంచదార సంచికి అట్లకాడ చివరతో చిల్లులు పొడిచింది. అక్కడనుంచి రాలే పంచదార బొజలిలో పట్టింది! బొజలి పంచదార ప్రతి సంచినుండి తీసి వేరేసంచిలో పోసింది. ఆమెపని పూర్తయ్యేసరికి సాయంత్రం అయింది. చీకటి చిక్కపడగానే, ఇంటి ముందో లారీవచ్చి ఆగింది! అందులోనుండి దిగిన అయిదువందల పౌండ్లగల ఆకారాన్ని యెదురేగి తీసుకువచ్చాడు శంకరం!

"జయ్ హనుమాన్‌జీ——" కాయాన్ని కుర్చీలో కూలేశాడు. "మాకి జరూర్ పని ఉన్నాయ్! జల్దీ పనికావాల. రెండు మనుష్యుల్ని తెచ్చినయి" అతని మాట పూర్తికాక పూర్వమే యిద్దరు మనుష్యులు



వచ్చారు. వారికి గోడౌన్ చూపించాడు. వారు సంచులుతెచ్చి లారీలో వెయ్యసాగారు.

"ఏది...." మహాకాయంకదిలి సంచుల్ని చేత్తో తట్టి చూశాడు.

"జర ఖాళీ... ఖాళీ కనిపిస్తాయి భాయ్ సురాక్ గిరాక్‌చేసి చెక్కెర తీసిరా." అనుమానంగా పార్వతమ్మవైపు చూచాడు.

యెంత మాట శేఠ్‌సాహెబ్! మాకు అలాంటి అలవాట్లు లేవు. అలాతీస్తారని మీకిరోజు చెబితేనే తెలుస్తూంది. కావాలంటే తీసుకోండి. లేకుంటే వద్దు. సుందర్‌లాల్ అడిగితే లేదన్నాను.".

"ఆఁ....కోపంవద్దు" ముఖం చిట్లించి జేబులోనుండి డబ్బుతీసి యిచ్చాడు.

"ఏ లెక్కన యిస్తున్నారు?" డబ్బు లెక్కపెట్టి ముఖం చిట్లించాడు. "సంచీకి రెండువందలు."

"అయితేవద్దు. రెండువందలయాభైకి ఒక్కపైసా తగ్గినా ఇవ్వను."

"నాకి ఏం దొరుకుతుంది? దారిలో పోలీస్‌కనిపిస్తే వాడికి బక్‌షీష్ ఇయ్యవలె."

"మీపనే హాయిగావుంది. కనిపిస్తేనే యివ్వాలి. మా గతిచూడు. కనిపించినా లేకపోయినా, ప్రతినెలా ముడుపు చెల్లించాలి."

"సరే! మా మార్వాడీలకంటె యెక్కువయిపోయావు." మిగిలిన డబ్బుయిచ్చేసి వెళ్ళిపోయాడు.

"ఉద్దండపిండంలాగున్నాడే. పీడిదుంపతెగ మనరహస్యం కనిపెట్టినట్టే మాట్లాడుతాడుగద" ముక్కున వేలేసుకుంది.

"వాడు యెన్నివిషయాలు జీర్ణించుకోకపోతే వాడి బొజ్జ అంతలావుగా ఆయిందో అర్థంకాలేదా?"

"పార్వతమ్మా!.... హెడ్‌మాష్టరుగారిభార్య వచ్చింది.

"రండి. ఏం సంగతులండి!"

"ఏంలేదమ్మా! రేపు మా అల్లుడు వస్తున్నాడు. అతనికి బెల్లం



కాఫీ యెట్లా ఇస్తాను? మీ యింట్లో బదులు అయినాసరే, ధరకయినా సరే ఒక కిలో పంచదార దొరుకుతుందేమోనని."

"కొంపేము ముందు రావద్దండి. ఇప్పుడే మా పంచదార సంచు లన్నీ మార్వాడీకి యిచ్చేశాము." తనకు తెల్సిన సంగతి టక్కున చెప్పేశాడు వాసు.

"నోరుమూసుకో! పెద్దవారి మాటలతో ఏంపని?" రెండు మొట్టి కాయలు వేసింది తల్లి.

"ఏమన్నావ్ వాసూ?" ఏం యెరగనట్టే అడిగింది వచ్చినావిడ.

"వాడో దరిద్రుడు మాకు రేషన్‌కొట్టు వున్నట్టేగాని మాకు కావాల్సిందే తెచ్చుకోము."

"అట్లా అనకండి. పోనీ మీ యింట్లో దానిలోనే యివ్వండి." అరగంట బ్రతిమాలించుకుని బిందెలో దాచిపెట్టిన పంచదార తెచ్చి యిచ్చింది.

"మా అమ్మాయి పెళ్ళికని దాచిఉంచానమ్మా" అన్నది. వచ్చినావిడ విప్పారిన నేత్రాలతో పంచదారవంక చూచి మరోకిలో పోయించుకుని వెళ్ళింది. బిందెనింపి మరలా దాసినగట్టింది. ప్రొద్దుటినుండి పదిసార్లు తల్లి అలాచేయటం చూస్తాడు వాసు. అతనికి అర్ధంకాని విషయాలు యెన్నో? నెమ్మదిగా తల్లిదగ్గర చేరాడు.

"అమ్మా!" గారం కురుస్తూ పిలచాడు.

"ఏమిట్రా డబ్బులేనా?"

"కాదమ్మా! నేనో మాటడుగుతాను చెబుతావా?"

"ఏమిటో త్వరగా అడగరాదూ? అవతల బోలెడు పను లున్నాయి."

"బళ్లో పిల్లలు.... మీ నాన్న మందికడుపులు మాడ్చి బ్లాకు మార్కెటులో అమ్ముతా డంటున్నారే."

"ఎవడురా అలా అన్న వెధవ! మక్కెలు విరుగదన్ను" ఇం కెవరో పిలవటంతో అవతలకి వెళ్ళిపోయింది. వాసు మనసులోని సందేహాలు యెవరు తీరుస్తారు? అందరూ తన తండ్రిని అనే మాటలు ఉత్తివే



నిజంగా ఉత్తివే. చీకటి బజారు అన్నాడు. ఒక పంచదార తప్ప అన్నీ వెలుగులోనే కదా అమ్ముతా! తనకు అవసరంలేని డబ్బు ఇతరులనోళ్ళు కొట్టి యెందుకు సంపాదించాలి? బ్యాంకులో దాచేదానికయితే. బ్యాంకులో వున్న డబ్బంతా మనదే అనుకుంటే పోలే. అతని మనసు తండ్రిని చెడుగా ఊహించక మునుపే ఓ దుర్ఘటన జరిగింది. అటు కార్డుమీది గింజలు లభించక, ఇటు బ్లాకులో కొనే శక్తిలేక మాదేకొందరు పోలీస్‌కు రిపోర్టు యిచ్చి, కాపు కాయించి ఒక లారీ నిండుకు బియ్యం బస్తాలు, అయిదు బస్తాల పంచదార పట్నంపంపుతుండగా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అభ్యుదయ భావాలుగల కుర్రవాడు. శంకరానికి బేడీలువేసి నడిఊర్లోనుండి నడిపించుకుపోయాడు. వ్యాన్ యెక్కేటప్పుడు నాగేంద్రను దగ్గరగా పిలిచి రెండే ముక్కలు చెవిలో చెప్పాడు.

"గుమస్తాని పోలీసులకు చిక్కనీయకూడదు. రెండోది రాత్రికే నువ్వు రంగనాథం మామయ్య యింటికి వెళ్ళి ఈ విషయం చెప్పు." వ్యాన్ కదిలింది. అతని పంపతికి భయపడిన ప్రజ ముఖాన ఏం అనక పోయినా ఆ రోజు మాత్రం సంతోషించారు.

## 12

"ఏం ట్రైనింగో? అమ్మాయి ఇంట్లో లేకపోతే ఏం తోచటం లేదురా, ఇంకా యెన్నాళ్ళు?" దుర్గాంబ కొడుకును అడిగింది.

"నాకెలా తెలుస్తుందమ్మా! వస్తుందిలే. పరాయివారిని యింత దగ్గరగా రానిచ్చి తరువాత బాధ పడొద్దు. ఆవిడ మనదగ్గరే వుంటుందని నమ్మక మేమిటి!" ఓరగా తల్లివంక చూశాడు.

"ఎంత నంగనాచివిరా?" ఆమె ఇంకేమో అనబోతుండగానే ఇందుమతి హడావుడిగా వచ్చింది.

"వచ్చావా, అలా దమ్ము తీస్తున్నావేం? ఒరేయ్ చిట్టీ! ఇందమ్మకు మంచినీళ్ళు పట్టుకురారా" దుర్గాంబ కేక వేసింది. ఇందుమతి కాస్త తేరుకుని దుర్గాంబకు నమస్కరించింది.

"ఒక్క నెలరోజులకే యెంత చిక్కిపోయావే తల్లీ. ఉద్యోగం లేకుంటే బ్రతకలేవు. ట్రైనింగ్ పాడు అంటూ గంతులువేశావు. ఇల్లంతా చిన్నబోయింది." ప్రేమగా ఇందుమతిని అక్కున చేర్చుకుంది. ఆమెను యెన్నో విషయాలు అడగాలని, ఏమేమో చేయాలని ఉందతనికి. తల్లికబుర్లు తెమిలేలా లేవు. తల్లికోసం కొన్న తెలుగుపేపరు చూస్తూ కూర్చున్నాడు. అతన్ని ఒకవార్త ఆకర్షించింది. కళ్ళు నులుముకొని మరీ చూచాడు.

"అమ్మా!" ఉన్నట్లుండి గావుకేక పెట్టాడు.

"ఏమిట్రా" ఉలికిపడిందామె.

"శంకరం మామయ్య బ్లాక్ మార్కెట్టులో వస్తువుల నమ్ముతూ పట్టుపడినాడట! పోలీసు ఆధీనంలో ఉన్నాడు."

"మనకున్నది చాలురా.... అంటే వాడి ఆశలు వెర్రితలలు వేశాయి ఎంత పరువుమాలినపని? పెద్దమామయ్య తనమానాన తాను బ్రతుకుతున్నాడు. ఏం బాధలేదు" ఆమె కళ్ళనుండి నీరు చిప్పిలింది.

"అసలే నీ ఆరోగ్యం బావుండలేదు నువ్వు బాధపడకమ్మా!"

"కాస్తవెళ్ళి ఆ సంగతులేమిటో కనుక్కోరా?"

"అలాగే" అతను దుస్తులు వేసుకుని మేడదిగేసరికి పీక్కుపోయిన ముఖంతో నాగేంద్ర వచ్చాడు. దుర్గాంబ అతన్ని వెంటబెట్టుకుని గదిలోకి వెళ్ళింది. తమ్ముని దుర్గతి పనివారికి తెలియటం ఆమె కిష్టంలేదు.

"ఏం బావా బాగున్నావా! పెళ్ళికి పిలిచినా అత్తయ్యను పంపావు" గదిలోకి వచ్చిన రవీంద్రను అడిగాడు నాగు.

"అత్యవసరమైన పనులున్నాయి. అందుకే రాలేదు. అమ్మతో మాట్లాడుతూండు." అని త్వరగా మేడ యెక్కుతూ ఇందుమతిని రమ్మనియూపాడు. ఆమె త్వరగా వెళ్ళింది.

"ఇప్పుడు చెప్పు, విశేషాలు" ఆమె పొడుగాటి జడపట్టి లాగాడు

"నేనేం గుర్రాన్నా పట్టుకోకుంటే పారిపోవటానికి. వదలండి" తనజడ వదిలించుకుని అతని కెదురుకుర్చీలో కూర్చుంది.

"సేవాశ్రమం మీ రూహించినట్టే వ్యభిచారగృహం, హసన్ ఖాను



మీ చిన్నాయన గారి ఉంపుడుకత్తె. అక్కడ అందం, ఆకర్షణవున్న స్త్రీలకే రెండుపూటలా అన్నం దొరుకుతుంది. మిగిలినవారు బండచాకిరీ చేయాలి, బాలీవాలని తిండి. తిట్లూ తినాలి, దినమంతా జనంకళ్ళు కప్పడానికి పాఠశాల నడుపుతారు, అక్కడ ఉపాధ్యాయునిగా వున్నతనుపక్కా రోగ్, బ్రోకర్, దూరదూరాలనుండి వచ్చినవారు ఒక రాత్రి తమవెంట తీసుకువెళ్ళిన స్త్రీని, జాగ్రత్తగా మర్నాడు డబ్బుతోపాటు తెచ్చి వదలుతారు అక్కడే ఉండవలసినవారికి వసతులున్నాయి. ఏ విధంగానూ తప్పించుకోవటానికి వీలులేదు. ఒక గర్భిణీ స్త్రీ బావిలో పడిందన్నవార్త విన్నామే అది నిజంకాదు. ఆమె ఎందుకో కాంట్రాసెప్టిక్ మాత్రలు వేసుకోలేదుట. గర్భిణీ అయ్యాక వారిలో వారికి భేదాభిప్రాయాలు వచ్చాయి, ఎలాగయినా చచ్చిపోవాలనుకుంది. చనిపోయేముందు ఆశ్రమంసంగతి బైటపెట్టాలనుకుంది. గేటుదగ్గరుండే యమధర్మరాజులాంటి కాపలావాడు ఆమె బయటకు వెళుతుంటే అడ్డగించి చంపాడని అంటారు!"

"నువ్వెలా రాగలిగేవు బయటకు?"

"రెండుసార్లు ప్రయత్నించి విఫలురాలినిఅయ్యాను, కంచుకోటలా వుంది, ఆశ్రమంచుట్టూ గోడ. మొన్న ఎవరో వచ్చి అందరిని చూసివెళ్ళిపోయారు, ఖాను నా దగ్గరకు వచ్చింది.

"చూడమ్మా, అనాదినుండి మనల్ని అణగద్రొక్కాలని చూస్తున్నారీ పురుషులు, వారిని శారీరకంగా అణగద్రొక్కే స్థితిలోలేం మనము. మనకున్న శక్తులుపయోగించి వారిని నాశనము చేయాలి. నిన్న వచ్చినతన్ని చూచావా లక్షలమీద వ్యాపారం. నిన్నుకోరాడు. వెళ్ళి, రాబట్టుకు రాగలిగినంత రాబట్టుకో" ఆమెమాటలకు నా ప్రాణాలు యెగిరిపోయాయి. ధైర్యము చిక్కబట్టుకున్నాను

"అలాగేనండి" తలూపాను.

"గుడ్, అలాఉండాలి" నా భుజంతట్టి, వెళ్ళిపోయింది. భయంగావున్నా మొండిధైర్యం వహించాను. ఆ పాడుగూటినుండి బయటపడితే చాలనుకున్నాను. చీకటిపడుతుండగా అతను వచ్చాడు. అతని వెనకాల వెళ్ళి కార్లో కూర్చున్నాక, కాస్త ధైర్యంవచ్చింది. అతను డబ్బుతెచ్చి ఖాను

చేతిలో పెట్టాడు. ఆమె జాగ్రత్త అనిచెప్పి వెళ్ళిపోయింది. కారుకదిలింది. సికింద్రాబాద్‌లో హోటల్‌ముందు ఆగింది. అతని చెయ్యి పట్టుకొని హోటల్ గదిలో అడుగు పెట్టాను. తప్పించుకునే మార్గం ఆలోచించ సాగేను. ఇంతలో కాఫీ తెచ్చిన కుర్రవాడు అతనికి ఫోను వచ్చిందని చెప్పాడు. విసుక్కుంటూ అతను వెళ్ళాడు. లేచి బాత్ రూమ్‌లో నీళ్ళు విప్పి అతను కోటు జేబులోనుంచి తొంగి చూస్తున్న కారు తాళంచెవులు తీసుకొని బయటకు వచ్చాను. ఫ్లవర్‌వాజుంచిన స్తంభంలాంటి దిమ్మె చాటుకు నక్కాను మరో అయిదునిమిషాల్లో అతను గదిలోకి వెళ్ళాడు, వెంటనే తీవిగా క్రిందకిదిగి కారు స్టార్టుచేసుకొని బయలుదేరాను" దమ్ము తీసుకోవటానికి ఆగింది.

"నీకు కారునడపటంవచ్చా?" ఆశ్చర్యంగా చూశాడు రవీంద్ర,

"అప్పుడెప్పుడో హాస్టల్లో సరదాకి నేర్చుకున్నాను లే తడబడింది అతడేం గమనించలేదు,

"మరి ఆ కారేది?"

"పోలీస్‌స్టేషన్‌ముందు వదిలివేశాను." రవీంద్ర తలపంకించాడు. సంఘనిర్మాతగా గౌరవం అందుకుంటున్న బాబాయిచేసే పనులు ఇలాంటివా?

"ఏమిటాలోచిస్తున్నారు?"

"ఏంలేదు. చాలా థాంక్స్ ఇందూ! నేను డి. ఎస్. పి. ని కలవాలి."

"త్వరగా వస్తారుకదూ," అతనికి బెల్టు అందించింది.

"ఊఁ!" నవ్వి ఆమె బుగ్గపై చిటికెవేసి వెళ్ళిపోయాడు. ఇందుమతి క్రిందికి దిగివచ్చి స్నానాదులు ముగించి దుర్గాంబదగ్గరకు చేరింది. దీనంగా చెప్పే నాగేంద్రమాటలను సానుభూతితో వింటుందామె.

"ఏంరోజులో? ప్రతివాడు ఆలోచించి పనిచేస్తాడు, జాగ్రత్తగా ఉండాలిరా తండ్రీ; ఏండబోవ్? వెనుక వెనుకబోతామా! పద. అన్నం తిందువుగాని" ఇరువురూ హాల్లోకివచ్చారు. నాగేంద్రం భోజనంచేసి పడుకొని పోయాడు. ఇందుమతి కబుర్లలోకి దిగింది,



వారంరోజులు గడిచాయి. శంకరంగారు విడుదలయినారు. నాల్గు రోజులు రంగనాథం దగ్గరేవుండి, చెల్లెలి ముఖావం భరించలేక వెళ్ళి పోయాడు.

ఆ రోజు సాయంత్రం రవీంద్ర విచారంగా ఇంటికి వచ్చాడు. అతని గంభీర విచారవదనంచూసి ఎవరూ పలకరించ సాహసించలేదు, దీపారాధనకై పువ్వొత్తులు చేస్తోంది ఇందుమతి, దగ్గరే కూర్చుని పత్తి నుండి విత్తులు వేరుచేస్తూంది యజమానురాలు. సుడిగాలిలా దూసుకు వచ్చింది జగదాంబ.

"పిన్నీ!" రవీంద్ర ఆదుర్దాగాలేచి యెదురు వెళ్ళాడు.

"పిన్నిట పిన్ని! వరస జ్ఞాపకముందటరా" రవీంద్రచెంపలుచెళ్ళుమన్నాయి.

"జగతీ!" చీత్కారంచేసింది దుర్గాంబ. పనివదలిపెట్టి వచ్చింది.

"అక్కయ్యా!....వీడు....నీ కొడుకు ఏంచేశాడో తెలుసా? ఆయనను అరెస్టు చేయించాడు__ఆయనను అరెస్టుచేయించాడు" అరిచింది జగదాంబ.

"నీకు మతిపోలేదుకదా జగతీ! వాడెందుకు అరెస్టుచేయిస్తాడే?"

"మతిపోయినా బాగుండేదక్కా! ఈ పాపిష్టిజన్మకెన్ని చూడాలని రాసివుందో?" అక్కభుజం మీదవాలి పసి పిల్లలా బావురుమంది జగదాంబ.

"జరిగిన విషయమేమిటో నెమ్మదిగాచెప్పు జగతీ?"

"నేను చెబుతానమ్మా!" తేరుకుని రవీంద్ర ముందుకువచ్చాడు.

"కూర్చుందాము రా" చెల్లెలిని సోఫావరకు నడిపించుకు వెళ్ళింది దుర్గాంబ. ఇరువురూ కూర్చున్నారు. వారికెదురుగా రవీంద్ర కూర్చున్నాడు

"క్షమించు పిన్నీ! కర్తవ్యం నెరవేర్చాను. తప్పుచేస్తే చిన్నప్పుడెన్నోసార్లు దండించావు, ఇప్పుడూ అంతే! అమ్మా! బాబాయి మనమంతా అనుకునేనాయకుడు. కాడు దొంగలకు, దోపిడీదారులకునాయకుడు, వేశ్యాగృహాలకు అధిపతి, అతనికి కావల్సింది పరపతి....కీర్తి, దానికోసం అమాయకులైన ప్రజలముందు నాటకం ఆడతాడు."

"నీకెలా తెలుసురా? గిట్టని వాళ్ళు యెన్ని అయినా అంటారు."

"అమ్మా! ఒక పెద్దమనిషిని, సంఘంలో పేరు ప్రతిష్ఠలుగల మనిషిని అరెస్టు చేయించటం మాటలా? సాక్ష్యం సేకరించే ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. అదొక్కటే కాదు. హంతకుడు....హంతకుడు కూడాను....పిన్నిమాంగల్యం కోసం అతన్ని ఉరికంబము యెక్కించ లేదు." రవీంద్ర ముఖం ఎర్రబారింది. అతని కండరాలు బిగుసుకున్నాయి.

"రవీ!" జగదాంబ అరిచింది.

"శాంతంగా ఆలోచించు పిన్నీ! భగవంతునిపై ప్రమాణంచేసి చెప్పు—మా నాన్నని చంపింది బాబాయికదా?" అక్కచెల్లెలు ఉలిక్కి పడ్డారు.

"ఏమిటి....ఏమిటి, రవీ! నువ్వంటున్నది?" వణుకుతూ అడిగింది తల్లి.

"నిజం అమ్మా, నాన్నను చంపింది బాబాయి. ఆ సంగతి పిన్నికి తెలుసు. బయటపెట్టదు. అదొక్కటేకాదు, విషపూరితమైన ఆహారాన్ని కోదండానికి పంపాడు. విడుదలయ్యాక నా పై హత్యా ప్రయత్నం జరుగ వచ్చు ..."

"జగతీ! ఏమిటే ఇదంతా నిజమేనా?" ఆమెముఖంపాలిపో యింది. నీరసంగా వెనక్కి కూలబడింది.

"అమ్మగారూ...." ఆదుర్దాగా వచ్చింది ఇందుమతి. ఆమె చెయ్యి పట్టుకుంది.

"ఏం కాలేదమ్మా....రాయిని" పేలవంగ నవ్విందామె. "చెప్పు జగతీ! ఈ విషయం నిజమేనా? చెప్పవూ?"

"నాకేం తెలియదక్కయ్యా! నాకేం తెలియదు" రెండుచేతులతో ముఖం కప్పుకుని లేచి పరుగెత్తింది జగదాంబ.

"పిన్నీ....!" రవీంద్రలేచి వెనకాలే వచ్చాడు. అప్పటికే ఆమె రిక్షా ఆపి అందులో కూర్చుని వెళ్ళిపోయింది. నిస్పృహగా తిరిగి వచ్చాడు. తన కుర్చీలో కూర్చున్నాడు.



"చీమకయినా హానిచేయని మెత్తని హృదయం కలవాడు మీనాన్న. అతన్ని చంపటానికి చేతులెలా వచ్చాయి? ఎందుకు చంపాడురా? ఆయ నేం చేశాడని?"

"ఆ విషయాలు నాకేం తెలియవమ్మా. పిన్నికి మాత్రమే తెలుసు."

"దానిది యెంత లోతుగుండెరా? ఒక్కమాట బయటపడలేదు మీ నాన్న తనను యెంత అభిమానించాడని."

"ఆమె సంతోషంగా లేదమ్మా, భర్త కాబట్టి భరించాలి కాబట్టి భరిస్తుంది. నిజంగా యెంత ప్రేమాభిమానాలు ఒలకబోశాడు." కొడుకు మాటలు వింటూ మౌనంగా కన్నీరు ఒత్తుకోసాగింది దుర్గాంబ.

# 13

ఆలయ ప్రాంగణంలో గంభీరవదనుడై కూర్చున్నాడు హను మంతయ్య. అతనికి కాస్తదూరంలో పిల్లవాడిని భుజానవేసుకు తిరుగు తోంది రాజ్యలక్ష్మి.

"ఎంత మోసం జరిగిపోయింది. అనాడే ఈ విషయాలన్నీ చెప్పి ఉండాలి. తల్లీ! నా బిడ్డ జీవితం నాశనమయింది."

"చెప్పాలని ఎంత ప్రయత్నించినా మీరుగాని, నాన్నగారు కాని అవకాశం ఇవ్వలేదండి. ఇప్పుడేం అయింది? చంద్రం జీవితం నాశనం కాకూడదు. నేను అతనికి దూరంగా వెళ్ళిపోతాను. మా బాబాయి సిటీలో ఉద్యోగం చేస్తున్నాడు, అతనితో ఈ విషయాలు చెప్పాను, కుట్టుదేదో ట్రైనింగ్ ఉందట. అది చేయిస్తానన్నాడు. మీరు అతన్ని అర్థం చేసు కుంటే చాలు. తప్పు నాది. ఫలితం నేను అనుభవిస్తాను."

"భగవంతుడా! ఈ అన్యాయాలు చూస్తూ ఎలా సహిస్తావు తండ్రీ కొన్నాళ్ళకు డబ్బుతో నిన్ను లోబరుచుకునేలాగున్నారే జనం." హను మంతయ్య నిట్టూర్చాడు. "తప్పుచేసినా సరిదిద్దుకునే నీ మనోనిబ్బరం

చూస్తే సంతోషం వేస్తుందమ్మా. భగవంతుడు నిన్ను చల్లగా కాపాడాలి" లేచివచ్చి రాజ్యలక్ష్మితల నిమిరాడు.

"చంద్రాన్ని మీరువెళ్ళి పిలుచుకురండి బాబుగారూ!"

"అలాగే. తల్లీ! ప్రాణానికి ప్రాణంగా పెంచాను. వాడు దూరమయ్యాక యెంత బాధపడ్డానని" ఇరువురూలేచి, దేవుడి విగ్రహానికి నమస్కరించారు. అతను కుంకుమబొట్టు పెట్టి, వాడిన కొబ్బరిముక్కల ప్రసాదం పెట్టాడు. అది తీసుకుని వెళ్ళిపోయిం దామె. హనుమంతయ్య నెమ్మదిగా ఊరివైపు నడిచాడు.

చంద్రానికి ఒంటరితనం బాధగావుంది. పురిటి తరువాత పుట్టింటికి వెళ్ళిన రాజ్యలక్ష్మి తిరిగి రాలేదు. వంట అవసరం లేకుండానే, రెండు పూటలా రత్తయ్య ఇంటినుండి భోజనం వస్తుంది. వద్దంటే రాజ్యలక్ష్మి కన్నీరు పెట్టుకుంటుంది. దినమంతా పొలం దగ్గర గడిపి రాత్రి కిల్లు చేరాలంటే భయంగావుంది. గ్రంథాలయం వైపు వెళ్ళాడు. సువర్ణ పుస్తకాలిచ్చే అబ్బాయితో ఘర్షణపడుతోంది. ఇష్టమొచ్చినట్టు తిడుతోంది. అరుస్తోంది.

"మా నాన్నగారికి చెప్పి నిన్నేం చేయిస్తానో చూడు, నీకెన్ని గుండెలు? ఇక్కడ కూర్చుని చదవమంటావా?"

"అంతే. మీకు ఇంటిదగ్గరే చదవాలని వుంటే స్వయంగా కొనరాదండీ. చందాకిస్తే వారంతా నాపై దుమ్మెత్తిపోస్తారు."

"ఇస్తావా, లేదా?" తీక్ష్ణంగా అడిగింది సువర్ణ.

"ఇవ్వను." అన్నాడు లైబ్రేరియన్ కచ్చితంగా. దాంతో ఆమె తిట్టుకుంటూ వెళ్తూ చంద్రానికి యెదురువచ్చింది. ఆమె అవతారాన్ని చూచి చంద్రం ఆశ్చర్యపోయాడు. పల్చని ఒంటిపై పసుపురంగుచీర. ముదురుగులాబిరంగు జాకెట్టు తేలిపోతున్నాయి. మెడలోవున్న ఒంటిరాయి నెక్లెసు అందాన్ని ఇచ్చేబదులు వున్న అందాన్ని చెడగొడుతోంది. 'ఛ! తల్లిదండ్రులు ఆడపిల్లను కాస్త హద్దుల్లో పెట్టకూడదూ?' అనుకున్నాడు. అతనువచ్చి కూర్చోగానే కరణంగారి కొడుకు గోవిందు చిరునవ్వుతో దగ్గరగా వచ్చాడు.



"చంద్రం! నీతో కొంచెం పనివుంది అలా వస్తావా!"

"తప్పక!" లేచి అతన్ని అనుసరించాడు. ఇరువురూ చెరువువైపు నడక సాగించేరు.

"రేషన్ దుకాణం పర్మిట్ మేం తీసుకుందా మనుకున్నాను. నా ఒక్కడివల్ల ఏం అవుతుంది? నీ చేయూత కావాలి."

"నా దగ్గరేం ఉంది గోవిందూ! ఏదో పుణ్యాత్ముల దయవలన."

"చాల్లే. డబ్బుకావాలని అనలేదు. నమ్మకమైన మనిషి కావాలని. నాకు నువ్వే కనిపించావు. నాన్నగారు నీపేరుచెప్పగానే ఒప్పుకున్నారు. ఈ ఊరును మరీ వల్లకాడుచేసి తన ఇనప్పెట్టె నింపాలని శంకరంగారి తాపత్రయం. ఇక ఆయన ఆటలు సాగనివ్వద్దు. నా ఒక్కడివల్ల ఏం అవుతుంది."

"పాముతో పగ అవుతుందేమో!"

"అదీ చూద్దాం. ఈసారి గడ్డికంచెలు అతనికి కాకుండా చేశాం. ఆ బట్టలకొట్టు గుమస్తా కలంలో ఏం మంత్రం వుందో! ఒక్క సంక్రాంతికిచ్చిన బట్టలు ఏళ్ళుగడిచినా వాటి అప్పు తీరదు. ఇచ్చిందంతా వడ్డీలకే పోతుంది. ఆటలు కట్టించాలి చంద్రం.

"నా సహకారం ఎప్పుడూ వుంటుంది." ఇరువురూ ఊరి విషయాలు మాట్లాడుతూ తిరుగుముఖం పట్టారు. వీధి మలుపుదగ్గర చీలిపోయారు. చంద్రం తడికెల తలుపుతీసి విస్మితుడయ్యాడు. ఇంట్లో దీపం వెలుగుతోంది. రాజ్యలక్ష్మి రాలేదుకదా — నుక్కిమంచంలో కూర్చున్న హనుమంతయ్యను చూచి మరీ ఆశ్చర్యపోయాడు.

"మీరా.... నాన్నా!"

"వచ్చావా బాబూ!" ఆప్యాయంగా చంద్రంచెయ్యి పట్టుకున్నాడు.

"ఈ వేళప్పుడు వచ్చారు. శాంతక్కా వాళ్ళంతా బావున్నారా?" ఆదుర్దాగా అడిగాడు చంద్రం.

"ఇదిగో ఇలా వున్నాం. వృద్ధాప్యంలో తెలియక పొరపాటే చేస్తే

ఇంత కఠినమైన నిర్ణయం చేసుకుంటావా బాబూ! ఒక్కసారి నా దగ్గరకు రాలేదు." చంద్రం తలవంచేశాడు.

"అవును యెవరయినా అంతేచేస్తారు. నా తప్పేం మామూలుదా! నీ జీవితమే మంటకలిపాను."

"మీరేం మాట్లాడుతున్నారో అర్థంకావటంలేదు నాన్నా!"

"ఎందుకర్థంకాదు బాబూ! రాజ్యలక్ష్మి అన్ని విషయాలు చెప్పింది. నాది తొందరపాటే, ఒప్పుకుంటాను, నాకంత పెద్దశిక్ష వేయకు —" వృద్ధుడికళ్ళల్లో నీళ్ళుతిరిగాయి.

"ఛ, అదేంమాట నాన్నా! మీకు శిక్షవేసేసాటివాడినా? మీపై నాకు ఏమాత్రం కోపంలేదు. నేను తప్పుదారులు తొక్కబోయినా నన్ను వారించే మీరున్నారని పొంగిపోయాను. ఆ క్షణంలో అలా చెయ్యడమే మంచిది అయింది. అన్యాయంగా పరువుకోసం ఆ అమ్మాయి చచ్చి యేది."

"అయితే ఆలస్యం దేనికి ఇంటికి వెళ్దాంరా"

"ఇంటికా?"

"అవును బాబూ! ఇక నేను భరించలేను. రాజ్యలక్ష్మి ఏదో ట్రైనింగు అవుతుందట పట్నం వెళ్తుంది!" చంద్రం యెదురు చెప్పక అంగీకరించాడు.

శంకరంగారికి అందరిపైనా కసిగా వుంది. అటు వ్యాపారం పోయింది! ఇటు ఆటు చూచే దిక్కులేక ద్రాక్షతోటలు పాడయ్యాయి. నాగు పనిచేయటం అటుంచి రోజుకో తగాదా తెస్తాడు. అటు భార్యను వెనకేసుకు వస్తూ తల్లిని చెల్లెలిని తిడతాడు, రోజూ అతని భార్యకు, సువర్ణకు కయ్యమే! పార్వతమ్మ నలిగిపోతుంది వీటిమధ్యన. ఆరోజు విసిగిపోయిందామె.

"ఏమండీ! ఇక ఆలస్యం పనికిరాదు" భర్త దగ్గరకు వచ్చింది.

"ఎందుకు మనము చావటానికా?"



"మీరు విసుక్కుంటే నేనేం చెప్పలేను. పోరు వేగలేను. మనమ్మాయి నిప్పయితే, కోడలు ఉప్పు. అమ్మాయికి పెళ్ళిచేయాలి."

"చేసేటట్టే ఉంది. అటు వాడు చూస్తే రంగనాథం బావపై కత్తికట్టాడు. ఇంట్లో యెవతినో తెచ్చి పెట్టుకున్నాడట! దుర్గమ్మ అంగీకారం లేందే జరుగుతుంటావా?"

"సరి! ఇంకా అ సమ్మంధానికే యెవరు పెట్టుకు కూర్చున్నారు? అది పుట్టిందిగాని మొగుడే పుట్టలేదేం? మరోటి ప్రయత్నం చేయండి."

"అన్నింటికీ తొందరయితే యెలా? జగదాంబను చూచినట్టూ ఉంటుంది. ముఖాముఖి అడిగి అభిప్రాయం తెలుసుకున్నట్టూ ఉంటుంది. వెళ్ళొద్దామా?"

"సర్లెండి! మీ అమ్మాయి వద్దని ముఖానే చెప్పించుకుంటేగాని తృప్తిగా ఉండదేమోలెండి!" వెటకారం చేసింది. శంకరం ఏమో చెప్పబోయాడు. నాగేంద్ర దుడుకుగా వచ్చాడు.

"అమ్మా? నావాటా నాకివ్వండి, అలాగే కట్నండబ్బుకూడాను. ఈ కొంపలో ఒక్కక్షణం ఉండను."

"ఏమిటీ?" భార్యాభర్తలిరువురూ ఒకేసారి అడిగారు.

"నేను వేరుగా ఉంటాను" పార్వతమ్మ ప్రతిమే అయింది.

"ఉండు, ఉండరా! వద్దని యెవరన్నారు? కాని డబ్బు యిచ్చేది లేదు. వాటా కావాలిటా, వాటా నీవు నీ తాత సంపాదించిందేంలేదు. వెళ్లు" ఉగ్రుడై లేచాడు శంకరం. నాగేంద్ర భార్యపోరటంతో వచ్చాడుగాని — అతనికి తెలుసు తండ్రి వాటా ఇవ్వడని, యిచ్చినా దాని అజమాయిషి తనకు చాతకాదని. ఏదో గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

"ప్రయాణం అవ్వు! రేపు ప్రొద్దుటి బస్సుకే పోవాలి. సువర్ణ విషయం ఇతేస్తాను. వీలయితే బావను విడిపించే ప్రయత్నం చేస్తాను."

"చాలా డబ్బు అవుతుందేమో?"

"అయినా తప్పదు. మొన్న నాకు సాయం చెయ్యలేదూ! నాభయం రవీంద్ర ఈ పెళ్ళికి ఒప్పుకుంటాడు అని. ముఖ్యంగా మనం రంగనాథం

విషయంలో కలుగజేసుకుంటున్నామని తెలిస్తే! సరే. అక్కడికివెడితే అన్నీ తేలిపోతాయి, పద" పార్వతమ్మకు ఇష్టంలేదు. అయినాచూస్తూ, చూస్తూ అంతమంచి సంబంధం అభిమానానికి పోయి జారవిడుచుకోలేదు.

## 14

నలుగురి కుల పెద్దల సమక్షంలో గౌరిని వివాహంచేసుకున్నాడు చిట్టన్న. అతనిసేవకు మెచ్చిన దుర్గాంబ పెళ్ళిఖర్చులన్నీ భరించింది. నూతన దంపతులు దుర్గాంబకు, రవీంద్రకు నమస్కరించాక, దూరంగా నిలబడిన ఇందుమతిపాదాలు ముట్టుకున్నారు.

"ఛ!....ఇదేంపని చిట్టీ! మీయజమానులకు నమస్కరించావుచాలు" దూరం జరిగింది.

"ఉండండి అమ్మగారూ! మీరు మాకు కాబోయే యజమానులు." ఇందుమతి వారిని ఆశీర్వదించటంకూడా మరిచిపోయి అయోమయంగా చూచింది. దుర్గాంబ చిన్నగా నవ్వింది,"

"మీరు వెళ్ళి విశ్రాంతి తీసుకోండి. ఈపూట ఇందుమతి పనంతా చూసుకుంటుంది" అన్నదామె. నూతన దంపతులు వెళ్ళిపోయారు. ప్రతిమలా నిలబడిన యువతిని ఒకసారిచూసి రవీంద్ర పైకి వెళ్ళిపోయాడు ఆమె ఇందుమతిదగ్గరగావచ్చి భుజాలచుట్టూ చేతులు వేసింది.

"ఏమిటే అలా చూస్తావు? నా దగ్గరే శాశ్వతంగా ఉండిపోవటానికి అభ్యంతరమేమిటీ?" నవ్వుతూ అడిగింది.

"అమ్మా!" ఇందుమతి దుర్గాంబ పాదాలపై వ్రాలిపోయింది.

"లే, ముహూర్తాలు పెట్టుకుందామంటే రంగయ్య జైల్లో కూర్చున్నాడు. జగతి దుఃఖిస్తుంటే శుభకార్యం యెలా చేస్తాము" అన్నది! ఈపూటకి పనులుచూడు. సెట్టిగారి కోడలు కనిందట, చూసి వస్తాను," దుర్గాంబ పక్కింటి అమ్మాయిని వెంటబెట్టుకొని వెళ్ళిపోయింది. ఇందుమతికెన్నో జ్ఞాపకాలు....ఆలోచనలు చుట్టుముట్టాయి, ఆమె ఆందోళన చెందు



తూంది. ఈరోజయినా తనజీవిత చరిత్ర చెప్పాలి. అంత నిర్మలంగా, నిస్వార్థంగా ఆలోచించే మాతృమూర్తికి అన్యాయం చేయరాదు. అంతా విని క్షమించి, అంగీకరిస్తే తనంత అదృష్టవంతురాలే వుండదు. వెంటనే అంతరాత్మ యెదురు తిరిగింది. మనసు పారేసుకుని, అతనితో చనువుగా తిరిగేటప్పుడు ఈ ఆలోచన ఉండాల్సింది...." ఆమె రెండుకళ్ళపై చల్లని హస్తాలు పడగానే ఉలిక్కిపడింది.

"తీయండి" అన్నది మృదువుగా.

"పేరు చెప్పాలి."

"ఇన్‌స్పెక్టర్‌గారు...."

"నాపేరదేం కాదు."

"తీయండి రవీ...." ఈసారి తీశాడు. ఆమె అతని వైపు తిరిగింది.

"అదేం నీముఖం అలాఉంది? అమ్మ తనంతటతనుగా అంత మంచివార్త చెబితే....నీ కిష్టంలేదా?" యెలా చెబుతుంది. అతని గుండెలపై తలఆన్చి వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఏం జరిగిందో చెప్పవా....ఇందూ!" మృదువుగా వీపు తడుతూ అడిగాడు.

"ఇంత పెద్దవరం నాకు ఇచ్చేముందు నా అర్హతలు, యోగ్యతలు, పూర్వచరిత్ర ఏం అక్కరలేదా?" అన్నది వెక్కుతూ.

"ఇంచుమించు రెండుసంవత్సరాలు నీ యోగ్యతలు చూచాం. గతం అప్రస్తుతం. ఇంత చిన్నవిషయానికి ఏడ్చేవారి నెక్కడా చూడలేదు," ఆమె ముఖం రెండుచేతులలోకి తీసుకుని కన్నీరు ఒత్తి ముందుకువంగాడు. మృదువుగా అతన్నిత్రోసి ప్రక్కకు తప్పుకుంది. బయట కాలింగ్‌బెల్ మ్రోగింది. రవీంద్ర త్వరగావచ్చి తలుపుతీశాడు, వచ్చినవారినిచూసి చిరునవ్వుతో ఆహ్వానించాడు,

"రండి మామయ్యా! అత్తకూడా వచ్చింది. అందరూబావున్నారా"

"ఇంటికివస్తే క్షేమం అడుగుతావు. ఒకసారి మా యింటికివస్తే

తప్పా? మీ మామ కొండంత కష్టంనుండి బయటపడ్డారు. ఒక్కసారి వచ్చి అడిగావా. ఏదో బంధుత్వం తెంపుకోలేక మేం వచ్చాంగాని!"

"తీరి కేది?"

"నీకు తీరికలేని పనులేమిటో మాకు తెలియదా? నీ ప్రతాపం రంగనాథంపైనే చూపించాల్రా బాబూ! నిన్ను పెంచి పెద్దచేసిన నేరానికి అతను నీ చేతులమీదుగా అరెస్టు అవ్వాల్సిందే!"

"వస్తూనే నిష్ఠూరం దేనికి మామయ్యా! నేను ఏమన్నా అసమంజసంగానే కనిపిస్తుంది. అన్యాయాలుచేసేవాడిని నేనుకాదు. చట్టం శిక్షిస్తుంది" అందరూ కూర్చున్నారు.

"వదినలేదా ఇంట్లో?"

"లేదు. యెవర్నో చూడాలని వెళ్ళింది. వచ్చేస్తారు." రవీంద్ర చెప్పాడు. ఇందుమతి మూడుకప్పుల్లో కాఫీతెచ్చి వారిముందు పెట్టింది. ఆ దంపతు లిరువురూ ముఖాలు చూచుకున్నారు.

"చిట్టి పనిమానివేశాడా?"

"లేదు మామయ్యా! అతనికి పెళ్ళిఅయింది." అమ్మ సెలవు యిచ్చింది.

"ఈ అమ్మాయి శాశ్వతంగా యిక్కడే వుంటుందా?" ఉరిమి చూచింది పార్వతమ్మ. అతనేం మాట్లాడలేదు. దుర్గాంబ వస్తూనే అన్నగారు కంటపడ్డారు. ఎందుకు వచ్చారో అర్థం అయింది. ఆప్యాయంగా మాట్లాడింది. వారికోసం వంటచేయమని ఇందుమతితో చెప్పింది. భోజనాలయ్యాక పార్వతమ్మ తామొచ్చిన విషయం కదిపింది. ఇందుమతి పూర్తిగా ఒంటిమనిషిలా ప్రవర్తించటం ఏం నచ్చలేదు.

"పెరిగిన పిల్లను ఎన్నాళ్ళని యింట్లో పెట్టుకుంటాము వదినా! యెప్పుడు అడిగినా తేల్చిపేస్తుంటాడు. ఈసారి నిజం తేలిపోవాలి."

"ఈ కాలంలో మనిష్టప్రకారం ఏం జరుగుతుంది? అల్లుడు ఎదురుగా ఉన్నాడుగా అడగండి."



"మే మేం అడగాలి? అతను వింటున్నాడుగా. అయినా యిది ఈనాడు అనుకున్న సంబంధమా?" శంకరంగారు అన్నారు.

"నాకిప్పుడే పెళ్ళిచేసుకోవాలనిలేదు. చేసుకున్నా సువర్ణను చేసుకోవాలనిలేదు మామయ్యా! పుట్టగానే పెళ్ళాం. మొగుడని పేర్లుపెట్టడం మన ఆంధ్రుల కో ఆచారం. దానికి నే నేం చేసేది?" లేచిపోయాడు రవీంద్ర.

"అదే....ఎందుకని అడుగుతుంట!"కోపంగాఅడిగాడు శంకరం.

"అది నా ఇష్టం."

"అవునులే." ఆస్తి చేతికి వచ్చింది. అవసరాలు తీరాయి."

జాగ్రత్తగా మాట్లాడితె మంచిది మామయ్యా! మా నాన్న మీకు చేసిన న్యాయం మరచిపోకండి. ఇక నా మంచి చెడు నిస్వార్థంగా ఏం చూడలేదు, మీ లాభంచూసుకునే చేశారు. అవన్నీ యిప్పుడు నేను అనటం మర్యాదకాదు. పెళ్ళి వ్యక్తిగతమైన సమస్య." అని పైకివెళ్ళిపోయాడు.

"వదినా! అబ్బాయి అంత మాటలంటున్నా చూస్తూ ఊరుకున్నావేం? అతని మాటలు మీకు యిష్టమా?"

"ఇష్టమయినా, అయిష్టమయినా ఉన్నమాట అంటే పడాల్సిందే. ఆయన శేఠ్ మగన్‌లాల్‌కు అప్పిచ్చారట, అకాగితాలు అన్నయ్య రంగనాథం కలిసి మాయంచేసి, ముప్పైవేల రూపాయలు వసూలు చేసుకున్నారట. ఒక్కొక్కటే యిప్పుడు బయటపడుతున్నాయి. దాని మనసులో ఏముందో కుమిలికుమిలి ఏడుస్తోంది జగతి."

"ఇదంతా అబద్ధం దుర్గమ్మా! పరులమాటలు యెందుకు నమ్ముతావు?"

"కోర్టులో ఈ విషయాలు బయటపడ్డాక జగతి ఒప్పుకుంది. అదొక్కటేనా? నాకేం తెలుస్తాయి? అనంతగిరి గుట్టలవెనక పొలము అంతా అమ్మేనట. పసివాడితో ఏదో కారణంతో సంతకం చేయించుకున్నారు."

"నాకెంత మాత్రం ఇష్టంలేదమ్మా! రంగనాథమే బలవంతం చేశాడు. అతను వాడుకున్నాడు ఆ డబ్బంతా."

"ఇప్పుడు అతని పైకి నెడితేఏంలాభం? నీ తోబుట్టువే. ఒక్క మాట చెవినవేశావా? పెద్దన్నయ్యచూడు. గుట్టుగా కాలక్షేపంచేస్తూ, నా పొలంమీదవచ్చే ఆదాయం లెక్కచూసి వెళ్ళిపోయాడు."

"ఈ నాడు పెద్దన్నతీసి, మేం అంతచేదు అయ్యామా? మాటలు వినడం దేనికి? పదండి" చివాలునలేచింది పార్వతమ్మ. శంకరంగారు లేచారు.

"ఇదే చెప్తున్నాను. మళ్ళీ మీ ముఖాలు చూడను పిల్లను యెవడన్నాయిస్తాడేమోకాని. నీ కొడుకును రంగనాథం పంజానుండి యెవరూ తప్పించలేరు. అనాడు ఏడ్చి మొత్తుకున్నా లాభంఉండదు."

"రక్షించటానికి భక్షించటానికి మానవులం. మనమెంత అన్నయ్యా నీ భ్రమమాత్రమే. అన్నింటికి ఆ భగవంతుడే ఉన్నాడు.

"పదండి!"

"ఇంతరాత్రి యెక్కడికి వెళ్తారు? కోపంవస్తే మంచి చెడు తెలియదా?"

"చాలమ్మా! మీ మంచితో కడుపునిండింది." వెళ్ళిపోయారు దంపతులు. దుర్గాంబకు యెక్కడలేని నీరసంవచ్చింది ఒళ్ళంతా చెమట పట్టింది. అలాగే పడక కుర్చీలో కూర్చుండిపోయింది.

"అమ్మా!...." ఆదుర్దాగా వచ్చి ఆమెనుదురు నొక్కింది. కాసేపు ఊరుకోమన్నట్టు చేత్తో సైగచేసింది. గదిలోనుంచి శాలువతెచ్చి ఆమె భుజాలచుట్టూ సర్ది త్వరగా పైకి వెళ్ళింది.

"రవీ! అమ్మకు ఒళ్ళంతా చెమటపట్టింది." చదువుతున్న పుస్తకం ప్రక్కనపెట్టి, ఆదుర్దాగా లేచివచ్చాడు రవీంద్ర.

"అమ్మా! ఎలావుంది? డాక్టరును పిలుచుకురానా?"

"వద్దు....పడుకుంటాను." ఇరువురూ ఆమెను లేపి మంచముపై పడుకోబెట్టారు. దుర్గాంబ మార్చిమార్చి కొడుకును ఇందుమతిని చూపింది.



"ఇందూ!"

"అమ్మా!" ఇందుమతి దగ్గరగా వెళ్ళింది. ఆమె చేయి పట్టుకుంది.

"రవీంద్రుడు.. ఒంటరివాడు. వాడిని కాపాడుకో...."

"వద్దమ్మా. అలా అనొద్దు" మంచం కోడుకు తలఆన్చి బావురుమంది.

"మతులుపోయాయి ఏమిటమ్మా. ఈఅప్పగింతలు?" విసుక్కుని. అలమరలోనుండి ఓ నిద్రమాత్ర తెప్పించి తల్లిచే మింగించాడు. రెండు మూడు నిమిషాలుదొర్లి నిశ్చింతగా నిద్రపోయిందామె. ఇందుమతి తల వంచుకుని కూర్చుంది.

"ఇందూ! క్యాంప్‌కాట్ ఎక్కడుంది? నేను రాత్రకి యిక్కడే పడుకుంటాను."

"ఈ మంచంపై పడుకోండి నేను హాల్లో పడుకుంటాను."

"వద్దు. నువ్వు అమ్మదగ్గరే వుండు" ఇందుమతిభారంగా అడుగులువేస్తూ వెళ్ళి అతనికి మంచం వాల్చింది.

"నా కోసం మీరు అయినవారితో నిష్ఠూరపడటం నా కెంతమాత్రం ఇష్టంలేదు. నేను, బంధువులు, నా అన్నవారు లేక యిలా ఉన్నాను మిమ్మల్ని అలా కానివ్వను. నేను వెళ్ళిపోతాను." నెమ్మదిగా చెప్పింది ఇందుమతి. మరోసారయితే "నాకంటె నీకెవరు బంధువులోయ్" అని పరిహాసము చేసేవాడే. ఈ రోజు అలాకాదు. అతని మనసంతా చికాకుగా ఉంది.

"వెళ్ళిపో, పట్టుకునేందుకు పసిదానివా...." అరిచినట్టే అని లేచి పోయాడు. ఆమె కన్నీరాపుకుంటూ వెళ్ళిపోయింది. తను వెళ్ళిపోతే మంచిదేకాని ...ఆ స్థితిలో దుర్గాంబను ఎలా వదలవెళ్తుంది? రాత్రంతా ఇరువురూ నిద్రపోలేదు, మాట్లాడుకోలేదు. మౌనంగా రాత్రి దొర్లి పోయింది.

తెల్లవారింది. దుర్గాంబ ప్రశాంతంగాలేచి తిరుగుతుంటే అందరూ

తేలికగా నిట్టూర్చారు. పదిగంటలవేళ జగదాంబ వచ్చింది. అక్క దగ్గర కూర్చొని ఆప్యాయంగా కబుర్లు చెప్పింది.

"చిన్నన్నయ్య నీ దగ్గరకు వచ్చాడటే జగతీ!"

"చిన్నన్నే కాదు పెద్దన్నయ్యను కూడా పిలిపించాను. ఈ పూట నువ్వూ మాయింటికిరా. అందరం కలిసి భోజనాలు చేద్దాం."

"నీకేం మతిపోయిందా జగతీ! అతడు వెళ్ళి జైల్లో కూర్చుంటే మాకు విందులే తక్కువయ్యాయా?"

"ఎవరి ఖర్మ కెవరు కర్తలు? అమ్మాయిని రవిని తీసుకుని తప్పక రా అక్కయ్యా!"

"కర్మో. కర్మో. చూచేవారేమనుకుంటారు?"

"ఏమనుకుంటారు?" పక్కున నవ్వింది జగదాంబ. "భర్తపై ప్రేమ లేదనుకుంటారు. అనుకోనీ, రావాలక్కయ్యా" అని త్వరగా వెళ్ళిపోయింది.

"చూచావటా దాని పిచ్చి?"

"ఊఁ. ఇదంతా చిన్నమామయ్య ప్రతాపం కాదుగదా! ఈ విందు ఏర్పాటుచేసి నాన్నగాని నచ్చచెప్పించాలని ప్రయత్నమేమో?"

"ఏమో? వెళ్ళక పోతే బావుండదు" అయిష్టంగానే పన్నెండు గంటల ప్రాంతంలో తయారయి వెళ్ళారు.

"ఇంతాలస్యంగావస్తే పనులెవరు చేస్తారనుకున్నావేకోడలుపిల్లా?" నవ్వుతూ జగదాంబ యెదురువచ్చి ఇందుమతి భుజాలపై చేతులువేసింది. రవీంద్ర తెల్లమొహంవేశాడు. దుర్గాంబ చెప్పులు వేయటం మరచిపోయి చెల్లెలివంక చూడసాగింది.

"వెళ్ళు. ఇందుమతీ! మాధవి ఒక్కర్తే బల్లపై అన్నీ పెడుతోంది" ఆమె వెళ్ళిపోయింది. "ఏమక్కయ్యా! అలా చూస్తావు? ఎప్పుడూ ముస్తాబు అవననితిడతావుగా అందుకని...." అక్క మరో విధంగా



తలచింది. నిజంగా చెల్లెలికి మతిపోయింది. బెత్తెడు అంచుగల ఆకుపచ్చ గద్వాలచీర పసుపురంగు అంచుది కట్టింది. పసుపురంగు పట్టుజాకెట్టు, పచ్చలు ముత్యాలతో చేసిన మువ్వల నెక్లెసు. రెండుపేటల ముత్యాల హారం మెడలో వున్నాయి. రెండుచేతులనిండుగా పచ్చని సాదా గాజులు అటు ఇటు నెక్లెసుకు మాచ్ అయ్యే బంగారుగాజులు. పొడుగాటి జుట్టును ముడిగాచుట్టి దానిపై బంగారుహంసలు అమర్చుకుంది. నుదుట పచ్చని కుంకుమ.... వింత అందంతో మెరిసిపోతూంది.

"తనివితీరా చూచుకో అక్కా, అమ్మలేదు! నీకు నేను, నాకు నీవు తోడయి పెరిగాం. ఒకవేళ అకస్మాత్తుగా నేను చచ్చిపోతే_"

"జగతీ!" దుర్గాంబ అరిచింది.

"ఏం మాటలు పిన్నీ! అమ్మకు రాత్రంతా ఒంట్లో బావుండలేదు. రాకపోతే నువ్వూరుకోవని వచ్చాం" రవీంద్ర అన్నాడు. అందరూ హాల్లోకి వచ్చారు. వారి పెద్దన్న వెంకయ్య వచ్చాడు.

"జగతి చూడాలి రమ్మని ఉత్తరం రాసింది. రంగనాథం విషయమే రాయలేదు. నేను పేపర్లూ అవీ చదవను. నాకు విషయమే తెలియదు. నీ ఒంట్లో ఎలా ఉందమ్మా?"

"నాకేం బాగానే వున్నాను, వదినేది?" అటు ఇటు చూచింది. వెంకయ్య భార్య వంటయింట్లో ఉంది. శంకరం భార్యాబిడ్డలతో గదిలో దూరి బయటికేరాలేదు. ఎన్నడూ లేని ఉత్సాహంతో పనులు చేస్తోంది, జగదాంబ. రవీంద్ర నరేంద్ర కబుర్లలోపడ్డారు. మాధవి ఇందుమతి సాయంతో అన్నీ అమరుస్తోంది. వెంకయ్య చెల్లెలితో మాట్లాడుతూ కూర్చున్నాడు అరగంట దాటాక భోజనాలకు పిలుపువచ్చింది. అందరూ గంభీరంగా కూర్చున్నా జగదాంబ చకచక మాట్లాడేస్తూంది.

"పెద్దన్నయ్యా! మీ మీనాక్షిని మా నరేన్‌కు వాస్తావు?

"బావుందమ్మా. నీ మాట, నేను మీతో తూగలేను. అలాంటి ఆశలు పెట్టుకోలేదు."

"మాతో యెందుకు కూగలేవన్నయ్యా? పసుపులేనివారమని నీ భయం. నా కామాత్రం తెలియదా?"

"ఎంత మాటన్నావు జగతీ! నీ యిష్టంఉంటే అలాగే చేసుకో. పిచ్చిదానా! నరేంద్రుడు ఇష్టపడొద్దూ?"

"ఓ నాలుగురోజులుతెచ్చి, అత్తగారి సేవచేయిస్తూ ఉంచితేసరి! తన ఒగలు వయ్యారాలుచూపి. అదే దారికి తెస్తుంది." ఇందుమతి వంక వంకరగాచూస్తూ అంది పార్వతమ్మ.

అందరూ విననట్టే ఊరుకున్నారు. అందరిభోజనాలు అయ్యాయి. జగదాంబ అక్కప్రక్కన కూర్చుని బోలెడుకబుర్లు చెప్పింది. పొరపాటున కూడా రంగనాథంపేరు యెత్తలేదు. అదికాస్త అందరికీ వింతగానే తోచింది. మూడుగంటలకు వెళ్తామని అందరూ లేచారు. జగదాంబ లేచి ఓ అతికించిన కవరుతెచ్చి రవీంద్ర కోటుజేబులో పెట్టింది.

"ఏమిటి పిన్నీ!"

"ఏం లేదురా. నీ కేవో చెప్పాలనుకున్నాను. తీరిక ఉన్నప్పుడు చదువుకో." అన్నది ప్రశాంతగా. అందరివద్ద సెలవుతీసుకుని యింటికి వచ్చారు. హాల్లో ఫోనుమోగింది. డి. ఎస్. పి. అర్జెంటుగా రమ్మని చెప్పాడు. అదివరకే మూడుసార్లు చేశాడట. అతను వెళ్ళిపోయాడు. రాత్రి నిదురలేనందున దుర్గాంబ మంచం ప్రక్కనపడి నిదురపోయింది ఇందుమతి.

"అయ్యో? పెద్దన్నయ్యను రమ్మనలేదే.... అయినా రాకుండా వెళ్ళిపోయులే. అనుకుంది" దుర్గాంబ.

రాత్రి తొమ్మిది గంటలకు తిరిగి వచ్చాడు రవీంద్ర. ఇందుమతి మేల్కొనిఉంది.

"అమ్మకీరోజు అయాసంగాలేదుకదా ...." అతనిమాట పూర్తికాకమునుపే ఫోనుమోగింది.



"అబ్బ? ఇల్లు చేరకమునుపే పిలుపు ...." విసుగ్గా ఫోను అందుకున్నాడు. అతని ముఖంపై విసుగుతొలగి అదుర్దా అలముకుంది.

"ఏమిటీ? యెవరిది ఫోను?"

"నరేంద్రది...." ఫోను హుక్కమీద పడేసి బయటకు పరుగెత్తాడు. ఆమె బయటికివచ్చేలోగా మోటార్ స్టార్టుఅయింది. ఏం పాలుపోలేదు ఇందుమతికి. వెంటనే రంగనాథంగారింటికి ఫోనుచేసింది. పనివాడు కాబోలు యెత్తాడు. "ఇంట్లో అందరూ బావున్నారా?"

"ఏమోనమ్మా! అమ్మగారెందుకో పడిపోయారు. ఆస్పత్రికి తీసుకుపోయారు. అందరూ వెళ్ళారు." వాడితో ఆస్పత్రిని గూర్చి అడిగి వివరాలన్నీ తెల్సుకుంది. త్వరగావచ్చి దుర్గాంబను లేపింది.

"జగదాంబగారు పడిపోయారట! అందరూ ఆస్పత్రికి వెళ్ళారట"

"ఆఁ.... ! రెండునిమిషాలు ఆలోచించింది." అయ్యో: దాని సంతోషానికి కారణం కనుక్కోలేకపోయానే తల్లీ .... టాక్సీని పిలిపించవే" ఆమెగొంతు పూడుకుపోయింది. టాక్సీని పిలిపించారు. ఇరువురూ ఆస్పత్రిచేరేసరికి అంతాముగిసిపోయింది. ఆస్పత్రి ఆవరణలో చెట్ల క్రిందపడి దొర్లిదొర్లి ఏడుస్తోంది మాధవి. మిగిలినవారు ఆమెను ఓదారుస్తున్నారు. దుర్గాంబ స్పృహతప్పి పడిపోయింది.

లోపల రవీంద్ర తనదుఃఖం మ్రింగుతూ. పినతల్లి శవాన్ని బయటికి తెచ్చే ప్రయత్నంచేస్తున్నాడు.

"నో మిస్టర్ రవీ! విషం ఏమిటో ఏవిధంగా పనిచేసిందో తెలుసుకోవాలంటే తప్పక పోస్టుమార్టమ్ చేయాల్సిందే."

"నిజమే సర్! అదంతా జరక్కపోతేనే మంచిది. గెటప్ డాక్టర్! ప్లీజ్.

"రూల్స్‌కి విరుద్ధంగా...." నసిగాడు.

"నాకు తెలుసు. చట్టం న్యాయంఅంటే నాకూ అభిమానమే. ఈ

ఒక్క విషయంలో క్షమించండి. తప్పదంటే ఇన్‌ప్లుమెన్స్ ఉపయోగించాలి."

"ఆల్ రైట్.... తీసుకుపొండి" రవీంద్రభుజం తట్టాడు డాక్టర్. గదిలోకి వెళ్ళి మరోసారి జగదాంబ మృతదేహంవంక చూశాడు. నిదురించి నట్టే వుంది. మధ్యాహ్నం ఆమె పెట్టిన భోజనం జీర్ణించనైనాలేదు. చేతులకు పచ్చగాజులు మెరుస్తున్నాయి. గలగలమంటూ అదేచేత్తో అందరికీ కొసరికొసరి వడ్డించింది. యిప్పుడు నిస్తేజంగా, కట్టెలాపడి వుంది. ఆ చేతిని రెండుకండ్లకు తాకించుకున్నాడు.

"పిన్నీ! నాపై అంత అయితే ఇంత పెద్దశిక్ష వేస్తావా? దీనికంతా కారణం నేనే" పసిపిల్లాడిలా బావురుమన్నాడు.

"మిస్టర్ రవీ! ఏమిటిది, మీ అమ్మగారికి ఇంజక్షన్ యిచ్చాను. ఇప్పుడే స్పృహ వస్తుంది. వెళ్ళిచూడు." డాక్టర్ రవీంద్రను బయటికి నడిపించింది. జగదాంబ కళేబరంపై తెల్లనిబట్ట కప్పారు.

## 15

ఇప్పటికి నాల్గుసార్లయినా చదివి ఉంటాడా ఉత్తరం. పిన్ని ఏదో రహస్యము దాచిందని అలక్ష్యం చేశాడు. తాను వెంటనే చదివినా, ఆమెను కాపాడేవాడు. గంభీరంగా తిరిగే ఆమెలో ఇంతబాధ దాగి ఉన్నదా? కళ్ళు ఒత్తుకుని మరోసారి ఉత్తరం చదివాడు.

"చి॥ రవీంద్రకు —

రవీ ఈ ఉత్తరము చదివి నామనసు అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు. ఎన్నోసార్లునా హృదయము నీ ముందుంచి, బరువుదించుకోవాలనుకున్నాను. కాని నాలోని స్వార్థమే అనుకో, నా బిడ్డపై నున్న ప్రేమో నిజం చెప్పలేకపోయాను. కొందరు స్వయం కృతాపరాధానికి శిక్ష అనుభవిస్తారు. మరికొందరు పెద్దలుచేసిన కార్యాలకు ఫలితం అనుభవిస్తారు, నేను అలా కాదు. చిన్ననాడే తల్లిదండ్రులు కరువైనా, అందరిలో చిన్నదానను అవటం మూలాన అన్నయ్యలు, అక్క నన్ను అపురూపంగానే పెంచారు. అక్కా-బావలమధ్య వయసు వ్యత్యాసమున్నా వారు ఆనందంగానే జీవించారు. బావగారు అంటే మీ నాన్న దైవస్వరూపులు. మాకు బ్రతుకుదారి చూపారు రంగనాథంగారికి నన్నిచ్చి వివాహము చేయటమే కాక, వారుకోరిన కట్నం యిచ్చారు. అప్పట్లో నాకు మీ బాబాయి ఒక ప్రేమ మూర్తిగానే కనిపించారు. బావగారికి పెద్దన్నయ్యకు నేనంటే ప్రాణం. వారిద్దరు నాకు పూజనీయులే అలా బావగారిని గౌరవించటం రంగనాథంగారి హృదయం అసూయాగ్నితో దహించుకుపోతుందని తెలియదు. నరేంద్రుడు పుట్టినప్పుడు ఆయన తెచ్చిన కానుకలు రంగనాథంగారికి అనుమానాన్ని కలుగజేశాయి. అయితే బయటపడి, తన భవిష్యత్ పాడుచేసుకునే మనిషి కాదు, చిరునవ్వుతో స్వీకరించారు.



సత్యనారాయణగారని మీ బాబాయితో వ్యాపారం చేసేవారొకరు. ఆయన చాలా మంచివారు. అయన లేనప్పుడు అర్ధరాత్రి యింటజొరబడి అమెను.... అంటే అతని భార్యను బలాత్కరించి అనుభవించాడట. అప్పటికే వారికిద్దరు బిడ్డలు, మూడోసారి గర్భవతి. ఆ అవమానం భరించలేక అపవిత్రమైన దేహాన్ని భర్తకు ఇవ్వలేక, ఆత్మహత్య చేసుకుంది. ఆ రాత్రి కాళరాత్రి సత్యనారాయణ కోపంగా మా యింటికి వచ్చాడు. ఆయన్ను చంపుతానని బెదిరించాడు. అతను చేసిన పనులెన్నో ఏకరువు పెట్టాడు. అప్పటికే హత్యానేరంపై మీ బాబాయి జైలుకు వెళ్ళివచ్చినారట మాకు చెప్పినట్లు అతను ఒంటరివాడు కాదు. తన పాతబ్రతుకు బయటపడరాదని ఉన్నవారు అయినవారు వదలి వచ్చారు. నా తలపై పిడుగుపడింది ఇక ఏమీ చేయలేను. అప్పుడే మాధవి పుట్టింది. అతన్ని వదలివెళ్ళితే ఎన్నోసార్లు అనుకునేదాన్ని. అయితే ఒంటరి స్త్రీకష్టాలు ఊహించి తేమతిపోయేది. అదీకాక రేపు మాధవి పెరిగేసరికి నన్ను అందరూ వేలెట్టి చూపుతారన్న సంగతి తెలుసు. భర్తగా అతన్ని గౌరవించటం నేర్చుకున్నాను. అప్పుడే నాకు మరో విషయం తెల్సింది. ఆయనకు బయట బోలెడుమంది స్త్రీలున్నారని. నా అశాంతి జీవితంలో నా బిడ్డలు, అల్లరిగా

తిరిగి నీవు శాంతినిచ్చేవారు. అటువంటప్పుడే తన రహస్యాలేం బయట పడగాదని మీ బాబాయిగారు తమవద్దనున్న గుమస్తా చచ్చిపోతే నేరం సత్యనారాయణపై త్రోశారు. అనుమానము, సాక్ష్యాలు ఆయనకు యిరవై యొక్కఏడు శిక్షపడేలా చేశాయి. పాపం! యిద్దరిబిడ్డలను దయామయులయిన బంధువులదగ్గర వదలివెళ్ళిపోయాడు. అయితే, నిజం మీ నాన్నగారికి తెల్సింది. యెలా తెలిసిందో వివరాలు నాకుతెలియవు. ఒకరోజు మాయింటికివచ్చి బాబాయిని మందలించారు. నీకు డబ్బే ప్రధానమైతేఎంత కావాలో అడుగుయిస్తాను. దానికోసం చిల్లరపనులుచేయకు. నీకంటే స్త్రీలోలురను చూచాను. నీలాంటిపనులు చేయలేదు బజారుస్త్రీల వెంట పో. అంతేగాని గృహిణుల పాలిటికి యముడవు కావద్దు. అమాయకురాలిని నీకిచ్చాము కనీసం ఆమెముఖంచూచి అయినా నీప్రవర్తనను మార్చుకో అయనఉపదేశిస్తున్నానని అనుకున్నారుగాని, అదింత ప్రమాదానికి దారి తీస్తుందని అనుకోలేదు. మరోసారి వ్యాపారానికి డబ్బుకావాలంటే, "జగతిని పిల్చుకురా" అన్నారట. ఆయన అనుమానముతోనన్ను నిందించారు. అవమానము భరించలేక అన్నారనే అనుకున్నాను. బావగారికి వేట పిచ్చి. బాబాయిని పిలిచారు. మిమ్మల్ని అందరినీ అక్కడదగ్గర వదలి వెళ్ళాం సరదాగా గడిచాయి. మీబాబాయిచేసే బిజినెస్. రామవరం దగ్గరి తోటలు అన్నీ తన పేర పెట్టమని, తన ప్రవర్తన మారిందని అక్కగారు. నా కక్కడ ఉండాలనిపించలేదు. గెస్టుహౌస వచ్చేశాను. కిటికీలోంచి చూస్తున్నాను. ఇరువురు చాలాసేపు వాదించుకున్నారు. బావగారికేకలు గట్టిగా వినిపించాయి. "రంగయ్యా! నీ అసలు స్వరూపంనాకు తెలుసు, జగతి ముఖంచూచి వదిలివేస్తున్నాను."

"జగతీ! ... జగతీ! అవును."ముసలాడివైనా నీడబ్బుచూసిప్రేమించినదాన్ని అనాలి."

"ఏమిట్రా అన్నావ్?" కోపంతో బావగారు అతని రెండు చెంపలు వాయించారు. అవమానంతో నా హృదయం కుతకుతలాడిపోయింది. పోవాలా, వద్దా అని ఆలోచిస్తూ తలవాల్చాను. తుపాకీపేలింది. ఆదుర్దాగా



బయటికి చూచాను. మీ బాబాయి తుపాకి చేతపట్టుకు నిల్చున్నారు. బావగారు కుప్పలా కూలిపోయారు. పరుగెత్తాను.

"మీ అనుమానం పాడుగాను యెంతపని చేశారు?" అరిచాను. గుండు తలమధ్యగా పోవడంమూలాన బావగారు మరణించారు.

"నోరు ముయ్యి! అరిస్తేనిన్ను కాలుస్తాను" అన్నారు. ఏడుస్తూ బావగారి మృతదేహంవద్ద కూర్చున్నాను. "నీకిదే చెబుతున్నాను.... ఒక్కమాట బయటకు పొక్కినా నిన్నూ, నీ అక్కనూ, పిల్లలనూ నాశనం చేస్తాను. ఆయన వేటాడుతూ చనిపోయాడు. అంతే." అతని సాహచర్యం అతని గుణగణాలు ఎలాంటివో తెలుసుకున్నాను. అప్పటికే చుట్టుపక్కల జనంపోగుఅయ్యారు. తుపాకి విగతజీవి ప్రక్కనపెట్టి కావాల్సిన కథ అల్లుకున్నారు. హృదయం లావాలా అయింది. ఏక్షణం బయటికి వస్తుందో? పరుగెత్తి గదిలో తలుపులు వేసుకున్నాను. జరగాల్సిన కార్యక్రమం అంతా జరిగింది అనుమానంగా చూచినవారిజేబులు నిండాయి. శవాన్ని యింటికి తీసుకుపోవాలి. వచ్చి వ్యానులో యెక్కాను. "ఎందుకంతబాధ. ఇంతోటి మొగాడు నీకు దొరకడా? జగతీ.... జగతీ" అనేవాడు కదూ, మొదటే తెలిస్తే కాస్తోకూస్తో ఆస్తి నీపేర పెట్టేవాడు. మించిపోయిందేంలేదు. అంతా కాజేద్దాం వికటంగా నవ్వారు. ఆ క్షణంలో నాలో సర్వశక్తులుడిగాయి భర్త....తండ్రివంటి బావగారితో రంకు కట్టినారు—ఏడ్వడానికి కన్నీరు కరువయింది. శిలగా మారిపోయాను. నాబిడ్డలకు తల్లి ప్రేమ కరువుకారాదు. నీవు సర్వనాశనం కారాదు. అందుకే జీవించాను. నికృష్టంగా రాయిలా. రవీ! నీకిప్పుడు ప్రపంచం తెలుసు. అనాడుగా నేను అన్నిసుఖాలుదూరం చేసుకున్నాను. నా శీలాన్ని అనుమానించి నా యెదురుగానే హత్యచేసిన హంతకుడిని క్షమించేఔదార్యం లేకపోయింది స్త్రీకి భర్తే దైవమంటారు. నేను దైవంగా పూజించకపోయినా కనీసం మానవుడిలా అతన్ని చూడలేక పోయాను. అతన్ని చూడగానే భయం, జుగుప్స కలిగేవి, నాలో స్త్రీత్వం లోపించిఉండాలి. ప్రపంచానికి ఆదర్శ దంపతుల్లా నటించాము. 'అతనికి బజారుస్త్రీలు కొల్లలు. అయితే తప్పుదప్పుడు బాధించి వినో

దించేవారు. పిల్లలు చిన్నప్పుడేం అడిగేవారుకారు. వారికి అనుమానం మొలకెత్తరాదని హైద్రాబాదులో ఉంచేదానను.

అసలు సంగతే మరిచాను. ఆమాయకంగా అందరినీనమ్మేఅక్కను సాధనంగా వాడుకొని నీ అస్తిపాస్తులు కాజేయాలని ప్రయత్నంచేవారు. అప్పడాదిశక్తిలా యెదురుతిరిగేదాన్ని. నన్ను అడ్డు తొలగించుకోవటం ఆయనకు పెద్దసమస్యకాదు. ఎందుకనో, నేను విజృంభించగానేతగ్గిపోయే వారు, భయపడేవారు. డబ్బుకోసం ఏవేవోమఠాలు, సేవామందిరాలు స్థాపించారు. అవన్నీఏమిటో తెలుసుకోవాలని నేనుప్రయత్నం చేయక పోయినా తెలుస్తూనేఉండేవి. పంజరంలో పక్షిలాగా తన్నుకునేదాన్ని, దొంగ, హంతకుడు, భర్త — అన్నసంగతి గుర్తుకు రాగానే శరీరమంతా బిగుసుకుపోయేది. నా లోని సంచలనం ఏమని చెప్పాలి? ప్రతిరోజూ అనుభవించే ఈ బాధకన్నా. ఒకేసారి మరణిస్తే మంచిదేమో ననిపించేది, ఈ నాటికి ధైర్యం వచ్చింది. బ్రతికి కోర్టులెక్కి నలుగురిలో వేలెత్తి చూపించుకునేకంటె చావటమే మేలనిపించింది.

ఒకేఒక్క కోరిక విన్నుకోరేది. నరేంద్రుడు మొగపిల్లవాడు. వాడినిగూర్చి చింతలేదు. మాధవి ఆడపిల్ల దానికి మంచిసంబంధంచూచి పెళ్ళిచెయ్యి. నీపైన నాకు విశ్వాసముందికాబట్టిఈకార్యంఅప్పగిస్తున్నాను జరిగిపోయిన విషయాలు పైకి తీసుకురావల్సినపని లేదు. కోర్టులు, సాక్ష్యాలు, గొడవలు. తమతండ్రి యిలాంటివాడని బయటివారిద్వారావిన్న పిల్లలమనస్సులు యిప్పటికే బండబారి పోతున్నాయి. నీవు చెప్పవద్దు వీలయితే నరేంద్రుడిని కొన్నాళ్ళపాటుదూరంగాపంపివెయ్యి. నీవివాహం నా చేతుల మీదుగా చెయ్యాలనుకున్నాను. కాని వీలుకాలేదు నా ఆశీస్సు లుంటాయి. ఇందుమతికి ఆశీస్సులు అక్కయ్యకు నా నమస్కారాలు తెలుపు ఉత్తరము చదివేసరికి నే నీలోకంలో ఉండను.

పిపిన్ని
జగతి"



"ఎంత పనిచేశావు పిన్నీ!" కుమిలి కుమిలి ఏడ్చాడు.

"అన్నయ్యా!" గుమ్మంలో మాధవి నిలబడిఉంది.

"ఏం మాధవీ!" తొందరగా ఉత్తరం జేబులో దాచివేశాడు. ఆమె వచ్చి అతనికి చేరువలో మరో కుర్చీలో కూర్చుంది.

"అమ్మ రాసిపెట్టిన ఉత్తరంలో, మాకు ఏం కావాల్సినా నిన్నే అడగమంది." ఆమె కళ్ళు నీటితో నిండిపోయాయి, రవీంద్ర కళ్ళు ఒత్తి దగ్గరకు తీసుకున్నాడు,

"ఏం కావాలి చెప్పమ్మా; అమ్మ ఉత్తమురాలమ్మా! అలాంటి వారికి ప్రపంచంలో చోటులేదు. వెళ్ళిపోయింది."

"ఈ జ్ఞాపకాలనుండి దూరంగా పారిపోవాలనిఉంది. రేపు పన్నెండోదినం ముగియగానే అత్తయ్యతో వాళ్ళఊరు వెళ్తాను"

"నీకు ఏది మంచిదని తోస్తే, అలాగేచెయ్యమ్మా!"

"అన్నయ్యా....!"

"చెప్పమ్మా! యెందుకు ఆగిపోయావు!"

"అమ్మ ఆత్మహత్య చేసుకోవడానికి కారణం నీకు తెలుసనుకుంటాను."

"నాకా? నాకెలా తెలుస్తుంది!!-" తడబడినాడు

"ఆరోజు నీకేదో ఉత్తరం ఇచ్చినట్టుంది."

"అఁ; మీగురించి రాసింది." అన్నాడు, ఆ విషయం మాధవి నమ్మలేదు. ఆమెకు తరచి అడగాలనిపించలేదు; తల్లిలా గంభీరమూర్తి. నరేంద్రుడే ఒట్టి అమాయకుడు. పిచ్చివాడిలా కబుర్లు చెబుతాడు, తల్లి జ్ఞాపకం రాగానె బావురుమంటాడు. దుర్గమ్మ అన్నివేళలా అతన్ని కాపాడుతూ దగ్గరే వుంటుంది. మాధవి లేచిపోయింది, రవీంద్ర అలాగే శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు. చెల్లెలి పన్నెండోదినంనాడు పసుపు చీరలు ముత్తయిదువులకు దానం యిచ్చింది. దుర్గమ్మ. జైల్లో వున్న

రంగనాథం స్తంభించిపోయారు, భార్య యింతగా మనసు విరుచుకుంటుందని అనుకొని ఉండడు. మౌనంగా కొడుకు కూతురు తల నిమిరాడు.

మరురోజు ప్రయాణం పెట్టుకున్నారు శంకరం దంపతులు. నరేంద్రదగ్గర కూర్చుని మాట్లాడుతున్నారందరూ,

"పాముపగ, తోకచుట్టమన్నట్టు, నువ్విక్కడెందుకు నరేష్‌బాబూ! వెళదాం పద. అటునుండి కాలేజికి వెళ్ళుదువుగాని" అక్కడికి వచ్చిన పార్వతమ్మ అన్నది.

"వదినా! మీ యిష్టమొచ్చిన మాటలు అనటానికి యిక్కడ నీకు అచ్చివచ్చినవారెవరూ లేరు. వారు మాకు పగా? నా చెల్లెలు నాకు కరువయిందని ఏడుస్తుంటే. పైగా మాటలా? నేనే యెప్పుడో పోతాను అనుకుంటే. నేను రాయిలా వున్నాను. రాయిలావున్న చెల్లెలుపోయింది? ఏదో చిన్నపిల్ల మాధవి నాల్గురోజులుంటానంటే పంపుతున్నా"

"పంపకండీ. ఒక్కమాటకు పది అంటున్నారు. నిన్న వచ్చిన బంధువులంతా యెన్ని రకాలుగా అనుకున్నారని...."

"అనుకోనీ: అందరినోళ్ళకూ తాళాలు వెయ్యంగా? వెళ్ళాలని ఉందిట్రా నరేన్!"

"ఎక్కడకూ వెళ్ళాలని లేదు పెద్దమ్మా." అన్నాడు అతను.

"ఇక్కడెందుకు అమ్మాయ్! మీ పెద్దమ్మ ఏ దిక్కులేనిదాన్నో కరుస్తుంది నీ మెడకు." శంకరంగారు వెటకారం చేశాడు.

"మంచిదేకదామామయ్యా! దిక్కున్నవారికి దిక్కు అయ్యేకంటే లేని వారికయితే మంచిదేగా?" రవీంద్ర జవాబు యిచ్చాడు. కొరకొర చూస్తూ.

"ఉద్ధరించండి. పదవే" అతను లేచాడు.

"నేను రాను." నెమ్మదిగా మాధవి చెప్పింది.

"అదేమిటి? ఇప్పుడే వస్తానన్నావు" పార్వతమ్మ వింతగా చూసింది.



"వెళ్ళరా అమ్మా! మాకెలాగూ అందరూ దూరం అయ్యారు! మీకు కావటం దేనికి?" దుర్గాంబ దగ్గరగావెళ్ళి మాధవి తల నిమిరింది. అందరూ ప్రయాణం అయి వెళ్ళిపోయారు.

తండ్రిని హత్యచేసిన హంతకుడిని ప్రభుత్వానికి పట్టించాలా? తమ వివరాలన్నీ నిరూపించాలంటే, జగదాంబ వ్రాసిన ఉత్తరం సాధనంగా వాడుకోవాలి అది సమంజసంకాదు, ఒకవేళ నిరూపించితే యావజ్జీవ కారాగారశిక్ష పడవచ్చు. దానితో తనకు లాభం ఉండదుగాని, మాధవి, నరేంద్రుల భావికి అఘాతం కలుగుతుంది. ఎటూ తేల్చుకోలేక అహోరాత్రాలు ఆలోచనలతో గడపసాగాడు.

## 16

మాధవి మనశ్శాంతికోసం మామగారి ఊరు వచ్చిందేగాని, మనశ్శాంతేలేదు. అత్త రుసరుసలు. నాగు ఇల్లాలి ధుమధుమలు సువర్ణ పసిపిల్లలా గారాలుపోతూ చేసేలగడం, నాగేంద్రం అధికారం, శంకరం అరుపులు అన్నీ ఆమెకు చికాకును కలిగించాయి. ఆమెకీలాంటి విషయాలే తెలియవు. రంగనాథం దంపతులు యెంత అఘాతం తమమధ్య త్రవ్వుకున్నా ఏనాడూ పిల్లలముందు బయటపడలేదు. రుసరుసలు ధుమధుమలు జగదాంబకు తెలియవు. ఆ యింట ఆమెకు నచ్చినవాడు శంకరం. ఆఖరి కుమారుడు వాసు.

"వాసూ! అలా పొలాల వెంట తిరిగివద్దామా?" అన్నది.

"సువర్ణను తీసుకు వెళ్ళమ్మా" పార్వతమ్మ అన్నది కాని సువర్ణ యెక్కడున్నట్టు! లైబ్రరీకి వెళ్ళింది. అత్త పన్నాగం మాటలద్వారా అర్థం అవుతుంది, నరేంద్రకంటే సువర్ణ ఒకటిన్నర సంవత్సరం చిన్నదేకాబట్టి పెళ్ళిచేస్తే తప్పేంలేదుట. అలాంటి మాటలు వినటానికే అసహ్యంగా వున్నాయి, తల్లిపోయి నెలఅయినా దాటలేదు. వాసును తీసుకొని పొలాలు, తిరిగింది. పచ్చని పైరులు చూస్తుంటే కాస్త మనశ్శాంతిని కల్గించాయి.

"వదినా!....అది రత్తయ్యగారి పొగరుకోడె తప్పుకో." దూరాన జామపిండెలు తెంపుతున్న వాసు అరిచాడు. త్వరగా ప్రక్కకు చూసింది అంబోతు తనవైపే వస్తోంది. "అమ్మా" అంటూ అరిచి పడిపోయింది. మరు నిమిషంలో కోడె కొమ్ములు సున్నితమైన మాధవి శరీరంలోకి పోయేవే. గాలిలా దూసుకువచ్చిన చంద్రం దాని కొమ్ములుపట్టి ఆపాడు. అతను మాధవికాళ్ళు తొక్కుతున్నాననికూడా గమనించలేదు. రత్తయ్య నౌకరువచ్చి దానిమెడకు తాడువేసి లాక్కుపోయాడు,

"వెధవది, యిప్పుడే విడిచాం" గొణుక్కున్నాడు వాడు.

"దెబ్బ బాగా తగిలిందా!" గాబరాపడిపోయిన మాధవిని అడిగాడు.

"ఆ!.... ప్రమాదం తప్పిందని అప్పుడు గ్రహించింది. ఆమె నెమ్మదిగా లేచి బట్టలు దులుపుకుంది, "థాంక్స్" అన్నది

"మెన్షన్ నాట్! అది పొగరుమోతుకోడె. భయంలేదు."

"భయంలేదు, అకస్మాత్తుగా వచ్చింది అందుకని. మీదా?"

"కాదు, మీ రెవరు? ఎప్పుడూ ఈ ఊర్లో చూచినట్టులేదు."

"మా జగదత్త కూతురు చంద్రం!" వాసు గర్వంగా చెప్పాడు. నిరాడంబరంగా శాంతంగా వుండే మాధవిఅంటే అతనికి విపరీతమైన అభిమానం. అక్కలోగాని, వదినలోగాని అలాంటి గుణాలు చూడలేదు అతను,

"అలాగా? ఈ మధ్య జగదాంబగారు పోయారని విన్నాను.

"ఊ!" అన్నది, ఆమె ముఖాన విచార రేఖలు అలముకున్నాయి, "ప్రపంచంలో అమ్మను కోల్పోవటం అంత దురదృష్టం మరోటి లేదేమో...."

"అలా అనకండి" విచారంగా నవ్వాడు," మీకంటె దురదృష్టవంతులున్నారీ ప్రపంచంలో, నా జీవితమే తీసుకోండి. అమ్మా నాన్నా ,లేరువారెవరు తెలియదు. దయామయుడి ఆదరణలో పెరిగాను.



"పాపం విధి అందరినీ ఆడిస్తుంది" ఇరువురూ నడుస్తూ వాసు వెంటరాగా చంద్రం పొలం వరకు వచ్చారు.

"ఇది నన్ను పెంచిన నాన్నగారు కౌలుకు తీసుకున్న పొలం" అన్నాడు.

"ఆ పూలన్నీ మీవేనా?" కళ్ళు పెద్దవిచేసి అంది, పావు యెకరంలో ఉన్న రకరకాల పూలను చూస్తూ.

"అవునండి, కోసివ్వమంటారా?"

"చెట్లమీదుంటేనే అందం. వద్దండి" అన్నది వారిస్తూ.

"అయితే అక్కడ కాసేపు కూర్చోండి" అన్నాడు చెట్ల సౌందర్యం తిలకిస్తూ పచ్చగడ్డిపై కూర్చుంది.

"మీరు సమయానికి రాకపోతే...." భయంగా చూసింది.

"రత్తయ్యగారి పొలం ఓసారి చూద్దామని అలా వెళ్ళాను. దానిదేం ఉంది? మీరు చదువుకుంటున్నారా?"

"ఊఁ! బి.ఏ, రెండో సంవత్సరం, మీరేం చదివారు?"

"పెద్దగా ఏం చదవలేదు, ఎస్.ఎల్.సి. పాసయ్యాను" అన్నాడు.

"మంచి అభిరుచిగలవారే. థర్డుఫారం పాసయి ప్యాంటు నలగక ఫ్యాను పని చేస్తారుగాని, స్వంతంగా వ్యవసాయం చేయరు" అన్నది వాసు తొందరచేస్తే లేచింది. చంద్రాన్ని, అతని నవ్వును చూస్తే ఎక్కడో చూసినట్టు అనిపించింది. ఎక్కడ చూచిందో జ్ఞాపకం రాలేదు. ఆలోచిస్తూ ఇల్లు చేరింది. శంకరం గొంతు వినిపిస్తోంది.

"గతిలేని వెధవ. దిక్కులేని పీనుగ నా కెదురా వాడు! అందరికీ సమానంగా యిస్తాడట. వారు తింటారో పారేస్తారో అవసరంలేదట. వారి వార్డులపై వున్న సరుకు యిస్తాడట. ఈ ఊరి వెధవలకి బుద్ధిలేదు. రేషన్ కొట్టు వాడిచేతికిచ్చారు. రేపు డబ్బు కావాలంటే వాడే యివ్వాలి. పాడు కాలం పాడు సమస్యలు."

మాధవి ప్రశ్నార్థకంగా వాసువంక చూసింది.

"ఇందాక మనతో మాట్లాడలే....చంద్రం అతన్ని" గుస గుసగా చెప్పాడు. ఆమె తలాడించింది.

"నాలుగు తన్నించరాదూ, చండాలుడివి! కూర్చుని డబ్బు మింగిపోయాడు. వెధవ శకునం. ఏమంటూ ఇంట్లో అడుగుపెట్టాడో అన్నీ ఎదురుగొట్టాయి" నిట్టూర్చింది పార్వతమ్మ. పల్లెటూర్లు ప్రశాంతతకు నెలవు అనుకుంది. ఇక్కడా పగలు, ద్వేషాలు ఉంటాయన్నమాట!

"రా మాధవీ! ఒంటరిగా ఏం తోస్తుంది? సువర్ణా! కొత్త అమ్మాయి ఉన్న నాల్గురోజులు తోడుగా వెళ్ళరాదూ?" చిరునవ్వు ముఖానికి పులుముకున్నాడు శంకరం.

"మరి ఆవిడ పొలాలవెంట వెడుతుందని నాకేం తెలుసు నాన్నా?"

"పరవాలేదులే, వాడున్నాడుగా" పొలంలో జరిగిన విషయం వాసు చెప్పబోయాడు. అతన్ని కళ్ళతో వారిస్తూ మాట మార్చివేసింది మాధవి.

"మీ నాన్న రాగానే నీకు సంబంధం చూసి నీకు, అన్నయ్యకు పెళ్ళిళ్ళు చేస్తే మంచిదమ్మా! ఇంట్లో ఆడదిక్కు అవుతుంది. మన సువర్ణ అయితే అన్నీ చూసుకుంటుంది" అన్నాడు. ఆమె విన్నట్టులేదు. లోపలికి వెళ్ళిపోయింది.

మరురోజు తిరిగి పొలాలు చూస్తూ చంద్రం పొలంలోకి వచ్చేసరికి, అతనికి దూరంగా పసివాడిని యెత్తుకుని రాజ్యలక్ష్మి కూర్చుంది.

"రాజ్యం! ఈవిడ మన శంకరంగారి చెల్లెలి కూతురు"

"ఆ దరిద్రుడి పేరు నా ముందు యెత్తకు" కసురుకుంది. మాధవి మనసు చివుక్కుమంది.

"ఛ! ఊర్కో. కొత్తావిడతో ఏం విస్తారం? కూర్చోండి"

"వీరు...." రాజ్యంవంక చూచి కూర్చుంది.

"రత్తయ్యగారి అమ్మాయి" ఆ మాట అని యెందుకో తప్పం చేసుకున్నాడు చంద్రం.



"అదే కాదండి! మీ మామ, అతని కుమారుని దయవల్ల పాపం! ఇతని మెడకు తగిలించబడ్డాను."

"నా కర్థం కాలేదండి!"

"రాజ్యం! ఆవిడతో విషయాలన్నీ దేనికి చెప్పటం?" తీరా వాళ్ళ మామయ్య యెంత చక్కనివాడో తెలుస్తుంది.

"చెప్పండి" కుతూహలంగా అడిగింది రాజ్యలక్ష్మిని. ఆవేశంగా మొదలుపెట్టి అశ్రువులతో తన కథ పూరించింది.

"నిజంగా నాగు బావ అలా చేశాడా? అంత అబద్ధం యెందుకు ఆడినట్టో ఆవిడ.... అదే.... బావభార్య మీకంటే అందంగా ఏంలేదు"

"ఆమె తెచ్చిన డబ్బు అందంగా లేదూ? నన్ను మోసంచేశాడు పోనీ, అందులో నా తప్పేం లేదనను. కళ్ళు మూసుకుని ప్రవర్తించాను. దానికి శిక్ష పడింది. అనవసరంగా అమాయకుడయిన చంద్రం నెత్తిన అపవాదు నెట్టారు."

"మరి ఆయన ప్రతిఘటించలేదా?"

"ఎలా? అంతా ప్లాను ప్రకారం చేశారు. విడాకులకు ప్రయత్నం చేద్దామంటే నాన్న అంగీకరించరు. ఆయన పరువుకు భంగమట! నేను చచ్చినా బావుండేది" అన్నది విసుగ్గా. పిల్లవాడు నడుస్తూ ముద్దొస్తున్నాడు.

"అవేం మాటలు? ట్రైనింగ్ ఏదో పూర్తి చేశాక ఆలోచిద్దురు గాని."

"నేను బ్రతికి ఉన్నంతకాలం చంద్రానికి పిల్ల నెవరూ ఇవ్వరు."

"భలేవారే! అందుకని చావాలని కోరుకుంటారా? మీవాడికోసమేనా బ్రతకాలి" అన్నది. ఆమెకు జీవితమంటే ఒక విధమైన నిరసన యేర్పడింది. స్త్రీలే కాక పురుషులు కూడా అన్యాయాలకు బలి అవుతున్నారన్నమాట! అలాగే ఆలోచిస్తూ ఉండిపోయింది.

"రండి! మా చంద్రం యింట్లో మీకు మాంచి కాఫీ యిప్పిస్తాను."

పిల్లాడిని చంకన వేసుకుని లేచింది రాజ్యలక్ష్మి. ఆలయం నుండి చంద్రం యింట్లోకివెళ్ళి శాంతమ్మతో మాట్లాడి ఆవిడపెట్టిన ఫలహారాలు, కాఫీ తీసుకుని వాసువెంట యింటిముఖం పట్టింది.

"వాళ్ళింటికి వెళ్ళావని తెలిస్తే నాన్న కోపడతారు వదినా!"

"అయితే చెప్పొద్దులే!" అంది నవ్వుతూ. వాసు నమ్మకంగా తలా డించాడు.

మరోరోజు బయలుదేరాలనుకుంది. లైబ్రరీనుండి సువర్ణ అడివి బాపిరాజు రాసిన నవల తెచ్చింది. ఏ దేవతలు కనికరించారో, శవాలు రాలేదు అనుకుంది. ఉది పూర్తి చేస్తూ కూర్చుంది. సంధ్య చీకట్లు అలము కున్నాయి. పుస్తకం మూసి మౌనంగా పైకప్పుకేసి చూస్తోంది. వాకిట్లో కలకలం, కాస్త దూరంనుండి ఏడ్పులు వినిపించాయి. త్వరగా బయటకు వచ్చింది.

"కలికాలం" పార్వతమ్మ దవడలు నొక్కుకుంది.

"ఏమయ్యింది అత్తయ్యా?"

"ఈ ఊర్లో దిక్కుదివాణంలేని త్రాషుడున్నాడు, వాడేమో పెళ్లాన్ని కొడవలితో పొడిచి చంపాడట."

"అయ్యోపాపం! అంత పగ దేనికో?" జాలిపడింది మాధవి. ఆమెకు మనసంతా పిండినట్టు అయింది. ఇంటివెనకకు వచ్చి, నిశ్చలంగా తులసికోటముందు వెలిగే దీపం వంక చూడసాగింది

"వదినా!" అదుర్దాగా పచ్చాడు వాసు.

"ఏం వాసూ?" వెనుకకు తిరిగింది మాధవి.

"వాళ్ళ చంద్రం.... అదే మనకు పొలములో కనిపించలే, అత నేమో — రాజ్యలక్ష్మిని చంపాడని పోలీసులు పట్టుకుపోయారు."

"ఆఁ! —" నోరు వెళ్ళబెట్టింది. సౌమ్యంగా మర్యాదగా వుండే చంద్రం భార్యను చంపాడా? లేక రాజ్యలక్ష్మే ఆత్మహత్య చేసుకుందా?



విన్న ఆమె అన్నమాటలు పదేపదే గుర్తుకువచ్చాయి. 'నేను చస్తేగాని పీడాపోదు. చంద్రం బాగుపడడు.'

"వాసూ! రాజ్యలక్ష్మి నిజంగా చచ్చిపోయిందా?"

"నిజం వదినా చంద్రం చంపి, మరేమో, కాదు కొడవలితో పొడిచి, తనే ఆస్పత్రికి యెత్తుకుపోయాడట సాయంత్రం. అక్కడే చచ్చి పోయింది. తనేచంపి, తనే ఏడ్చాడుట —" వాసు వింతగా నవ్వాడు. మాధవిని అతను చంపాడంటే నమ్మకం కలుగలేదు."

"అత్తయ్యా! ఆ చచ్చిపోయిన అమ్మాయినోసారి చూద్దామా?"

"ఏంచూస్తావు తల్లీ! నువులతో నా మతిపోతోంది." ఆమె అంటుండగానే ప్రక్కింటి అవ్వవచ్చి పిలిచింది. అందరూకలసి, రెండేళ్ళ క్రితం వెల్సిన మున్సిపాలిటి ఆస్పత్రివైపు వెళ్ళారు. ఆస్పత్రిముందు వీధి లైటు వెలుగులో జనం కిటకిటలాడుతూ కనిపించారు. దూరంగావున్న వేప చెట్టుక్రింద రెండుచేతులకు సంకెళ్ళు వేసుకుని తలవంచుకు నిల్చున్నాడు చంద్రం. అతని ఆకారం మసకగా కనిపిస్తోంది. అతనికి కొద్దిదూరంలో నేలపై శవంలా చతికిలబడ్డాడు హనుమంతయ్య: మరోదిక్కు నిలబడి ఏడుస్తోంది శాంతమ్మ.

రత్తయ్య పిచ్చివాడిలా అడుతూ తిరుగుతున్నాడు, "నీపూజారితనం మంటగలవ. ఊరికో చీడపురుగును తెచ్చావుకదరా హనుమంతయ్యా! నా తల్లిని — నా బంగారుతల్లిని పొట్టబెట్టుకున్నాడు. వాడిని చంపుతాను ఈరోజు అంటే పోలీసులు రక్షించారు. సమయమే దొరకదా, నీనోరుపడ, నా బిడ్డను పొడిచిన చేతులు పడిపోనూ" అతని నోరు తడారిపోయేవరకు తిడుతున్నాడు. రాజ్యలక్ష్మి కొడుకును ఒడిలో పడుకోబెట్టుకుని మరోమూల రత్తయ్యభార్య విలపిస్తోంది. పార్వతమ్మతోపాటు అమ్మలక్కలంతా ఆమెను ఓదారుస్తున్నారు. మాధవి శాంతమ్మ పక్కన నిలబడి చంద్రానికేసి చూసింది. రెప్పవేయక అలాగే చూడసాగింది. చీకటిగావున్నా నిప్పుల్లా మాధవికళ్ళు మెరిసినట్లు అనిపించాయి చంద్రానికి. కొంచెం జరిగాడు.

"రాజ్యాన్ని నేను చంపలేదండి. మీరయినా నమ్మండి" అన్నాడు. పోలీసులువచ్చి అతన్ని తీసుకుపోయారు. ఒక్కసారి ఆగి జాలిగా తండ్రి వంక, ప్రాధేయపూర్వకంగా మాధవివంక, గౌరవపూర్వకంగా శాంతమ్మ వంకచూసి ముందుకుసాగిపోయాడు. పార్వతమ్మ గుంపులోనుండిరావటం చూసి మాధవి కదలిపోయింది.

పదకొండు గంటలయినా నిద్రరాలేదు మాధవికి, ఏవో జ్ఞాపకాలు, ఆలోచనలు. ప్రక్కమంచంమీద సువర్ణ గుర్రుపెట్టి నిద్రపోతోంది. ఏం మనిషో ? నల్గురికి చూపించటానికి లైబ్రరీకివెళ్ళి పుస్తకాలు తెస్తుంది. అందులో సన్నగా పెద్దక్షరాలతో ఉన్నదయితే చదివి, అది మొదలుపేజీలు ఆఖరుపేజీలు మాత్రమే యిచ్చివేస్తుంది. ఒక్కపని పొందికగా రాదు. అహంకారం, ఆభిజాత్యం ఎక్కువ. ఆమె మధ్యాహ్నముతెచ్చి చిందర వందరగా పడేసిన పుస్తకాలు అన్నీ సర్దివేసింది. అందులో సగం చిరిగిన పుస్తకం కనిపించింది. తీసిచూస్తే కొవ్వలి రచించిన "కన్నెరికం" పేరు చూస్తేనే తెలిసిపోయింది. అయినా కుతూహలంగా పేజీలు తిప్పసాగింది. బయట తలుపెపరోతట్టారు. లేద్దామని పుస్తకం ప్రక్కన పెట్టింది. తలుపు తీసిన చప్పుడయింది. కుతూహలంగా లేచి హాలోకి తొంగిచూసింది. నాగు నిలువెల్లా వణకి పోతున్నాడు. పార్వతమ్మ విస్తుబోయి చూస్తోంది.

"అమ్మా — అమ్మా ?"

"ఏం నాయనా ? ఏం జరిగిందిరా ?" ఆదుర్దాగా అడిగింది.

"మనింటికి — మనింటికి పోలీసులు — వచ్చారా ?"

"మనింటికెందుకు వస్తారురా — చంపినవాడిని పట్టుకుపోయారు."

"చంపినవాడా? ఏం వాడెవడు? తడబడ్డాడు.

"అయ్యోరాతా ? నీకింకా తెలియదా? యెక్కడున్నావ్?"

సాయంత్రం అలా గౌన్నారం వెళ్ళాను. ఇప్పుడే అడ్డదారిని వచ్చాను. ఎవర్ని పట్టుకుపోయారు? రాజ్యలక్ష్మి చచ్చిపోయిందా?" అతని కంఠంలో భయం స్పష్టంగా కనిపిస్తోంది.



"రాజ్యలక్ష్మి చచ్చిపోయిందని తెలుసు — చంపింది తెలియదా ? ఆ చంద్రంగాడు చంపాడట. పట్టుకుపోయారు.

"పట్టుకుపోయారా ?" అతని ముఖాన ఆవరించిన భయరేఖలు తొలగిపోయాయి మాధవి హృదయం అనుమానంతో మూల్గింది. వెనక్కు తిరిగివచ్చి పడుకుంది.

మర్నాడు సాయంత్రం రాజ్యలక్ష్మి శవానికి దహన సంస్కారాలు జరిగాయి. కొడవలి గుండెలో. ఊపిరితిత్తులలో దిగిందని డాక్టరు చెప్పారట. మాధవికి అక్కడ ఉండాలనిపించలేదు.

"మామయ్యా, నేను వెళ్ళిపోతాను." అన్నది.

"అప్పుడేనా ? మరో నాల్గురోజులుండమ్మా!"

"ఉండాలని లేదు. రావాలనిపిస్తే మళ్ళీవస్తాను." వారించలేక పోయారు. పార్వతమ్మ ప్రేమగా ఆమె చెక్కిళ్ళు నిమిరింది.

"అమ్మలాంటి అత్తఉందని మరచిపోకు. తల్లీ! వయసు వచ్చింది. గాని మీ పెద్దమ్మకు మతిపోయింది. మాపిల్ల అక్కరలేదనుకో! కులమింటి కోతి మరెవత్తి దొరకలేదా? ఆ దిక్కూ దివాణంలేని పిల్లను కొడుక్కు కట్టబెడుతుందట. నువ్వుకాంతో ఎక్కువ స్నేహం చెయ్యకు. సువర్ణను అందరూ జగదాంబ అంటారు. అవేపోలికలు, అదేగాంభీర్యము. ఇల్లు చూసుకుంటుంది. నరేన్‌బాబు అమాయకుడు దీని తెలివితేటలు జత అవుతాయి —" ఇలా సుద్దులు చెబుతూనేఉంది. మామ క్రొత్త చందేరి చీర అరవై రూపాయలు పెట్టి తెచ్చాడు. తనేం పేరంటానికి వచ్చిందా ? మనసు వ్యతిరేకించినా పెద్దవారికి యెదురాడ కూడదని తీసుకుంది.

మాధవి వెళ్ళిపోగానే సువర్ణ తల్లిపైకి ఒంటికాలిమీద లేచింది.

"ఆ పిచ్చివాడిని నేనేం చేసుకోను."

"మంచాడు మన అందానికి వస్తాడులే. అది కుదిరితే అదృష్ట వంతులమే."

"మేనరికం కాకపోతే సంబంధాలే దొరకవా? పనిలేని కాలేజీ వాళ్ళు యిస్తున్నారేమో, వాడు డిగ్రీ తెచ్చుకుంటున్నాడు. తెలివితేటలు బొత్తిగాలేవు." అన్నాడు నాగు.

"తెలివితేటలుండి నువ్వు ఉద్ధరిస్తున్నావు. దినదిన గండమయింది బ్రతుకు." అన్నది. మునుపయితే అప్పుడే వేరుగా వెళ్ళిపోతాననేవాడు. ఈరోజు యెందుకో తలవంచేశాడు.

"అమ్మా! నేనిప్పుడే చెబుతున్నాను. నరేంద్రకిస్తే ఉరేసుకు చస్తాను."

"చావు. పీడా వదులుతుంది." కోపంగా వచ్చాడు శంకరం,

"ఏమిటండీ అంత విసురు?"

"నాదే విసురా?" కోపంగా చేతిలో నలిగిపోయిన కాగితం ఆమె పైకి విసిరాడు. ఆమె విప్పి వణకిన చేతులతో చదివింది.

డియర్ క్రిష్టఫర్?

రెండు రోజులనుండి లైబ్రరీకి రావటంలేదు ఎందుకు?

నామీద కోపమా లేక తీరికలేదా? మనముకలసుకుని విషయాలు మాట్లాడుకుందాము. నిన్ను చూడకపోతే నా ప్రాణాలుండవు....తరువాత అంతా విరహంతో నిండివుంది. ఆమె ముఖం సిగ్గుతో చిన్నదయింది? ఏ మూలనుండో మానవత్వం మేలుకున్నది. వెంటనే దాన్ని అహంకారం క్రింద అణచివేసింది.

"ఏమే... ఎన్నాళ్ళనుంచీ సాగుతుందీ భాగోతం? రోజూ లైబ్రరీ అంటూ పడిఏడ్చేది ఇందుకేనా?" కోపంగా అరచి కూతురి వీపుపై రెండు అంటించింది.

"నన్నేం కొట్టవద్దు అతన్ని ప్రేమించాను. పెళ్ళిచేసుకుంటాను."

"ఏమిటీ!" ఈసారి తండ్రి ముందుకు వచ్చాడు. "పికు పిగ్గెలా



లేకపోయిందే? అతను ఆస్పత్రిలో మేల్‌నర్స్. అతనికి పెళ్ళి అయింది, భార్య ఏదో ట్రైనింగ్ అవుతుందట.

"అయితే ఏం? ఆమెను విడిచే పెడతానన్నాడు." శంకరం కూతురి దవడలు యెడాపెడా వాయించాడు.

"సిగ్గులేదు ముఖానికి. ఊళ్లోముఖం ఎత్తుకుతిరగాలా, వద్దా? వాడికి వచ్చేజీతం పొడర్లే మింగుతాయి. రేపటినుండి ఇల్లుకదులు చెబుతాను. 'కూతురు చెడుఅయితే....' అన్నసామెత గుర్తుంచుకో. ఇంటావిడా కాస్త దాన్ని అదుపులో పెట్టు."

"తప్పు నాపైకి నెట్టకపోతే మీకెలాతోస్తుంది? ఏ యీడుకు ఆ ముచ్చట, పెళ్ళి చేద్దాం అంటేవిన్నారా? అల్లుడో, పిల్లడో అంటూకూర్చుంటిరి. ఇప్పుడయినా మించిపోయిందేంలేదు. పెళ్ళి నరేంద్రును ఒప్పించు. అదికాకపోతే మడోచోట. ఈ విషయము బయట పొక్కితే బ్రతుకుతామా?" ఒకమూల అంతా వింటూ నిల్చున్నాడునాగు. సువర్ణ వెక్కుతోంది.

అ! మొదట ఆ క్రిష్టఫర్‌గాడిని ఈఊరినుండి సాగనంపాలి.వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు. ఓపికున్నంత మేరకు కూతుర్నికొట్టి ఓపిక తగ్గగానే ఏడ్పు మొదలు పెట్టిందామె. ఒకరి కన్యాయం చేస్తేదానిఫలితము కనిపిస్తుందని ఏదో అజ్ఞాతశక్తి ఘోష వినిపించసాగింది. అలాగే కూర్చుండిపోయింది.

## 17

"నీవు చెప్పిందంతా బాగానే ఉంది మధూ! నేనేం చేయలేనమ్మా!"

"అదేం మాటన్నయ్యా! న్యాయం, ధర్మంఅంటే గౌరవంలేదా?"

"ఆ న్యాయంకోసమే! బాబాయిగారి వెంటపడ్డాను. ఆయనచేసే

అధర్మమైన పనులు ప్రతిఘటించే అందరిలో వింతవ్యక్తిగా పరిగణింప బడ్డాను" అన్నాడు బాధగా.

"మరేం ఫరవాలేదు. అందరికోసం పనిచేస్తావా? నీమనస్సాక్షి లేదూ"

"అది నిజమే. నీవు చెప్పేవిషయంలో మనకేం సంబంధం? మాధవీ!"

"నిజమే అన్నయ్యా! ఆ అమాయకుడిని చూస్తే జాలివేసింది." అన్నది. అటునుండి లేచి క్రిందికి వచ్చింది. "రాజ్యాన్ని నేను చంపలేదు, మీరయినా నమ్మండి." ప్రాధేయపూర్వకమైన చూపులు వెంటాడినాయి. పువ్వులను ప్రేమించి, వాటిని అంతజాగ్రత్తగా సాకేమనిషి హత్యచేస్తాడా? అతనితోటి పరిచయము బహుకొద్ది. అతని మాటల తీరు, అమాయకమైన నవ్వు ఆమెకు పదే పదేగుర్తుకు రాసాగేయి.

"ఏమిటి మాధవీ! అంత దీర్ఘాలోచన...? యెదురుగా ఇందుమతి నిలబడి అడిగింది." మాధవి తీక్ష్ణంగా ఇందుమతి నవ్వును పరికించిది

"ఏమిటమ్మా! అంత పరధ్యాస?"

"ఏంలేదు. నీనవ్వుచూస్తే మరోవ్యక్తి గుర్తుకు వచ్చాడులే. చిన్న లేదూ?" అన్నది.

"అమ్మగారి వెంట ఆలయానికి వెళ్ళాడు. ఒక సున్నితమైన మనసు."

"ఇందూ! నరేష్‌కు సువర్ణను యిస్తారట."

"వయసులో అట్టేతేడా లేదల్లే ఉంది."

"అయితే ఏం? ఈ అమాయకుడిని రక్షిస్తుందిట.'' ఇందు మరేం మాట్లాడలేదు. మాధవే చంద్రం గురించి చెప్పింది. అంతా వినిదీర్ఘంగా నిట్టూర్చింది ఇందు.

"ఈ ప్రపంచంలో కొందరు చేయని నేరానికి శిక్ష అనుభవిస్తారు. మా నాన్నకూడ ఇలాగే చేయని నేరం నెత్తినపడితే జైలునుండి తప్పించుకుని, దొంగలా బ్రతుకుతున్నాడు."



"ఉన్నారా? ఎక్కడున్నారు?"

"అదే తెలియదు." ఆమె కంటివెంట నీరు జారింది.

"ఊర్కో! నా సనిచూరు, అత్యంత ఆప్యాయంగా పెంచిన అమ్మ పోయింది. నాన్న జైల్లో. ఎంత దయనీయ పరిస్థితి. ఊర్లో మాట్లాడించిన వారంతా నాన్నవిషయం అడిగి సానుభూతి చూపేవారే. ఒక్క చంద్రం నాన్న విషయం యెత్తలేదు. అందరమూ దురదృష్టవంతులమే." అన్నది. ఇద్దరూ అలాగే కబురు చెప్పుకుంటూ చాలాసేపు కూర్చున్నారు.

మరుసటిరోజు సాయంత్రం రవీంద్ర బయటినుండి వచ్చాడు. మాధవికి ఎదురుగా కుర్చీలాక్కుని కూర్చున్నాడు.

"ఇంత పబ్లిక్‌గా దాంతో రహస్యాలేమైనా ఉన్నయ్యా!" సరేంద్ర అడిగాడు.

"నువ్వూ విను. ఒకకేసు విషయంలే. ఈరోజు చంద్రాన్ని కలుసుకున్నానమ్మా --"

"ఏం చెప్పారు?" ఆత్రంగా అడిగింది.

"ఎవరా చంద్రం, ఏమాకథ?"

"ఉండరా నరేష్. అంతా విను చెబుతాను. చంద్రం తన పూతోట చుట్టూ దడి కడుతుండగా చేతిలో కొడవలితో రాజ్యలక్ష్మి వెళ్తొందట.

"ఆ రోజు జీతగాడు రాలేదు. పాపం వయసు మీరింది. నాన్న అన్నిపనులూ యెలాచేస్తారు? గేదెకువచ్చిగడ్డి ఉంటేగాని పాలియ్యదు. అది పాలివ్వకపోతే మా అబ్బాయి పనియెండే...." అందిట.

"నేను కోసి పెట్టనా?" అని చంద్రం అడిగాడట.

"నీ కున్న పనులు చాలవా?" అంటూ వెళ్ళిపోయిందట. మరో గంట తరువాత "అమ్మో" అన్న అర్తనాదం వినిపించిందట. పాము కనిపించిందేమోనని చప్పుడు వచ్చిన దిక్కు పరుగెత్తాడట. అప్పటికే రాజ్యలక్ష్మి కొడవలి పొట్టలో దిగి నేలకొరిగిందట, దూరాన పరిగెత్తే ఆకారం

మసకగా కనిపించిందట. కాని యెవరయిందీ తెలియదట. రాజ్యలక్ష్మిని రక్షించాలనే ఆదుర్దాలో ఆమెను యెత్తుకున్నాడట."

"రాజ్యం....ఏమయింది?....రాజ్యం....?"

"దుర్మార్గు....వాడే....పొడిచాడు ...." అంతే తెలివి తప్పిందట, దారిపొడవునా రక్తం ప్రవహించడమే, దాన్ని అరికట్టలేకపోయాడు."ఆస్పత్రికి తెచ్చిన కొన్ని నిమిషాలకు ప్రాణం వదిలిందట.

అతను రావటం అందరూ చూచారట, మరో పదినిమిషాల్లో పోలీసులు వచ్చి, పట్టుకుపోయారట."

"రామచంద్ర ప్రభూ! పోలీసు ఉద్యోగం కాదుగాని చావులూ, హత్యలు, దోపిడీలు, అన్నయ్యా నాకు తెలియక అడుగుతాను, మనుషులు ఒకరిని ఒకరు ఏందుకు చంపుతారు?"

"బావుందిరా నరేష్ నీ ప్రశ్న? పగ, ద్వేషం?"

"అదే దేనికి ద్వేషం?"

"డబ్బుకోసం."

"పాడు డబ్బు నిత్యావసరాలకు సరిపడఉంటే చాలదా! అవసరం లేకపోయినా దాచటం కోసమేగా? అలాంటప్పుడు స్టేట్ బ్యాంక్ మనదే అనుకుంటేపోలా?" అన్నాడు.

"అంతా అనుకోవటానికి బావుంది. అంత నిబ్బరం. తృప్తి మహా మునులకే సాధ్యపడలేదు.

"అన్నయ్యా విషయం పక్కదారులు పట్టించారు. చంద్రంమాటలు కోర్టువారు నమ్మతారా?"

"అదిప్పుడెలా తెలుస్తుంది? నా స్నేహితుడొకతను ప్లీడరు. అతన్ని అడిగితే, వాదం నిపుణత కల్గిఉంటే చంద్రాన్ని రక్షించవచ్చు నన్నాడు."

"అతనితో ఎందుకని మాట్లాడవు." ఆదుర్దాగా అంది.



"బావుంది మధూ!" నవ్వాడు రవీంద్ర మన మెలా కలుగజేసుకుంటాం?" అది నిజమేననిపించింది. మౌనంగా కూర్చుంది. నరేంద్రకు గంభీరమైన వాతావరణ మంటే అసలు గిట్టదు. లేచి వెళ్ళిపోయాడు.

"మధూ! నువ్వు గమనించావో లేదో?"

"ఏమిటి?" ఆదుర్దాగా అడిగింది.

"ఇందుమతికి చంద్రానికి పోలికలు ఒకటిగా లేవూ?"

"అవును" అన్నది. అతను ఆలోచనగా మేడపైకి వెళ్ళాడు.

"పాడు చర్చతో బుర్రేం పాడుచేసుకుంటారు. సినిమాకి వెళ్ళరండి." దుర్గాంబ సలహా ఇచ్చింది. రవీంద్ర పని ఉందని ఉండిపోయాడు. నరేంద్ర స్నేహితులతో వెళ్ళిపోయాడు. అమ్మాయిలు ఇద్దరూ సినిమాకి బయలుదేరారు.

"నేను వెళ్ళిపోతాను ఇందూ! రేపో ఎల్లుండో" అన్నది.

"బి. ఏ. ప్రయివేటుగా కట్టరాదూ?"

"నిజమే. అన్నయ్య సంగతి, ఒక్కడూ మరీదిగులుపడిపోతాడు. ఇక్కడ పెద్దమ్మకోసం సంతోషంగా తిరుగుతున్నాను. ప్రతిక్షణం అమ్మ జ్ఞాపకం వస్తుంది. అక్కడ నల్గురిలో పడి మరిచిపోతాను."

"నీ ఇష్టం. అన్నట్టు నిజంగా ఆ చంద్రం నాలా ఉన్నాడా?"

"మిగతా పోలికలు ఏమోగాని నవ్వితే మాత్రం అచ్చునీలాగే ఉంటాడు," అన్నది. ఇందుమతి విచార వదనంతో సినిమాహాలు చేరింది. సినిమా పూర్తి అయినా నటీనటులెవరో ఇద్దరికీ గుర్తులేదు.

రెండు రోజుల తర్వాత మాధవి, నరేంద్ర వెళ్ళిపోయారు, రవీంద్ర మునుపటిలా ఉత్సాహంగా లేడు. ఎప్పుడూ ఆలోచిస్తూ, ఎటో చూస్తుంటాడు. సాయంత్రం దీపాలువేస్తూ మేడపైకి వెళ్ళింది. ఇందుమతి.

"ఏమిటి? మీరు పూర్తిగా మారిపోతున్నారు." అన్నది నెమ్మదిగా,

"నేనా. లేదే!"

"ఎందుకు తప్పిస్తాను? మునుపటి ఉత్సాహం కళాకాంతులు అసలు లేనేలేవు మీలో" అన్నది.

"ప్రాణంగా పెంచిన పిన్నిపోయి నెల దాటిందో లేదో అప్పుడే ఎలా మరిచిపోతాను. సాధారణమైన మరణంకాదు, ఆత్మహత్య. పరోక్షంగా కారణం నేనే" అన్నాడు బాధగా జుట్టు పీక్కుంటూ.

"అలా ఎందు కనుకుంటారు? గతం మరిచిపోతే మంచిది."

"ప్రయత్నిస్తున్నాను ఇందూ! సాధ్యంకావటంలేదు" అన్నాడు. ఆమె అతని స్థితికి జాలిపడింది. అతని జుట్టు నిమురుతూ ఊరడించింది.

అతనికి శాంతి, ఊరట లభించాయి. ఆరాధనా పూర్వకంగా ఆమె కళ్ళల్లో చూశాడు. ఆమె చిరునవ్వుతో అతని కళ్ళపై చేతులు ఉంచింది.

## 18

మాధవి త్వరగా నడిచి వస్తోంది. తనుండే గది ఉస్మానియా ఆస్పత్రి వెనుకఉంది. చదువుతున్నది నిజాం కాలేజీలో. తనుదబల్ డెక్కర్ అందుకోవాలి, గుండెల నిండాగాలి పీల్చుకోవాలి. ఆనాటితో పరీక్షలు పూర్తి అయ్యాయి. బి. ఏ. రెండో సంవత్సరంలో లాంగ్వేజెస్, ఒక పేపరు గ్రూపులో యివ్వాలని రూల్ కూడాను. వారం రోజులుండి తండ్రిని చూసి ఊరు వెళ్ళాలి. అయితే క్రితంసారి తండ్రిని చూడ్డానికి వెళ్ళితే ఏం చెప్పాడు.

"మధూ! ఆ రవీంద్ర మాటలు నమ్మొద్దు. ఒట్టి విశ్వాసహీనుడు. అనవసరంగా తన పరపతిని ఉపయోగించి, నన్నుజైలు చేశాడు. అది భరించలేక మీ అమ్మ ఆత్మహత్య చేసుకుంది. మీరు అక్కడే ఉంటామన్నారట శంకరం రాశాడు"

"మధూ, మిమ్మల్ని ఈ విశాల ప్రపంచంలో ఒంటరిగా వదిలి



పోతున్నాను తల్లీ! ధైర్యంగా ఉండి. రవిని మీపెద్దన్నగా భావించి అతని అడుగుజాడల్లో నడుచుకోండి" తల్లిమరణిస్తూ రాసిన లేఖ. ఎవరిమాట వినాలి? ఎలా నడుచుకోవాలి? తండ్రిని గౌరవించారుగా. ఆయనతో పెద్ద సంబంధంలేదు. తల్లే గురువూ, తండ్రీ స్నేహితురాలిగా మసిలింది. ఏం చేయాలి? అన్నింటికీ దూరంగా తను, నరేంద్ర వెళ్ళిపోతే? తనకున్న తెగువ ధైర్యం నరేంద్రలో లేవు. బస్సు రావటంతో ఆలోచనలు కట్టిపెట్టి ఎక్కింది, ఎదుటి సీటుపై కూర్చున్న వృద్ధుడిని, నడివయసు స్త్రీని ఎక్కడో చూసినట్లు అనిపించింది, ఎక్కడా?

"శాంతమ్మా! మనం దిగే స్టాప్ వచ్చిందా?"

"ఇంకాలేదు నాన్నా! ఆబిడ్సులోనే ఉన్నాం." గుర్తుకువచ్చింది. చంద్రం పెంపుడు తండ్రీ, అక్కాను.

"ఏమండీ!" అది తప్పని మరిచిపోయి వారిదగ్గరకు పోయింది.

"నువ్వా మాధవీ!" శాంతమ్మ ఆశ్చర్యంగా చూసింది.

"రెండు నెలలకే యెంత చిక్కిపోయారండి. చంద్రం యెలా వున్నాడు?" ఆత్రంగా అడిగింది.

"ఎలాగని చెప్పాలి? బీదవారికి రాపలసిన కష్టాలు కావమ్మా!" శాంతమ్మ కంటతడి పెట్టుకుంది. వృద్ధుడు బయటికిచూస్తూ కూర్చున్నాడు.

"అడ్డు జరగండి" ఎవరో దిగేవారు కసురుకున్నారు. మాధవి దారి వదిలింది. శాంతమ్మ చివరకు జరిగి స్థలం యిచ్చింది.

"యెక్కడికి వెడుతున్నారు?"

"రేపు కేసు సెషన్స్‌కి వస్తుందమ్మా, లాయరేమో, హైకోర్టు వెనకాల ఉంటాడట. వెళ్తున్నాం."

"మీరెక్కడున్నారండి?"

"సికింద్రాబాద్‌లో నాన్నగారికి తెలిసినవారుంటే వారింట్లో ఉంటున్నాము" అన్నది.

"మీ కెందుకు తల్లీ! ఈ విషయాలన్నీ! ఏదో మా దురదృష్టం" నిష్ఠూరంగా అన్నాడు హనుమంతయ్య.

"అలా అనకండి. శాంతమ్మగారూ! మీరు అన్యథా భావించకపోతే మా గదికిరండి. పేరు గదిగాని పదిమంది ఉండొచ్చు."

"వద్దులే అమ్మా!"

"ఎందుకు వద్దంటున్నారు? శంకరంగారికి మేనకోడల్ని. కావటం నా తప్పా?" నవ్వింది. బస్సు కోటీ దాటింది.

"తప్పనికాదమ్మా! ఆయన చంద్రాన్ని పనికి పిలిచినప్పుడే నేను అంగీకరించలేదంటే నమ్ము. పెద్దవారితో చెలగాటాలు వద్దురా బాబూ! అన్నాను. వింటేనా? ఇప్పుడుచూడు వాడు వెళ్ళి జైల్లో కూర్చున్నాడు. నా బిడ్డను చంపినవాడికి పొలం యిస్తానా? అని రత్తయ్య యిచ్చిన పొలమంతా శంకరంగారి ప్రోత్సాహంతో ఆలయంలో మరొక పూజారిని ఏర్పాటుచేశారు. పుట్టి బుద్ధి ఎరిగినదగ్గరనుండి ఆ వేణుగోపాలుని పాదసేవ చూస్తూ గడిపాను. నేటికీ దుస్థితి!" వృద్ధుని కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"మీ భక్తి, మంచితనం ఊళ్ళోవారికి తెలియదా! ఊర్కోండి, భగవంతుడు కళ్ళుమూసుకున్నాడుగాని మరొకటి కాదు."

"అన్నీ పోతే పోయాయి. వాడు బయటికివస్తే, దూరం యెటన్నా వెళ్ళి బ్రతుకుతాం. ఆ ఊళ్ళో ఉండలేం తల్లీ!"

"మీ పిచ్చి. నాన్నగారూ! ఈ స్వార్థం నాయకుల వినాయకత్వం లేనిదే ఊర్లోనట! చంద్రాన్ని విడిపించాలనే ప్రయత్నంలో ఇల్లుకూడా అమ్మేశాం మాధవీ! ఆలయప్రాంగణంలో గుడిసె వేసుకుని ఉందామనుకుంటే ఆ ఆధారంకూడా పోయింది. చంద్రం యెంత కష్టపడి మొక్కలు పెంచాడు. రత్తయ్య పిచ్చిపట్టినట్టు అన్నీ పీకివేస్తుంటే చూసి ఊరుకున్నాం. ఏంచేయాలో చెప్పు?"

మాధవి నిట్టూర్చి ఊరుకుంది.



బస్సు దిగాక వారిని బలవంతంచేసి తనింటికి తీసుకెళ్ళింది. అక్కడున్నంతసేపు ధైర్యం చెప్పింది.

"మా అన్నయ్య చెప్పాడండీ. మంచి లాయరుంటే కేసు తప్పక కొట్టివేయబడుతుందని."

"మేమూ అదే ఆశతో ఉన్నాం. రాజ్యలక్ష్మిని పొడిచిన ఆయుధం, అదే కొడవలి దూరాన గడ్డిలో దొరికిందట. దానిపైనున్న వేలిముద్రలు చంద్రానివి కావుట. రాజ్యలక్ష్మికి, హంతకుడికీ పోరాటం జరిగిందని, అతనిజుట్టు కొంత ఆమెచేతిలో ఉందిట. చంద్రం ఆస్పత్రికి వచ్చాక అతనిక్రాపు చెక్కుచెదరక ఉందట. రెండోది ఆ జుట్టు చంద్రంజుట్టుతో కలవదట" చెప్పుకుని శాంతమ్మ ఊరట చెందినది,

కాఫీ ఫలహారాలు తరువాత అందరూ ప్లీడరుగారిదగ్గరకు వెళ్ళారు. ఆయన తన శాయశక్తులా చంద్రాన్ని రక్షించేందుకు ప్రయత్నం చేస్తానని మాటయిచ్చాడు.

మర్నాడు కోర్టు కిటకిట లాడుతూంది. కాలేజీ మానేసి శాంతమ్మ జతకు కూర్చుంది మాధవి. పెరిగిన గడ్డంతో, మాసిన దుస్తులతో తలవంచుకుని పోలీసులవెంట అడుగుపెట్టాడు చంద్రం. బాగా చిక్కిపోయాడు. ఒకేఒకసారి తలయెత్తి శాంతమ్మవంక చూసి ప్రక్కనే ఉన్న మాధవిని చూడగానే అతనికళ్ళు మెరిశాయి. వెంటనే వాలిపోయాయి. అది చూసి బాధగా నిట్టూర్చింది. చంద్రం బోనులో నిల్చున్నాడు. ప్రమాణాలు పూర్తిఅయ్యాక గవర్నమెంటు లాయర్ లేచాడు.

"మీ పేరు?"

"చంద్రం."

"మీ నాన్న పేరు?"

ఈసారి చంద్రం తలెత్తి దీనంగా ఒకమూల కూర్చున్న హనుమంతయ్యవంక చూశాడు, ప్లీడరు రెట్టించాడు.

"హనుమంతయ్యగారు."

"వృత్తి ?"

"వ్యవసాయం!"

"హతురాలయిన రాజ్యలక్ష్మిని మీరు యెరుగుదురా ?"

"యెరుగుదును."

"యెన్నాళ్ళనుండి ?"

"తెలివి తెలిసినప్పటినుండి యెరుగుదును."

"అప్పటినుండే ప్రేమించావా ?"

"అబ్జెక్షన్ ప్లీజ్!" చంద్రం లాయరు లేచాడు.

"ఆక్సెప్టెడ్!"

"అసలు విషయాలన్నీ వదిలి, ప్రేమవిషయాలు కదుపుతున్నారు. యువరానర్ ?"

"దానికి హత్యకు సంబంధం ఉంది యువరానర్!"

"అప్పటినుండే ప్రేమాభిమానాలుండేవా ?"

"ఉండేవి. అన్న చెల్లెలిని ప్రేమించినట్లే నేను రాజ్యాన్ని ప్రేమించాను. ఆమె యెప్పుడూ నా చెల్లెలిని గుర్తుకు తెచ్చేది."

"నీ చెల్లెలు చనిపోయిందా ?"

"తెలియదు."

"వివరంగా చెప్పాలి ?"

"నేను ఆరేళ్ళున్నప్పుడు మా నాన్నతో పూరీలో జగన్నాథుడిని చూడడానికి వెళ్ళాను. నాకు నాల్గేళ్ళ చెల్లెలుండేది. నాన్న చెల్లిని యెత్తుకున్నాడు. నాచేయి పట్టుకున్నాడు. రద్దీలో నేను వేరయ్యాను. మా నాన్న కోసం ఏడుస్తుంటే హనుమంతయ్యగారు తీసుకుని, యెక్కడెక్కడో వెతికారు. తరువాత ఆయనతో వచ్చేశాను."

"తండ్రి పేరడిగితే హనుమంతయ్య పేరు చెప్పారేం ?"



"మా నాన్న పేరేమిటో మరిచిపోయాను."

"మరి చెల్లెలిలా ప్రేమించిన రాజ్యలక్ష్మిని యెందుకు వివాహం చేసుకున్నారు ?" తీవిగా దొరికావు అన్నట్లు చూచాడు ప్లీడరు.

"పరిస్థితుల ప్రాబల్యంవల్ల."

"ఆ పరిస్థితులేమిటో కోర్టువారికి తెలియపరచాలి."

"మీరు నన్ను దోషిగా నమ్మితే శిక్షించండి. అవన్నీ చెప్పలేను."

"యువరానర్ ? ముద్దాయి పరోక్షంగా తప్పును అంగీకరిస్తున్నాడు."

"అబ్జెక్షన్ యువరానర్! అతను పరిస్థితులు వివరించటానికి వెనుకాడుతున్నాడు. సమంజసంగా ప్రశ్నిస్తే చెప్పేవాడే" చంద్రం తరఫు ప్లీడరు లేచాడు.

"యుకెన్ క్వెశ్చన్ ?"

"చూడు చంద్రం! ఒకసారి కోరుకు వచ్చాక పరువుమర్యాదలంటూ మౌనం వహించరాదు. నిజం చెప్పండి" చంద్రం ప్లీడరుగారిపైనుండి దృష్టి హనుమంతయ్యపైకి మళ్ళించాడు. తనవంకచూచే ఆ వృద్ధుడిని చూడగానే చంద్రానికి ఎక్కడలేని జాలికల్గింది.

"రాజ్యలక్ష్మి యెవరినో ప్రేమించింది. అతనివల్ల మోసపోయి గర్భవతి అయి అతను నిరాకరించగా నా దగ్గరకువచ్చి తనగోడు చెప్పుకుంది, అప్పుడు యెవరో మా ఫొటోతీశారు.

"యెవరో తెలియదా ?"

"తెలియదు" తెలిసినా అబద్ధం యెందుకాడుతున్నాడో మాధవికి అర్థంకాలేదు.

"ఆ ఫొటో యెలా బయటికి వచ్చింది ?"

"రాజ్యలక్ష్మి తండ్రితెచ్చి మా నాన్నకు చూపాడు. మా నాన్న

అపార్థం చేసుకుని ఒక అమ్మాయి జీవితం నాశనం కారాదని బలవంతంగా వివాహం చేయించాడు."

"అబ్జెక్షన్ యువరానర్ ! ఇదంతా కట్టుకథ. తండ్రి వివాహం చేస్తుంటే కళ్ళుమూసుకుని చేసుకోవటానికి చంద్రం పసివాడుకాదని కోర్టు వారు గమనించ ప్రార్థన" ప్రాసిక్యూటర్ అన్నాడు ఆవేశంగా.

"అందుకే నేను ఏం చెప్పనన్నాను ? అదంతా కథలా జరిగింది. మా నాన్నమాట మీరలేక వివాహం చేసుకున్నాను. మేము హద్దుమాత్రం మీరలేదు" అన్నాడు.

"తరువాత ?" చంద్రం తనకథ క్లుప్తంగా ముగించాడు.

"మీరు విడిపోవాలని అనుకున్నాక కలిసి వుండలేదా?"

"లేదు. ఆమె ఏదో కుట్లుక్లాసులకు అటెండ్ అవుతూ దగ్గరగాఉన్న పట్నంలోనే ఉండేది."

"ఆమె హత్యగావింపబడిన రోజు ఏమయిందో వివరంగా చెప్ప గలరా ?"

"గడ్డికోస్తాను గేదెకంటూ వెళ్ళింది. చాలాసేపటికీ ఆమెకేకలు విని పించాయి. పామును చూచిందో ఏమోనని తొందరగా వెళ్ళాను, రక్తం మడుగులో గిలగిల కొట్టుకుంటోంది. ఏమయింది ? ఎవరు ఆమెకు హాని చేసింది ఆలోచించలేదు. ఆమెను రక్షించాలన్న ఉద్దేశంతో ఎత్తి ఆస్పత్రి వైపు తీసుకువెళ్ళాను. 'ఆ దుర్మార్గుడు' అంటూ చెప్పబోయి స్పృహ కోల్పోయింది. ఆస్పత్రిలో మరణించింది."

"మైలార్డ్ ! ఇక్కడో విషయం గమనించాలి. హత్యచేసిన తదు పరి భయంచే తప్పించుకునే మార్గం వెతికాడు. తనే శవాన్ని.... ఐమీన్ హత్యచేసిన అమ్మాయిని ఆస్పత్రికి తీసుకువెళ్ళాడు.

"అబ్జెక్షన్! మై లార్డ్ ఇంకా యెన్నో విషయాలు జూరీ సభ్యుల దృష్టికి రాకమునుపే, నా మిత్రుడు అభిప్రాయం వెల్లడించటం భావ్యం కాదు, హతురాలిని హత్యచేసిన ఆయుధం, అంటే కొడవలిపై నేరస్థుడుగా



యిక్కడ నిల్చున్న చంద్రం వేలిముద్రలు లేవు. అతను తుడిచాడనుకోవ టానికి వీలులేదు. మరొకరి ముద్రలున్నాయి." చంద్రం తరపున ప్లీడరు వాదన.

అప్పటికే గంట నాల్గు కావటంమూలాన కేసు వాయిదాపడింది.

చంద్రం తలవంచుకుని పోతుంటే హనుమంతయ్య అడ్డువెళ్ళాడు. "చంద్రం నాపై కోపమట్రా ? మాట్లాడవు ?"

"ఏం మాట్లాడను నాన్నగారూ ! మీకీ వయసులో ఈ కష్టం. తలచుకుంటే —" చంద్రంగొంతు జీరబోయింది.

"కష్టమో" నిష్ఠూరమో నువ్వు యింటికివస్తే అన్నీ మరిచిపోతాం. గొంత అడ్డువచ్చింది.

"ఏమిటో అక్కయ్యా ! ఇల్లు అమ్మారని"

"పోనీలే బాబూ ! నువ్వు తిరిగివస్తే అలాంటి యిళ్ళు ఎన్ని అయినా కొంటావు" హనుమంతయ్య కొడుకు బుగ్గలు పుణికాడు.

"ఏమండీ! మీరు కోర్టుకువచ్చారా?" బలవంతాన నవ్వుతూ మాధ విని అడిగాడు.

"ఊఁ!" ఆమెకూడా నవ్వడానికి ప్రయత్నించింది.

"మమ్మల్ని తనదగ్గరే ఉంచుకుని బంధువులకుమల్లే చూసుకుం టోంది? చంద్రం ! ఏ జన్మ ఋణానుబంధమో?" శాంతమ్మ కళ్ళు ఒత్తు కుంది.

"ఇంకా మీలాంటి ధర్మగుణ సంపన్నులుండబట్టి, ధర్మం కుంటిగా నైనా నడుస్తోంది మాధవిగారూ !"

"అంతంత పెద్దమాటలు వద్దులెండి. మీరు ధైర్యంగా ఉండండి. కేసు తప్పక గెలుస్తారు."

"చచ్చిపోతానన్న భయంలేదండి. ఈ వయసులో నాన్నగారికి ఈ ఇబ్బందులేమిటని" నిట్టూర్చాడు. పోలీసులు తొందరచేయడంతో చంద్రం

వెళ్ళిపోయాడు. ముగ్గురూ ఇంటికిచేరి ఆనాటి కేసువిషయాలు చర్చించు కున్నారు. కాసేపు విశ్రమించి ఏడుగంటల ప్రాంతంలో ప్లీడరుగారిల్లు చేరుకున్నారు. నమస్కరించి అందరూ కూర్చున్నారు.

"మీరేం దిగులుపడకండి. తప్పక చంద్రం విడుదల అవుతాడు.

"మీ దయ" ఇంకేమనాలో తెలియలేదా వృద్ధునికి.

"ప్లీడరుగారూ! డబ్బుకి యిబ్బందిగా ఉన్నా పాపం కొడుకుని రక్షించుకోవాలని పెద్దవారువున్న ఆధారం యిల్లుకూడా అమ్మారు. ఇంకా డబ్బు కావల్సివస్తే కొంచెం ఆలస్యం అవుతే మరేం అనుకోకండి." మాధవి చెప్పింది. ప్లీడరుగారు కొంచెం ఆలోచించారు.

"డబ్బు విషయం మీరేం ఆలోచించకండి. చంద్రానికి మీరేకాక, ఇంకెవరో ఆప్తులున్నారు. వారు కావల్సిన ఏర్పాటుచేశారు.

"అతనెవరో మేం తెలుకోవచ్చా ?"

"నాకు చెప్పటానికి అభ్యంతరంలేదు. అతను ఈ విషయం గుప్తంగా ఉంచమన్నారు."

రవీంద్ర కాదుకదా! మాధవి ఆలోచనలో పడింది. అతనివద్ద సెలవుతీసుకుని అందరూ గదిచేరి అలసి వుండటం మూలాన హాయిగా నిదురపోయారు.

## 19

అటు రవీంద్ర వివాహం, అదేరోజు చంద్రం విడుదలయి వస్తాడు. అతనిపై కేసు కొట్టివేయబడింది. మాధవి మనస్సంతా హైద్రాబాద్‌లోనే ఉంది. అతడ్ని తీసుకుని వివాహానికి తప్పక రమ్మని శాంతమ్మతో, హనుమంతయ్యతో మరీమరీ చెప్పి వచ్చింది. శంకరం కుటుంబం రాలేదు. రంగనాధం జైలునుండి వచ్చినా, మనస్సు బాగుండ



లేదని తీర్థయాత్రలకు వెళ్ళాడు. దుర్గాంబ అన్నగారే కన్యాదానం చేస్తున్నారు. కొద్దిపాటి బంధువులతో, మిత్రులతో ఆలయప్రాంగణం చేరారు. రవీంద్రకు రిజిష్ట్రారాఫీసులో పెళ్ళిచేసుకోవాలని ఉన్నా, తల్లిమాట కాదన లేక అంగీకరించాడు. మాధవి ఇందుమతికి నగలు అలంకరించుతూంది.

"ఎందుకమ్మా అంత గంభీరత ? ఇష్టపడిన వరుడేగా!" హాస్య మాడింది.

"ఏంలేదు. ఈ సమయంలో నా అన్నవారుంటే!" కళ్ళల్లో నీరు నింపుకుంది.

"ఉంటే సంతోషమే. లేరు ఏంచేద్దాం ? అన్నయ్యచూస్తే బావుం డదు. కళ్ళుతుడుచుకో" చనువుగా తన పమిటతో కళ్ళు ఒత్తుతోంది.

మంగళసూత్రం పట్టుకుని రవీంద్ర దరిచేరినప్పుడు ఇందుమతిలోని సంచలనం ఇంతాఅంతా కాదు. ఎలాగో నిగ్రహించుకుంది. సూత్రాలుముడి వేసి అతను కూర్చోగానే, నలువైపులనుండి అక్షింతలు పడ్డాయి. పూలు సవరించుకొని కాస్త తలయెత్తింది, ఎదుటి స్థంభానికి ఆనుకుని తనవంకే చిరునవ్వులో చూస్తున్న యువకుడు కనిపించాడు. అతన్ని చూస్తుంటే హృదయస్పందన ఆగిపోతుందేమో ననిపించింది. తను ఏడిస్తే బుజ్జగించి ఆడించి అమృతం కురిపించే ఆ కరుణాపూరిత నేత్రాలను మరిచిపోదు. రవీంద్ర చెయ్యిగిల్లడంతో తలవంచేసుకుంది.

క్రొత్తదంపతులు పెద్దలకు నమస్కరించి ఆశీర్వాదంపొంది! స్నేహితుల అభినందనలు అందుకుంటున్నారు. చూడగానే ఏదేదో తలపుకు వస్తున్నాయి. ఆకుపచ్చ అంచుకు తెల్ల జరీచీర కడియం చీర, మువ్వల వడ్డాణం! చేతులనిండుగా గాజులు, ముక్కెర అన్నీ చూస్తుంటే లక్ష్మి దేవిలా ఉందామె. అతని కళ్ళముందు ఆమె చిన్నదవుతూ చిన్నదవుతూ పాపగా మారిపోయింది.

"అయితే అన్నయ్యా! ఈ జాంకాయ కొరికి పెట్టరా ?"

"చంద్రం! మతిపోయిందా ? వాళ్ళు నమస్కరించారు." శాంతమ్మ కుదుం తట్టటంతో ఇటు తిరిగాడు. ఎదురుగా వధూవరు లున్నారు.

"నమస్కారం" తడబాటుగా నమస్కరించాడు.

"మీ రీ రోజు రావడం చాలా సంతోషం. తొందరగా వెళ్ళిపోదామని చూడకండి. ముందు కార్యక్రమ మేమిటో నిర్ణయించుకుందాం."

"మీ అభిమానానికి కృతజ్ఞుడను," వారు మరో బంధువులను చూడటానికి వెళ్ళారు.

సాయంత్రం పోస్టులో రవీంద్రకు ఖరీదయిన రోలెక్స్‌వాచీ, ఇందుమతికి రవ్వల దిద్దుల ఇన్‌స్యూర్ పార్శిల్‌లో వచ్చాయి. అవి హైద్రాబాద్‌నుంచి పోస్టుచేయబడ్డాయి. శ్రేయోభిలాషి కేరాఫ్ పోస్టుమాస్టర్ అని ఉంది. పేరు దాచిపెట్టిపంపే శ్రేయోభిలాషి యెవరో ఇరువురికీ అర్థం కాలేదు.

"రంగయ్యో, శంకరం మామోకాదు కదా!"

"ఎంత పిచ్చిఅమ్మా? రెండుమూడువేలు ఖరీదుచేసే వస్తువులు వారు పంపుతారా?"

"ఇదేదో డిటెక్టివ్ నవలలోలాగుందే! అన్నయ్యా! చంద్రానికటయెవరో అజ్ఞాతవ్యక్తి వ్యాపారంచేసినా, చదువుకున్నా డబ్బు యెంత కావాల్సినా సాయం చేస్తానన్నారట."

"చిత్రంగా ఉందే. చంద్రాన్ని పిలువు. వివరాలు కనుక్కుందాం."

"పోనిద్దూ. రేపో, ఎల్లుండో మరోరోజు కనుక్కుందువుగాని పెళ్ళిపీటలమీదకూడా ఈ గోలేనా?" విసుక్కున్నాడు నరేంద్ర.

"అవునమ్మాయి! పోలీసు ఉద్యోగివా? శత్రువులతోపాటు కొల్లలుగా మిత్రులు ఉంటారు. సాయం పొందిన వారెవరో నువ్వు డబ్బు తీసుకోనని తెలిసి, ఇలా పంపివుంటారు" మేనమామ నచ్చచెప్పాడు. రాత్రి మిత్రులందరికీ విందు పెట్టాడు.

పరిసరాలన్నీ పాతవే. ఆరోజు అంతా నూతనంగా కనిపిస్తున్నాయి ఇందుమతికి. ఆ గదికి యెన్నోసార్లు తనువెళ్ళింది. గంటలు గంటలు



రవీంద్రతో కబుర్లు చెప్పింది. ఈరోజు ఎందుకో లజ్జగాను, సంతోషంగాను అనుభూతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

"అవతల అయ్యగారు కాచుకుని ఉన్నారు. మీరేమో అంత నెమ్మదిగా నడిస్తే యెలా?" గదిలో అన్నీ అమిరాయోలేదో చూడాలని వెళ్ళిన గౌరి పరిహాసమాడింది. చిన్నగా నవ్వింది. ఎదుటి గోడకు జగదాంబ ఫొటో పూలమాలతో అలంకృతమై ఉన్నది. అప్రయత్నంగా చేతులు జోడించింది. గది గుమ్మంలోనే ఆగిపోయింది, అందమైన వారు ఏ దుస్తులలోనైనా బాగానే ఉంటారు కాబోలు! రవీంద్రను ధోవతిలో ఎన్నడూ చూడలేదు. మల్లు ధోవతి లాల్చీతో అతను బలంగా అందంగా కనిపించాడు. బల్లముందు కూర్చుని ఏదో రాస్తున్నాడు. "ఈరోజు ఏదో పని —" నవ్వుకుని నెమ్మదిగా వెళ్ళి అతని వెనకాల నిల్చుంది.

"ఇందూ....!" మృదువుగా ఆమె గాజుల చేతులు విముకుతూ ఇటు తిరిగాడు.

ఆమె అతని చేతులనుండి తనచేతులు విడిపించుకుని వంగి పాదాభివందనము చేసింది.

"ఛ! ఇదేమిటి పురాణాల్లోపతివ్రతలా!"

"పురాణయుగమైనా" కలియుగమైనా మానవుడు దేవతాస్వరూపుడయి నప్పుడు వందనీయుడే.

"సరి! ఈ మాటలు నరేంద్రకు చెబితే సంతోషిస్తాడు. మంచివారికందరూ మంచిగానే కనిపిస్తారు. నాకంత పెద్ద బిరుదులు వద్దులే" ఆమెను లేవదీసి హృదయానికి హత్తుకున్నాడు.

"మీరు మధ్యాహ్నం నన్ను అపార్థం చేసుకోలేదు కదా!"

"ఎందుకు?"

"అదే....! చంద్రాన్ని అలా చూసినందుకు? అతను నిజంగా మా అన్నే అయితే యెంత బాగుండును! తన నెవరో పూర్తి వివరాలు కనుక్కోవాలండి."

"స్త్రీ కా విషయ మీరోజు తట్టిందేమో! నేను అతన్ని మొదట చూసిన నాటినుండి కనుక్కోవాలనే అనుకుంటున్నాను." ఆమె సలాగే పొదవి పట్టుకుని మంచందగ్గరకు నడిపించుకుపోయాడు. అతన్నుండి విడి పించుకుని ప్రక్కన కూర్చుంది. ఆమె మనసంతా చంద్రం చుట్టూ తిరుగు తోంది.

"ఇలా అయితే నేనసలు చంద్రం విషయమే కనుక్కోను. కొండంత మనిషిని యెదురుగా పెట్టుకుని అన్నగారిని గూర్చి ఆలోచిస్తు న్నావు?"

"లేదండి! ప్రపంచములో గల ఆత్మీయులను, మిత్రులను అన్నీ మీలో చూశాను. అదికాదు. అమాయకంగా మాధవి చంద్రాన్ని అభిమా నిస్తూంది. వారిద్దరి వివాహానికి మీ బాబాయిగారు అంగీకరిస్తారా?"

"మాధవి యిష్టపడ్డాక కాదనే ధైర్యం యెవరికీ ఉండదు. ఇందూ, ఇటు చూడు...." ఆమె ముఖం యెత్తాడు. ఎందుకో అతని రెండు చేతు లలో ముఖం దాచుకుంది.

మరునటిరోజు అందరూ హాల్లో కూర్చున్నారు. గౌరి ఫలహారాలు అందిస్తోంది.

"అన్నయ్యా! తొందరగా సూటువేసుకో ఫొటోలు తియ్యాలి." నరేంద్ర గొడవ చెయ్యసాగేడు.

"ఒరేయ్ చిన్నన్నా! అందమైనవాళ్ళ ముఖాలను నీ ప్రావీణ్యంలో వికారంగా చేస్తావెందుకురా? పాతిక రూపాయలు పారేస్తే ఫోటోగ్రాఫర్ చక్కగా తీస్తాడు."

"మధూ! నీకు లక్షసార్లు చెప్పినా నా పనిలో నమ్మక ముండదు. వేమన చెప్పినట్టు నమ్మకంలేని దొరకు సుఖంలేదని...."

"వేమన ఏం చెప్పలేదు...."

"ఎవరో ఒకరు చెప్పారా, లేదా? నాల్గుఅయిదుసార్లు పాడుచేశాను.



అందుకని యెప్పటికీ చేస్తానేమిటి?" ఫోను మోగడంతో మాటలు ఆపి, రిసీవర్ ఎత్తేడు.

"వెధవ ఉద్యోగం.... అన్నయ్యా నీకే! హైస్కూల్ దగ్గర సమ్మె జరుగుతుందట. పరివారాన్ని తీసుకుని రావాలని...."

"మొన్న బడులు తీశారో లేదో అప్పుడే సమ్మె...." త్వరగా లేచి దుస్తులు వేసుకుని వెళ్ళాడు.

# 20

పోలీసులను చూస్తూనే విద్యార్థులంతా చెల్లాచెదరయిపోయారు. దూరంగా వెళ్ళి గట్టిగా అరిచారు.

"హెడ్ మాష్టారు వెళ్ళిపోవాలి. సుందరంగారు తిరిగి ఇక్కడికే రావాలి." అంటూ వారిని వదలి తలుపులు బిగించుకుని కూర్చున్న హెడ్ మాష్టారువద్ద కెళ్ళాడు. నమస్కారాలయ్యాక కూర్చున్నారు.

"ఏమిటండీ గోల?"

"నాయకులు కొందరు విద్యార్థుల్ని పేర్లిచ్చి ప్యాసు చేయమన్నారు. అందుకు నేను అంగీకరించలేదు. అప్పుడే గొడవలేవదీయాలని చూశారు. ఉపాయంగా ప్రోగ్రెసుకార్డ్సు ఇళ్ళకుపంపి తప్పించుకున్నాము. మరో మాథ్స్‌టీచర్ సుందరమని రాత్రులంతా నాయకులఇళ్ళచుట్టూ తిరిగి, పేకాట ఆడి, అసెంబ్లీఅయి అందరూ క్లాసులకు వెడుతుంటే, అతను దొడ్డికి వెళ్తాడు. సెకెండ్ పీరియడ్‌లో హోటల్‌కెళ్ళి త్రాగుతాడు. సంవత్స రంఅంతా నచ్చచెప్పి, అతని ప్రవర్తన మార్చాలనిచూశాను. మారకపోగా బడిలో జరిగే ప్రతివిషయం వారికి మొయ్యటం, ఎం. ఎల్. ఏ. గారితో ఉన్నవీలేనివీ చెప్పటం. ఈ సెలవుల్లో అతన్ని ట్రాన్స్‌ఫర్ చేయించాం. కొందరు విద్యార్థులను రౌడీలను పోగుచేసి టీ యిప్పించి సినిమాలు చూపించేవాడు. అతని ట్రాన్స్‌ఫర్ ఎం. ఎల్. ఏ. గారికి తీరనిలోటు కల్గించిందనుకుంటాను. వెళ్ళినన్ను పంపించి, అతన్ని యిక్కడే ఉంచా

అని ప్రయత్నం చేశారు. అతని ఆటలు సాగలేదు. డి. ఇ. ఓ. గారు ప్రపంచ జ్ఞానంగల మనిషి. అక్కడ ఆటలు సాగలేదని రౌడీపిల్లలను పిలిచి, ఏంచెప్పారో? ఫలితం సమ్మె."

"మీకేం భయంలేదు. ఈ ప్రజాస్వామ్యం కాదుగాని ప్రాణాలు పోతున్నాయి. ఏయ్, ఫోర్ నాట్ ఒన్! త్రీనాట్ సెవెన్! మీరిక్కడే కావలా కాయండి. అఘాయిత్యంగా అల్లరి చెయ్యడానికెవరు సాహసించినా వెంటనే కాల్చిపడెయ్యండి." ఆర్డరుయిచ్చి, బయటికి వచ్చాడు.

"గోపాలం!" మరో కానిస్టేబుల్‌ను పిలిచాడు. వెళ్ళి ఆఫీసునుండి లౌడ్‌స్పీకర్ పట్రా!" అతన్నిపంపి స్కూలు నాలుగ్వైపులా కలియ చూశాడు, లాబొరేటరీ అద్దాల కిటికీలన్నీ పగిలిపోయాయి. ఆబడికి మరో ప్రక్కన వేసిన మొక్కలన్నీ నలిగి వాడిపోయాయి. మనుష్యులు పురోగమిస్తున్నారో, తిరోగమిస్తున్నారో అర్థంకాలేదు.

"ఇన్‌స్పెక్టరు బాబూ....!" గొల్లున ఏడుస్తూ వచ్చిందో స్త్రీ.

"ఏమిటమ్మా!"

"బడిపైకి రువ్విన రాళ్ళు నాయింటిపైబడి పెంకులన్నీ నున్నింలా అయ్యాయి. వచ్చేది వర్షాకాలం బాబూ! ఇదెక్కడి న్యాయం?"

"రేపు విద్యార్థులను కలిసి మాట్లాడాక, నీ పెంకుల ఖరీదు యిప్పించే ఏర్పాటుచేస్తాం. ప్రస్తుతం వెళ్ళమ్మా," ఆమెను పంపించాడు.

"కాలంపాడుగాను....ఈల్లకొంపలు కూలిపోను .... ఏం ధర్మం' మీ బడులు బండలుకాను. నా పిల్లాడిని కొట్టారు," అంటూ అరుస్తూ మరో ముసలతను వచ్చాడు.

"ఏంచెయ్యను తాతా! తప్పయినా! కాకపోయినా. కొన్నిసార్లు శిక్ష పడుతుంది."

"పడుతుందని చక్కగా చెబుతున్నావు. పోలీసు డిపార్టుమెంట్ ఏంచేస్తుందయ్యా? చాతకాకపోతే గాజులు పెట్టుకోరాదుటండీ!"

"నీవన్నమాటలు నిజమేతాతా! ప్రజాస్వామ్య ప్రభుత్వం పేరున కొందరు నియంతలు మాలాంటివారిని ఆడవారినే చేశారు." జాలిగా నవ్వేరు రవీంద్ర. అతనికి నచ్చచెప్పి పంపాడు. గోపాల్ లౌడ్‌స్పీకర్ తేగానే దాన్ని జీపులో పెట్టించి, గోపాల్‌కు అనౌన్స్ చేసేమాటలు డిక్టేట్ చేశాడు.



"విద్యార్థులకు సూచన :- రేపు పదిగంటలకు ఎలాంటి అల్లరీ లేకుండా వారి సమ్మెకు కారణం తెలపాలి. బడి సమావేశపు గదిలో పుర ప్రముఖులు. ప్రధానోపాధ్యాయులు ఉంటారు. వారి సమ్మె సకారణమైన దయిన యెడల ప్రభుత్వము వెంటనే చర్య తీసుకుంటుంది. ఒకవేళ విద్యార్థులు అల్లరిచేసి, యిళ్ళు వాకిళ్ళు పగలగొడుతూ తిరిగితే, తగినచర్య తీసుకుని, విద్యార్థి నాయకులను ప్రభుత్వం శిక్షింపగలదని తెలుపు చున్నాము."

"చాలా గోపాలం!"

"చాలు సర్. సమ్మెల్లో విద్యార్థులు తక్కువమంది, పనిలేని రౌడీ మూక యెక్కువ కనిపించారు సర్, మీకు గుర్తున్నారా పాతకేడి? కోళ్ళను, సారాసీసాలను దొంగతనం చేస్తుంటే పట్టుకున్నాము. వాడు ప్యాంటు, షర్టు వేసుకుని విద్యార్థి గుంపులోచేరి అరుస్తున్నాడు సర్!"

"ఆహా! సరే అనౌన్స్‌మెంటు చెయ్యి. తరువాత ప్రధానోపాధ్యాయులవారిని క్షేమంగా యిల్లు చేర్చాలి."

ప్రధానోపాధ్యాయుల దగ్గరే మరో రెండుగంటలు గడిపి, స్కూలు చరిత్రంతా ఒంటబట్టించుకున్నాడు. ఊరంతా తిరిగి అనౌన్స్‌మెంట్ పూర్తి చేసివచ్చాడు గోపాలం. అప్పటికే మిట్ట మధ్యాహ్నం అయింది. ఎండ తీవ్రంగా ఉంది. ప్రధానోపాధ్యాయుల్ని యింటిదగ్గర దింపాడు.

"ఎలాగూ వచ్చారు. భోజనముచేసి వెళ్ళకూడదూ!" ఆయన అడిగారు.

"మరోసారి వస్తాను. పురప్రముఖులను కలుసుకుని రేపటి మీటింగ్‌ను గురించి చెప్పాలి. లేకుంటే అలక సాగించగలరు." అని వారి దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు,

"నువ్వుచేసే ఏర్పాటు మమ్మల్ని అడగటం దేనికి?" ఒకరు."

"ఈ గొడవలుచూచే తీరికేదని" మరొకరు తప్పించుకోబోయారు. జాతీయ సంపద యెలా నష్టం అవుతోందో తెలిపి, వారిని ఒప్పించేసరికి గంట మూడు దాటింది. జీపులో కూర్చున్నాక నవవధువు ఇందుమతి గుర్తుకువచ్చింది. అలసటంతా మాయమయి, అతని ముఖాన చిరునవ్వు వెలిసింది. ఇంటికివచ్చి, లోపలికి పోక గుమ్మంలోనే ఆగిపోయాడు. ఇల్లంతా నిశ్శబ్దంగాఉంది. హాల్లోసోఫాపై ఒరిగినిదురబోతోంది ఇందుమతి ఆమె చేతులకున్న ఆకుపచ్చ గాజులు అందంగా మెరుస్తున్నాయి. అడుగులో అడుగువేస్తూ ఆమె దగ్గరగా నడిచి, ఆరాధనా పూర్వకంగా ఆమె వంక చూడసాగేడు. క్లిక్‌మన్న శబ్దంతో ఉలికిపడ్డాడు. ఎదురు గుమ్మంలో నరేంద్ర నిలబడి నవ్వుతున్నాడు.

"ఆలస్యంగావచ్చి, ఇంకా అలా నిలబడటం దేనికన్నయ్యా! పాపం యెదురుచూస్తూ రెండుగంటలనుండి వదినిక్కడే కూర్చుంది."

"గాంధీగారు సత్యాగ్రహము, అహింసతోకూడిన కార్యక్రమమని సదుద్దేశంతో మొదలు పెడితే మన ప్రజలు హింసాకాండతో పూర్తిచేస్తూ దాన్ని మార్చారు. ఏం చేస్తాం చెప్పు. పని తగిలింది. మీరంతా భోజనాలు చేస్తారనుకున్నాను."

"మేమంతా చేశాం. అమ్మాయే కనిపెట్టుకుంది." లోపలినుండి దుర్గాంబ వచ్చింది. గొడవకు ఇందుమతి మేల్కొని లేచి కూర్చుంది.

"లే అమ్మా! నేను వడ్డిస్తాను." అత్తగారనటంతో త్వరగాలేచి, భర్తకోసం దుస్తులు అవీ తెచ్చి భోజనానికి కూర్చుంది.

వారు భోజనం ముగించేసరికి, హైదరాబాద్ వెళ్ళిన చంద్రం వచ్చాడు.

"రవీంద్రగారూ! ఆ అజ్ఞాత వ్యక్తిని కల్సుకున్నాను!"

"నిజం... యెవరూ!" కుతూహలంగా అందరూ అతని చుట్టూ



రినారు. "ఉదయమే నేనువెళ్ళి ఫ్లీడరుగారితో చెప్పాను—అతనిసాయం కు అవసరములేదని. నన్ను కూర్చోమ్మని అతను ఎక్కడికో వెళ్ళి ఒక వ్యక్తిని వెంటబెట్టుకు వచ్చాడు. క్రిష్టియన్ ఫాదర్‌లా కనిపించాడు. ఆయన గడ్డమూ జుట్టూ గుర్తించటానికి వీలులేనట్టున్నారు, ఆప్యాయంగా నన్ను అక్కునచేర్చుకున్నారు. అతని కళ్ళు సజలమవటం చూచాను."

"నా సాయం అక్కరలేదని అన్నావట, ఎందుకు?"

"పరాయివారిని యాచించటం నాకిష్టంలేదు."

"అయాచితంగా సాయంచేస్తుంటే యాచన అంటావే. మరోకొన్ని రోజులు ఆగితే నేను నిర్భయంగా పేరు, ఊరు చెబుతాను."

"అది మీ యిష్టం. ఇప్పటికే మీకు ఋణపడి ఉన్నాను."

"మరేం ఫరవాలేదు. నన్ను నీతండ్రిగా భావించు."

"భగవంతుడు కరుణామయుడు. కన్నతండ్రికి దూరం చేసినా, ఆదుకునే మీలాంటి ఆప్తులను చూపాడు. ఇప్పటికే ఒక తండ్రి ఋణము తీర్చుకోలేకపోతున్నాను. మీకు నాపై అభిమానమేఉంటే యెక్కడయినా ఉద్యోగం చూపించండి. అదొక్కటే మార్గం. అజ్ఞాతవ్యక్తి నామాటలు విని ఆలోచనలో పడ్డారు. ప్లీడరుగారితో ప్రక్కగదిలో ఒక అరగంట మాట్లాడి వచ్చారు.

"సరే! నేనో ఉత్తరం యిస్తాను. ఇది తీసుకుని పైనున్న అడ్రసుకు వెళ్ళు. అక్కడ పనీఅదీ పెద్దగా ఏంలేదు. నైట్ కాలేజీలో చేరి చదువుకుందువుగాని." అని ఈలెటర్ యిచ్చాడు. చంద్రం కవరుతీసి రవీంద్రకి యిచ్చాడు.

"జయా అగ్రికల్చర్ అండ్ మోటార్ టూల్స్ కంపెనీ" అని వ్రాసిఉంది అతనెవరో విచిత్ర వ్యక్తిలాగున్నాడే? జయా కంపెనీ సికింద్రాబాద్‌లోకెల్లా పెద్దకంపెనీ. ప్రస్తుతం పనిలో చేరండి. తరువాత ఆలోచించుదాం" రవీంద్ర చెప్పాడు. చంద్రం చెప్పిన వర్ణనలువింటుంటే ఇందుమతి మతిపోసాగింది. ఇప్పుడైనా భర్తకు నిజంచెప్పితే? పంపుంలో

నటన. పైమెరుగులకున్న విలువ దేనికీ లేదు. అతను అపార్థం చేసుకుంటే? అతి ప్రయత్నంపై తన భావాలు అదిమిపట్టింది. అటునుండి మేడపైకి వెళ్ళి, కిటికీలోంచి బయటకుచూస్తూ నిల్చుంది. చిట్టి గౌరిని బాగా అల్లరి పట్టిస్తున్నాడు. అది చిరునవ్వుతో తనపని చేసుకుపోతూంది.

"ఇందుమతీ," మృదువైన పిలుపూ, బలమైన హస్తస్పర్శా ఆమెను ఈలోకంలోకి తెచ్చాయి.

"ఊఁ....," నవ్వుతూ భర్తవంకకు తిరిగింది.

"వివాహంఅయి రెండురోజులే అయినా బయటికి నిన్ను వదలి వెళ్ళిపోయానని కోపమా....?"

"నాకేం కోపం లేదే....!"

"మరెందుకు అలా వచ్చేశావు?"

"ఏం లేదు. గౌరి దగ్గర గృహిణి యెలా వుండాలో పాఠాలు నేర్చుకుందామని." నవ్వుతూ బయటికి చూసింది. గౌరి పూలు కోస్తోంది. నీళ్ళు తోడుకున్న చిట్టి ఆమెపై నీళ్ళు చల్లుతున్నాడు.

"యహా! ఊరోక్క. పైన ఇందమ్మగారున్నారు." పైకి చూడకనే అంటూంది. చిట్టి అప్రయత్నంగా పైకి చూచాడు. అమ్మగారేకాదు, అయ్యగారూ ఉన్నారు. బుద్ధిమంతుడిలా నీళ్ళబకెట్టు తీసుకుని క్రొత్తగా ఇందుమతి నాటిన మొక్కలవైపు వెళ్ళాడు. పైనున్న యిద్దరూ నవ్వుకున్నారు.

"చూడు ఇందూ! సంతోషజీవితానికి డబ్బే ముఖ్యంకాదు. అన్యోన్యత ఉంటే చాలు మాధవి చంద్రంలజంట నాకు చాలా నచ్చింది.

"అజ్ఞానవర్తిని చెల్లికేం కొదవ!" నవ్వుతూ గదిలోకి వెళ్ళిపోయింది.

మరురోజు బడి ఆవరణలో జరిగిన సమావేశంలో విద్యార్థుల కోర్కెలు ఏమిటంటే, ఏం తేలలేదు. పెద్ద ఒత్తిడిపై జరిగిన సమ్మె విద్యార్థి నాయకులు హెడ్‌మాష్టరికి క్షమాపణ పత్రం రాసియిచ్చి మళ్ళీ బడికి వస్తామని ప్రామిస్ చేశారు. కొందరు పెద్దలు రవీంద్రవంక గుర్రుగా చూశారు.



"మీరు ఈ రోజు పెద్ద పాత్రే నిర్వహించారు. ఉద్యోగం వదిలి రాజకీయాలలో చేరినవారు ఉద్ధరిస్తున్నట్లు. నేను చేరితే అంతే చేస్తాను. స్వార్థం తలెత్తుతుంది. పెద్దలమధ్యఉన్నభేదాభిప్రాయాలు వారే చర్చించుకుని రాజీకి వస్తేమంచిదండీ ఇలా అమాయకులయిన పిల్లలను, రెచ్చగొట్టి వారికి నష్టం చేకూరుస్తారు. అదనుకోసంయెదురుచూచే రౌడీమూక ఇదే అదనుఅని రంగంలోకి దిగుతారు పిలువగానే వచ్చినందుకు ధన్యవాదాలు."చరచర బయటకివచ్చి, తన జావా స్టార్టుచేశాడు.

హాయంత్రం ఇంటికి వచ్చేసరికి హెడ్‌మాష్టర్ కనిపించారు. "నమస్తే. అమ్మగారితో మీ విషయమే చెబుతున్నాను."రవీంద్ర తిరిగి నమస్కరించాడు. అతను దంపతులను తన యింటికి ఆహ్వానించాడు. రవీంద్రకు యిష్టంలేదు. తనకంటె పెద్దవాడు. అతను బాధపడతాడని అంగీకరించాడు. అతను యెన్నో క్రొత్తవిషయాలు బయట పెట్టాడు. "వీరిపాత్ర ఒకటని చెప్పాలా రవీంద్రగారు! పిల్లలకు మార్కులు వేయటం దగ్గరనుండి, వారికిష్టమయిన ఉపాధ్యాయుడు వెళ్ళిపోతుంటే పార్టీయివ్వడం వరకు వారి ఆజ్ఞానుసారంగా నడవాలి, వీళ్ళంతా బ్రిటిష్ ప్రభుత్వానికి, నిజాంప్రభుత్వానికి నీరాజనాలుపట్టి, ఖద్దరు బటలు వేసుకున్నవారిని అటలుపట్టించి ప్రభుత్వానికి వార్తలు మోసినవారు. ఈ నాడు ఖద్దరు బట్టలు ధరించి,కాంగ్రెస్‌వాదు లయ్యారు." నిట్టూర్చాడు ఆయన.

"మీరు జైలుకు వెళ్లొచ్చారేమిటి?"

"అప్పుడు ఉడుకు రక్తం, ఉన్నదంతా. ఉద్యమానికి దానంచేసి కాంగ్రెసులో సత్యాగ్రహం చేశాను. అదంతా యెందుకులే బాబూ! నోటు ఇచ్చి ఓటుకొనేశక్తిలేదు. ఎగ పడతారు. మీరు జాగ్రత్తగా ఉండండి." హెచ్చరించి వెళ్ళిపోయాడు.

# 21

చంద్రాన్ని వెనకాల కూర్చొబెట్టుకొని జయా కంపెనీచేరాడు రవీంద్ర. దాన్నిచూడగానే చంద్రానికి కాస్త వొణుకు పుట్టింది.

"రవీంద్రగారూ! ఏదో ఊళ్ళోపూర్తి చేసిన వానాకాలపు చదువు. నాకేం ఇంగ్లిష్ వచ్చు....?"

"ఇక్కడ సూట్లూ, బూట్లేసిన జనానికంతా ఇంగ్లీషువచ్చనిఅనుకుంటున్నావేం మహానుభావా! అదంతా ఫోజు. ధైర్యంగా ఉండు." అతనికి చెప్పిదూరంగా కూర్చున్న సర్దార్‌జీకి ఉత్తరం చూపాడు. ఉత్తరంలో ఏముందోగాని వాడు తత్తరపాటుతో లేచాడు.

"అయియే, ఆయియే.... ఆప్" ప్రశ్నార్థకంగా చూశాడు.

"మై సహీం.... వె...."చంద్రంవంక చూసాడు. ఇరువురినికూర్చొబెట్టి చల్లని పానీయాలు తెప్పించి. మరోగదిలోకి పరుగెత్తాడు. పది నిమిషాల తరువాత ఆయాసపడుతూ, ఓగున్న ఏనుగులాంటి మనిషి వచ్చాడు.

"నేను శ్రీకంఠమని మేనేజర్ని—"వారు తమ పరిచయంచెప్పాక తన్ను చంద్రాన్ని పరిచయం చేశాడు రవీంద్ర.

"చాలా సంతోషం, వారికోసం ఇల్లూ, ఫర్నిచరు అంతాసిద్ధంగా ఉంది. వారికి యెంత డబ్బుకావాలన్నా....ఐ మీన్ అడ్వాన్స్ డ్రస్సులు అవి కుట్టించుకోవడానికి ఇవ్వమని ప్రొప్రయిటర్‌గారు చెప్పారు."

"వారు యెక్కడున్నారు?"

"ఒక చోటనికాదు. ఈ రోజు ఢిల్లీలో, రేపు బొంబాయిలో,మీకేం కావాలన్నా నాతో చెప్పండి. వారికి చెప్తాను, రండి ఇల్లుచూపిస్తాను. కంపెనీ వెనకాల, విలువయిన ఫర్నిచర్‌తో పెద్ద యిల్లుంది. గుమ్మానికి అందమైన తెరలు వ్రేళ్ళాడుతున్నాయి.

"రవీంద్రగారూ! ఇదంతా చూస్తేనాకేదో అనుమానంగా ఉంది. నే వెంత? నా చదువెంత? ఈ ఫర్నిచరు, ఈ ఇల్లూ.ఎమ్.ఏ.లు.బీకాం.లు



పనిలేక తిరిగే ఈ రోజులలో— ఇదంతా ఏదో ట్రాప్‌లా ఉంది."నాకదే అనుమానంగాఉంది. అయితే నువ్విక్కడేఉండు. నేను సి. ఐ. డి. ని నీ వెనకాల ఉంచుతాను" యెన్నో విధాలుగా ధైర్యం చెప్పసాగేడు. చంద్రం అంగీకరించాక, అతన్ని మంచి షాపుకు తీసుకొని వెళ్ళి, మంచి రెడీమెడ్ డ్రస్సులు కొన్నాడు. అతనికి చెప్పాల్సినవన్నీచెప్పాక, తను బయలుదేరాడు.

"రేపు శాంతమ్మగారిని. మీ నాన్నగారిని పిలుచుకుని వస్తాను,"

"మీకు శ్రమ—"

"దానికేముంది? ఇకపై ఏళ్ళ తరువాతవియ్యంకులం అవుదాంలే" నవ్వుతూ చెయ్యూపి వెళ్ళిపోయాడు.

చంద్రానికి అంతా కొత్తగాఉంది. తను యెలానడిస్తే యెవరేం అనుకుంటారోనని ఒకటే భయంపట్టుకుంది. అయినా తను బేలకాకూడదని. నిబ్బరంగా పనిచేయసాగేడు. ఏం పని ఉందని? కంపెనీలో ఉన్నపనివారిని చూస్తూ పర్యవేక్షణచేయటం. రెండురోజులు ముళ్ళమీద ఉన్నట్టు గడిపాడు. మూడోరోజు శాంతమ్మతండ్రి రావటంతో యెంతోధైర్యము వచ్చింది.

హనుమంతయ్య దగ్గరలో ఉన్న ఆలయంలోకి వెళ్ళి కాలం గడిపేవాడు. చంద్రానికో ప్రత్యేకమైన హోదా కల్గినందుకతనికి చాలా సంతోషంగాఉంది. శాంతమ్మ వంట, ఇల్లూచూసుకుంటూ నిశ్చింతగా కాలం వెళ్ళబుచ్చసాగింది. చంద్రం గంభీరత అతన్ని ఎన్నో సమస్యలనుండి కాపాడింది, నెమ్మదిగా అక్కడ పని, దానిస్వరూపం అర్థం అయ్యాయి. ఎవరో ఇంజన్ కావాలంటే చూపించి, తనకున్న అనుభవంతో ఇంజను ఎలావాడితే చాలారోజులు వస్తుందో తెలిపాడు. అతను తలయెత్తాడు. ఎదురుగా ఆశ్చర్యంగా చూస్తూ మాధవి నిలబడిఉంది.

"మీరా! రండి" అన్నాడు తడబాటుతో. సూటు, బూటులో అతని ఆకారమే మారిపోయింది. ఆతని వెనకాలేగదిలోకి వెళ్ళింది.

"ఏమిటలా మౌనంగా చూస్తున్నారు? నా మారిన అవతారాన్నా?

పాతికేళ్ళు నిండకముందే యెన్నో అవతారాలు ఎత్తాను. ఇంకా ఎన్ని ఎత్తాలో ఏమిటి విశేషాలు?"

"మీరే చెప్పాలి. కాలేజీకి వెళ్ళవస్తున్నాను."

"ఏంలేవు. మామూలుగా కాలం గడిచి పోతూంది."

"అయితే కాస్త మార్పు కావాలికదా–" ఆమె మాట్లాడేస్తూంది. అక్కడ యూనిఫారంలో ఉన్న అటెండర్ చల్లని పానీయాలు పట్టుకు వచ్చాడు,

"ఇవన్నీ యిప్పుడెందుకు?"

"నా అతిథ్యం అనుకోకండోయ్! మా ప్రొప్రయిటర్ ఆజ్ఞానుసారం తెస్తాము" ఆమె ముందుకు గ్లాసుతోస్తూ నవ్వాడు. ఆమె సమక్షంలో హృదయపూర్వకంగా నవ్వగల్గుతారు.

"అయితే నా కేదయినా ఉద్యోగంచూచి పెట్టండి" తనూ నవ్వింది.

"మీరు నైట్ కాలేజీలో చేరటం ఎప్పుడు."

"సోమవారంనుండి వెళదామనుకుంటున్నాను."

"ఈ పూట ముఖ్యమైన పనులేం లేవుకదా?"

"లేవు. ఎందుకు?"

"సినిమాకు వెడదాం పదండీ" ఆమె అడిగే తీరుచూస్తే అతను నిరాకరించలేకపోయాడు.

"శ్రీకంఠంగారితో చెప్పివస్తానుఉండు" అతను ప్రక్కగదిలోకి వెళ్ళివచ్చాడు, ఇరువురూ బయలుదేరుతుంటే సింగ్ కళ్ళప్పగించి చూశాడు

మాధవి బుకింగ్ ఆఫీసువైపు వెళ్ళబోయింది.

"నేను తెస్తానురండి," అతను టిక్కెట్లు కొనుక్కొని వచ్చాడు. అతనికి దూరంగా వుండాలనిలేదు. తల్లితో పోయిన ఆత్మీయత అతనిలో



చూడాలని ఉంది. అత నదేం పట్టనట్టు సినిమా చూస్తున్నాడు. మాధవికి ఎక్కడలేని నీరసం, నిరాశ కలిగినాయి.

ఇంటర్‌వెల్‌లో లైట్లు వెలిగాయి. చంద్రం ఆశ్చర్యంగా మాధవి వంక చూచాడు. ఆమె ఏడ్చిందనటానికి నిదర్శనంగా కళ్లు ఎఱ్ఱగా ఉన్నాయి అంతవరకు చూసిన సినిమాభాగంలో ఎప్పుడూ నవ్వేగాని ఏడ్పించే సన్నివేశం ఏదీ లేదు.

"ఏమిటి మాధవి! ఏమైయింది!"ఆదుర్దాగా అడిగాడు.

"ఏంలేదు, తల తిప్పుతుంది, అతను మరేదో అడగబోయి ఆశ్చర్యం రెండింతలు కాగా క్రింద రెండవ వరుసలో కూర్చున్న జంటను చూచాడు. శంకరంగారి అమ్మాయి సువర్ణ, లైబ్రరీలో కొత్తగా ఉద్యోగంలో చేరిన క్లర్కు లక్ష్మీపతి. కుతూహలంగా మాధవిభుజంతట్టి క్రిందవైపు చూపాడు. ఆమె అటుచూచి ఆశ్చర్యపోయింది.

"ఈ నాటకాలన్నీ మామయ్యకు తెలుసా?"

'ఏమో....' లైట్లు ఆరిపోయాయి "మాధవీ! ఇందాక యెందుకు ఏడ్చావు?"

"ఊరికనే."

"ఊరికె యెవరూ ఏడవరు. నాపైని ఏ మాత్రం గౌరవమున్నా చెప్పాలి."

"సరదాగా కబుర్లు చెప్పుకుంటూ సినిమా చూడాలంటే మీరేమో..

"నిజంగా నిర్లక్ష్యంగా చేయాలని కాదు. మాధవీ! ఈ జన్మలో సుకృతం ఏదైనావుంటే నీస్నేహమే. అంతకంటె ముందడుగు వేయాలంటే భయం. నీతో నాకు పోలికెక్కడ?"

"అన్నీ కబుర్లు. మీ మనస్సులో మరెవరో ఉన్నారు." ఉడికించాలని అన్నది.

"ఎలా నమ్మించాలి. మాధవీ! నా అదృష్టంపై నాకు నమ్మకం లేదు. విన్నూ....విన్నూ"

"ఏమిటి నన్ను...." అతనిచేయి తీసుకుని మృదువుగా చెంపకు రాసుకుంది,

"పిచ్చిగా ఆలోచించకు చంద్రం! నీకు నేను నాకు నీవు వుంటే చాలు. పోలికలన్నావు. బి. ఎ. చదివినంతమాత్రాన నేను గొప్పదాన్ని అయిపోయానా? మానేస్తాను."

"ఆ పనిమాత్రం చేయకు." ఆమె భుజాంచుట్టూచేయివేసి, నిశ్చింతగా గర్వంగా సినిమా చూశాడు,

మాధవిని యింటిదగ్గర వదలి వెనుతిరిగాడు. ఆమె ఇంట్లోకి రమ్మని బలవంతం చేసింది.

"మరోసారివస్తాను. నాన్నగారు యెదురు చూస్తుంటారు." మాధవి చేయినొక్కి వెళ్ళిపోయాడు ఆమె అత్యంత ఉత్సాహంతో ఇంట్లోకి వెళ్ళింది, నరేంద్ర హాల్లోకూర్చుని ఏదో చదువుతున్నాడు.

"వచ్చావా చెల్లాయి! ఇదిగో నీ కిష్టమని మిల్క్ కేకు తెచ్చాను." లేచి చెల్లెలిముందు మిఠాయిడబ్బా ఉంచాడు. తల్లి పోయినప్పటినుండి అతను ఆమెపై ప్రత్యేకమైన శ్రద్ధచూపుతున్నాడు. సినిమా కబుర్లు చెబుతూ ఫలహారము ముగించారు.

వారంరోజుల తరువాత ఉత్తరం, ఫోన్ ఏదిలేకుండా దిగాడు రంగనాథం. ఆతనిలో మునుపటి ఠీవి, దర్పం ఏంలేవు. పిల్లలను దగ్గరకు తీసుకుని కన్నీరు ఒత్తుకున్నాడు. కూతురు ఆప్యాయంగా పెట్టిన భోజనంతో కడుపు నింపుకున్నాడు. అతనిలో యెంతో మార్పు కనిపెట్టింది మాధవి, ఉత్తమ గ్రంథాలు చదువుతూ కాలం గడిపేవాడు. చంద్రాన్ని నరేంద్ర స్నేహితుడుగా పరిచయంచేశారు. అతను ఆనందంగా మాట్లాడి పంపాడు. రవీంద్రవిషయం మాధవి చెప్పినప్పుడు నిరసనగా మాట్లాడ లేదు. ఉత్సాహంగా విననూ లేదు. తండ్రిప్రవర్తన పెద్దమ్మకు ఉత్తరం ద్వారా తెలుపుతూ రమ్మని రాసేశారు, ఒకరోజు అకస్మాతుగా పీక్కుపోయిన ముఖంతో శంకరం వచ్చాడు,



"ఏమిటి బావా! మేమంతా చచ్చిపోయామనుకుంటున్నావా? వచ్చినట్టు ఒక ఉత్తరంరాయలేదు. యెవరూ చేదోడులేక అన్యాయం అయిపోయాను." ఏడ్చినంత పనిచేశాడు.

"ఇప్పుడేమయింది శంకరం! మనసు బావుండక అలాచేశారు."

"అంత నెమ్మదిగా అడుగుతావేం!! సువర్ణ నా కొంపముంచింది. బావా! లైబ్రరీ లక్ష్మిపతిగాడిని పెళ్ళి చేసుకుంది. ఇంట్లో ఉన్న నగా నట్రా అంతా పట్టుకెళ్ళింది. ఊళ్లో తలెత్తుకు తిరగలేకపోతున్నాను. ఇదంతా మన దుర్గమ్మ చేసిన పని....నా కొంప ముంచింది. దాన్ని కొడుక్కి పేరుపెట్టిన పిల్ల. ఊర్కే పెళ్ళిచేసుకుంటే ఈ గొడవ ఉండేదేకాదు." అన్నాడు

"పెద్దమ్మ ఏం చేసింది? మామయ్యా మీరు సువర్ణని అదుపులో పెట్టాల్సింది. ఆది అతని వెంట పట్నం వచ్చి సినిమాలు చూస్తుంటే ఊర్కుని, యిప్పుడనుకుంటె ఏం లాభం."

"ఏం మాటనే మాయమ్మా! పిల్లవచ్చి గుడ్డు —"

"గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిదని మామయ్యా: పోనీలెండి. సువర్ణమంచిపనే చేసింది. దేశానికి అంటువ్యాధిలా వ్యాపించిన ఈ కుల మత భేదాలు నశించటానికి కిది మంచి మార్గం" నరేంద్ర కలుగజేసుకున్నాడు, శంకరం కొరకొర చూశాడు.

"ఽఽడు, రంగనాథం! ఆ రవీంద్ర సాహచర్యంలో మనవాడునేర్చుకున్న పాఠాలు. నేను సగం చచ్చి ఒకవంక ఛస్తుంటే. వాడు నాపైకసి తీర్చుకున్నాడు. నీ వెంట బడ్డాడు. మా ఊర్లో పేరు ఊరు లేక పడిఉన్న పూజారిగాడి కొడుకు, హంతకుడు వాడితో స్నేహం చేసి, నీ కూతుర్ని వాడితో స్వేచ్ఛగా తిప్పుతున్నాడు," అక్కసు వెళ్ళబోసుకున్నాడు.

"నన్ను జైలుకు పంపినా, నా పెళ్ళాం ఆత్మహత్య చేసుకున్నా వాడికి తృప్తిగా లేదా?" ఈ సారి రంగనాథం కళ్ళు ఎర్రబడ్డాయి.

"వాడు మనపాలిట యమదూత. బావా; నల్లిని నలిపినట్టు నలిపితే ఆనాడే చచ్చేవాడు,"

ఊపిరి బిగబట్టి వారి మాటలు వింటోంది మాధవి సమయంచూసి తనే తండ్రికి అన్ని విషయాలు చెప్పాలనుకుంటే శంకరం లేనిపోనివి నూరి పోస్తున్నాడు.

"ఇప్పటికీ మించిపోయిందేం లేదు, నలుగురి ఆకతాయి వెధవల్ని వెంటబెట్టుకొని తిరగ్గానే సరా, వాడిని నలపడం యెంతసేపు? ప్రజానాయకుడు కావాలంటే, కనీసం రెండు మూడుసార్లు జైలుకెళ్ళి రావాలి. నాలుగు హత్యలుచేసి తప్పించుకోవాలి. అప్పుడే పార్టీకి బలంచేకూరుతుంది".

"నువ్వలా అన్నావు బావుంది. కాస్త అలా బయటికి వెళ్ళి మాట్లాడుకుందాం." శంకరం లేచాడు. మాధవి నిట్టూర్చింది.

"మధూ; మీ మామయ్యకిష్టమయిన వంట చేయించమ్మా. రా, శంకరం!"

ఇద్దరూ బయటికి వెళ్ళిపోయారు.

'మామయ్యా మరోకొత్తప్లాను వేస్తాడల్లేఉంది. ఏం మనుష్యులో, ఏంలోకమో? స్వార్థపరత్వానికి అంతూపంతూ లేదు." నరేంద్ర నిట్టూర్చి లేచి వెళ్ళాడు. మాధవి పరిపరివిధాలుగా ఆలోచిస్తూ చెక్కిట చేయిచేర్చి అలాగే కూర్చుంది పదిహేను నిమిషాల తరువాత తలెత్తి యెదురుగా నిల్చినమూర్తిని చూసి ప్రఫుల్లవదనయై లేచింది. చంద్రం గుమ్మలో నిలుచున్నాడు. రెండుచేతులూ కట్టుకుని ఒకవైపు వంగిన ఆ మూర్తి నట్లే చూస్తే మాధవిమనసు ఏదో లోకాలలో తేలిపోయింది.

"ఏం మాటా. పలుకులేక అలానిల్చున్నారు?

"నువ్వలా ఆలోచనాముద్రలో కనిపిస్తే, మరీ మరీచూడాలనిపించింది. అపురూపమైన ఆ లక్షణాలు మళ్ళీమళ్ళీరావుగా."

ఈసారి ఆమెతల వంగిపోయింది. ఏదో మాట్లాడాలి అన్నధోరణిలో పాఠం అప్పగించినట్లు తండ్రి వచ్చిన సంగతి, మేనమామ విషయాలు త్వరగా చెప్పింది.

"మరో రహస్యం తెల్పింది. మాధవీ; ఇతరులను మోసం చేసి



బ్రతుకుదామనుకున్నవారెవరూ సుఖపడలేరు. తన కూతురు కులంకాని వాడిని చేసుకున్నందుకే తనకు బాధగా ఉంటే నమ్మించి మోసగించి ఆమెను హత్యచేశారు. ఆ రాజ్యలక్ష్మి తలిదండ్రుల కెంత కడుపు కోతగా ఉందో, అది ఆలోచించడు."

"అలా తమ తప్పొప్పులు తాము తెలుసుకునే వారిని దేవతలే అనొచ్చు" అతను దగ్గరగా వచ్చాడు. ఇరువురు ఒకరి నొకరు చూసుకుంటూ ఉండిపోయారు. అందమైన మాధవి తన దనుకుంటే నమ్మ శక్యం కావటంలేదు చంద్రానికి.

"మీరు.... మీరు...." చెప్పలేక ఆగిపోయింది.

"ఏమిటి ?.... సందేహిస్తావేం ?"

"మామయ్య ధోరణిచూస్తే నాన్నగారికి ఏదో నూరిపోస్తాడని భయంగా ఉంది. ఏ క్షణంలోనైనా మీ దగ్గరకు వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు."

"సంతోషంగా నిన్ను స్వీకరిస్తాను. కాని మరొక్కసారి ఆలోచించు మాధవీ; నా జీవితమో డిటెక్టివ్ కథలా వుంది. ఏ క్షణంలోనైనా నేను అనాథగా మారవచ్చు.

"అంతా అదివరకే ఆలోచించాను. సుఖ సంతోషాలకు డబ్బు కొలబద్ద కాదు. మనిద్దరం ఏవో ఉద్యోగాలు చేసుకుని బ్రతకలేమా ?"

"అంత ధైర్యం వుంటే చాలు. విధాత లీలలు బహు చిత్రంగా ఉంటాయి." అతను నవ్వుకున్నాడు.

"నా మతి....! మిమ్మల్ని నిల్చోబెట్టే మాట్లాడుతున్నాను. రండి. కూర్చోండి."

"నేను వచ్చిన పనే మరిచిపోయాను. ఒక వ్యాపారి మద్రాసు నుండి నగలు తెస్తే ఇది నీకు బావుంటుందని తీసుకొని వచ్చాను. జేబులో నుండి చిన్న అట్టపెట్టె తీశాడు. నాజూకయిన పగడాలు పొదిగిన నెక్లెసు చూడ ముచ్చటగా ఉంది.

"చాలా బావుంది."

"నీ మెడపై యింకా బావుంటుంది ?"

"అయితే అలంకరించండి." క్షణం ఆమె కన్నుల్లోని మెరుపు చూసి అతను నెక్లెసు యెత్తుకుంటే చేతులు కంపించాయి. నెమ్మదిగా ఆమె మెడలో వేశాడు. తల వంచబోయి అతని హృదయానికి ఢీకొట్టింది. ఉలికిపాటులో పులకింత చూశాడు చంద్రం. ఇరువురూ కాసేపు మాట్లాడు కుని విడిపోయారు.

ఆ రోజు అర్ధరాత్రికి తిరిగివచ్చాడు రంగనాథం. అతని కళ్ళు చింత నిప్పుల్లా ఉన్నాయి. త్రాగివచ్చాడని చెప్పకనే తెలుస్తోంది. భయంగా, బేలగా తండ్రివంక చూసింది. నరేంద్ర తొమ్మిదింటికే నిదుర బోయాడు. త్రాగిన మైకంలో తనిష్టం వచ్చినట్లు వాగుతున్నాడు.

"భయంలేదు మధూ!.... ఇలా నా దగ్గరకు రా.... నేను మీ అమ్మను.... ద్వేషించానుగాని.... నిన్ను కాదు....రా, తల్లీ! మీ అమ్మ మంచిదికాదు. పతిత!"

"నాన్నా!.... దయచేసి అమ్మ నేం అనకండి."

"నీకు తెలియదు.... అది.... బావను ప్రేమించింది. అందుకే వాడిని చంపేశాను. ఆ రవీంద్రగాడిని తొలగించనిదే నాకు నిద్రరాదు.... నిశ్చింత లేదు." మాధవికి ముచ్చెమటలు పోశాయి. తలుపును ఆధారంగా చేసు కుని చాలాసేపలా నిల్చుంది.

"వాడు మిమ్మల్ని నానుండి దూరంచేయాలని చూస్తున్నాడు కదూ.... మధూ! నీకు మంచి సంబంధము చూశాము. రాజాలాంటిది.... అదే మామయ్యచూసి ఉంచాడు. వచ్చేవారం వరుడు వస్తాడు." అక్కడ నిలువ లేక వెళ్ళిపోయింది. మర్నాడుదయం ఆలస్యంగా లేచి బయటి గదిలోకి తొంగిచూసింది. యెవరో స్త్రీతో పరిహాసాలు ఆడుతున్నాడు రంగనాథం, నౌకరును పక్కకు పిలిచి ఆమె యెవరని అడిగింది.

"అయ్యగారికి మంచి పరిచయమటమ్మా! సేవాసదనం నడిపి,



మోసంచేసి జైలుకు వెళ్ళిందట. రాత్రి ఆమెవెంట వచ్చిన నౌకరు చెప్పాడు. మళ్ళీ.... అనేరు." వాడు భయంగా చుట్టూ కలయ చూశాడు.

"ఏం అననులే!" అన్నదేగాని ఆమె మనసు పరిపరివిధాలుగా ఆలోచిస్తుంది. ముఖం కడక్క అలాగే రెండుగంటలు కూర్చుంది. ఓ నిశ్చయానికి వచ్చాక లేచి త్వరగా తయారయి హాల్లోకి వచ్చింది.

"లేటుగా లేచావు మధూ.... ఈవిడ హసన్‌భాను అని సోషల్ వర్కర్!" నవ్వుతూ పరిచయం చేశాడు.

"నమస్తే ..." సహజంగా ఉండటానికి ప్రయత్నిస్తూ చేతులు జోడించింది.

"నమస్తే! ఇంత అందమైన కూతురుందని చెప్పలేదేమండి ?"

"ఇప్పుడేమయింది ? మధూ! ఈవిడ కొన్నాళ్ళు మనింట్లో అతిథిగా ఉంటారు. అభ్యంతరం లేదుకదా ?"

"నా కెందుకు అభ్యంతరం, నాన్నగారూ! నేను స్నేహితురాలింటికి వెళ్తాను. నాన్నా! మీరు మాట్లాడుతూ ఉండండి." బయటకు వచ్చింది. గేటుదగ్గర నరేంద్ర నిల్చున్నాడు. ఒంగిన బోగన్ విల్లానుయెత్తి తాడుతో సరుగుడు చెట్టుకు కడుతున్నాడు.

"అన్నయ్యా....!"

"ఏమిటి మధూ ?"

"నేను....!" తను చేసుకున్న నిర్ణయం తెలిపింది. "నాకున్నది నువ్వే అన్నయ్యా! ఊరుకో మధూ! నాకు ఇటువంటి విషయాలేం తెలియవు. రవి అన్నను అడుగు" అన్నాడు చెల్లెలిభుజం తడుతూ. అతనివంక చూసింది. "ఈ అమాయకుడికో తెలివైన అమ్మాయి సాహ చర్యం కావాలి. లేకుంటే ఈ ప్రపంచంలో బ్రతకలేడు" అనుకుని ముందుకు సాగిపోయింది.

—

## 22

"ఇందూ! ఈ పూటలా తిరిగి వద్దాం త్వరగా తెములు."

"తెములకపోతే ఏమవుతుందో తెలియదూ? ఈ లోపున ఏ ఫోన్ కాల్ రావడం మీరు వెళ్ళిపోవడం జరుగుతుంది." చిట్టికి పనులు పురమాయించి వచ్చింది.

"సినిమాకా? షికారుకా?"

"మీ యిష్టం. మీతో రావడానికి యెటయినా యిష్టమే."

ఇరువురూ వరండాలోకి రాగానే, వాకిట్లో టాక్సీ ఆగింది. టాక్సీలో నుండి చంద్రం, మాధవీ దిగారు. ఇద్దరూ అన్నా వదినలకు నమస్కరించారు.

"ఏమిటమ్మా ఇది?"

"ఏముందన్నయ్యా! రిజిష్టరీ ఆఫీసులో ఇద్దరం వివాహం చేసుకున్నాం. నా వివాహానికి పెద్దగా నరేస్ వచ్చాడు. నీ అనుమతి, ఆధిపత్యం లేనిదే వివాహం కాకూడదన్నాడు. కాని నాన్నగారికి జడిసి నీకు చెప్పలేదు. పెద్దమ్మ లేదా?" అందరూ ఇంట్లోకి నడిచారు. తులసికోట దగ్గర జపమాల తిప్పుతున్న దుర్గాంబకు నమస్కరించి ఆశీర్వాదం పొందారు. ఆ రోజు ఆ యింట విందారగించి నూతన దంపతులు ప్రయాణం అయ్యారు.

"ధైర్యంగా నిర్ణయం చేసుకుని చంద్రాన్ని చేసుకున్నావు. అదే ధైర్యంతో జీవితం సాగించు. యెలాంటి కష్టాలలోనైనా అన్నయ్య ఉన్నాడని మరిచిపోకు" జీరబోయిన కంఠంతో పలికాడు రవి.

"ఏమిటో జగతి ఒక్కర్తివుంటే ఇలా అయ్యేనా?" కన్నీళ్ళు వత్తుకుంది పెత్తల్లి. కారు కదలిపోయింది. రవీంద్ర అశాంతిగా పచార్లు చేస్తున్నాడు. అతనిలో రేగిన తుఫాను గ్రహించి మౌనంగా ఉండిపోయింది ఇందుమతి.

చంద్రంతోపాటు నమస్కరించిన కూతుర్ని చూచి శిలలా నిలబడిపోయాడు రంగనాథం.

"నా ఈ సాహసాన్ని మన్నించండి నాన్నా!" ఆమె మాటలు అస్పష్టంగా ఉన్నాయి. దృఢనిశ్చయంతో ముందంజవేసినా, తల్లి లేనేలేదు. ఉన్న తండ్రిని దూరం చేసుకున్నానే అన్నబాధ నరనరాలలో ప్రవహించి విచలితను చేస్తోంది.

"మధూ! నీ కింత ధైర్యమెక్కడిది? వాడే....వాడే యిదంతా చేశాడు. వాడిని నాశనం చేస్తేగాని నాకు తృప్తి....శాంతి లభించవు" రంగనాథం పళ్ళు బిగుసుకున్నాయి.

"రవన్నయ్యకేం తెలియదు నాన్నా! నన్ను ఆశీర్వదించండి."

"ఛీ....నీ చదువు, సంస్కారం ఏమయ్యాయి? అనామకుడిని పెళ్ళిచేసుకుని, సిగ్గులేక ఆశీర్వదించమంటావా?" ఛీత్కారం చేశాడు.

"అవునమ్మా! తండ్రివుండగా ఇంత ధైర్యమా! ఆడపిల్లవు—" హసన్‌భాను కలుగజేసుకుంది.

"ఆడపిల్లను! ఆ సంగతి మీరు గుర్తు చేయక్కరలేదు. మీరు మా అతిధులు, ఆ సంగతి గ్రహించండి" వెటకారం చేసింది. ఆమె రంగనాథం హృదయసామ్రాజ్యానికి రాణి అని తెలుసు. లోకానికి తెలియదు. ముఖం చిట్లిస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

"మాధవీ! అతనెవరో నేను ఎరుగుదును. నా యింటి గడప తొక్కే అర్హత అతనితో విడిపోయిననాడే నీకు లభిస్తుంది. వెళ్ళిపో."

"నాన్నా—!" నరేంద్ర అడ్డువచ్చాడు.

"ఏం? దాంతోబాటే నువ్వూ వెడతావా?"

"వెళ్ళేవాడినే, నాకు పెళ్ళికాలేదుగా. మాధవి యిష్టమైనవాడిని చేసుకుంది తప్పేం ఉంది?"

"నోరుమూయ్యరా! మీకూ మీ అమ్మకే ఇష్టం వుందా? నేనూ మనిషినే. ప్రతీతండ్రిలా నా బిడ్డల భవిష్యత్ నేను తీర్చిదిద్దాలని అనుకున్నాను."

"సరే నాన్నా! అమ్మ యెలాగూ లేదు. ఉన్న నువ్వు దూరం చేస్తున్నావు. పదండి" చంద్రంవైపు తిరిగింది. మళ్ళీ జ్ఞాపకం వచ్చిందానిలా వెనుతిరిగి నరేంద్ర దగ్గరకువెళ్ళి పాదాభివందనము చేసింది. కన్నీటితో చెల్లెలిని లేవనెత్తాడు.

"నేను స్వతంత్రుడనయ్యాక నీ క్షేమం కనుక్కోవటానికి వస్తాను మధూ! అంతవరకూ దానికి అన్నీ మీరే చూడాలి చంద్రంగారూ!" అతని కనుకొలకులలో నీరు నిండగా చెల్లి చెయ్యిని బావగారిచేతిలో పెట్టాడు.

"మీరు నిశ్చింతగా ఉండండి" అని మాధవిచేయి పట్టుకునిముందుకు సాగేడు. టాక్సీలో కూర్చోగానే అతనిభుజంపై తలవాల్చి వెక్కి వెక్కి ఏడ్చింది. అతను మౌనంగా వీపు రాస్తూ ఉండిపోయాడు. మంగళ హారతితో యెదురువచ్చింది శాంతమ్మ. వంగి నమస్కరించిన దంపతులను లేవనెత్తి ఆశీర్వదించారు హనుమంతయ్యగారు.

భోజనాలు కాగానే శాంతమ్మ, మాధవిని అలంకరించింది. గదిని అలంకారం చేసింది.

"తమ్ముడు యెదురుచూస్తున్నాడుగాని వెళ్ళు. చేయిబట్టి గదిలోకి నెట్టేకాలం పోయింది" నవ్వుతూ బుగ్గను నిమిరింది. ఆమెచేతులను కళ్ళకద్దుకొని గదిలోకి వెళ్తుంటే భయం, సంతోషం ద్వంద్వయుద్ధం చేయసాగేయి. ఆమె హృదయంలో, చంద్రం ఆమెలో కొత్త అందాలుచూస్తూ మైమరచి నిలిచిపోయాడు. ఇరువురూ అలాగే నిలబడిపోయారు. చాలా సేపటికి చంద్రం తేరుకుని ఆమెముందుకు వచ్చాడు. వంగబోయింది. మధ్యలోనే ఆపి, నడిపించి తీసుకువెళ్ళాడు.

"మధూ!... మాట్లాడవూ?" అన్నాడు ఆమె కళ్ళలోకి చూస్తూ.

"మాటలు రావటం లేదండీ."



"ఆ స్థితిలో నేను ఉండాలి. మధూ! ఎప్పుడో చేసుకున్న పుణ్యం నీ రూపంలో నన్ను కనికరించింది. "ఓ....నేను స్వప్నంలోకూడా ఊహించలేదు సుమా" అన్నాడు. ఆమె నునుపు చెక్కిళ్ళకు తన గరకు చెక్కిళ్ళు తగిలితే బాధ కల్గుతుందన్నంత నెమ్మదిగా రాస్తూ.

"నేను ఊహించానా! మీలాంటి సున్నిత హృదయులు, సుశిక్షితులు లభిస్తారని. వివాహం అందమైన మలుపు. ఆ మలుపులో తప్పులేం జరిగినా జీవితాంతం బాధపడాలి."

"రాత్రంతా ఇలా ఒకరి నొకరు పొగుడుకుంటూ ఉందామా" అతను పక్కన నవ్వాడు. నవ్వులలో పువ్వులవాన కురిసినట్టు భావించి, తన మృదువైన చేతులు అతని కంఠానికి పెనవేసింది. కాలం కళ్ళెంలేని గుర్రం. వడిలిన కాడలా తన చేతులలో నిదురబోతున్న భార్యను మంచముపై పడుకోబెట్టి, సరసనే తనూ మేనువాల్చాడు. ఆనందం హృదయమంతా నిండి నిద్రకు దూరంచేసింది. జరిగింది నిజమా కలా అని ఆలోచిస్తున్నాడు. అకస్మాత్తుగా కళ్ళువిప్పాడు. భీకరాకారం! చేత కత్తిబట్టి మాధవి పైకి వంగబోయింది. చంద్రం కెవ్వున అరచి భార్యపై బోర్లాడు. ఆ ఆకారం చెయ్యి వెనక్కు తీసుకుని పారిపోయింది.

"ఏమిటండీ....ఏమిటి?" అదుర్దాగా లేచింది. మాధవికి చెప్పి ఆమెను హడలుగొట్టడం మంచిదికాదని ఏంలేదన్నాడు. కాని అతని శరీరం చెమటతో తడిసిపోయింది. దీర్ఘ శ్వాస వదిలిలేచి కూర్చున్నాడు. ఆమె లేచి చల్లని నీరుతెచ్చి యిచ్చింది. నీళ్ళుతాగి ముఖం తుడుచుకున్నాడు. లేచి ఊచలు వంచబడిన కిటికీచూసి హడలిపోయాడు. బయటకు వెళ్ళి పరిశీలించాలని ఉన్నా, మాధవి ప్రశ్నలకు సమాధానం తన దగ్గర లేదని కిటికీ మూసివచ్చాడు.

"పీడకల వచ్చిందా?"

"అవును" ఆమెను హృదయానికి హత్తుకొని కళ్ళుమూసుకున్నాడు.

## 23

పార్వతమ్మ మంచమెక్కింది. తప్పులన్నీ కడుపున పెట్టుకుని తనవాడే ననుకున్న కొడుకు వేరుకాపరం పెట్టాడు. అందరి తల్లుల్లా తనూ యెన్నో వేడుకలు జరిపి అత్తవారింటికి పంపాలనుకున్న కూతురు అన్య కులస్థుణ్ని కట్టుకొని ఊళ్లోనే కులుకులోంది. బ్లాకుమార్కెట్ చేసి ఊళ్లో ఉన్న పరువుకాస్తా పోగొట్టుకున్నారు. వీటన్నిటికీ కారణం రవీంద్రని కొన్నాళ్ళూ, చంద్రం అని మరికొన్నాళ్ళూ భ్రమపడింది. ఇప్పుడిప్పుడే ఆమె కళ్ళపొరలు తొలగిపోతున్నాయి. తమ తప్పులకు భగవంతుడు, విధి ప్రసాదించిన శిక్ష అని తెలుసుకున్నది. తమ సంతానంలో పెద్దవారి జీవితాలు దారి తప్పాయి. మిగిలినవారయినా క్షేమంగావుంటే చాలు అనుకుని ధైర్యం తెచ్చుకుని ఆహారం, మందులు పుచ్చుకుంటోంది.

"అమ్మా! నాన్నగారు మనతోటలో జనాన్ని అందరినీ పోగుజేసి ఏదో ఉపదేశిస్తున్నారు" వాసు ఆదుర్దాగా వచ్చాడు.

"ఆయనిష్టం, ఏమయినా చేసుకోనీ. నువ్వు బుద్ధిగా చదువుకో నాయనా!"

"అదికాదమ్మా! రేషన్‌షాపులు విద్యార్థులకేం సంబంధం వారికి డబ్బిచ్చి సమ్మె చేయించాలని చూస్తున్నారు" ఆమె ఆలోచనలో పడింది. పాపం అమాయకులయిన విద్యార్థులు, డబ్బు చేతిలో పడుతోంది. రెండవది బడికి యెగనామం పెట్టి ఊరుమీద తిరగవచ్చు. మంచిచెడులు తెలియవు. స్వార్థంతో వారిని ఉపయోగించుకునేవారిని అనాలి. ప్రజల్లో ఐకమత్యం వుంటే పాలకులకు ఎందుకో గిట్టదు. అందుకే సమ్మెలూ, అల్లరులూ లేవదీస్తారు.

"ఏమే ఈ పూట ఒంట్లో యెలావుంది?" ఇంట్లోకి వచ్చిన శంకరం అడిగాడు. ఆమె రెండుక్షణాలు భర్తదెస చూసి బావుందన్నట్లు తలూపింది.

"కాస్త విశ్రాంతితీసుకో. రేపు రంగయ్యబావ వస్తాడు. ఈ రోజు మంచి పిండివంటలు అవీ చేయించు."



"మంచిది."

"అలా పొడిపొడిగా మాట్లాడుతున్నావేం?"

"ఏంలేదు."

"ఎందుకులేదు? ఆ సువర్ణ చేసినపనికి ఏడ్పుకదా? దానికంతకూ మూలకారణం ఆ రవీంద్ర వెధవ, వాడి భరతం పట్టించాలి. తను చెడిపోయిందికాక మాధవిని పాడుచేసి ఆ ముదనష్టపువాడికి అంటగట్టాడు."

"ఎవరిని ఎవరు పాడుచేయగలరు లెండి. తలరాతెలా ఉంటే అలా జరుగుతుంది. రవీంద్ర ఏమన్నాడు? మన అమ్మాయిని చేసుకోనన్నాడే గాని, అన్య కులస్థుని వెంట పొమ్మన్నాడా!" అన్నది. అతను ఆశ్చర్యంతో నోరువెళ్ళబెట్టాడు. మాట్లాడేది తన భార్యేనా! మరేం మాట్లాడక పొలాలవైపు వెళ్ళాడు.

పార్వతమ్మ వంట కానిచ్చి, తల విప్పుకుంది చిక్కు తీద్దామని.

"ఇంట్లో అమ్మ ఉందా?" ఎవరిదో గొంతు కర్కశంగా వినపడింది.

"ఉంది" అన్నాడు వాసు, పార్వతమ్మ బయటికివచ్చి ఆడమూకను చూచి నోరు వెళ్ళబెట్టింది.

"ఏమ్మా నీకేనా మానమర్యాద ఉన్నది?" వారంతా దగ్గరలో వున్న "రెండు చింతల" అనే పల్లె పడతులు. ఒకసారి ద్రాక్షి తోటలోకి వస్తే చూసింది.

"అలామాట్లాడదే. నిండుప్రాణాలు తీసినా కొడుకును శపించక తన కొడుకు ఘనకార్యం చేశాడని మందిని తిట్టిన మతహార్లి" ఒక స్త్రీ ముందుకువచ్చి పార్వతమ్మ రెక్కపట్టి కుదేసింది.

"తలా నాల్గు అంటిస్తేసరి," మరొక యువతి వెంట్రుకలు పట్టి అటు యిటు ఊపింది. వాసు సహించలేక ఆవిడ చేతులు పట్టుకున్నాడు.

"మీకు బుద్ధి ఉందా? మా అమ్మను యెందు కలా కష్టపెడుతున్నారు?"

"అబ్బాయ్! మాటలు తిన్నగా రానియ్య. మీ అమ్మ నువ్వను

కున్నంత మంచిదేంకాదు. చండాలుడయిన కొడుకును కన్నది. ఊరుమీద ఆంబోతు కోడెలా పడి తిరుగుతున్నాడు. బంగారంలాంటి రాజ్యలక్ష్మమ్మ మాన ప్రాణాలు హరించాడు. ఈపారి వాడి ప్రాణం పోవడం ఖాయం."

"ఏం జరిగిందో చెప్పండి. మాకెలా తెలుస్తుందండీ?" ఒకనాడు ఒసే. ఏమే అన్న మనుష్యుల్ని ఈనాడు మన్నించవల్సివచ్చింది.

"కూలి కెళ్ళిన ప్రతి ఆడదాన్ని అవమానించటమే. ఈ పిల్లకు తల్లీ తండ్రీ లేరు. దాన్ని చెరిచి, తీయనిమాటలు చెప్పి అనుభవించాడు. అది గర్భవతి, ఏమయ్యా అంటే నాకేం తెలియ దంటాడు. ఏమమ్మా కాస్త కళ్ళు విప్పి చూడు—రత్తయ్య మనవడు అచ్చు నీ కొడుకును పోలి ఉన్నాడో లేడో."

"ఇప్పుడు నన్నేం చేయమంటారు?"

"తెలియనట్టు అడక్కండి. తప్పంతా చంద్రంబాబు నెత్తిన రుద్దినట్టు అనుకుంటున్నారేమో, అదేంకాదు. మా మొగాళ్ళవరకు అక్కర లేదు. మేమే నీ కొడుకును కొడవళ్ళతో కోసి పోగులు పెడతాము. నీ యింటికి నిప్పంటిస్తాము" పల్లెలో పేరు మోసిన రౌడీ స్త్రీ బంగారి అంటోంది. పార్వతమ్మకు భయం వేసింది. శోకమూర్తిలా నిల్చున్న అమ్మాయిని చూసింది. "యానాది సత్తిది ఏం అందము!" అనుకోగా పింది. "నిజంగా సత్తి అందగత్తే" తేరుకుంది.

"జరిగిందానికి నేను ఏం చేస్తాను? మావారితో చెప్పి వెయ్యి రూపాయలు యిప్పించనా?"

"ఆగమ్మా! ముష్టి వెయ్యి యెవడికి కావాలి? అది నీ కొడుకునే మొగుడనుకుందట. మరో మనువు ఆడదట. పదివేల రూపాయలే ఇస్తావో ఇంట్లో పెట్టుకు పోషిస్తావో తేల్చు పదండే మళ్ళీవద్దాం."

"సత్తీ! వీళ్ళింత విషంపెట్టినా పెట్టగలరు. ఏది పెట్టినా తినకు. తాదో పేడో తేల్చుకొనిరా. పదండే" బంగారమ్మ ముందుకు కదిలి తిరిగి చూసింది, "పార్వతమ్మా! నా సంగతి పూర్తిగా తెలియదు. మీ ఆయన కాపితెచ్చుకున్న పరపతి గిరపతి నన్నేం చెయ్యలేవు. జ్ఞాపకం



ఉంచుకో" అందరూ విసవిస వెళ్ళిపోయారు. సత్తి వరండాలో స్తంభానికి ఆనుకుని నిల్చుంది. పార్వతమ్మ నెత్తికి చేతులు పెట్టుకుని కూర్చుంది. బంగారం పస అందరికీ తెలిసింతే.

"ఏమయిందేం" శంకరం అడిగాడు బయటినుండివచ్చి.

"ఇంకేమవ్వాలి మన సుపుత్రుడు చేసిన పనికి ఊరివారంతా మీద పడి కొట్టబోయారు" అన్నది. అంతవరకు బిగబట్టుకున్న అవమానభారం అశ్రువుల రూపంలో బయటపడింది. వెక్కుతూ జరిగిన సంగతి చెప్పింది.

"అంతదానికి ఏడ్వెందుకే. వాళ్ళ భరతం నేను పడతానుగా?"

"మీకు తెలియదు. వాడిని చంపుతామంటున్నారు. చంపుతారటండీ" దీనంగా చూసింది. "కళ్ళారా కూతురు చేసిన ఘనకార్యం చూసి చావకుండా యెందుకు బ్రతికానా అని బాధ. ఇంకా ఏమీ చూసి భరించలేను. అ పిల్లకేదో ఏర్పాటు చేయండి, మీ పాదాలు పట్టుకుంటానండి" దీనంగా విలపించింది. శంకరం గదిలో చాలాసేపు పచార్లు చేశాడు.

"ఏమే! ఇలారా" భార్యను గదిలోకి పిలిచాడు. "దానికి పదివేలు యెవడిస్తాడు? పోషిస్తామని చెప్పు! తోటలపని దానికి బాగా తెలుసు. ఇద్దరికీ ఉపయోగకరంగా ఉంటుంది. ఏమంటావ్?" ఆమె ఏమీ అనలేదు. ఆమె చెయ్యిపట్టి ఆప్యాయంగా ఇంట్లోకి తీసుకువచ్చింది.

రోజులు గడుస్తున్నాయి. సత్తి శంకర మూహించినట్లే అతి చాకచక్యంతో పొలంపనులు నిర్వహిస్తుంది. సత్తిని రెండవ కోడలిగా అంగీకరించాడన్న వార్త క్షణంలో ఊరంతా పాక్కింది. నాగు పెళ్ళాము అత్తమామలను నానా మాటలని అలక సాగించింది. ఆమె మాటలకు చేతలకు విలువ యివ్వడం ఏనాడో మరిచిపోయాడు నాగు,

ఘనంగా స్వాగతమిచ్చారు రంగనాథానికి హసన్, భానుకు.

"నేనేమి క్రొత్తవాడినా శంకరం? ఇదంతా దేనికి?"

"ఏదో నా సంతోషంకోసం" ఉపాహారాలు అయ్యాక, కుటుంబ విషయాలలోకి దిగారు.

"వాడు ఊళ్ళో ఉన్నంతవరకు ఏపనీ చెయ్యలేను శంకరం. వచ్చే

ఎలెక్షన్‌లో నిలబడాలంటే బోలెడు డబ్బు కావాలి. అదికాక జైలుకు వెళ్ళాను కాబట్టి మరో యాభై వేలు అదనంగా కావాలి."

"డబ్బుకేం కొరవ రంగనాథం? కోదండం విడుదల కాలేదూ?"

"అయ్యాడు. ఈ రవీంద్రగాడు వాడిపై ప్రత్యేకమయిన కాపలా ఏర్పాట్లు చేశాడు. ఊపిరి సలపటంలేదు."

"ఈమాత్రానికే బెంబేలు పడితే యెలాబావా? మా ఊరి హెడ్ మాష్టరు తనే ఓ ఆదర్శప్రాయుడన్న పోజుపెట్టాడు, దారి చూపాం. చంద్రంగారు ఊరిని ఉద్ధరిస్తానంటే ఊళ్ళో ఇల్లుకూడా లేకుండా సాగనంపాము. ఇంకా ఎందరో. యమలోకమా, శ్రీకృష్ణ జన్మస్థానమా తేల్చి నిమిషాలమీద చేర్పించేద్దాము."

"నిజమండి! వాడి పెళ్ళాం ఉందే యెంతబాగా నటించి మా బ్రతుకులు బజారుపాలు చేసింది! దాన్ని హైద్రాబాద్ మెహంధీలోకి పంపాలి." హసన్‌ఖాను పళ్ళు పట పట లాడించింది.

"అన్నీ తీరుతాయి. నా కూతురిలా కావడానికి, మాధవి ఆ అనామకుడిని చేసుకోవడానికి అంతా వాడే కారణం. వాడిని నాశనం చెయ్యందే నిద్రపోం" వారు గూడుపుఠాణీ జరుపుతుంటే పార్వతమ్మ గుండె కుత కుత లాడసాగింది.

## 24

తలుపులు బాదిన చప్పుడు విపరీతంగా వినిపిస్తోంది. బద్ధకంగా, ఆవులించి, తనపైనున్న భర్త చేయిని ప్రక్కకుపెట్టి లేచి క్రిందికివచ్చింది ఇందుమతి. హాల్లోని లైటు వేసి టైమ్ చూసింది. నాల్గు గంటలు తెల్లవార వచ్చింది అనుకుని తలుపులు తీసింది. ఆదుర్దాగా వచ్చింది పార్వతమ్మ.

"మీరా!" అనగల్గింది ఇందుమతి.

"అమ్మాయ్! ఇందుమతీ రెండు రోజుల్లో ... పదిమంది గుండాల్ని



హైద్రాబాదునుండి వస్తున్నారమ్మా. రవీంద్రబాబు యెక్కడ కనిపించినా చంపాలని వారి ప్లాను" ఒగరుస్తూ చెప్పింది.

"ఎవరి ప్లానండీ?"

"అదే ఆ రంగనాథం వాడుంచుకున్న దుష్టురాలిది. వారికి మా ఆయన మద్దతుంది."

"బావుందండీ! ఆయన ప్లాను వేయటము మీరు బయట పెట్టటమూనా?"

"నామాట నమ్మతల్లీ. ఒకప్పుడు అజ్ఞానంచేత దూషించాను. నేడు నా కళ్ళ పొరలు పూర్తిగా తొలగిపోయాయి. రవీంద్రను యెలాగయినా రక్షించుకో" వెళ్ళటానికి వెనుతిరిగింది.

"ఆగండి! ఇంతరాత్రి వచ్చారు, అత్తయ్యతో మాట్లాడి వెళ్ళండి."

"వద్దమ్మా! నేను వెళ్ళిపోవాలి. నీ క్షేమం కోరేదాన్ని అని గుర్తుంచుకుంటే చాలు."

"ఎంతమాట!" గుమ్మంవరకు సాగనంపి వచ్చింది. ఆమె చీకటిలో కల్సిపోయాక రాలిన రెండు అశ్రు బిందులు ఒత్తుకుంది. ఆలోచిస్తూ పైకి వెళ్ళింది అలసటగా నిద్రపోతున్న భర్తను చూసి నిట్టూర్చింది. వాళ్ళ బారినుండి అతన్ని ఎలా రక్షించుకోవాలో తెలియలేదు. అతనివంక తదేకంగా చూస్తూ కూర్చుంది.

బెడ్ టీ తీసుకుని వచ్చింది. రవీంద్ర మత్తుగా కళ్ళువిప్పి టీ త్రాగాడు. ఆమె వెళ్ళి చేరువలో కూర్చుంది.

"ఈ పూట ఏదో విశేషముందే" చిన్నగా నవ్వాడు.

"మీరు ఏడున్నరవరకు పడకమీద ఉండటమే పెద్ద విశేషం."

"అయితే త్వరగా వెళ్ళిపోవాలన్నమాట!"

"అవును" చురుక్కున చూసింది. "మీకేం హాయిగా వెళ్ళి పనులు చేస్తుంటే ఏమీ తెలియదు. నేను యింట్లో కూర్చుంటాను. తోచక ఛావాలి" అన్నది బుంగమూతి పెడుతూ.

"నేను నవ్వుతూ అంటే. నువ్వు దాన్ని సీరియస్‌గా తీసుకుంటే ఎలా?" ఆమె చెయ్యిపట్టి దగ్గరకు లాక్కున్నాడు.

"పెళ్ళి అయిన కొద్దిరోజులు మీ సమక్షంలో గడపాలని యెంతో ఉబలాటపడ్డాను. ఏముంది కేసులూ, తిరుగుళ్ళూ ఇప్పుడు తెలుస్తుంది. ఇల్లాలయి ఉండేకంటే ప్రియురాలయి ఉంటే మేలని" బుంగమూతి పెట్టింది.

"క్రొత్తగా వుందే ధోరణి. ఇందూ! నీ సుఖ సంతోషాలకంటె నాకు కావల్సిందేంలేదు, తెలియక నిర్లక్ష్యం చేస్తే క్షమించు. పది రోజుల తరువాత పని అంతగా వుండదు. ఎటన్నా తిరిగి వద్దాం." అతని మాటలు వింటూ సంతోషంగా తలాడించింది.

"అదేం కుదరదు. మీరు కల్పించుకుంటే తప్పక తీరిక దొరుకుతుంది. నాకు కాశ్మీర్ చూడాలని ఉందండీ! రేపే వెళ్దాం."

"రేపా! ఇంత తొందరగానా?"

"అవును, తరువాత నేనురాను" లేచి అతని కళ్ళల్లో కళ్ళు పెట్టి ప్రేమగా గుసిసింది. "ఏమండీ! మిమ్మల్ని ఈ ఒక్కసారి కోర్కె తీర్చమని వేడుకుంటున్నాను."

"అంతలా ప్రాధేయపడాలా? ఇప్పుడే ఏర్ టికెట్స్ బుక్ చేయిస్తాను" ఆమె నుదుపైన చెక్కిళ్ళు తన అధరాలతో స్పృశించాడు.

"మీ దెంత మంచి హృదయమండీ!"

"అలాగా....నాకు తెలియదుసుమా!" నవ్వుతూ లేచాడు. కొడుకు, కోడలి విహారవార్త విని దుర్గాంబగారు చాలా సంతోషించారు! ఆరోజు మధ్యాహ్నమే ప్లేన్ ఎక్కారు. పార్వతమ్మ వచ్చిన విషయం చెప్పాలా, వద్దా అని చాలాసేపు ఆలోచించి, చెప్పకపోవటమే మంచిదని ఊరుకున్నది.

పదిరోజులకు రవీంద్ర తిరిగి వచ్చేసరికి ఓ మారుమూల ప్రదేశానికి ట్రాన్స్‌ఫర్ అయినట్టు ఆర్డర్స్ వచ్చాయి.

"ఇది యెవరో వారి పరపతి ఉపయోగించి చేయించారు. మిష్టర్



రవీంద్రా! మిమ్మల్ని స్టాఫ్, స్థానిక ప్రజలు ఎంతో గౌరవిస్తారు" పై అధికారి మాటలకు నవ్వుకున్నాడు.

"ఉద్యోగమన్నాక ఊళ్ళు తిరక్క తప్పుతుందా సర్!"

"తప్పదనుకో, ఛ! ఛ! సిన్సియర్ వర్కర్‌కి, న్యాయానికి రోజులు లేవోయ్. స్వాతంత్ర్యం వచ్చాక మనం సాధించింది ఏమన్నా ఉంటే స్వార్థం, అవినీతి, లంచగొండితనమోయ్! ఐ యామ్ సోసారీ!" రవీంద్ర యింటికి వచ్చి ఈ విషయం చెప్పాడు.

"చేస్తే చేశారులే. ఆ ఉద్యోగం లేకుంటే బ్రతకమా ఏమిటి? రిజైన్ చేయి. పాడు గొడవలు." దుర్గాంబ తేలికగా నిట్టూర్చారు.

బావుందమ్మా! ఎలుకలతో బాధని యిల్లు కాల్చుకుంటామా? మీరు ఇక్కడే ఉంటండి? నేను వెళ్తాను. వీలునుబట్టి నేను యిక్కడికి రావటమో, మీరు అక్కడికి రావటమో జరుగుతుంది."

"నీవే యిక్కడికి రావాలిరా! మేం రావటం కుదరదు. అమ్మాయి ఒట్టిమనిషి కూడా కాదు." ముసి ముసిగా నవ్విందామె. క్షణం అర్థం కానట్టు చూసి తరువాత నవ్వేశాడు.

"అయితే నీ దృష్టి నాపైనుండి మరోదిశకు మళ్ళుతుందన్నమాట. మా మాధవికూడా ఉత్తరం రాసిందమ్మా! ఒకసారి చూసి వెళ్ళమని వారిని చూసి వెళ్ళిపోతాను."

"జాగ్రత్తగా వెళ్ళు నాయనా!" అతను పైకి వెళ్ళాడు. సామాన్లు సర్దుతూ కనిపించింది ఇందుమతి,

"ఏయ్ దొంగబుద్ధులు యెప్పుడు నేర్చావు? ఇలా రా! నాతో యెందుకు చెప్పలేదు?" ఆమె చుబుకం పైకి లేపాడు, సిగ్గుతో అరుణిమ దాల్చిన బుగ్గలకు బదులు, అశ్రుబిందువులతో తడిసిన బుగ్గలు కనిపించాయి.

"ఏమిటిది ఇందూ? ఏం జరిగింది?"

"మీకు దూరంగా ఉండలేనండీ! నేను వస్తాను."

"అదా పిచ్చిదానిలా చేయకు. ఈ స్థితిలో ఈ మారుమూల ప్రదేశానికి రావటం ఏం బావుండలేదు. అమ్మ ఒంటిగా యెలా ఉంటారు ఇట్టింటికి వెళ్ళావనుకో!" అతనికి నచ్చచెప్పి లాభంలేదని తెలిసిపోయింది. అ సాయంత్రం అ తగారి దగ్గరకెళ్ళి జరిగినవిషయాలు క్లుప్తంగా చెప్పింది.

"ఆయన ఒంటరిగా వెళ్తే పిచ్చిపట్టినట్లు డ్యూటీ అంటూ తిరిగి ఇల్లు పట్టడు. వారే ప్రణాళిక చేసుకునో అక్కడికి ట్రాన్స్‌పర్ చేయించారు, మీరుకూడా రండి అందరం వెళ్దాం."

అ మాట మొదటే చెప్పలేదేమిటే? ఎంతకు తెగించారు? నేను ఈ ఇల్లు విడచి యెక్కడికి రాను. మీరువెళ్ళండి.. అబ్బాయిని జాగ్రత్తగా చూసుకో, భగవంతుని ఉనికి నిజమైతే వాడికే ఆపదా రాదు, వెళ్ళి రండమ్మా" కోడలి తల నిమిరింది.

రెండవరోజు తమకు కావల్సిన సామాన్లు తీసుకుని మారుమూల తాలూకాకి వెళ్ళిపోయారు. చిట్టిని, గౌరిని ఇంటికి కాపలా పెట్టారు. పెద్దావిడను జాగ్రత్తగా చూడమని మరీ మరీ చెప్పారు – బయలుదేరుతుండగా చంద్రం మాధవి వచ్చారు.

"ఏమిటది అన్నయ్యా?" లోషంగా అడిగింది.

"ఏముందమ్మా నిజాయితీకి ప్రతిఫలం" పేలవంగా నవ్వాడు రవీంద్ర.

"అలా అంటే కాదు, ఏ కారణంచేత ట్రాన్స్‌ఫర్ చేశాదో అడగాలి.

"ఎవరిని అడగాలమ్మా? నాకంటే వెనకా, ముందు ఆస్తి పాస్తులున్నాయి, అడిగి యింట్లో కూర్చోగలను. నా లాంటి వారే అందరు కాదుగా, జీవితం వెళ్ళమారే దెలా? ఒకరు అవినీతి పరులయితే వేలెత్తి చూపించవచ్చు, అందరూ అలాంటివారే. ఇప్పుడేం అయిందని జస్ట్ చేంజ్ అంతే" నవ్వాడు.

"ఏది ఏమయినా, మీరు ఎక్కడున్నా నీతి నిజాయితీగా బ్రతుకుతూ నాలాంటి బీద ప్రజలను ఆదుకుంటారనే తలుస్తాను."



"భలేవాడివోయ్ చంద్రం! నీవా బీదవాడివి. నాలాంటివాడిని కొనగలవు. కొన్ని ఆధారాలు సేకరించకలిగితే నీకు సంతోషం కల్గించే వర్తమానం పంపుతాలే. చెల్లాయీ అమ్మను వచ్చి చూస్తుండు. నరేన్ రాలేదేమిటి?" "వాడికి ఫైనలియర్ పరీక్షలుగా, పుస్తకాలతో కుస్తీ పడుతున్నాడు. ఏమమ్మా వదినా! కిట్నాల కాశించి కొడుకుని కనేవు. కూతురయితే చక్కగా లక్ష్మిలా."

"అబ్బో! కొడుకు లేనేలేడు కూతుర్ని కనమంటుంది ఆశ." ఇందుమతి హాస్యం చేయగా అందరూ నవ్వారు, జీపు కదిలిపోయింది. ఊరికి దూరంగా బాగా చెప్పాలంటే చిట్టడవిలో ఉంది రవీంద్ర కిచ్చిన క్వార్టరు. అది చూడగానే ఇందుమతి గుండె కొట్టుకోసాగింది. ఆమె భావలను పసికట్టినట్టే అతను కామెంట్ చేశాడు.

"ఏమిటోయ్ వీరనారీమణీ! ఒణుకు పట్టుకొస్తోంది?"

"లేదే" అన్నదే కాని గుబులుగానేఉంది. మనసులో, జవాన్లుంటారనే ధైర్యంతో సామాన్లన్నీ సర్దుకుంది. రవీంద్రకు మరీ తీరికలేకుండాపోయింది, ఒక్కోసారి ఉదయం అయిదింటికి వెళ్ళితే రాత్రి పదకొండు గంటలకు వచ్చేవాడు. ట్రాన్సిస్టర్, పుస్తకాలే తోడు అయ్యేవి. అతనితో తన కష్ట నిష్ఠూరాలు చెప్పుకోనుకూడా వీలులేదు. అలసి వచ్చిన మనిషిని ఇంకేం అనగలదు?

"ఒంటరిగా యెలా ఉంటున్నావో ఇందూ! ఇక్కడ పరిస్థితి మరీ హీనంగా ఉంది. అర్థం చేసుకుంటావు కదూ." అతను అలా అన్నప్పుడు అతని కోసం ఏమయినా చేయాలనిపించేది. అతన్ని వేధించాలన్న తలంపే వచ్చేది కాదు. అలా కాలం గడిచిపోతోంది.

## 25

ఇందుమతి భారంగా! నెమ్మదిగా తిరుగుతుంటే రవీంద్రకు స్త్రీ జాతిపైనే జాలి పుట్టుకువచ్చింది. తనంత మూర్ఖుడెవడూ లేడు అనుకున్నాడు. పాపం ఆమెచేత అన్ని పనులూ చేయిస్తాడు.

"ఇందూ...." ఓ గావుకేక పెట్టాడు.

"ఏమిటండీ?" హడలిపోతూ వచ్చింది.

"ఇకనుండి నువ్వు పనులు చెయ్యొద్దు."

"అంత వేడిగా పిలిచి, ఇంత చల్లని కబురు చెబుతున్నారా."

"నీ కలాగే కన్పిస్తుంది. రేపే అమ్మ దగ్గర కెళ్ళిపో."

"ఈ పూటేం పని లేనట్టుంది" ఫక్కున నవ్వేసింది.

"రేపు నిన్ను అమ్మ దగ్గరకు పంపించాకనే పని ముట్టుకుంటానోయ్."

"ధన్యులం, కాఫీ కలిపి యిచ్చింది. అప్పుడే ఒక జవాను వచ్చి చీటీ అందజేశాడు. అతను ఆత్రంగా అది చదివి చిన్నగా నవ్వుకున్నాడు.

"నేను రెడీయేనని చెప్పు" అతన్ని పంపివేశాడు. భార్యతో కబుర్లు చెబుతూ ఎనిమిది గంటలవరకు గడిపాడు, భోజనాలు కాగానే రవీంద్ర డ్రస్సు వేసుకున్నాడు.

"ఇంత రాత్రిపూట యెక్కడికండీ?"

"ఇందూ! ఇన్నాళ్ళకి ఒక పని సాధించగలిగాం, కలకత్తా నుండి కేరళ వరకు దొంగతనాలు చేస్తూ, బీదలకు సాయం చేస్తున్నట్టు చెలామణీ అవుతున్న నారాయణసింహ స్థావరం కనిపెట్టారుట. వలవేసి పట్టుకోబోతున్నాము...." అతని మాటలు వింటూ గాలికి అల్లాడే ఆకులా అల్లాడిపోయింది.

"నారాయణసింహా?" ఆమె గొంతు ఆమెకే గీరగా వినిపించింది.

"అతనిపేరు వింటేనే అంత భయపడిపోతున్నావే .... అవును నువ్వు మొదట అతని పేరువిని స్పృహ తప్పినప్పుడే కదూ అమ్మ చూసింది."

"అం ..." సుడిగాలిలా వచ్చి భర్త హృదయంలో తల దాచుకుంది.

"ఈరోజు మీరు మాత్రం వెళ్ళొద్దండీ" అతన్ని గట్టిగా పట్టుకుంది.



"ఇందూ! మతిపోయిందా? ఎన్నడయినా యిలా చేశావా? యెందుకింత బేలతనం" మృదువుగా ఆమె బంధం సడలించాలనిచూశాడు.

"బేలతనం కాదండీ, నా భావసంఘర్షణ మీ కర్థంకాదు. ఈపూట నేను చెప్పేది వినాలి" అంది.

"ప్రామిస్! రేపు అంతా వింటాను. ఇప్పుడు ఆలస్యంచేస్తే విచారించాలి."

"నన్నీ స్థితిలో ఒంటరిగా వదలిపోతారా?"

జంటగా నీ పొట్టలో బాబున్నాడుగా. నన్ను అడ్డుపెట్టకు. తలెత్తి చూసింది అతని కండ్లల్లో కార్యదీక్షతప్ప మరో భావంలేదు. తను ఆపడం వృథా అనుకుంది. అతన్ని వదిలి దూరం జరిగింది "సరే! వెళ్ళిరండి. క్షేమంగారండి," అన్నది.

"గుడ్. అలాఉండాలి ఏది నవ్వుతూపంపు. నా ఆయుధం అందివ్వు."

"అలాగే." బలవంతంగా చిరునవ్వు ముఖానికి పులుముకొని డ్రాయరు తీసి అతని పిస్టల్ యిచ్చింది. అది బెల్‌లో దాచి భుజాలు పట్టి దగ్గరగా లాక్కున్నాడు.

"ఇందూ! ఎవరూ సాధించలేని పని నీ భర్త సాధిస్తున్నాడంటే నీకు గర్వంకదూ!" బుగ్గలు మీటి బయటకు వెళ్ళిపోయాడు అసహాయంగా అలాగే తలుపులు పట్టుకుని నిల్చున్నది. యెంతసేపుందో. ఎదురుగా అలికిడి వినిపించగానే కెవ్వున అరవబోయి. ఆపుకుని ఆగంతకుని చేతులలో వాలిపోయింది. అతను రెండుచేతులా ఆమెను యెత్తి ఇంట్లోకి తెచ్చి తలపులు వేశాడు. మాసినగడ్డంతో భయంకరంగా కనిపించాడు. అశ్రుపూరిత నేత్రాలతో అతన్ని చూస్తూ ఉండిపోయింది.

* * * *

చేతికున్న రేడియం వాచీ చూసుకున్నాడు. రెండుదాటింది. ఆ రోజు తమకాపలా వృథా అని గ్రహించాడు రవీంద్ర. ఎక్కడో నైట్‌స్కూల్లో

నడుస్తూంది. అక్కడ సమావేశం అన్నారు. అలాంటి సూచనలేంకన్పించ లేదు. వెయ్యిగజాల స్థలలో నాల్గుపాక లున్నాయి. చుట్టూకంచె, అందు లోకి చిన్నజంతువు ప్రవేశించినా కన్పిస్తుంది. నెమ్మదిగా పొదలలోనుండి బయటకు వచ్చి, రెండుసార్లు చప్పట్లు కొట్టాడు. చుట్టుప్రక్కలున్న నల్గురు జవాన్లు వచ్చారు.

"మీలో యిద్దరుండి, ఆశ్రమంలోకి క్రొత్తవారెవరొచ్చినా నాకు కబురు చెయ్యండి." త్వరగా యింటిముఖం పట్టాడు. భార్య ఒంటరి దనుకుంటే మనసు చలించింది. ఎన్నడూ లేంది ఇందు కంట తడిపెట్టింది. "ఛీ! అనుకున్న పనిచేయలేక పోయాను." విసుగ్గా నడకవేగం హెచ్చించాడు. అతనికాళ్ళు ఇంటిముందరి గుమ్మం దగ్గర ఆగిపోయాయి లోపలి నుండి ఇరువురు మాట్లాడినట్లు వినిపిస్తుంది. అందులో ఒకటి మొగ గొంతు. అతను సందేహంగా కిటికీవైపు నడిచాడు. లోపలి దృశ్యం చూడగానే అతని రక్తం వేడెక్కింది. శరీరం కంపించిపోయింది, గుడ్డిగా వెలిగే లాంతరు వెలుతురులో అపరిచితుని భుజంపై వ్రాలి దుఃఖిస్తోంది.

"ఊర్కో ఇందూ! నువ్వు అదృష్టవంతురాలివి, రవీంద్రలాంటి భర్త దొరకటం మాటలా ?"

"అది నిజమే. 'మీరిలా బ్రతుకుతున్నారంటే నేనెలా శాంతంగా, సంతోషంగా ఉండగలను ? ఒక్కసారయినా ఆలోచించారా? వెళ్ళరండి. వారు ఏ క్షణంలోనైనా రావచ్చు." ఇందు ముఖం స్పష్టంగా కనిపిస్తోంది, అతనిముఖం కన్పించటంలేదు. రెండుచేతులా ఆమె ముఖంతీసుకుని అపురూపంగా ముద్దుపెట్టుకున్నాడు. రవీంద్ర సహనం నశించింది. క్రూరంగా తలుపును ఒక్కతన్ను తన్నాడు అంతే. తలుపులు విరిగిపోయాయి.

"ఛీ !....పాపిష్టిదానా చావు" జేబులోని పిస్టల్ పేల్చాడు. కెవ్వున కేకవేసింది ఇందుమతి. రెప్పపాటులో అడ్డంగా నిల్చున్న ఆగంతకుని. హృదయం చీల్చింది గుండు. అది చూడగానే రవీంద్ర ఆవేశం చల్లారింది. దీపపు కాంతిలో అతని ముఖం స్పష్టంగా కనిపించింది.

"ఎంతపని జరిగింది నాన్నా !" అతని ఆసరాగా నిల్చింది ఇందు.



'నాన్నా !' రవీంద్ర కనుబొమ్మలు ముడివడినాయి. జేబులో ఫోటో తీసి ఒకసారి చూశాడు.

"నారాయణసింహా" అతని పెదవులు కదిలాయి.

"అవునుబాబూ? నారాయణ సింహను....కాదు సత్యనారాయణను"

"రంగనాథంగారి భాగస్థులు సత్యనారాయణా ?"

"అవును బాబూ! మీకెలా తెలుసు ?" నిలబడలేక కూలబడినాడు.

"ఏమిటండీ ! తరువాత విచారించి, నాకే శిక్షైనా విధించండి. మొదట డాక్టరును పిలవండి. మీ పాదాలు పట్టుకుంటాను .... ఊ ...." వెక్కి వెక్కి ఏడుస్తూ దీనంగా ప్రార్థించింది ఇందుమతి. రవీంద్ర వెను తిరిగి మోటార్ బైక్ దగ్గరకు పరుగెత్తాడు.

రెండురోజులు గడిచాయి. జిల్లా హెడ్ క్వార్టర్సులోని పెద్ద ఆస్పత్రిలో స్పెషల్ రూమ్‌లో ఉన్నాడు సత్యనారాయణ. మూర్తీభవించిన శోకదేవతలా తలవద్ద కూర్చుంది ఇందు. దోషిలా దూరంగా నిల్చుని కిటికిలోనుండి బయటకు చూస్తున్నాడు రవీంద్ర. సత్యనారాయణ కళ్ళు విప్పి కూతురివంక చూశాడు.

"అమ్మా .... ఇందూ...." ప్రేమగా ఆమె చేతులు తీసి హృదయంపై పెట్టుకున్నాడు.

"నాన్నా!...." కంఠం వణికింది.

"తప్పమ్మా! అల్లుడి నిలా పిలువు ..." అతనిముఖం ప్రశాంతంగా ఉంది. రవీంద్రే దగ్గరగా వచ్చాడు.

"ఇలా కూర్చోనాయనా! గదిలోకి యెవరూరారుగా."

"నా అనుమతి లేనిదే రారండి!" అతని మంచం దగ్గరకు స్టూల్ లాక్కుని కూర్చున్నాడు.

"బాబూ! ఒకప్పుడు అందరిలా నేనూ మనిషిలా బ్రతికాను...."

"ఉండిండి డాక్టరును పిలుస్తాను."

"వద్దు బాబూవద్దు! ఈ అమూల్యమైన క్షణాలు వృథాపోరాదు'

నేను, రంగనాథం కలిసి ధాన్యం వ్యాపారం జేసేవారం. అప్పుడే తెల్సిపోయింది అతను నీతిమాలినవాడని. తెలివిగా బయటపడాలను కుంటుండగానే అనర్థం జరిగిపోయింది, నా ఇల్లాలు అతని కామవాంఛకు బలి అయింది. ఆత్మహత్య చేసుకుంది. ఆవేశంలో అతడ్ని చంపటానికి వెళ్ళితే మీ పిన్ని జగదాంబ పతిభిక్ష నర్థించింది.... అతను చాలా దీనంగా పాదాలంటి క్షమార్పణ కోరాడు—అ—" ఇందు రెండుచంచాల నీళ్ళు అతని నోటిలో పోసింది.

"నమ్మాను, గుట్టుమట్టు తెల్సిన గుమాస్తాని చంపి ఆనేరం నానెత్తిన త్రోశాడు. చెయ్యనీ తప్పుకు శిక్షపడింది. నా బిడ్డలు అనాధలుగా మారిపోయారు. జైల్లో కూర్చుని గంటల తరబడి ఆలోచించాను. నాజతకు ఉన్నతను గజదొంగ. ఇరువురంకలిసి తప్పించుకున్నాం. ఎలా తప్పించుకున్నామో చెబితే మీకు కోపంరావచ్చు. పోలీసులకు లంచం పెడతామని చెప్పి-పెట్టాంకూడాను."

"బయటికీవచ్చి దొంగతనాలు ప్రారంభించారా?"

"నా ప్రణాళిక రంగనాథాన్ని తుదముట్టించి కక్షతీర్చుకోవాలని. నాతోపాటు బయటికి వచ్చిన నేస్తం వారించాడు. నా పిల్లల భవిష్యత్ పాడుచెయ్యొద్దని, ఆర్థికబలం చేకూరాలని, అలాగే కక్షతీర్చుకోమన్నాడు. నా బిడ్డల్ని తీసుకుని ఈ తెల్సిన ప్రజలకు దూరంగా పారిపోదామని బయలుదేరాము. దారిలో నా కొడుకును పోగొట్టుకున్నాను. వెతకటానికి టైమ్ లేకపోయింది. అప్పటికే మాఫోటోలు పేపర్లోపడ్డాయి-పట్టియిచ్చిన వారికి బహుమతి యిస్తామంటూ. పాపను తీసుకుని పారిపోయాను. దొంగగా, గజదొంగగా మారిపోయాను. నా జీవితం యెలాగూ పాడయిందని తెలుసు. పాపను హాస్టల్లో ఉంచి చదివించాను. ఆ పాపే ఇందు."

"చంద్రానికి సహాయం చేసింది. నాకు బహుమతులు పంపింది మీరే నన్నమాట,"

"అవును బాబూ! తన చదువు పూర్తిచేసి నా వెంటబడి వచ్చినప్పుడు నా జీవితం చూసిన ఇందు ఎడ్చింది, మొత్తుకుంది. తను ఉద్యోగంచేసి నన్ను పోషిస్తానన్నది. నా డబ్బు తనకక్కర లేదన్నది. ఆమెను



తీసుకుని హైద్రాబాద్ బయలుదేరాను, పోలీసులు పసిగట్టారు. బండిలో నుండి దూకి వెళ్ళిపోయాను. ఇందు మీ ఆశ్రయంలో క్షేమంగా ఉందని తెలిసేవరకు కుమిలిపోయాను. ఉత్తరం రాయాలని అనుకునే వాడిని. మీ చేతుల్లోపడితే ప్రమాదమని నిగ్రహించుకున్నాను. నా మకాం ఇటే మార్చి. బీద సాదలకు సహాయం చెయ్యగా మిగిలిన డబ్బుతో షేర్లు కొన్నాను. వ్యవసాయపు పరికరాలతో కొట్టు పెట్టాను. అప్పటినుండి చంద్రం జ్ఞాపకం వచ్చేవాడు. అప్పుడే ఓ హత్యకేసు పేపర్లోపడింది. హంతకుడు తన బాల్యం గురించి యిచ్చిన స్టేట్ మెంట్ చదవగానే, నా ఆనందానికి హద్దు లేకపోయింది. డబ్బు చిల్లపెంకుల్లా చిమ్మి చంద్రాన్ని కలుసుకున్నాను. అతని తండ్రిని అడిగాను. నా కొడుకుకే... నా చిట్టి తండ్రేనని తేలింది. ఆరోజు....ఆరోజు...."

"నెమ్మదిగా మాట్లాడండి నాన్నా!" కళ్ళు ఒత్తుకుంటూ హెచ్చరించింది ఇందు.

"అతని పోలికలనుబట్టి మేము అనుమానించాము! అతను ఇందు మతి తోబుట్టువని ఆరాలుతీస్తున్నాం."

"నా కొడుకు నా బద్ధవిరోధి కూతుర్ని పెళ్ళిచేసుకున్నాడని తెల్సిన రోజు నా రక్తం మసిలిపోయింది. అతనికూతుర్నిచంపి కానుకగా పంపుదామని చంద్రం పడకగదిలోకి ప్రవేశించాను. చంద్రం తన ప్రాణాన్ని భార్యప్రాణాలకు అడ్డుపెట్టాడు. ఆ క్షణం వెనక్కి-తిరిగి వచ్చాను. మరుక్షణమే నా వివేకం మేల్కొన్నది."

"మాధవిని చంపాలని ప్రయత్నంచేశారా?—ఏంతపని చేశారు నాన్నా!" భయంగా చూసింది.

"నీకు తెలియదు ఇందూ—పగ అంటే ఏమిటో, గతంనాస్తి—నా కిప్పుడు యెవరిమీదా కక్షలు, పగలు లేవు ఒకేఒక కోరికుండేది. మీరిద్దరూ కలకలలాడుతూ కాపరాలుచేసుకుంటే చూడాలని. అమ్మా. ఇందూ! నీవు నాన్నా! అంటే ఒక్కసారి వినాలని—అందుకే ఆ రాత్రివచ్చాను."

రవీంద్ర లేచి బయటికి నడిచాడు.

"బాబూ!...."

"ఏమిటండీ?"

"అసహ్యంగా ఉందా?"

"అదేంకాదు. చంద్రానికి టెలిగ్రామ్ యిస్తాను."

"ఒక్కమాట —" రవీంద్ర దగ్గరగా వచ్చాడు.

"ఈ కథంతా మరిచిపో నాయనా! నేను నేరస్థుడిని. నీవు పోలీసువి. అంటే నన్ను పట్టుకోలేక కాల్చావు. కాపేపుంటే స్టేట్‌మెంట్ ఇవ్వాలిగా"

"ఇది చాలా అన్యాయం"

"ఎవరికి. బాబూ! ఈ ఒక్క కోరికా మన్నించు, ప్రభుత్వం ఏ శిక్ష విధించినా సంతోషంగా స్వీకరిస్తాను. మీరు పిల్లా. పాపలతో చల్లగా ఉంటే చూచి ఆనందిస్తాను. జవాబుచెప్పక అతను వెళ్ళిపోయాడు.

సత్యనారాయణ స్టేట్‌మెంటు పూర్తి అయింది. అధికారులు, డాక్టర్లూ బయటికి వచ్చారు.

"మీరు మరీ అంతగా బాధపడకూడదు మిస్టర్ రవీంద్రా! వెళ్ళి విశ్రాంతి తీసుకోండి. మీ మిసెస్‌ను యెందుకు తీసుకువచ్చారు?"

"ఆమె — ఆమె భయపడింది సార్! క్వార్టర్స్‌లో ఒంటరిగా ఉండలేక."

"ఈ స్థితిలో అలా తిప్పడం మంచిదికాదు. ఊరు పంపండి." సలహాయిచ్చి వెళ్ళిపోయారు అధికారులు రవీంద్రకు తమ మధ్యనున్న బాంధవ్యం దాయటం చాలాకష్టంగా ఉంది. రాత్రి ఎనిమిదిదాటింది. ఆస్పత్రి కాంపౌండులో తిరుగుతున్నాడు. అతన్ని రకరకాల ఆలోచనలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అంతా కథలా కనిపిస్తూంది.



"ఏమండీ —" ప్రక్కకు తిరిగాడు. భార్య నిలబడివుంది. అతని మౌనం ఆమెను మరీ కృంగదీసింది.

"నా కెప్పుడూ నా జీవితంలోని రహస్యాలు దాచాలనిలేదు. గుండెల్లో మోస్తున్న బరువును మీతో చెప్పుకొని తేలికపడాలని యెన్నోసార్లు అనుకున్నాను. మీరు సహృదయులు. గతం అప్రస్తుతమని నన్ను స్వీకరించారు."

"ఇందులో నేను చూసిన సహృదయత ఏంలేదు. వెళ్ళి విశ్రాంతి తీసుకో... ఇప్పుడు నా బుర్ర మొద్దుబారిపోయింది."

"అందుకే దయచేసి మనసాపురమొక పీడకలగా మరిచిపోండి. మీతో గడిపినకాలం మధురానుభూతిగా నా హృదయంలోనిలుపుకుంటాను మీకు నానుండి యెలాంటి ఆపదరానిచోటుకు వెళ్తాను"....ఆమె మాటలు పూర్తికాకమునుపే ఆమె రెండుచెంపలు ఛెళ్ళుమన్నాయి.

"ఎంత ధైర్యం నీకు...." అతను కోపంతో బుసలుకొడుతున్నాడు.

"వివాహం. సంసారమంతే బొమ్మలాట అనుకున్నావా? నా అనుమతి లేనిదే ఆ గది విడిచిరావద్దు" ఆజ్ఞాపించినట్టే అని వెళ్ళిపోయాడు. ఏమీ అర్థంకానిదానిలా కాసేపు చీకటిని తీర్చుకునిచూచి గదిలోకినడిచింది.

అర్థరాత్రి చంద్రం మాధవిని రిసీవ్ చేసుకుని విషయాలన్నీ చెప్పాడు రవీంద్ర.

"ఇప్పుడాయన కెలావుంది? ఇందూ నా చెల్లెలా!"

"ఉష్ నెమ్మదిగా రండి" అవసరమైతే పిలుస్తానని పోలీసులను పంపివేశాడు. వారంతా చెట్లక్రింద కునుకుతియసాగారు.

ఒకమూలకు ఒరిగి నిదురబోతూంది ఇందు. సత్యనారాయణ కళ్ళు విప్పి ఆనందంగా కొడుకును చూసుకున్నాడు. మాటలు కరువయ్యాయి. రేపు మాట్లాడవచ్చని అందరూ బయటకు వచ్చారు. ఆ రేపుకు అవకాశం ఇవ్వలేదు. అర్థరాత్రి డెలిరీయమ్ స్టేజ్‌లో గిలగిలలాడి ప్రాణాలు వదిలాడు సత్యనారాయణ.

నాకీ ఆస్తి ఏంవద్దు. అని ఏన్నో చెప్పాలనుకున్న చంద్రానికి అవకాశమే రాలేదు. అన్నాచెలెళ్ళు ఒకరినొకరు పట్టుకుని చాలాసేపుండిపోయారు. కాలం ఒకరికోసంఆగదు. కర్మ కాండ అంతా ముగిసింది. అధికారులు అడిగే ప్రశ్నలకు ఇటు బంధుజనంతీసే ఆరాలకు అంతేలేదు. నేర్పుగా తప్పించుకువచ్చాడు, రాత్రి ఇల్లుచేరేసరికి అందరూ అలసి నిద్రపోయినా, ఇందుగదిలో కూర్చుని ఏడుస్తూంది. అతనికి జాలివేసింది.

"ఇందూ...."

"ఊఁ...."

"నన్ను క్షమించు ఇందూ! నీవు నాకు ప్రాణదానంచేశావు. ప్రతిగా నీ తండ్రి ప్రాణంతీశాను."

"వద్దు. ఆ మాట అనకండి. నాన్న సత్యవాది అయినా చట్టానికి వ్యతిరేకంగా విపరీచేశాడు. ఎవరిచేతులలోనైనా శిక్ష తప్పేదికాదు. అతను పుణ్యంచేసుకున్నాడు. కోర్టులో నిలబడి జీవితం వార్తాపత్రికలకు ఎక్కించుకోలేదు, రోజూ చస్తూ బ్రతికేకన్న మరణమే మేలు." అన్నది.

"నా తృప్తికోసమంటున్నమాటలు."

"కాదు....కాదు" అరిచింది.

"ఈ స్థితిలో ఆవేశం పనికిరాదు, ఇందూ!" ఆమెను పొదివి పట్టుకుని ఓదార్చాడు." నేను మీనాన్న అనుకోలేదు, అతనిచేతుల్లో నిన్ను చూచి సహించలేకపోయాను. క్షమించు."

"అదంతా మరిచిపోండి" అతని భుజంపై తలవాల్చి వెక్కి-వెక్కి, ఏడ్చి హృదయంలో గూడుకట్టుకున్న అనుమానాలన్నీ దూరంచేసుకుంది.

అందరూ ఒకేరకంగా బాధపడుతున్నారు. సత్యనారాయణను గూర్చి బాహ్యంగా తమ ప్రేమను, అసహ్యాన్నీ ఏదీ ప్రకటించలేదు.

# 26

వరాంపవి హడావిడిగాతిరుగుతోంది. పనులు తెమలటంలేదు. మీదకూర్చున్న రవీంద్ర దంపతులకు నవ్వు వస్తూంది. పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు. మనుమడిని ఒడిలో పడుకోబెట్టుకుని కూర్చుంది దుర్గాంబ.

"అమ్మగారూ! బిడ్డను తల్లికివ్వండి" బ్రాహ్మడు ఆదేశించాడు. అలాగే ఇచ్చింది.

"పేరు ఈ బియ్యంలో వ్రాయండి అయ్యగారూ!" తలవంచుకుని "సత్యనారాయణ" అంటూ వ్రాశాడు. తల్లి తృప్తిగా నిట్టూర్చింది. 'వినాష్ ముఖేష్' అంటూ అనుకరణ పేర్లు కాకుండా. తెలుగుదనం ఉట్టిపడుతూ విందుగా ఉందని. కళ్ళల్లో ఊరిన నీరు కానరానీకుండా తలవంచింది ఇందు!

"ఏమోయ్! పాతపేరు వచ్చిందా?" స్నేహితులు వేళాకోళం చేశారు. గజదొంగ పేరు నారాయణసింహ అనే అందరికూ తెలుసు. అందరి భోజనాలయి విశ్రాంతితీసుకునేవరకు అయిదు అయింది. మాధవి, దుర్గాంబ అలసి చాపలపై అలాగేపడి నిద్రపోయారు. ఇందుమతి చంటాడిని జోకొడుతూ నడుం వాల్చింది.

"అన్నయ్యా!"

"ఏమిట్రా నరేన్?"

"నీతో ఓ ముఖ్య విషయం చెప్పాలి."

"చెప్పరా."

"కొన్నిసార్లు నేను మధులా ఆడపిల్లనెందుకు కాలేదని బాధగా

ఉంటుంది. హాయిగా జీవితం మరొకరి చేతుల్లో పెట్టి నిశ్చింతగా ఉండ గలిగేవాణ్ణి.

"ఏమిట్రా పిచ్చి వాగుడు!"

"ఇదివరకు పిచ్చిగానే వాగేవాడిని. ఈరోజు నాహృదయం చీల్చుకు వచ్చేమాటలు. అన్నయ్యా, ఆ యిల్లో సానికొంపగా మారింది. డబ్బు పోసి దానికి సోషల్ వెల్‌ఫేర్ అఫీసర్‌హోదా కొన్నాడు. ప్రభుత్వం గుడ్డిదా? మూడు సంవత్సరాల క్రితం వేశ్యగాపరిగణించి శిక్షించిన స్త్రీని నేడు హోదాలుయిచ్చి గౌరవిస్తున్నారు. డబ్బిచ్చికొనుక్కునే గౌరవ మర్యాద లంటే నాకు మంట. అందుకే మిలిటరీలో చేరాను."

"ఏమిటీ, నిజమా?" ఒకేసారి చంద్రం, రవీంద్ర అరిచారు.

"నిజమే అన్నయ్యా! మాధవి బావ నీడన నిశ్చింతగా ఉండగలదు. మొదటినుండి అది నన్ను అన్నగా చూస్తూంది. అలాగే చూడనియ్యి. తను కంటనీరు పెట్టినా కదలలేను. నేను వెళ్ళాక చెప్పండి."

"అలాగే" భారంగా నిట్టూర్చాడు. అందరికీ కాఫీలు తెచ్చిన చిట్టి రేడియో తిప్పాడు. ప్రాంతీయ వార్తలు వస్తున్నాయి.

....పాడునుండి శ్రీయుతులు అమానుల్లా, గోవిందరెడ్డిగారు పోటీ చేస్తున్నారని వార్తలు అందాయి....నియోజకవర్గమునుండి రాబోయేయెన్ని కలలో శ్రీ కోదండం పోటీచేస్తున్నారు. అతని కార్యదీక్ష సేవానిరతి గ్రహించిన శ్రీరంగనాథంగారు తను పోటీచేయక వారికి ప్రోత్సాహ మిస్తున్నారు.

"కట్టి ఆపేయి రేడియో" గట్టిగా అరిచాడు రవీంద్ర. చిట్టి భయంగా చూస్తూ రేడియో ఆపేశాడు.

"దోపిడి దొంగలు! వీళ్ళు....వీళ్ళు పచ్చినెత్తురు త్రాగే కసాయి వాళ్ళు. విషంతెచ్చి ఆహారంలోకల్పి, జైలుకు పంపిన సంగతి కోదండ మప్పుడే యెలా మరచిపోయాడు. ఇద్దరు స్నేహితులా?"

"మనం ఆవేశపడితే లాభంలేదు బావా!" చంద్రం చెప్పాడు.



"మన బ్రతుకుబాటలో అడ్డదారి పట్టాయి. ప్రతివాడు డబ్బుకు కక్కుర్తిపడేవాడే. రాజకీయంగా స్వాతంత్ర్యం సంపాదించినా, మానసికంగా కొన్ని దుష్టశక్తులకు బానిసలే, అందుకే, దొంగలు నాయకు లవుతారు. వేశ్యాగృహాలు నడిపిన వ్యభిచారులు సంఘసేవికలవుతారు. వారిని గూర్చి పత్రికలు పొగుడుతాయి. రేడియోలు ఘోష పెడతాయి."

"మనలాంటివారంతా అసమర్థులే—ఆర్థికబలముంటే పార్టీబలంలేక అదుంటే తగిన నాయకుడు లేక నేను పొరపాటు చేశాను చంద్రం."

"కోదండం విషయంలోనా? అది నీ భ్రమే. వారు చేయదలచు కున్న పనులు యధేచ్ఛగా చేస్తారు. అతను దొంగని ప్రజలకు తెలియదా, అంతా తోడు దొంగలమై ఏదో పాముకుందామని తాపత్రయం."

"దొంగలు దొరలుగా చెలామణీఅయ్యే రోజులు పోవాలంటే హిట్లర్‌లాంటి పాలకుడే కావాలి." నిట్టూర్చాడు భారంగా, చాలా భారంగా. చేసేది పోలీసు ఉద్యోగమైనా చూచేటివి అన్యాయాలు, అక్రమాలు అరి కట్టలేని చాతకానితనం. రవీంద్ర, చంద్రాలేకాదు, ఆలోచన, అభిమానం, ఆవేశమున్న ప్రతివాడూ మౌనం వహిస్తున్నాడు యెందుకు? మన సంఘమే అలా నిర్మాణమవుతోంది. స్వార్థంతో పునాదులు నిండుతున్నాయి. లంచ గొండితనాలతో గోడలు లేస్తున్నాయి. ఘరానా దొంగతనాలతో రూఫ్‌లు పడుతున్నాయి. వ్యభిచారంతో నిజాయితీ యెక్కడో నలిగి నాశన మవు తున్నాయి. కాదంటారా?

లేస్తూనే యెన్ని అన్యాయాలు చూస్తున్నాము, పాలవాడు సగం పాలు, సగం నీళ్ళు పోస్తాడు. రేషన్‌వాడు ముప్పావు బియ్యం, పావు రాళ్ళు యిస్తాడు. చర్చీ చెడి బస్సులో నిల్చుంటే యిచ్చిన పైసలు జేబులో వేసుకొని ఊరుకుంటాడు కండక్టర్, ఆఫీసుకు! స్కూలుకు అయిదు నిమి షాలు లేటుగాపోయినా పై అధికారికి పరోక్షంగా, బహుమతులరూపంలో ముట్టచెప్పాలి. ఒకటేమిటి, యిలా రాసుకుంటూపోతే కోకొల్లలు.

కళ్ళులేనివారి జోలిలో డబ్బువెయ్యకపోయినా, తీయకుండా, సాను భూతి చూపేది యెప్పుడో! మీలాగే నేను శ్రామికుడనంటూ ఆడంబరాలు